

FRAMED BY: ESTD: 1931

SRI SITARAMANJANEYA

HARMONIUM CO.,

Photo Frams & Glass Merchant.

Patnam Bazaar, GUNTUR.

Pro: YAKAMA ANJAIAH.

సీతారామాంజనేయ

హార్మోనియం కంపెనీ,

పట్నంబజారు, గుంటూరు



ప్రేమాంకము.

దారినిఁ బోవుచుండ నొకతట్టున రత్న మయాచితంబు చే
కూరినరీతి నాయెడఁదకుఁ గరిదాఁకిన మిత్రుఁడుఁ మనో
హారి, కళాతపస్వి, సరసాత్మ్నుఁడు, మోమునఁ బ్రేమమాధురీ
సారము చిప్పిలం బరులస్వాంతము లాగెడి యింద్రజాలికుం
డై రమణీయభావకవితాంచితుఁడై చెలువారు రాజమ
న్నారు సఖుండుగాదొరకె నాకుఁ, దదాప్తత కానవాలుగఁ
గోరియొసంగితిం గృతినిఁ గూరిమినెచ్చెలి కంకితంబుగఁ.

22-12-1924.

పెమ్మారెడ్డిపాళెము.

ప్రియమిత్రుఁడు,

దువ్వూరి రామిరెడ్డి.

కవికుతిలగ్రంథావళి

ఏ: ఖండకావ్యములు.



ప్రతులకు

సర్వస్వామ్యములు
గ్రంథకర్తవి

వెల

౨—౦—౦

ప్రభాతముద్రణాలయము
నెల్లూరు.

కృతజ్ఞత.

బాల్యంబునన కావ్యవనవీథి విహరించి
కవికోకిలాలాప గతులుమెచ్చి;
సౌందర్యభావనాశబలిత చిత్తుఁడై
స్వర్గతుల్య మొనర్చె స్వభవనమును;
కలిమికి సహజమా గర్వంబువిడి మిత్ర
బృందహృత్ప్రీతిక నెక్కఁ గలిగె;
అర్థికి గౌరవహాని దోఁపింపని
దానశిల్పములోని తత్త్వమెఱిఁగె;
మాటలకుఁ జేతలకు మాఱుపాటులేమి
వఱలె నీయందు రేబాలవంశచంద్ర
యనుచు నెల్లకుఁ బొగడంగ నలరినావు
రమ్యగుణమూర్తి శ్రీసుబ్బరామిరెడ్డి!

కృత్తికిఁ గావ్యకళా సం
పత్తికి మొగదారులైన మనతొంటి నృపుల్
ఇత్తఱి నరుదేయైనను
బొత్తిగ విడిపోవు మనలఁ బూర్వాభిరుచుల్.

కొండవీటి రాజ్యందిర కొర్రంకిపోయె
నకట! దురదృష్టవశమున, నైననేమి?
నేఁడు సిరిగల ప్రతి చెడ్డివీడుకూడ
పండితులపాలిటికి "పిల్లకొండవీడు."

"జనకుని స్మృత్యర్థము నే
ననుకొంటిని నీదుకృతుల నచ్చొత్తింప
అనుమానమేల? నీవొ
ననవోయి" యన్నతీరు "లా" నగిపించెఁ.

నీ రసికత, నీమైత్రియు,
నీరమ్యకళానుభూతి నిరతము శిల్ప
ప్రేరకమై నవకవితో
ద్ధారకమై పెంపు చెందుతఁ బ్రియమిత్రా!
నేను నీవును సకలంబు నిశ్చయముగఁ
గాలవాహిని నొకనాఁడు గలయఁగలము;
కాని, రమ్యమైన యపూర్వ కావ్యసృష్టి
అమరతం గూర్చుఁ గర్తకు నాశ్రితునకు!

సిరికిందగిన వదాన్యత,
పరువము, లలితాభిరుచుల బలిసిన భావ
స్ఫురణము, భోగప్రీతియు
విరిసెను నీబ్రితుకుఁ దీవ విరులటు మిత్రా.

ధనముండుట పరిపాటియె;
ధనమే సర్వంబుగాదు; ధనముండియు స
ద్వినియోగ బుద్ధిగలిగిన
మనుజునిభాగ్యంబె లోకమాన్యతగాంచున్.

రమయు వాణియుఁ బక్షపాతమువహించి
కూర్చి రర్థంబు విద్యయుఁ గొదవలేక;
అట్టియొద్దిక యందఱు కబ్బదోయి,
జీవితార్థంబు నిరుకేలఁ జిక్కఁబట్ట!

విన్నపము.

1916 మొదలు 1933 వఱకు నేను రచించిన ఖండ కావ్యము లన్నియు ఈ సంపుటమున సమకూర్పఁబడినవి. ప్రాత ప్రతులను బట్టి, ఆయా ఖండకావ్యములను రచించిన తేదులను ఇందు పొందుపఱచితిని. 1921 లో 'నక్షత్రమాల' ప్రకటింపఁ బడినపుడు ఆసంపుటమునకు నేను రచించిన ఉపోద్ఘాతము ఈ ఖండకావ్య సంపుటమునకును ఉచితముగ నుండును గాన దాని నట్లే యుండనిచ్చితిని.

మోపూరు నివాసులును కళోపాసకులును కవితా రసజ్ఞులును నాకు మిత్రులును అగు

శ్రీయుత రేబాల సుబ్బరామిరెడ్డిగారు

ఒకనాఁడు ప్రస్తావ వశమున నిట్లనిరి:

"నీగ్రంథములు చెల్లా చెదరుగ నున్నవి. మాసపత్రికలలో ప్రకటింపబడిన కొన్ని కావ్యములు గ్రంథరూపమున వెలువడనే లేదు. తుదకు నీపుస్తకములు ఎచ్చట దొరకునోయను సంగతికూడ చాలమందికి తెలియదు. నీకృతులన్నియు ఒకే సంపుటముగ నచ్చొత్తించిన బాగుగనుండును. నీ విష్టపడుదువేని నేనందుకు వలసిన యేర్పాటు కావించెదను."



శ్రీయుతులు రేబాల సుబ్బరామిరెడ్డిగారు.



క్ర. శే. రేబాల సుబ్బారెడ్డిగారు.

సుబ్బరామిరెడ్డిగారి కవితా ప్రియత్వము, ఔదార్యము వన్ను ముగ్ధుని గావించినవి. అర్థింపఁబడియు కవులకు సహాయము చేయు కవితాపోషకులు అరుదైన ఈకాలమున సుబ్బరామిరెడ్డిగారి ఈయయాచిత సాహాయ్యము ప్రశంసా పాత్రమని వేఱుగ చెప్పనక్కఱలేదు. నేను వారికెంతయు కృతజ్ఞుఁడను.

సుబ్బరాపురెడ్డిగారి జనకులు

శ్రీ. శే. రేబాల సుబ్బారెడ్డిగారి స్మృత్యర్థము

ఈ కవికోకిల గ్రంథావళి యచ్చొత్తింపఁబడినది.

నేను నెల్లూరిలోనుండి అచ్చుపుస్తకములు స్వయముగ దిద్దికొన వీలులేకయున్నందున నామిత్రులును, మృదుమధుర కవితారచయితలునగు గోనుగుంట పున్నయ్యగారును, చిరకాలమిత్రులును "హాలిక" లాంఛన విశ్రుతులును ప్రభాత ముద్రణాలయాధికారులును అగు మరుపూరు కోదండరామరెడ్డిగారును పుస్తకములుదిద్ది శ్రద్ధతో మిత్రకార్యము నెరవేర్చిరి. వారిసాహాయ్యమునకు నేనెంతయు కృతజ్ఞుడను.

నెల్లూరు,
2—12—1935

దువ్వూరి రామిరెడ్డి.

———

విషయసూచిక.

—: నక్షత్రమాల :—

		పుట
1	కవిమనోరథము	13
2	పరిణయాంజలి	15
3	సంధ్య	18
4	కవి	20
5	కుసుమాశ్రివులు	22
6	రెడ్డికులపరిబోధము	24
7	సోదరీస్మృతి	30
8	కోయిల	32
9	స్వాతంత్ర్యరథము	33
10	పరిణయాహ్వానము	36
11	కొండవీడు	38
12	కవితా పరిణయిని	42
13	ద్రౌపదీ సందేశము	47
14	దుర్యోధనుఁడు	51
15	రాధయుత్కంఠ	54
16	ఎంత మోసము	57

17	అజ్ఞాతకవి	60
18	ముసలిమాలెత	61
19	జాతీయగీతము	68
20	రాట్నపు పాట	70
21	ఏలపాట	72

—: నైవేద్యము :—

22	నైవేద్యము	79
23	కర్ణధారి	81
24	బాటసారి	83
25	మర్మకవి	84
26	రాధాకృష్ణులు	86
27	వాల్మీకి	90
28	కవి: సన్న్యాసి	93
29	మాతృమందిరము	97
30	హృదయాభిలాష	104
31	భవిష్యద్దర్శనము	105
32	సమరతృష్ణ	108
33	మేలుకొలుపు	112
34	వానకాలపు వరిచేలు	113
35	హతాశ	114

36	శైశవస్మృతి	116
37	అభిసారిక	119
38	ఓటిక	121
39	దీపనిర్వాణము	122
40	వీణాప్రియ	124
41	సేవ	126
42	ప్రబోధశంకము	127
43	రజని	129
44	అభిసారిక	131
45	ఆగంతుకి	132
46	పిచ్చి బికారి	134
47	బాష్పదాత్యము	136
48	అతిథి	138
49	మోహినీప్రకృతి	139
50	జీవనద్వేషి	140
51	ఆనంద సత్రము	143
52	ఆమని నిసా	145
53	లూతి	147
54	పూర్వజన్మస్మృతి	148
55	రాజభిక్షుకుడు	153
56	మృత్యువు	155

57	బిడ్డ: బాటసారి	159
58	మేలుకొలుపు	161
59	వసంతోదయము	163
60	పండితపరిజ్ఞ	164
61	అనార్కాలి	178
62	వానాకాలపు పల్లీజీవితము	186
63	కవి సంశయావస్థ	188
	—: భగ్నహృదయము :—	
64	ప్రియావియోగము	197
65	స్మృతికణము	202
66	శిశు వియోగము	203
67	కవితా చితి	207
68	మనో విప్లవము	210
69	కవి యలౌకికత	212
70	నిస్సహాయత	213
71	పరిణయబలి	214
72	అధ్యాయాంతము	219
	—: పరిశిష్టము :—	
73	పంటకారు:సాయంకాలము	223
74	జాతీయత	225

75	మంచుకాలపుఁ బ్రొద్దుపొడుపు	227
76	గాంధి	230
77	కళా పరిపూర్ణుఁడు	234

—: వ్యక్తమకవిత్వము :—

78	రసికజనానందము	241
79	ఋతుసంహారము	257
80	పుష్పబాణవిలాసము	262
81	అహల్యానురాగము	267
82	శ్రీకృష్ణునిరాయబారము	269
83	సింహప్రబోధము	288
84	కవి	290
85	సంక్రాంతిపండుగ	292
86	భారతమాతృపరిబోధము	294
87	విమర్శకుఁడు	296
88	దేశమాతృస్తవము	300
89	జలజము	304
90	ఆశీర్వాదము	305
91	బంభర శుక కీట సంవాదము	306
92	మాతృశతకము	308

శుద్ధిపత్రిము.

ఉపోద్ఘాతము

పుట.	పద్యము.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
6		1	ఇంతవఱకు	ఇంతవఱకు ప్రకృతి

నక్షత్రమాల

16	3	2	నిర్ఘరిణి	నిర్ఝరిణి
18	3	2	బాహువు	బాహువుల్
34	4	1	ప్రాజ్జలంపు	ప్రాజ్వలంపు
37	3	4	కడగివైచెద	కడిగివైచెద
38	2	3	లార్భకుండు	లార్భకుఁడు
42	4	2	వులగుత్తుల్,	వులగుత్తుల్
44	2	4	గడిపితినో	గడపితినో
46	2	4	వలయించి	నలయించి
47	2	1	వగచినట్లుండ	వగచినట్లుండ
47	2	2	తెగవలెనున్న	తెగవలెనన్న
49	2	4	భిక్షుకులకు	భిక్షుకులకు
62	1	11	నెరయుచుండ	నెరియుచుండ
67	1	3	నిఁకమీఁద	ఇఁకమీఁద

నైవేద్యము

పేర్గిమాంకము		3 వ పంక్తి	హారి,	హారి
,,		4 ,,	యిందర్గిజాలికుం	యైందర్గిజాలికుం
79	2	3	భిక్షుకుండేని	భిక్షుకుండేని
82		16	పాధోధి	పాథోధి
84	1	15	పుష్పకంపు	పుష్పకంబు
85		5	దగ్ధఱఁజేఁతి	దగ్ధఱఁజేరి
109		9	యన్యాయ్య	యన్యాయ
110		3	వెఁట	వెంట
111		8	వానాంద	వానంద
113		1	కొర్గిక్కాఁలు	కొర్గిక్కాఁరు
124		10	వదనబు	వదనంబు
135		4	విడచి	విడిచి
138		7	సమత్థిత	సముత్థిత
141		7	గానవే	గానవే
141		17	నాహృదయం	నాథహృదయం
144		4	నన్నింట్రిని	నన్నింట్రిం
147		9	యర్చవేదిక	యర్చనవేదిక
163	2	1	యింద్రజాలి	యైంద్రజాలి
170	2	11	వడిసితి	వడసితి
186	2	1	కాఱు మెయిళ్ళ	కాఱు మొయిళ్ళ
186	2	3	నూర్మరశ్మి	నూర్యరశ్మి

భగ్నహృదయము.

206	2	3	గడుపంగ నేల	గడపంగ నేల

206	3	3	నీకు;	నీకుఁ
208	5	2	నిక్కు—నుగానిఁ	నిక్కు—నుగాని
209	1	2	కండిది	కడింది
210	4	2	దెకలించి	బెకలించి
218	1	4	సాఁగుతఁ	సాగుతఁ
235	2	6	పందింశ్శ	పఁదిశ్శ

ప్రథమకవిత్వము.

277	2	1	డెక్క—ములో	డెక్కె—ములో
283	2	1	స్వాంతుడు	స్వాంతుండు
285	1	1	దితీక్షయు	దితిక్షయు
302	1	4	జిహ్మలతలు	జిహ్వలతలు
312	4	2	పేనులెంతే	జేనులెంతే
316	1	3	దెలవాఱు	దెల్లవాఱు
317	3	3	ననలవ్యాపార	ననలవ్యాపాద
319	2	1	సంతాంబులం	సంతానంబులం
319	5	3	స్వచ్ఛస్రు	స్వచ్ఛస్రు
320	2	1	గీస్	గ్రీస్

నక్షత్రమాల


1918 -1921





"Poetry has been to me its own exceeding great reward. It has soothed my afflictions; it has multiplied and refined my enjoyments ; it has endeared solitude ; and it has given me the habit of wishing to discover the good and beautiful in all that meets and surrounds me "

—COLERIDGE.



ఉపోద్ఘాతము.

మానవహృదయమును దైనిక కలకలమునుండి తొలగించి విషయభార విముక్తముచేసి, పార్థివపంచిక సీమాంతముల కవ్వల భావసృష్టి కల్పితమైన సత్కుతూహలమున సంచరింపఁజేయుటకు శిల్పము సహాయకారి. శిల్పములలోఁ బ్రతిక్షణ భావనవ్యాకు నాలవాలమైనది కావ్యశిల్పము. ఇతరశిల్పములకును గావ్యశిల్పమునకును జాల వ్యత్యాసముగలదు. ఒకచిత్ర పటమును దర్శింప మనుకొనుఁడు. ఆ పటమునందు ఒక్క-భావము, ఒక్క-స్థితి, ఒక్క-విధమైన రసానుభూతి యలవడును. కాని, కావ్యశిల్పమునం దిట్టినిశ్చలత యుండదు. అనుక్షణము భావములు పరిసరదృశ్యములు అనుభూతియు మెఱుఁగుతీఁగవలె మాఱుచుండును. కావ్యమును ఇప్పటి సినిమాకుఁ బోల్పవచ్చును.

కవులు సృష్టికర్తలు. వీరి పరిధానకార్యము సృష్టి. ఇట్టిసృష్టివలనఁ బ్రియోజన మేమియని కొందఱు ముగ్ధహృదయులు, కొందఱు శుష్క-రసహృదయులు ప్రశ్నింపవచ్చును. కావ్యసృష్టివలన నమూల్యమైన ప్రయోజనము గలదు. రామణీయకము పరిపూర్ణముగ వికసింపని యీ-ప్రపంచమునుండి సర్వతోముఖ రమణీయమైన కల్పనా ప్రపంచమున, గంగాతరంగ శీతలవాతకణ పూరితమును, నందనవన సద్యోవికసిత కుసుమ సౌరభ్య పులకితమునగు మందమారుత స్పాప్నికడోలికల రసార్ద్రమైన మానవహృదయమును గావ్యము ఉయ్యెల లూఁపుచుండును.

శంపాలతాంగిని అభ్రపాంశుముఖిని ఇంతవఱకు సృజింపలేదు. కాని శిల్పియుఁ గవియు సృజించిరి. ప్రకృతిలోపమును బూరించుటయే కళయొక్క ముఖ్యప్రయోజనము. వివిధవస్తు సంయోగము నందుఁ బ్రకృతికన్నను గవులు ముందంజ వేసియున్నారు. "చలువగల వెన్నెలల చెలువునకు సౌరభము గలిగినటు" "Melody of flowers" మున్నగుకల్పన లిందునకుఁ దారాక్షణములు. కావ్యము ఆనందమయము. కావునదే యానంద దాయకము. కావ్య ప్రయోజనములలో "సద్యఃపరనిర్వృతయే" అను లాక్షణిక నిర్వచనము ప్రధానమైనది.

నిజమైన కవిత్వము ఆకృతిబద్ధముగాదు. ఏయాకృతియుఁ గవితారస ప్రవాహమును బట్టియుంచలేదు. మూర్తీభవింపని కవిత్వమే అప్పటప్పటి కవిత్వము. ఈ కవిత్వము ఏకాంతమునందు రసార్ద్రమైన మానవహృదయముచే ననుభవింపఁ బడుచున్నది. ప్రశాంతమను అక్షరములతో వ్రాయఁబడిన యీ కవిత్వమందుఁ జెవికి వినఁబడని గానమున్నది. ఈ గానమనోహరత్వమును మార్దవమును గర్ణేంద్రియ సహాయములేక హృదయమే స్వయముగ ననుభవించుచున్నది. కావునే నొగూచి యను జపానుదేశపుఁ బ్రఖ్యాతకవి "వ్రాయఁబడిన కవిత్వమున కన్నను వ్రాయఁబడని కవిత్వమే మధురమైన" దని నుడివియున్నాఁడు. కీట్సు అను ఆంగ్లేయ కవియు, "Heard melodies are sweet, but those unheard are sweeter" అని వ్రాసియున్నాఁడు. కవి యనుభవించు ఆనందము అతని భావవీథినిఁ బొడకట్టుదృశ్యము, స్థూలమైన భాషయందు గర్భీకరింపఁబడినపుడు ఆత్మసౌందర్యమును సగము కోలుపోవును. ఎందువలన ననఁగా భావములు సున్నితములైనవి; భాష స్థూలమైనది. కావునఁ గవిత్వమునందు అంతర్భూతమైన భాషకొంతయు బహిర్భూతమైన భాష కొంతయు సమ్మిళితమై యుండును. కవిత్వమును నిఘంటు మూలమునఁ దెలిసికొనఁ గోరు నత్తఁడు రసహీనమైన

శిల్పపంజరమును మాత్రము చూడఁగల్గును. కాని యందలి యానందమును సౌందర్యమును ననుభవింపలేఁడు. కవిత్వమందలి ప్రతిపదము చుట్టును నిఘంటువు నిర్ణయమున కతీతమైన భావరోచి యావరించియుండును.

పద్యములు భావప్రేరకములు. భావములు ప్రతిబింబించుటయుఁ, విరివియగుటయుఁ, బాఠకుని హృదయసంస్కారము ననుసరించి పరిపరివిధములుగ నుండును. కావునఁ బాఠకులుగూడ కవులవలెనే రసార్ద్ర హృదయులుగా నుండవలయుననుట. తామరపాకుపైఁ జెరలాడు మంచుబొట్టు పొద్దుపొడుపు మొదలు పొద్దెక్కుకొలఁది కిరణవర్ణభేదముల ననుసరించి బహువర్ణములు దాల్చినట్లు పాఠకుల సంస్కారభేదముల ననుసరించి కవితయు వివిధాకృతులతోఁ బొడకట్టు చుండును. ఇందుకీక్రింది దృష్టాంతము గనుఁడు. సూర్యుఁడస్తమించెను. సంజకెంజాయలు జలద శకలములపై నలమికొని పశ్చిమదిశను నొకచిత్రపరిదర్శనశాలగ మార్చివైచెను. వరిచేలు పండి యొరగి చల్లగాలికి సముద్రతరంగములవలె నల్ల నల్లన నాడుచుండెను. ఇట్టి దృశ్యమును నొక చిత్రికారుఁడును మటియొక పల్లెటూరి కాఁపును సందర్శించు చుండిరనుకొందము. చిత్రికారుని చిత్తము ఊహాతీతమైన యా వర్ణసమ్మేళనముయొక్క సౌందర్యమున నిమగ్నమయి పోయియుండును. కాఁపువాని హృదయము బంగారు ట్రిసుకవలె పండి యొరగియున్న వరిచేనుగాంచి సంతఁ జెవ్వియ్యారు చుండును. ఆతని మనము నాకర్షించుటకుఁ బడమటిదెసయఁదేమియును వింత తోఁచలేదు. దృశ్య మొక్కటియే యైనను, వారి హృదయఫలకములందు భిన్నముగఁ బ్రతిఫలించెను.

పూర్వులలోఁ గొందఱు కవిత్వమును శాస్త్రముగఁ బరిగణించిరి. ఇది చాల గొప్ప పొరపాటు. శాస్త్రమున నానందములేదు; నగ్న సత్యము కలదు. శాస్త్రకారునికిని శిల్పికిని జాల వ్యత్యాసము గలదు. వారి మార్గములు ధ్రువములవలెఁ బరస్పర భిన్నములనిన సత్యబాహ్యముగాదు. కవియును

శాస్త్రకారుఁడును ఒకహృదయమును బరీక్షింపవలసిన యెడల కవి రసము, అనుభూతి, భావము మున్నగు వానికై వెదకుచుండును. శాస్త్రకారుఁడా హృదయమును గోసి అందెన్ని కోవ్వులున్నవి, ఎన్నియరలున్నవి, నెత్తురే మార్గమున సంచరించునను నిషయములను బరీక్షించుచుండును.

తెలుఁగు కవులలోఁ, గవిత్వము శిల్పమని పృథమమునఁ గనిపెట్టిన తత్త్వవేత్త మహాకవి తిక్కన. కావుననే యాకవి బ్రహ్మ "కవిత్వ శిల్ప మునం బారగుఁడన" అనిచెప్పుకొని యున్నాఁడు.

స్వాతంత్ర్యమునఁ గొంత సాహసముగలదు. సాహస మనునది మానవ పృకృతిని నవీన మార్గావలంబనమునకుఁ బురికొల్పును. మానవ సంఘ ము రాజకీయ సాంఘిక మత నైతిక దాస్యమునం బడి యాచారశృంఖలల మూలమున గొంతకాలము చలితమగు నొక పృతిభాశూన్య విగ్రహమువలె నున్న పుడు అట్టి సంఘముయొక్క మనము నవీనకల్పనలకుఁ జొరఁ బాఱదు. ఆస్థితినిఁ గల్లోలించి భావదాస్య భారమున మొగ్గుచున్న హృదయమునకు విశాల పృపంచ దృశ్యము కనఁ బడునట్లు విప్లవము జరుగనిదే మానవపృకృతి నిర్ణిద్రిముగాదు. కృష్ణదేవరాయల కాలమునందు నూత్న కావ్య సృష్టికింగూడ నీలాటి విప్లవమే కారణము.

పృపంచ చరిత్రమును బరిశోధించి చూచినయెడల, పూర్వులకు భవిష్యత్సంతతి వారినిఁ దమతమ అభిపాయాచార మూలమున బంధించు చాపల్యము అమితముగ నుండినట్లు దోఁచుచున్నది. ఇట్టి యధికార చాపల్య ము అన్ని మానవజాతులలోను నున్నది. ఇది యసంగతమేగాక హాస్యాస్పద మును. ఇట్టి యారోపితాధికారము మతసాంఘిక రాజకీయ విషయములందే కాక కవిత్వమునంగూడ నాటుకొనియుండినది. కావ్యలక్షణము పృథమ మునఁ గవుల రచనలనుండియే యుద్భవించిన దయ్యఁ బ్రత్యేక లాక్షణికుల

యధికారముబ్రిటిష వలన ఆలక్షణమే కవులను నిగళబద్ధులను గావించినది.

కావ్యములలో నేదేవర్ణనము లుండ వలసినదియు నెట్టినాయికా నాయకు లుండవలసినదియు లాక్షణికులే తీర్మానించిరి. కాన కవిస్పష్టికిం గొన్నిహద్దులేర్పడినవి. పూర్వకవులకు రాజులే యాశ్రయములు. రాజులు పండితులను సుశోచనముల మూలమునం గావ్యపరీక్షు గావించుచుండిరి. ఇంకం బండితులు రసార్ద్రచిత్తముతోం గాక శుష్కమైన లాక్షణిక మానదండము తోం గావ్యశిల్పమును గొలతవేయుచుండిరి. లాక్షణిక పరిమాణమునకు వెంట్రుకపోసంత తగ్గినను ఆ కావ్యము గ్రాహ్యముగాదు. కావుననే యాం ధ్రపరిబంధము లన్నియు నొకే యచ్చున గుద్దినట్లు లొకేతీరున నున్నవి. ఒక కావ్యమును సాంతముగం జదివిన మఱియొక కావ్యమును జదువ నవసర ముండదు. అదేనాయిక; అదేనాయకుఁడు; అదే యుద్యానవనము; అదే మో హము; అదే విరహము; అదేశీతలోపచారము; అదే చెలికత్తె; అదేసూర్యా స్తమయము, అస్తమయము!

కాని, యిప్పటి కాలస్వభావము, పరిస్థితులు మాఱినవి. ముద్రిణ యంత్రములు కాగితములు ప్రబలినవి. కావున గ్రంథములు సర్వజనసా మాన్యమునకు సులభము లగుచున్నవి. ఇప్పుడు కవులను బోషించు వార ప్రజలు. ప్రజల యభిరుచియు మాఱినది. ఇందుకుం జాల చారిత్రక కారణ ములు గలవు. పాశ్చాత్య సారస్వత సంబంధము వలనను, తన్నాగరకతా సంపర్కము వలనను ప్రజల భావములు ఆదర్శకములు మాఱుంజొచ్చినవి. సంఘమునందుం గొంత జీవచలనము ప్రారంభమయినది. ఈ నవీనపరిణామ ము కవుల హృదయములం బ్రతిఫలించి ఆంధ్రసారస్వతమునం జొచ్చినది. కావుననే నేఁడు హృదయమోహనమైన ఆధునిక సారస్వతము తటితీపు తెలుంగునందు బయలు దేఱినది.

ఈకావ్యములను నేను విమర్శింపఁబూనుకొనలేదు. కవియే తాను రచియించిన కావ్యములను, విమర్శకుఁడుగ నవతారమెత్తి పరిశీలించుట యసంభవము. స్వాభిమానము వలన ననవసర ప్రశంస గావించుకొనుటయో లేక వినయము వలన ఉచిత ప్రశంస చేయకుండుటయో సహజముగఁ దట స్థించును. కావున నీకావ్యములయొక్క గుణాగుణవిమర్శనము రసైక పక్ష పాతులైన సహృదయులకు వదలుచున్నాను.

కవులయెడ సమకాలికులకు నిరాదరణము అన్ని కాలములందును ఉండినట్లు తోఁచుచున్నది. ఈర్ష్యయుఁ "దనపెరటిచెట్టు మందు గాద" నెడు సామాన్యజనుల మనస్తత్త్వమును, బరిచయములవలనఁ గలుగు నౌదాసీన్యమును ఇందుకుఁ గారణములుగ నుండవచ్చును. "సమకాలము వారలు మెచ్చరే గదా" యని చేమకూర వెంకన్న వ్రాసిన యీ చిన్ని వాక్యమునఁదు ఆతని హృదయ వేదన యంతయు నిమిడి యున్నది. సమకాలికులచే నిరాదరింపఁబడిన మహాకవి భవభూతియొక్క వేడినిట్టూర్పులు

యేనామ కేచిదిహ నఃప్రథయం త్యవజ్ఞాం
జానంతి తే కిమపి తాన్ప్రతినైషయత్నఃఉత్పత్స్యతేఽస్తి మమకోఽపి సమానధర్మా
కాలోహ్యయం నిరవధి, ర్విపులాచపృథ్వీ.


అను నీశ్లోకమునందు నేఁట్రికిని ఆవిర్భవించుచున్నవి. తాను రచియించిన "ఇస బెల్లా" యను కావ్యము పైదాడి వెడలిన యీర్ష్యాపూరిత విమర్శనము వలన భగ్నచిత్తుఁడై కీట్సు అను నాంగ్లేయకవి స్నేహితుఁడైన షేల్లీకి "నేను మరణించిన యనంతరము గొప్పకవి నయ్యెదను కాఁబోలు" అనివ్రాసిన లేఖను జదివిన కిరాతుని హృదయమునుసంద్రైనఁ గరుణ మొలుకును. ఇట్టి నియతానాకర సందర్భములందు " O! I sing for the mere

joy of singing'' అను ఉద్దేశమే కవిని ఆనంద కవచునిగ నొనరించు చున్నది.

ఓరి బాలక నీమురళీ రవంబు
వ్యర్థమౌనని చిత్తతాపంబువలదు;
రాగపరిచితుఁ డెవ్వఁడో రమ్యగీతి
వినియెయుండు నానందంబు వెల్లివిరియ.

పెమ్మ్మారెడ్డిపాళెం
1921

ఇట్లు
దువ్వూరి రామిరెడ్డి.





నక్షత్రమాల.

కవిమనోరథము.

సాంధ్యకిమ్మీరవర్ణవస్త్రములు దాల్చి
గిరితటవిహారశృంగారకేళి సొలసి
రమణఁ జరియించుజలధరార్భకుని గాఁగ
నేల సృజియింపఁడో నన్ను నీశ్వరుండు ?

ప్రత్యూషశ్లేషమున విచ్చు ప్రసవమందుఁ
దరుణసూర్యాంశుమాలికా తరళకాంతి
మిళితమై రాలు తుహినాంబుకళిక గాఁగ
నేల సృజియింపఁడో నన్ను నీశ్వరుండు ?

శిలలఁ బ్రవహించి, శీకరంబులను జల్లి
ప్రకృతిహృద్గతభావంబు బయలుపఱచు
గానముం జేయు మలయూఁటకాల్వ గాఁగ
నేల సృజియింపఁడో నన్ను నీశ్వరుండు ?

శారదేందుమయూఖ సంస్పర్శనముల
ధైనిక స్వప్నమాంద్యమ్మునఁ దలఁగఁ దోసి
మొలకనవ్వులమేల్కాను కలువ గాఁగ
నేల సృజియింపఁడో సన్ను నీశ్వరుండు ?

యామినీ వ్యోమమండల ప్రాంగణమున
సుకవియానంద రాజ్యంబుఁ జూచువేళ
శోభ వెదచల్లు మురిపెంపుఁ జుక్కగాఁగ
నేల సృజియింపఁడో నన్ను నీశ్వరుండు ?

ప్రణయాంజలి.

ఎవ్వతెయందు నామది లయించి తదన్యము చింత సేయదో
యెవ్వతెప్రేమపుష్పము సహింపఁగరాని వియోగగంధమున్
నివ్వటిలంగఁ జేసెడినొ, నిద్దురలం దనుభావ్యమైన యా
జవ్వని మన్మనఃప్రణయసాక్షిగ మంగళ మొందుఁగావుతన్!

అల్లియుఁబూలు పూవని లతావళు లట్టుల నాదుకోరికల్
గొల్లగ రేఁగియుం గుడుపుగూడకపోయెఁ; మదీయపాపముల్
వెల్లువ లౌచు నిద్దఱను వేఱొనరింపఁగ, దైవదూషణం
బొల్లను; బూర్వకర్మఫలితోత్థితముల్ గదమోదఖేదముల్.

బయలం బ్రాఁకని యింపకోఁతలకు నాభావంబు శుష్కించి లో
సయిసన్నరాని విషాదకన్నులత చే సంతోషలోకంబె యం
ధయుతంబై కళదప్ప, యీవనపుటుత్సాహంబు జీర్ణింప, స్వ
ప్న యథార్థత్వము లౌకికంబనెడితోఁ బ్రేవంబోయి చింతించుదున్.

నిమిషమైన రహస్యంబు నిలుపలేని
యద్దపుంబెట్టెలే మనయాత్మ లైన
బట్టబయలుగ నిరువురిభావవృత్తు
లెఱుకపడునేమొ కన్నియా, యింపు గలుగ.

కామదగ్ధంబునై, శాంతి గాంచి యున్న
భావభూతిని నిర్మలపరిణయ లతిక
లల్లుకొని పూలు పూచె, నా యార్ద్రగంధ
మిరువుర మనుభవింపలేమే లతాంగి?

పండిపండని కోరికపంటభూమిఁ
బొరలి ప్రవహించు విరహనిర్ఝరిణి తటులఁ
బ్రణయబంధంబు విచ్చి, పరస్పరాను
చింతలకు జలాంజలి యీయ సిద్ధపడెదొ?

అట్లుగాక వెన్నెల గాయునట్టి రేల
వలపు మధువాని చిత్తంబు బ్రిమయుచుండఁ
జుక్కపూవులపందిరి సొగయుఁ, జేతఁ
బట్టెదో వట్టివేళుల వ్యజన మబల!

తలిదండ్రుల్ మనకోరికల్ సమయు యత్నంబింతగావించియుం
గలలం గల్గు మనోహరపరిణయసఖ్యంబుం దొలంగించిరే?
చెలియా, యిద్దరిప్రేమబంధనము విచ్ఛిన్నంబుగాకున్నఁ గాం
క్షలుదుస్సాధ్యములయ్యుఁగొంతదనుక సంతోషమేకూర్చెడిక

ఇంక నీలోకమున మన కిద్దఱకును
హృదయరక్తికి నాలంబ మొదవకున్నఁ
బరిణయమెల్ల ఫలించు స్వర్గమ్మునందు
ననుభవింత మానంద రసామృతంబు.

కనులం గాటుకచీఁకటుల్ నెఱయఁ గీరిగంట నీవలోకించి నా
మనముఁ మానఁగరానిగాయములనొంపఁ స్వప్నమల్లోల చ
క్రనిదానా, పొడగట్టె దీవు? నను నింకం జిమ్మచీఁకట్లు వీ
ణనువాయించి వియోగగీతి లయ మొందంబాడనిమ్మొంటిగఁ.

సంధ్య.

అరుణుఁడు పశ్చిమాదిగిశిఖరాంగణముఁ డిగఁబాఁబువారిదో
త్కరశకలంబులఁ రుధిరకాంతులు పెల్లులరఁ దిశాంతముల్
పరఁగెఁ బరస్పరంబు నిరువాగుల వారలు ఘోర, రక్త ని
ర్ఝరముల, సంగళుండములఁ గ్రాలు రణస్థలు లట్లుదోఁచెడిఁ.

భారతవీరపుంగవులు భాస్కరతేజు లపూర్వ శౌర్యదు
ర్వారులుధార్తరాష్ట్రులును ఖండుసృపాలతనూజు లుర్వికై
ఘోరరణంబు సల్ప నటఁ గూలిన సైనికభగ్నకాయముల్
పేరిన యుద్ధరంగములలీలఁ జెలంగును బశ్చిమాశయుఁ.

క్షాత్రియుగంబునఁ భరతశౌర్య రమామణి వారికేళికిఁ
శత్రుల శీర్షముల్ జలజషండము గాఁగ విభిన్న బాహువు
చిత్రమృణాలవల్లులుగఁ జెల్వగు శోణితపూర్ణసంగర
క్షేత్రసరోవరంబు విలసిల్లెనొ నా నపరాశ శోభిలుఁ.

కాంచఁగనే జపారుచిరకాంతులు మెల్లన నెల్ల లీనమై
కాంచనదీధితుల్ దిశలఁ గ్రిమ్మఁ బురాతనభారతోర్వియా
సంచున జాళువా గనిగ సంపదలం దులతూఁగుచుండెఁ బో
యంచుఁదలంప హేమమయమయ్యె నజాండము చూడనందమై

ఎరలకు నేఁగు పక్షికులమెల్లఁ గులాయములంటి యాత్మురం
బఱచుచు వచ్చుటం గనఁగ భారతదేశ సువర్ణసంపదం
బరధరణీజనుల్ గని యపారముదంబున దానిఁ దోచుకో
బరుగిడి వచ్చిరో యనఁగ భావమునం బొడకట్టు వింతగన్.

అంతఁ గ్రిమ్ముగఁ గాంచనకాంతి దిశల
మఱుఁగ, నిబిడాంధకారంబు మల్లడించె
నతులభాగ్యంబు శౌర్యంబు నంతరింప
సొంపు దఱిగిన యార్యవసుంధర నటు.

ఎప్పుడు గాఢసంతమస మీవసుధ న్విడుఁ, బ్రాచ్యదేశ మిం
కెప్పుడు శోణితార్ద్రరుచి నింపులుచిల్కఁను, బాలభాస్కరుం
డెప్పుడు పూర్వమట్టుల రహించుఁ బ్రితాప సముజ్జ్వలంబుగా
నెప్పుడు మానునో జలజశత్రుఖలరాయిడి బంభరాళికిన్.

క వి.

వేగుజామున వికసించు విరులయందు
తేకు లెడలించు సంజ పూ రెమ్మలందుఁ
గావ్యమునఁ బోలెఁ బఠియింతుఁ గౌతుకమునఁ
బ్రకృతిసామ్రాజ్య పాలనా పద్ధతులను.

చటుల కల్లోల రసనల సాగరంబు
పవలు రేయి నాలాపించు పాటలందు
ననితర గ్రాహ్యధర్మ్యంబులై చెలంగు
విశ్వసృష్టి ప్రకారముల్ వినుచునుందు.

శ్యామలాకాశ ఫలకమునందుఁ దరళ
కాంతి వెదచల్లు తారకాక్షరము లొనర
విశ్వవైశాల్య బోధక విద్య నేర్తు
శర్వరీగర్భశాంతి యొజ్జగ విధింప.

గజురు తుంపరముత్యాలు కాన్క లిడుచుఁ
దరలు సెలయేటిపాటలో దాఁగియున్న
రాగతత్త్వంబు నామనిరాతుర్కిలందుఁ
గూయుకోయిలకడ నేర్చికొందు వనుల.

స్వీయచరిత రహస్యంబు వ్రాయఁబడిన
హృదయపుస్తకపుటముల ముదముతోడఁ
బ్రకృతి నామోల విప్పుఁ బ్రభాతరాగ
రంజితం బైన తూర్పుతీరంబు నందు.

కుసుమాశ్రువులు.

"కమలా, లెమ్ము కుటీరకుడ్యముల బంగారంపు లే బూతలం
గొమరారగ రచియించె సూర్యకిరణాంకూరంబు లిప్పట్టునన్;
సుమముల్ గోయఁగఁబొమ్ము, నాన్నజలముల్ జొబ్బిల్లునీర్తావివ
స్త్రీమణితో స్నానముచేసి వచ్చెడిని పూజాసక్త చిత్తమ్మునన్.

అని జనయిత్రి పలుకఁ విని యంతఁ గుమారిక లేచి దంతధా
వనమొనరించి బృందకును భక్తిఁ బ్రదక్షిణ మాచరించి చ
ల్లని మలగాలిసోఁకి యొడలం బులక ల్మొలకెత్తఁ బైటకొం
గును బిగియించి తోఁటకడకుం జనుదెంచె ననంటిడొప్పతోఁ'.

లేత పచ్చికతలలఁ జలించుచున్న
మంచు తుంపరముత్యాలు మగున నడచు
నపుడు నటునిటుఁ జిందఁగ నంఘ్రితలము
చలికి మొద్దువాఱెనొయన జలపరించు.

అరుణ మయూఖ రంజితములైన హిమాంబు కణాళి ముత్యపుఁ
సరములు ద్రెవ్విపో వరుసజాఱెడి పోలికఁ బూవు రేకులం
దొరఁగుటఁగాంచి యేమియునుదోఁపక యాకమసీ యు దృశ్యబం
ధురత మనంబునుగ్నమయితొయ్యలియాయనుభూతినుండఁగన్

అమ్మ కమలా, బిడ్డాన రావమ్మ యనుచుఁ
దల్లి పిలిచెనుగాని, నితాంత పార
వశ్యమున నున్న కమల యా పలుకులయిన
వినక తలపోయుచుండె నా విధములెల్ల.

ఎట్టులు చేతులాడునొకొ యీకుసుమంబులఁ గోయ? గాలువల్
గట్టెడు నశ్రీబిందులటు గాఁదెడుఁ బువ్వులనుండి మంచు బొ
ట్లట్టిటు గాలికిం గదలినప్పుడు, పువ్వుల మధ్యనుండి సొం
పుట్టగ నవ్వెనాఁ బ్రీకృతి, యుల్లము తాండవమాడు వేడుకఁ.

కన్నుల విందుసేయు సుమకాండముఁ దుంచి విచిత్రశోభలఁ
జెన్నొలికించు నీప్రకృతి చిత్తము నెత్తురులొల్కఁజేయ నే
నెన్నడుఁబూన; లేఁబొడుపుకొండలు సోఁకినఁ బులకరించు పూఁ
బిన్నల హత్యచేయఁ దలపెట్టుట కూరము నన్నుఁబోటికిఁ.

ప్రకృతి రామణీయకమును బాడువెట్టి
దైవపూజకుఁ దొడఁగెను దండ్రియే మొ!
ఆత్మకుసుమ సమర్పణం బొచరించి
వేదవేద్యునిఁ బూజింప వేడికొందు.

రెడ్డికులప్రబోధము.

రెడ్లుగాఁబుట్టిన ఋణముఁదీర్చికొనంగ
వీక్షించితిరె కొండవీటికోటఁ?

దలఁచిన యంతఁ జిత్తమున రోషము రేఁపు
కత్తుల కూపంబుఁ గాంచినారె?

రెడ్డివీరకుమార హృదయ రక్తంబులఁ
దోఁగిన రణభూమిఁ దొక్కినారె?

యాంధ్రశ్రేష్ఠ్యేందిర కకలంక భూషణం
బౌ రెడ్ల చరిత విన్నారె? యన్న

లార, యూరక రెడ్డికులాన జన్మ
మెత్తితిమఁటన్న నాదాయ మేమిగలదు ?
తల్లిమొగము నెఱుంగని తనయు లవత
రించియును లేనివారలే యెంచిచూడ !

సచ్చిదానంద దర్శనుఁడు వేమనయోగి
మనకులంబునఁ బుట్టెననినఁ జాలు;
షట్చక్రవర్తి సచ్చారిత్ర నిర్మాత
మనవాఁడెయన్న యాఘనతచాలు;

ఆంధ్ర వీరాంగన యైన నాయకురాలు
మన కులస్త్రీ యన్నమాటచాలు;
ఔదార్య ధుర్యాత్ము డనవేమ భూపుఁడు
మావాఁడె యన్న సంబరముచాలు;
నింక నెందఱెందఱనో యహీనయశులఁ
గాంచి లోకైక విఖ్యాతి గన్నయట్టి
రెడ్డికులపుఁ జారిత్రంబు శ్రేష్ఠమనుట
కేమి లోసంబుగలదు? మీరెఱుఁగరయ్య.

ఘనసైన్యంబులఁగూర్చి, బాహుబల వికాంతి న్వివేషించి ప
ద్మ నృపాలాళికి గుండెగాలముగ, విద్యానాథులై కొండవీ
టను నద్దంకిని రాణ్మహేంద్రపురిఁ గోటల్గట్టి శౌర్యంబునఁ
మును బాలించిన రెడ్డిరాజుల యశంబుల్ నేఁటికిం గాలవే?

మార్తర రాజ్యరమామణుల్ చెఱఁబడి
గోడుగుడిచిన చోటు కొండవీడు;
ఆంధ్రదేశ మతల్లి యలికంబునం దాల్చు
మండన తిలకంబు కొండవీడు;
కవితారసాలోల కల్లోలినిం దోఁగు
పండితాధ్యుల నాడు కొండవీడు;
ఖండితారాతిరాణ్మాడన మండితా
ఖండలచాపంబు కొండవీడు;

అట్టినేటను బెన్గోట గట్టి నట్టి
మేటిదిట్టలు మనతొంటి పోటరులెక !
నేటికిని రెడి వీరుల నెతురచట
శౌర్యసౌరభ్యములు వెదజల్లుచుండు.

అరివీరకంఠనాళాస్ర ప్రవాహంబు
గవిసి త్రుప్పెత్తిన ఖడ్గధార;
భూగర్భమున రక్తపూరవిలీనమై
విశ్రమించిన బాహువీర్య మహిమ;
కావ్యసంపుటబద్ధ గాథాశ్రయంబున
గ్రుక్కిళ్ళువోవు నకుంఠకీర్తి;
బహుకాల విశ్లేషభరమున శోషిల్లి
రమణవాసినయట్టి రాజ్యలక్ష్మి;
యింక నెప్పుడు పూర్వశౌర్యాంక సరణి
రెడ్డికులవీర దోర్బల శ్రీసమాశ్ర
యంబుగాంచి వర్ధిల్లునో ? యట్టి యుదను
గల్గునో ? మన కంత భాగ్యంబు గలదో ?
పోయిరివీరభద్రుఁ డనపోతమహీపతి వేమయోగియు,
బోయెను మల్లరెడ్డికవి, పోయెను గాటయవేముఁడుఁ, రణా
జేయ కుమారవీరులును జెల్లిరి; రెడ్డికులంబు డొల్లయై
పోయెసటన్నలాఘవము పొందనికీతి యశంబునిల్పుఁడీ!

పోయి రేగాని వారల భూతినుండి
రేఁగుచున్నది వెండియు రెడ్డిశ క్తి;
యిఁక నొకమాఱులోకంబు నెల్ల నాత్మ
దివ్యతేజంబున న్మించి తేల్పఁగలదు.

పచ్చినెత్తురుటలల్ పై రేఁగు రణభూమి
జయనావ నడిపించు శౌర్యలక్ష్మి;
మోహనసౌరభ్యము ల్వినాళింపంగఁ
గవితాలతాంగితోఁ గలయునేర్పు;
కీర్తివల్లికలు క్రిక్కఱిసి దిక్కులకల్లఁ
గృతులందుకొన్న సాహిత్యరక్తి;
చేయొగ్గి యర్థులు జేపెట్ట సర్వస్వ
మైన నిచ్చెడు నుదారాశయంబు;
హోమధూమావృతం బగ్నిహోత్రమటుల
సన్నగిల్లియుఁ, జానదు-చావలేదు
ఇప్పటికిరెడ్డి కులమందు; నింకఁ జావఁ
బోదు మననెత్రుకడపటి బొట్టువఱకు!
కొండవీటి దుర్గంబునఁ గ్రుంకినట్టి
రెడ్డిసూర్యుండు కాళరాత్రిని దరించి
యభినవాంశు ప్రసారంబు లలరుచుండఁ
దూర్పుదిక్కున నల్లదే దోఁచువాఁడు!

అనుమానంబొకయింతలేక గనుఁడీ, యీవచ్చు బాలార్క-బిం
బ నవాంశుల్ ఘనమాలఁ జీల్చికొని సైఁపత్రానికాంతిచ్చటం
గనులంగట్టుఁ; బ్రబోధగీతము లుషఃకళ్యాణి తారస్వరం
బుననాలాపము సేయుచున్నయది పెంపుంబొందనుత్సాహముల్.

వీడిపోయిన తుత్తులు బిగియఁగట్టి
హృదయమందుఁ బ్రతిధ్వను లెసఁగునటుల
వీణసారించుచున్నాఁడు ప్రియసుతుండు
లెమ్మనిద్దుర, రెడ్డికులమ్మ, యింక.

అరుగో! యీర్ష్యపథంబునంగనుఁడు, దివ్యాకారముల్ దాల్చి యో
త్తరి రమాకాంతులు, రెడ్డివీరులు రణోర్వీ దేహములీ్వడి ని
ర్జరలోకంబునసౌఖ్యముల్ వొరయు స్వార్థత్యాగు, లానందని
ర్భరచిత్తంబులఁ బుత్రులంగనఁగఁ జేరన్వచ్చి, మందారపు
ష్ప రసౌఘూకుల బాభరారవ మిళ ద్భవ్యామలాశీ రవం బు
రహింపఁ వెదజల్లువారలు సుమంబుల్ మోద బాష్పార్ద్రముల్

నేఁడుపవిత్రవాసరము నిర్మల చిత్తముతోడ నంగఱు
గూడి కులాభివృద్ధికొఱకుం బనిసేయఁగదీక్షఁబూని మీ
వాడలఁ బల్లెలఁ నగరవాటికలందుఁ బ్రబోధగీతముల్
పాడుఁడు, కంకణాలు మణిబంధములఁ ధరియింపుఁడర్థిమై

ధనదాన్యంబులుపాల్యభోగములువిద్యాబుద్ధులుం గీర్తియు
న్ఘనశౌర్యంబు నుదారతాగరిమ చక్కంగల్గి తంగేడుపూ
చిన చందాన సతంబు నూత్నరుచులం జెన్నారుతర్వవిశ్వమో
హనమై రెడ్డికులంబు సర్వజన నిత్యానందసంధాయిగ౯!

సోదరీస్మృతి.

చెల్లెలా, నీవుస్వర్గమ్మునఁ జేరి కొన్న
వత్సరంబులు గడచియుఁ బ్రీకృతియందు
నీదుచిహ్నంబు లెల్లెడ నింపినావె
యనుదినంబును నాకు దర్శన మొసంగ?

శారదాంబుదమాలిక సడలిపోవఁ
గళలుడిగిన శశిరేఖఁ గాంచినంతఁ
బూ త్తిగుడ్డలు దొలఁగింపఁ బొనగు నీదు
నాస్యబింబము తలఁపున నవతరించు.

ప్రత్యూషంబున మంచుతుంపరలతోడ,
విచ్చు పన్నీటిపువ్వు సేవించినంతఁ,
దల్లికౌఁగిట మురిపెంబు వెల్లిగొలుపు
నీదు ముద్దుమోగంబు వర్ణింపఁజేయు.

సందెవేళలఁ బలుచని జలదములను
బూతపూచెడి చెంగావి పూలసారు
నవ్వునెడ నీను చెక్కుల నాట్యమాడు
కాంతిమంజుల మటు నాకుఁ గానిపించు.

భ్రాతికంపు సంబంధము వాసియును ని
రంతరాధ్యాత్మిక ప్రణయంబు మనలఁ
గడవరాని బంధంబులఁ గట్టివై చె,
స్వప్నవీథికి వచ్చెదే ప్రతిదినంబు!

కోయిల.

పైరుకోఁతలఁ గప్పించి పల్లెచెలులు
కొంత విశ్రాంతిఁ గొన్నారు, కోయిలా, ర
సార్ద్రికంఠంబు నెత్తి గానామృతంబుఁ
జల్లుమా వారిమనములు చల్లవడఁగ.

చిత్తరంజక రాగనిశ్రేణి వైచి
దివ్యగానంబు భూమికి దింపరావె !
తంత్రు లెడలిన వల్లకీదండ మటులఁ
గూజిత విహీనమై తోఁచు గున్నమావి.

నీవు లేకున్న గగనవనీ సికుంజ
తలములును బాడుపడినవిధానఁ దోఁచు !
నేడ కేఁగితో కోయిల యెమ్మెలాఁడి ?
పాడరావమ్మ, యొకమాఱు ప్రణయగీతి.

తేనెలూరెడి నీపల్కఁ తియ్యఁదనముఁ
గోరి విరహులపోలికఁ గుందువారు
కవివతంసులు; వాసంతకాల లాంఛ
నంబవయి రావె కోయిలా, సంబరముగ.

స్వాతంత్ర్యరథము

అబుదంబుల నమృతపూరంబు లొలుక
నిందీచాపంపుఁ దోరణ మింపుఁగులుకఁ
గారుమెఱుఁగులు నెల్లెడఁ గడలుకొనఁగ
వెడలె స్వాతంత్ర్యరథము విన్వీథియందు.

జలధరమాలఁ జీల్చికొని, స్యందనకాంతి నభోంతరాళ ము
జ్జ్వలితముచేసి, యంధతమసంబులు వాఱిన మూలనైన శో
భల ననలెత్తఁజేయుచుఁ బ్రభాతవిభాకర బింబమట్లు సొం
పిలుచు నవీనజీవనము వింతగ నింపె సమస్తసృష్టిలోఁ.

ఆరథమందు దీప్తివయిమై కనుపట్టె నిజప్రభావ దు
ర్వారపవిత్రమూర్తి కనుపండువు సేయుచు, ధర్మజీవనా
కార మొ! శాంతిబింబ మొ! యకల్మష సత్యనికేతనంబొ! సం
సారఫలస్వరూప మొ!ప్రజాహృదయంబొ!యన్న వెలుంగుచున్

ఒకచేత రుధిరంపుఁ బాత్రమును, వేఱొకయంటఁబీయూష పా
త్రికయుం గైకొని సభ్యతామిషమున దేశంబులందెల్ల నిం
తకు ధర్మంబులు గాఁగ నెన్నఁబడు నన్యాయంబు లీనాఁటితో
వికలంబై చనుఁగాక యంచుఁ గరుణావేశమ్ము దీపింపఁగ.

పచ్చినెత్తురు నమృతంపుఁ బాత్రఁబోసి
దివ్యదుగ్ధంబుగా మార్చె దేవిమహిమ,
హాలహాలగర్భమండైన నమృతరసము
సంభవించు నటు చిలఁ జూటనేమొ!

నిలువను స్యందనంబు ధరణీపతిపాలన దండభీతిచే,
నిలువ దనాథబాష్పములు నిల్చిన పల్లపునేల, మోసగిం
పుల మఱపించు కించుఁదనపుం జతురాత్ముల కాఁగఁబో దన
ర్గళజవమొప్ప నేఁగెడిని గన్నులకుం గనరానిచోటికిన్.

పూర్వసింహాసనంబులు, పోర్గిజలంపు
మణిమయ కిరీటములు భోగమందిరములు
చక్రిసంఘర్షణంబునఁ జదిసిపోయి
యవి యివి యనంగరాక రూపఱెడు నేఁడు.

లేవు దివ్యతురంగముల్, లేవు కరులు,
పర్జలె యా తేరుమోకులఁ బట్టువారు;
వాయుజవమునఁ దారకాధ్వమున నేఁగు
నంతరాయశతంబులనైన దాఁటి.

తేరుజాడల నెత్తురు పాటిపాటి
బంగరుంబంటఁ బండించె బక్క-నేలఁ;
జక్రనేములు దాఁకిన స్థలములెల్ల
సస్యలక్ష్మికిఁ గళ్యాణశాల లయ్యె.

స్యందనాసీన యగుదేవి 'శాంతి శాంతి'
యనుచు మంజులగానమ్ము నలరఁజేసి,
నవ్యనటుత్ర్ వీణాస్వనమ్ములందు
మేళవించెను జనులు విస్మితులు గాఁగ.

ప్రణయాహ్వానము.

చెలియా, వెన్నెలబైల మంచుతడిఁ బూచీపూవకున్నట్టి పు
వ్వులనెత్తావులు మోచిమోచి నిడియూర్పులోవ్వు నుద్యానకో
మల మందానిలపోతముల్ మనల సమ్మానింప వాతాయనం
బుల డాయంజని ముద్దుఁగౌఁగిలి సుఖంబుంగూర్చి సేవించెడిక.

చదలుపండిట వెన్నెలజాజితీవఁ
జక్క-లను పూలుపూచి యో సుందరాంగి,
పరిణయమోహనమైన యీ ప్రకృతినెల్ల
సురభిళోచ్ఛ్వాస వీచుల సొగయనూఁచు.

పరిసరోద్యానమునఁ జూతవాటియందుఁ
గలరవంబులు సల్పి పికద్వయంబు
నిస్తరంగ సరస్సటు నెగడురాత్రి
గర్భ నిశ్శబ్దతకును భంగంబుఁగొల్పు.

చందికాముగ్ధ శర్వరీఛాయలందు
జీవలోకంబు సుఖసుప్తిఁ జెందుచుండఁ,
గవిమనంబును బ్రికృతియుఁ గలయుచుండఁ,
బోదమా కాంత, సెలయేటి పొదలదరికి?

పులుఁగులు గూళులం జెదరిపోయినతొక్కలనొత్తికొంచు గొం
తులను బరస్పరంబు బిగితోఁ బెనవైచెడివేళ, నెప్పుడుం
దెలుపని హృద్రహస్యములఁ దిన్నగవీనుల విందు సేయ నో
జెలి, సెలయేటి సైకతముఁ జేరుదమా మనకేలియూఁతలన్?

జిలిబిలి కమ్మగానములు చేసెడి యాసెలయేటి యొడ్డునన్
బులకల విస్తరిల్లి నునుఁబోడిమిఁ జూపెడు నీను బుగ్గలన్
దొలఁకెడి సిగ్గుడాలుఁ గడదోఁపని ముద్దులఁ గుమ్మరించి య
వ్వల మధురోక్తులఁ గడగివైచెదఁ గోమలి, రమ్ము మెల్లగన్.

కొండవీడు.

సాంధ్యరాగాంకితాంభోద శకలచయము
లనెడి కీలల నిర్మగ్నఁ డయ్యె నినుఁడు;
శర్వరీకాంత కుంతలచ్ఛాయఁ బొందు
నెలవుకొనె విషాదపు రామణీయకంబు.

కొండవీటి దుర్గంబునకు న్నమీప
మున నొకానొక కేదారమునఁ గృషీవ
లార్భకుండు దున్నుచుండి సూర్యాస్తమయము
గాఁగఁ దలపోయుచుండె నాగలిని విప్ప.

ఇటుతలపోసి, పూనుకొను నెద్దుల నిల్పుఁగ మేడి నూనినం
తట మొనకట్టు లోఁదవిలి ధారుణిఁ జీల్పుఁగ నంసు వెండిసం
పుట మటు పుస్కఁ పైకుబుక భూతమటంచును గేకవైచి య
చ్చటఁ బనిసేయుతండ్రిఁ దనచక్కిఁకి రాఁబిలిచెఁ భయంబునఁ.

తనయుని వెట్టికేకలకుఁ దందరలాడుచు వృద్ధుఁ 'డేమిరా?'
యని పరుగెత్త సీరపథమంచునఁ బుస్కఁనుజూపి బాలకుం
డను: 'నిదియేమితండ్రి? తలయాకృతిగల్గిన రాయి దున్నుచుం
డిన వసుధార్ద్రిగర్భము వడి న్వెడలెం గనుఁగొమ్ము' నావుడుఁ:

కృషికుఁ డంతటఁ బున్ఱ-ను గేలనె త్తి
యశ్శ్రీధారాభిషేకంబు నాచరించి,
భయమునను సంభ్రిమంబునఁ బఁబుకకున్న
తనయునిఁ గాంచి గద్గదధ్వని వచించెఁ:

'మాతృదేశపరాయణ మానసులయి
సలిపి రిచ్చోట రెడ్డివీరులు రణంబు;
క త్తిగంట్ల సమూల్యర క్తంబు దొరఁగి
కీర్తివల్లిక పాదు క్రిక్కిఱిసి నిండ.

'శ్యామలాకాశవీథి నక్షత్రిము లటు
కాలవాహినీతటములఁ గానిపించు
రెడ్డివీరకుమార చరిత్రిపాద
చిహ్నములు, మృతశౌర్యంబు చివురువెట్ట.

'అరివీరుల్, పులిగర్జలఁ విని కురంగానీకముల్ కాసనాం
తరముం జొచ్చెడుపోలిక రణమునఁ ధైర్యంబువోనాడి యే
ర్తెఱఁ బర్వ, భుజవిక్రిమంబు బలముఁ దీపింపఁ బోరాడి కీ
ర్తి రమం గాంచి ధరిత్రిగర్భమున శాంతింబొందువారల్ నృపుల్

'అట్టిశూరాగ్రణ్యులయందు నొక్క
పురుషుశిరముగఁ దోఁచు నీపున్న తనయ,
దీని వీక్షించినంతనే స్తిమితమైన
నాదు రక్తంబు సైత మున్ముగఁ బాఱు.'

అనవిని బాలకుండు, 'జనకా, మనవారలెవారు? వారికిఁ
మనకును బూర్వ మెన్నడఁయినం గలచుట్టికంబుఁదెల్పుమా'
యనఁ,దలయూఁచివృద్ధుఁడు:'దిగ్ధ్రములన్నలమయ్యోఁజోఁకటుల్
మనముగృహంబుసేయునెడ మార్గమునఁ వచియింతునంతయున్'

అని యెద్దులఁ బోఁదోలుచుఁ
దనయుఁడును దాను నిఁటిదారి నడచుచున్
మును గొండవీటి నేలిన
జనవంద్యుల రెడ్ల పూర్వచరితలు వినిచెఁ.

'పూర్వవీరుల ధమనులఁ బొంగినట్టి
రక్తపూరంబె మనలోనఁ బ్రజ్వరిల్లుఁ
గాని, కాలభరంబునఁ గండలెల్ల
శాంతకర్షకవృత్తి దాస్యమునఁ దవిలె.

కత్తికి నడ్డులేక దిపు ఖండనలీలల నారితేరి భూ
పోత్తములఁ యశంబు గని యుర్వినిఁ బాలనచేసినట్టి రె
డ్డి తఱి సీరచోదకపు వృత్తిగ్రహించిరి; పోటుకత్తులున్
నెత్తుటఁ ద్రుప్పవట్టి చెడనే చెడె శూరత యంతరించుటఁ!

'పరవీరావళి హృత్పుటంబులను జీల్పఁ శక్తిమంతంబులై
దురమందుఁ మెఱుఁగట్లు శోభిలిన కత్తుల్ నేఁడు ధూపాంతర
స్ఫురణఁ సీరములందుఁ గట్టుగ నేపుఁ సొంపుఁ బోనాడి యీ
ధరణీగర్భముఁ జీల్చుచున్నయవి శాంతప్రక్రియంగోరుచుఁ!

'ఒక్క క్షణంబునఁ గగన ముల్లసితంబుగఁ జేసి యుల్క వే
ఱొక్క క్షణంబులో మఱుఁగునోజగ రెడ్ల ప్రతాపవహ్ని న
ల్దిక్కులనిండి యాంధ్రమహితేజము నిమ్మడిచేసి, మోసపుం
డుక్కు లెఱుంగకుంట నకటా ! యలకత్తులఁ బాపఁజెన్నఁ బెఁక.

ఇటులఁ జెప్పెడినంతలో నిల్లుసేరి
యెద్దులను దొడ్డిదోలిరి యిరువు రపుడు;
కొడుకు మనమున నిసియెల్లఁ గొండవీటి
స్వప్నమేతప్ప మటియొండు స్మరణలేదు.

కవితాప్రణయిని.

"సరస కవిత్వ శారద, నిశాముఖచుంబి సుధాంశుమండలీ
కిరణతతుల్ శరజ్జలద కీర్ణములై మెలమెల్ల దిక్కులన్
నెఱసెడి రాత్రివేళ రమణీయ సముజ్జ్వల తారకావళీ
భరిత సభంపుఛాయలఁ గృపామతిఁ జేరెదె నన్నుఁగూడఁగన్?

"కలయన్ స్వర్గమునంను నీను రుచిరాకారంబు వీక్షించి చం
చలమై ద్రిమ్మరు నామనంబు నినుఁ గాంచం గ్రమ్మఱం గోమలీ,
కలకంఠంబులు గూసినం, గిసలయాగ్రంబుల్ పిసాళించినన్,
వలపుంజిలెఁడిపూవు పూచినను నీ నామంబె చింతించుమా.

"పల్లవకోమలంబులగు పాదము లీవలమెట్టుచుండు నా
చల్లనిచప్పుడుల్ హృదయ సంచలనంబుల శబ్దమట్లు రం
జిల్లఁగఁ జేయునుల్లమును; సిగ్గగు నా ప్రణయంబుఁదెల్పికోఁ
బల్లవపాణి, నీకృపకుఁ బాత్రుఁడనంచుఁ దలంచి వేఁడెదన్.

"తళుకుఁబంగరుఁటేటి సైకతములుం దావుల్ గుబాళించు పూ
వులగుత్తుల్, వెదచల్లు పుప్పొడులసొంపుం జిలుకఁ నీపాదచి
హ్నాల వీక్షించి ప్రమోదబాష్ప సలిలస్నాతంబులంజేసి ము
ద్దులు వర్షించితిఁ జంచలాక్షి,మదియందుం బ్రేమ చిప్పిల్లఁగన్.

'నీవు వసియించుసీమకు నేనుగూడ
వచ్చెదను వేగఁ గొనిపొమ్ము వలపులాఁడి,
శీతలామృతవర్షంబుఁ జిందు నీదు
సరస వీక్షా ప్రసాద భిక్షుంబు వెట్టి.'

అని యువకుండుపలుఁ విని, యాకవితాలలితాంగి ముద్దు మోమునఁ జిఱునవ్వుదొంతరలు పొంపిరివోవఁగఁ బాణిపల్లవంబున వలిపంపుఁబయ్యెదను బొల్పుగనొత్తుచుఁగాలియందె ఘుల్లని రవళింప నేలపయి నల్లనఁ దా బొటవ్రేలు రాచుచుఁ:

వలపుల తేనెతుంపరలఁ బచ్చనిమోసులనెత్తు చిత్తపుం
గలఁతను దోఁపనీక కలకంఠమునా వచియించెఁ 'మోహనా,
పలికెదవోయి నీప్రణయబంధము; నెవ్వఁడవీవు? స్వర్గపుం
బొలముల సంచరించు మముబోఁటుల సంగతిఁ గోరివచ్చితే?

'నాదు బహిరాకృతిఁ గని యానందవార్ధి
నోలలాడిస వారెందరో గలారు
గాని, యెడలేని ప్రేమ శృంఖలలఁ జికిఁ
నామనముఁగొన్న ప్రియులు గానంగ నరుము.

'అవనిపై సంచరించు నీవంటివారు
దివ్య నక్షత్రమండలిఁ దిరుగఁగలరె?
అందరానిఫలంబుల కాసయేల?
పొమ్మ్ము, ననుఁబోలువారు మీభూమిఁ గలరు.'

అనవిని, యీ యువకుఁడు 'కా
మిని, యిట్టులఁ ద్రోసిపుచ్చ మేలే? నీకై
యనురాగవశత నెట్టుల
దినములు గడిపితినో దానిఁ దెలిపెద వినుమా.

'అప్పుడైన నీహృదయంబు నందుఁ గొంత
నెనరు గల్గి నన్నేలెదో చనవులాఁడి,
వినియు నీప్రేమకుం దగ ననుచు భ్రుకుటి
భంగమాత్ర నసమ్మతిఁ బయలుపఱతో.

'కవితాకోమలి, నీమనం బిడక యీకారంబుఁ గాన్పించి నీ
తవలీలల్ పచరించి నాప్రణయగంధమ్మ్మీక వృథాపుచ్చెదే?
యువకుండ న్మధురార్ద్రచిత్తుఁడను స్నేహోల్లాసధుర్యుండఁ బ్రా
భవకాంక్షీక ననుమోసగించి యిరుగ భావించితే నిర్దయ?

'ప్రత్యూషస్సుల నూత్నపత్రములు విచ్చి
విమల హిమబిందువులు రాల్చు సుమ వితతుల
తోడఁ బ్రమదాశ్రువులు వీడి పాడుచుండుఁ
గలికి, నీమనం బంచెడు గానములను.

'సండెమబ్బుల చిఱువేరు చాయదీసి
పండువెన్నెల పసరునఁ బదనుచేసి
తరుణి, నీపట్టు ముసుఁగు నద్దకమువైవ
విఫల యత్నంబులం జల్పి వెట్టినైతి.

'పారిజాతపుష్పంబులు పవనహతిని
మృదులతృణముల రాలెడునెడల, నీదు
చరణవిన్యాస కోమల శబ్దమనుచు
నడుగుగుర్తులఁ బలుమాఱు నరయుచుందు.

'సాలెగూళ్ళల ముత్తెంపు సరములటుల
లేఁతగాలికి నల్లఁ జలించు మించు
నీటిబొట్ల మాలనుగట్టి నీదుమెడను
వైవఁ దలపోసి యెగతాళిపడితి చెలియ.

'గాఢ నిశ్శబ్ద శర్వరీ గగనమంసు
నీవు వలికించు వల్లకీ నినదములను
వినుచుఁబ్రమదాశ్రుపూరంబు కనులఁదొరఁగఁ
గాంచుచుందు గభీర నక్షత్రవీథి.

'వలపులు పండుపండమికి వంపురు చుండెడు చిత్తమంసు నె
త్రు లొలుక నడ్డుమాటలనుతూపుల నొంచెదెయాత్మహత్యకుం
దలకొన దారిఁజూపెదవె? ధర్మమె నమ్మినవాని మోసగిం
పుల వలయించి చంప? నినుబోఁటికి నింతటికూర్చిత్తమే!

'గ్రామవాసిని, ఎఱుఁగను గైతవంబు,
ప్రకృతి తల్లి స్తన్యంబునఁ బ్రబలినాడఁ,
బొలములు విహరించుచుఁ బ్రొద్దుఁ బుచ్చుచుంను,
నట్టి నాముద్దువలపును నరయలేవె?'

అని యువకుండు పలుఁగ రసార్ద్రమనంబున రేఁగుభావముల్
దొనికెను బాహ్యరూపములతోననఁ బ్రార్థన కొప్పికోలుగాఁ
జనవుమెయిక్ మృణాలసదృశంబగు బాహువులెత్తి ప్రేయసుం
దన కవుఁగింటనొత్తెఁ గవితా లలితాంగి విముగ్ధచిత్తయై.

ద్రౌపదీసందేశము.

సంజయా, యింకఁజాలు నీశాంతిమార్గ,
మడవిఁ బడరాని యిడుమలఁ బడితిమయ్య;
బోధలొనరించి హక్కులఁ బులిమిపుచ్చి
నిన్నుఁబంపెనె కురురాజు నేర్పుతోడ.?

వగచినట్లుండవలయును, వాని యాలి
తాఁడు తెగవలెనున్న విధాన నీవు
పూర్వకష్టంబులకు సానుభూతి చూపి
తేనెపూసిన కత్తిని దింపఁదలఁతె.

కపటమార్గంబులం బన్ని కనుల మూసి
రాజ్యభాగంబుకొన్న ధైర్యంబు కతన
నేఁడు సైతము మాటల నిదర్శపుచ్చి
వనికి వెడలింపఁ గుట్రిలు పన్నువారె?

మున్నటి దినాలు గావివి, మోసములకుఁ
దవిలి తలయూఁచునే నేఁడు ధర్మరాజు?
పరిభవానల కీలలు పాండుసుతుల
హృదయముల రగిలింపవే రేపుమాపు?

వను సభలోని కీడిచి, కన న్వినరాని పరాభవంబుచే
పినఁ గనులారఁ గాంచియు నిసీ! పతులేవురు ధర్మబద్ధులై
మును పగఁదీర్పకుంటఁ గురుభూపతి మమ్ములఁ జులకఁనాడెనం
టు! నిరత మొక్కరీతిఁ జనునా మనకాలము సంజయా, యెట్ట?

అంతంబొందెనె పాండుపుత్ర దృఢబాహాశక్తి రోషంబు? దు
ర్దాంత ప్రక్రియ వైరివీరమథన ప్రారంభ కౌతూహాల
శ్వాంతుల్శాంతులుగారు, కాలమెపుడో వచ్చుంగదాయంచు న
త్యంతాసక్తిఁ బ్రతీక్షచేసెదరు శౌర్యాలంబులౌ మత్పతుల్.

రాయబారంబులేల యీరచ్చలేల?
పాలుఁగొనక శాంతింతురే పాండుసుతులు?
ఊరకిమ్మన్న నిచ్చునా యుర్వి నృపుఁడు?
పిల్లిశాపంబులకు నట్లు ప్రిదిలి పడునె?

తెలుపుము సంజయా, విరటుధేనువులం బరిమట్టువేళ ను
జ్జ్వలభుజవిక్రముల్ కురునృపాలవరుల్ చవిగొన్న పార్థుపూ
పుల దొనలింక రిత్తవడిపోవవు; గాండివి చిత్తమట్ల వై
రుల రుధిరంబుఁజూఱగొన రోషముఁ గ్రిక్కుఁశరంబులేనియ్యెడ.

రాజ్య మేనాఁటికిని వీరభోజ్యమనుచు
జనులు పలెఁడిమాట నిశ్చయము సుమ్ము,
పరమసుఖములఁ దులదూఁగు నరవరుండు
పిలిచిరాజ్యంబులిచ్చునే భిక్షకులకు?

బొల్లిమొగాలపైఁ జెమటబొట్టులు గ్రిమ్మ నురక్షతంబుల
బెల్లుగ నెత్తురోడికలు పేర్చఁగ మిమ్ము పృథాసుతుండు వి
ద్యుల్లతికాభబాణములఁ దూల నదల్చి వధించుదాఁక మీ
యుల్లము రాజ్యభాగమున కొప్పునొయెప్పుడొ సూతనందనా.

వైరి విభీషణాకృతిని వాయుసుతుండు గదఁ ధరించి దు
ర్వార మదేభ మబ్భవనిపైఁ బహురీతిఁ గుమార్తినాథులం
బేరు దలంపరానియటు పీనుఁగుపెంటలు సేయునప్పుడై
నా రవయేని నెంతురె మనంబునఁ బొండుతనూజశౌర్యముఁ?

కవలనఁ బిల్లవారలటుగాఁ దలపోయుదు రేమొ! మీ పం
గవిసిన యప్డె వారి భుజగర్వము శౌర్యముగానవచ్చు; మ
బ్బు విడిచివచ్చుసూర్యుని సముజ్జ్వల తేజమునాఁగఁ జూడఁగా
నెవరును జాలరయ్య రణమేడ్తెఱ సల్పెడి బాలవీరులన్.

ఉత్తమాటలనేమి ప్రయోజనంబు?
అవని యొసఁగుటో, లేకున్న నని సలుపుటో
చెప్పిపంపుఁడు; నామేన జీవమున్న
దనుక సంధియత్నంబులు దలఁగుఁడయ్య.

దుర్యోధనుఁడు.

రాజరాజ దుర్యోధనా, రాజ్యలక్ష్మి
నట్టనడియేటియందు నీపుట్టిముంచె
నయ్య, విధి తిరస్కారంపు టవధిలోలె
నీవు నంత్యపతన మింత నీచమగునె!

ఏలితి వీ ధరావలయ మెంతటినీతుల కేని గుండెలో
గాలముగాఁగ, వైరిబలగంబులకున్ యమదర్శనంబుగన్;
పాలకుఁ బోరువెట్టి పసిపాపలు 'వచ్చెను రాజరాజ' నన్
డోలిక నిద్రిపోదురు కడున్వెఱపెత్తఁగఁ బేరువిన్కలిన్.

ఎఱుఁగవె భీతియన్న 'నదియెట్టల నుండు' నటంచుఁ బల్కఁ నీ
వెఱవవు, వికృమక్రమము, వీర్యము నెక్కడపోయెనోయి? యీ
సరసున డాఁగినాఁడవు? విచారము లేదె? యశంబుకన్న న
శ్వరమగు ప్రాణముల్ మధురసంబులె? భారతకీర్తి నెంచవే?

హృదయము గోసియిమ్మనినఁ బ్రీతిగ నిచ్చెడుప్రాణమిత్రుఁడే
యదవదలేక నీకయి రణావనిఁగూలిన కర్ణయోధ నీ
మదిఁ బొడకట్టఁడే? యిటుల మాన్యతపోవిడి తుచ్ఛజీవమున్
బదిలము సేయనేల నరపాలక, వంశయశంబు నెంచుమా.

ఎంతకాలంబు బ్రతికిన నెప్పుడైన
మరణమొందక మానఁడు మానవుండు;
క్షత్రియుఁడు వ్యాధిబాధలఁ జచ్చుకన్నఁ
గత్తిపోటుల మడయుటే కరముప్రియము.

సాటిలేని విరోధులఁ జదిపినట్టి
పరభయంకర గద చేతఁ బట్టినావు;
లెమ్ము లెమ్ము, దుర్యోధనా, లెమ్ము లెమ్ము
క్షత్రియత్వము రూపింప శక్తిలేదె?

ప్రవహింపదే నీదు రక్తనాళంబులఁ
బూర్వుల శోణితపూర మిపుడు?
ప్రజ్వలింపదె నీదు భావకుండంబున
నవమానరోష హోమానలంబు?

తీఱనే నేఁటితో దిక్కులవిలసిల్లు
భారత క్షత్రియ వంశకీర్తి?
గొడ్డువోయెనె నేఁడు కురురాజ్ఞి గాంధారి
కదనవీరశతంబుఁ గన్నతల్లి?
లెమ్మ్ము, దుర్యోధనా, యింక లెమ్ము లెమ్ము,
సరసితటమున నున్నారు సమరకాంక్షు
లైన పాండవేయులును మురాంతకుండు;
ప్రాణములపైన మోహంబు వదలుమయ్య.

ప్రాణమిత్రుండు కర్ణుండు స్వర్గమేఁగె;
సంహశయ్యను గాంగేయుఁ డస్తమించెఁ;
గొడుకులును దమ్ములునుగూడఁ గూలినారు;
అంత యభిమానమే దేహమందు రాజ?

* * *

గెలిచితివా యకల్మషపుఁగీర్తియురాజ్యమునబ్బుఁ, బ్రాణముల్
దొలఁగితివా నిలింపపురి తోఁటలలో విహరింతువయ్య; శూ
రులకు రణంబు పండువు; విరోధుల గీటడగించి సర్వభూ
వలయము నైనఁ జావదిన భారతరాజ,గ్రహింపు మిత్తఱిన్.

* * *

రాధయుత్కంఠ.

చల్లని పన్నీట జలకంబులాడి
యగరుధూపము వెట్టి యలకంబులార్చి
నుదుటఁ గస్తురి బొట్టు కుదుటుగాఁదీర్చి
కన్నుఁదమ్ములఁ గొత్త కాటుక దిద్ది
గోరంటపూగుత్తి కొప్పునం దురిమి
కమ్మతావులనీను కలపంబునలఁది
పొడికప్పురంబులఁ బడకింటఁ జల్లి
పాన్పుపైఁ బువ్వులు పఱపుగాఁ బఱచి
యేలరాఁడో సామి యిం కేలరాఁడో
యనుచుఁ బొరము నానుకొని వేచియుంటి.

*　　*　　*

స్వాంత మాలస్యంబు సైరింపలేక
వేదనాభరమున వీ్రలంగఁజొచ్చెఁ
గనికని దారులు కన్నులు నొచ్చె
నాసామి కృష్ణుండు ననుఁ గాంచరాఁడు.

*　　*　　*

సంజకెంజాయలు శమియించిపోయెఁ

బత్తులు గూళ్ళకుఁ బరుగిడసాగె
మందల కావులు మరలిపోయెడిని
వేణుగానంబులు వీనులసోఁకె
కోయిల కొమ్మావి గుబురులోఁ గూసె
సందెచీఁకటి పొగ చదలావరించెఁ
జుక్కల రసగుండ్లఁ జొంపంబు లలరె
నేలరాఁడో కృష్ణుఁ డింకేల రాఁడో!

* * *

కప్పురపుం దివ్వె కడముట్టవెల్గె
బాన్పుపైఁ బువ్వులు వసివాళ్ళువాడె
మంచిగంధపుఁబూఁత మైఁ జిట్లిపోయె
నిద్రిమాంద్యమ్మున నేత్రము లొమ్మగిడెఁ
బడమటి దెసకేఁగు నుడు గణంబులను
గనుచు ద్వారముకడఁ గన్నుగూర్కితిని.

* * *

నాసిగ్గు పుచ్చంగ నలిన బాంధవుఁడు
వెయ్యి దివ్వెలతోడ వెలుఁగుచు వచ్చె.

* * *

కూరుకలేమిని గన్నుఁగొన లెట్టివాఁడు
బొరలుచిట్టిన మేనిపూఁతలు రాలఁ
జెమ్మట ముత్యాలు చెకిళ్ళజాఱ

ఘల్లుఘల్లని చేతిగాజులుమోగియ
మ్మజ్జిగ జిలుకుచు మధురగీతములఁ
గాంతుఁ డొనర్చిన కఠినంపుఁ జేతఁ
దుమ్మెదపైఁ బెట్టి దూఱుచునుండ
నాముద్దు కృష్ణుండు నావెనకనిలిచి
ముసిముసి నవ్వుల మురియుచునుండె.

* * *

వేచియుండిన యప్డు విభుఁడధుదేఁడు,
వేసవివానల విధముగా నతఁడు
కలవలె వచ్చును గనిపించిపోవు.

ఏంత మోసము!

బాటసారి

చీలుదారులఁ గూర్చుండి చిన్నదాన,
కన్నులను నీరు నించెదు కరుణ మొలుక,
నేపథంబున నేఁగ నీ కిచ్చ గలదు?
ఇరులు గ్రమ్మకమున్నె నిన్నిల్లు సేర్తు.

చెట్లనీడలు విరివియై చేరెఁ దూర్పు;
సంజ కెంజాయ పడమటఁ జక్కనలమెఁ;
బైరుకోఁతల కేఁగిన పల్లెపడుచు
లింటి కరుగుచుఁ బాడువా రేలపాట.

గాలితాఁకున వెన్నెలు కదలునపుడు,
తిరుగఁ బాఱిన వరిచేలు తీయు రాగ
మదిగొ! వినఁబడుచున్నది, యలల మర్మ
రములు సంధ్యా ప్రశాంతగర్భమునఁ బోలె.

యు వ తి

గోపికామోహానుఁడు నందగోపసుతుఁడు
వచ్చు నీదారి నని సఖి పలుక వింటిఁ;
బొద్దువొడుపున నుండి యీపొన్నకింద
వేచివేచి యీదారులు చూచుచుంటి.

రత్నఖచిత కిరీటంబు రాజుశిరము
నందు వెలుఁగొందుచుండు నటంచు వింటిఁ,
బట్టుపీతాంబరము వల్లెవాటువైచి
మత్తకరినెక్కి వచ్చు నన్మాట వింటి.

బా ట సా రి

చిన్నికృష్ణుని సేవింపఁ బొన్నకింద
వేచియున్నా వె? నీముంగు వెళ్ళినట్టి
వేణుధారినిఁ గాంచవే? విశ్వమోహ
నంపుగానంబు విన వె యో నళినవడన?

నెమ్మిపించెము కొమ్మ్మడిఁ జిమ్మ్మజిగులు
చిన్నికూఁకట్లు మెడపైనఁ జిందులాడు
బొజ్జనటుకును వేలు కొంబూలమాల
యతని పదశబ్దముల ఛంద మమరు చుండు.

ఆమహాత్మ్యచాయలు సోఁకినంతమాత్ర
జీర్ణ తరు లతావళిగూడఁ జివురు వెట్టు;
ఆ మురళి మోహనారావ మలరినంత
రెల్లుపుల్లల సైతము రేఁగు గీతి.

యు వ తి

ఇపుడు స్మృతియందు నావ్యక్తి యెసఁగుచుండు
భగ్నమైన యింద్రధనుస్సుపగిది నహహా!
యెగిరిపోయెడు కలయట్లు లీక్షణముల
నంటి యింద్రజాల మదృశ్యమయ్యె నపుడె!

వేణుగానంబు దేనినో విన్నయట్లె
దోఁచుచున్నది, దూరాన దోయదములఁ
దారకావీణ లొనరించు ధ్వను లనంగ;
నెంతమోసంబు జరిగెనోయీ సఖుఁడ!

బా టు సా రి

అదియె తెలియకాని విచిత్ర మతివమిన్న.

అజ్ఞాతకవి.

కిసలయగుచ్ఛమధ్యములఁ గీలొక్కని నే దినకాంతిఁగాంచలే
నిసి! యని మంచుబాష్పముల నేడ్చు సుమంబటు సత్కవీశ, క
ర్కస పడనేల? తావిఁగొనుగాడ్పులరీతి విమర్శకుల్ కృతి
రసముగ్రహించి నీయశము రాజిలఁజేయుమరయ్య యెల్లెడన.

పొలుపుగ శేషవల్ నిలువఁబోక మనోజ్ఞ నిసర్గగానముల్
సలిపెడు నిర్ఝరంబ, గిరిసానుతటంబున నిన్ను నెవ్వరుం
దలఁప రటంచు నెంచెదవొ, తాలిమినూనుము బాటసారి నీ
కలరవ మాధురీమహిమఁ గాంచి నినుం బ్రకటించు నిద్ధరన.

డాఁగియుండు వసంతంబు డాయుదనుక
వేఱ ప్రకటన నీకేల వినుమ పికమ,
స్వర్గగానంబు భూతలస్థంబుచేయు
నీ వికస్వరకంఠంబు నెగడుచుండ?

ఓరి బాలక, నీమురళీరవంబు
వ్యర్థమౌనని చిత్తతాపంబువలదు,
రాగపరిచితుఁ డెవ్వఁడో రమ్యగీతి
వినియెయుండు నానందంబు వెల్లివిరియ.

ముసలిమాలెత.

మిడిమిడి యెండ సోలుచు శమింపని తాపముతోడ నూరుపుల్
వెడలఁగ డొల్లయై కడుపు వెన్నెముకం గర మంటియుండఁగ
బుడిబుడి మిట్టపల్లములఁ బూనికఁ గాలిడఁబోయి తొట్రిలం
బడుచు గతి శ్రమ ముసలిమాలెత వచ్చుచునుండె నొంటిగ.

కాల కఠోరసీర మలికంబను ధారుణిమున్న లోఁతుగం
జాళులు వాఱెనా వళులుసాగి శ్రమాంబులు పిక్కటిల్లి, స్వే
తాలక వృత్తముల్ నొసలి కావలనీవల వ్రేల నందు ము
త్యాలవిభంబునం దొరఁగు నాముదివగ్గు తలం జలింపఁగ.

ఒంటిపూఁటైన నాఁకటిమంట దీఱఁ
గుడువ నొక కడియన్నంబు గూడకున్కి
నస్థిపంజరమైన దేహంబుగూడ
మోవలేదన సోలును ముసలియవ్వ.

దారిద్ర్యదేవత తనరూపు గనుపింప
వగ్గువాలకమూని సచ్చెనొక్కొ!
భేతాళునాజ్ఞ గావించు పిశాచంబు
పీనుఁగు నొడలితో వెడలెనొక్కొ!
స్వార్థ పరస్వాంతుఁడౌ రాజుచేఁ బడి
లావుదూలిన దేశలక్ష్మి యొక్కొ!
సకలవస్తు ప్రదర్శన శాలలో నిడ్డ
ముదిమి యవధిఁదెల్పు మూర్తియొక్కొ!
యనఁగఁ జేయూఁతకట్టను నవనినూని
నడువఁజాలక తడఁబడి యడుగులిడుచు
నొండవేఁడికి మేనెల్ల నెరయుచుండఁ
జెట్టునీడకుఁ దానల్లఁ జేరవచ్చి;

నను నచ్చోటనుగాంచి, కూలఁబడి ప్రాణంబుల్ వెలింబాఱునో
యన నిశ్చేష్టతనుండి తేఱి కడుదాహంబెత్తి నీరమ్ముఁ దె
మ్మను నర్థంబుగ దోసిలిం బెదవి డాయంబట్టి చూపింప నం
తనె తద్భావమెఱింగి తాళదళపాత్రంబందు శీతాంబువుల్,
కొనితెచ్చి యీాయఁ బెనుదగ
తనియంగాఁ ద్రావి యలఁత దఱిగినపిదప
నను దీనదృష్టిఁ గనుఁగొని
వినయముతో నిట్టులనియె వృద్ధాంగనయుఁ:

'నోటఁదడిలేక మాటాడుదీటులేక
గాసివడియున్న ననుఁగాంచి కనికరమున
నీరు తాగించి ప్రాణంబు నిలిపినట్టి
నిన్ను నేమని పొగడుదుఁ గన్నతండ్రి!'

అని కృతజ్ఞతాసౌరభ మార్ద్రవచన
కుసుమములఁ జల్ల, నేనును గుతుక మొంది
యవ్వచరితంబుఁ గనుఁగొను నాసతోడ
నిట్టులంటిని నాదరం బుట్టిపడఁగ:

'ఎవ్వరిదాన వీవు ? మఱియిచ్చటికిం జనుదెంచుటేల ? నీ
కెవ్వరు చుట్టపక్కము? లిఁకెయ్యడకుం జననిచ్చగల్గె నో
యవ్వ?సమస్తముం దెలుపుమా'యనఁగన్నులబాష్పపూరముల్
నివ్వటిలంగ నాత్మకథ నెట్టనఁ దెల్పెను గద్గదోక్తుల:

'పడమటి మెట్టదేశములఁ బైరులు పంటలు వానలేమికిఁ
వడఁబడి యొఁడి కాటకమువచ్చిన సన్నజనంబు మంటలం
బడియెడి దోమగుంపటుల మాడి దినంబున కొక్కసారియుఁ
గడికబళంబు లేక కడుకష్టము నొందుచు నుండి రచ్చట.

'డెలటాభూములఁ బైరులు
గలవని యచ్చోటిజనులు కాతుకపడుచుఁ
వలసలువచ్చిరి ప్రాణం
బులు నిల్పవంబెట్టు నాస పొంపిరివోవఁ.

'నాకూఁతురు నాకొడుకును
నాఁకలి యెట్టిదియొ యెఱుఁగనట్టుల నన్నుఁ
సాఁకుచునుండిరి వేళకు
ఆకో అంబలియొ గలుగునంతకు నిమ్ముచుఁ.

'ముసలితనమునందు ముప్పతిప్పలుగల్గఁ
దమ్మిచూలిప్రాలు వమ్ముపడునె?
కొడుకుఁగూఁతు మొన్నఁ గొత్తజ్వరంబుల
వాతఁబెట్టి నేన బ్రతికియుంటి.

'పండుటాకులురాల్పక పసరులొలుకు
పిన్నకనటల వెదకెఁ బాపిష్టిబ్రహ్మ!
ముసలిముదుకకు సంజీవి మెసవఁబెట్టి
విసముఁ దినఁబెట్టెఁ బ్రాయంపుఁ బిల్లలకును!

'క్రుంగుచేరు డెగియుఁ గూలని ముదిచెట్టు
పగిది నయ్యో నాదు బ్రతు కదేమొ!
యెవరికొఱకు మనుచు నీకవిూఁద నిలలోన?
భారభూతమైన ప్రాణమేల?'

అనుచుఁ బట్టిన నిల్పరాని వెత యాస్యంబందుఁదొలాఁడ దృ
ష్టి నిరోధంబొనరించు బాష్పకణములే చెక్కిళ్ళపై జాఱి, పం
డిన కేశంబులు వాయుతాడితములై నీరంధ్ర ఘుర్ఘ్రాంబు సే
చనముంబొందఁగ నార్తమూర్తియయిసం స్తంభించియున్నంతటన్

వృద్ధనారి దైన్య మీక్షించి మద్ధృద
యాబ్జమొలికెఁ గరుణ మనెడు మధువు;
ఆర్ద్రహృదయమునకు నార్తభావమునకు
నెట్టిపరిచయంబు లెసఁగియున్నో!

'కాయముజూడ దుర్బలము, కన్నులపాటవముం దొలంగె, నే
సాయమొసర్వ బంధువులు సైతము లేరిట నెట్లుకాలముం
ద్రోయుదు వవ్వ? యీకలుపు దుంపలు తీయను సత్తువైనలే
దే! యటుగాక నీకడుపు నెట్టుల నింపెద విట్టిపల్లెలక్ష?'

ఎండుటాకుల వెన్నెల పండినట్లుల
బెదవిమూలలఁ జిఱునవ్వు పొదలుకొనఁగ
నవ్వ యిట్లనె: 'నాయనా, యైననేమి?
పుట్టఁజేసిన దేవుండు పూరియిడునె?

'గొడ్డుకాటకమున బందుగులను జేరి
యదవ త్రావుడు త్రావంగ నాసలేదు;
అట్టులౌటను ఆకైన అంబలైనఁ
గూలియొసరించి కుడుచుటే మేలునాకు.

'కన్నకన్నవారల యిండ్లకడపఁద్రొక్కి
బిచ్చమెత్తుట యన్న నాకిచ్చలేదు;
కాలుసేతులు నున్నంత కాల మొరుల
చేతికూటికి నాసింపఁ జిన్నతనము!'

అనవిని, యవ్వ నైతిక గుణాతిశయంబున కబ్బురంబునొం
ది నెనరుమై వచించితిని: 'నీదగు నీతికి సంతసంబు గ
ల్గెను; నీకమోఁద నీవెచటికిం జననెంచక పత్యహంబు గై
కొనుము మదీయగేహమునఁ గోరినయట్టుల మజ్జిగన్నముల్.'

అనిన సంతసించి యవ్వయిట్లనె: 'నయ్య,
కూలిచూపి నాకుఁ గూడుపెట్టు,
తిరిపెమెత్తి తిన్నఁ దీఱునా యాఁకలి?
రమ్మ పల్లెఁజేర జిమ్మదీసె.'

జాతీయగీతము.

జోహార్! జోహార్! భారతమాతా,
జోహార్! జోహార్! జోహార్!
శారద శుభ్ర వియత్తల పథమున
సంచరించు నీరథము,
నీ మృదు వీణాగాన ప్రబుద్ధము
నిత్యము మామనము.
జోహార్! జోహార్! భారతమాతా,
జోహార్! జోహార్! జోహార్!

ప్రత్యూషలక్ష్మీ మకుటమణీ ప్రభ
భాసై తమోగణము,
నీపదపంకజ నూపుర ఝుంకృతి
నిద్రారహితము జనము.
జోహార్! జోహార్! భారతమాతా,
జోహార్! జోహార్! జోహార్!

విప్లవ ఝంఝూ విచలిత జీవన
వీచి నికాయమున,
స్థిర విజయోడుప కర్ణధారణము
సేయుమ శౌర్యమున.
జోహార్! జోహార్! భారతమాతా,
జోహార్! జోహార్! జోహార్!

ముకుళితహస్తులు సీపి్రయపుత్రులు
మోదదృష్టిఁ గనుము,
నీకగుణామృత నిర్ఝరపూరము
నింపు మమ్మ సతము
జోహార్! జోహార్! భారతమాతా,
జోహార్! జోహార్! జోహార్!

నీపదపీఠిని పో్రణసుమంబులు
నిల్పి భజించెదము,
గర్హిత దాస్య భరంబును మాన్పి
సుఖంబులు మా కిడుము.
జోహార్! జోహార్! భారతమాతా,
జోహార్! జోహార్! జోహార్!

రాట్నపు పాట.

పొద్దుపొడుపూ చుక్క పొడిచింది రాట్నమా,
గూళ్ళలో పక్షులు కూసేను రాట్నమా

అరుణకిరణాలతో ఆటలాడే నూలు
తమ్మికాడలలోని తంతులాంటీ నూలు
మంచినీళ్ళల్లోన మఱుగిపొయ్యే నూలు
సాలీడుపోగుతో సరసమాడే నూలు
గాలితరంగలలోన తేలిపొయ్యే నూలు

వడకవేరాట్నమా, ప్రజాలదూది
నడవవేరాట్నమా, సత్కుత్రసీధి.

పొద్దుపొడుపూచుక్క పొడిచింది రాట్నమా,
గూళ్ళలోపక్షులూ కూసేను రాట్నమా

ముద్దులొలికేపాట ముత్యాలపాట
పరువు నిల్పేపాట బంగారుపాట
మత్తుమాపేపాట మధురంపుపాట

నిదుర్లేపేపాట నిద్దంపుపాట
కడుపు నింపేపాట కనికరపుపాట
పాడవేరాట్నమా భావిభారతము
ఆడవేరాట్నమా యాంధ్రనాటకము.

పొద్దుపొడుపూ చుక్కపొడిచింది రాట్నమా
గూళ్ళలో పక్షులూ కూసేను రాట్నమా
కట్టగుడ్డాలేక కటకటాపడుచు
కుడువకూడాలేక గోడుగోడనుచు
దాస్యవారాశిలో దరిగానలేక
బెదరిబెదరిచూచు పిరికిపందలను
ఆత్మనిందలతోడ నడలు బేలలను
పురికొల్పశంఖంబు పూరించిరేపి
తిప్పవేరాట్నమా దేశచక్రంబు
విప్పవేరాట్నమా విజయకేతనము.

ఏలపాట.

వస్తావంటే చక్కనిదానా
వలపుచిందే చూపూదానా
మల్లెపువ్వుల కోనకుపోయీ మల్లీవస్తాము.

గండుకోయిలా కూసేచోట
గుండుమల్లెలూ పూసేబాట
ముద్దుముచ్చటా దీర్చుకొంటా మురిపేమాడేము.

చెంపచేయీ పెట్టుకోని
చింతపొయ్యే చిన్నాడానా
కళ్ళనిండా కాటుకనీళ్ళూ గారూ చెందుకే?

పకపకా రాసుకొంటా
పదములెత్తీ పాడూకొంటా
అల్లో నేరేటిచెట్లూనీడ ఆడుకొందామె.

పూలగుత్తులూ కోసీయిస్తా
పుట్టతేనెలూ తీసిపెడ్తా
చలనీటీ కొండా యేట జలకమాడేమె.


వస్తావంటే చక్కనిదానా
వలపుచిందే చూపూదానా
మల్లెపువ్వుల కోనకుపోయీ మల్లీవస్తాము.



నైవేద్యము.

1921—1925





విన్నపము.

ద్విపదరచనయందు సంప్రదాయసిద్ధములగు గణములే గాక చంద్రగణములలోని 'నలలము' 'భలము' అను పంచ మాత్రాత్మక గణములను, అప్రయత్నపూర్వకముగ పడిన-చోట అంగీకరించితిని. అట్టి గణభేదమువలన ద్విపదయొక్క యేక గతియందలి విసుగువేసటలు తొలఁగునని నాయుద్దేశము. శీర్షికలకడ చుక్క-గుర్తులుగల కావ్యములన్నియును గేయములు. వానివాని గతిప్రసరణముల ననుసరించి చదువవలయును.

దువ్వూరి రామిరెడ్డి.



నైవేద్యము.

తల్లి, నీయుత్సవముగాంచఁ దరలినార
లనుఁగుఁ దనయులు నైవేద్య హస్తులగుచు;
ధన్యులెల్లరు నాత్మోచితంపుఁ గానఁ
లర్పణము సేయవచ్చిరి; యందికొమ్మ.

స్వర్ణసుమముల సర్చన సలుపువారు
భాగ్యవంతులు నీపాద పద్మములకు;
ఏమి లేనట్టి భిక్షుకుం డేని నేఁడు
కంటి క్రొన్నీటి ముత్యాల కానఁ లిడును.

పూజ్య లధములు, ధనికులు పుట్టుబీద
లనెడి యెడలేక యెత్తిరి హారతులను;
భక్తిపరవశులైన యాపామరజలగీతి
దిక్కు-దిక్కులయందుఁ బ్రతిధ్వనించు.

అమ్మకో, నీదు మందిర ప్రాంగణమున
మండుచున్నది కర్పూర ఖండగణము!
త్యాగపరిశుద్ధమగు నాత్మఁ దలఁగిపోవు
కామమటు ధూమరేఖలు గడలుకొనఁగ.

ప్రొద్దుపొడుపున నీ పాదపూజకొఱకు
కవిని, తెచ్చితి దోసిటఁ గన్నెపూలు;
బలి వితర్దిక నిరతంబు వెలుఁగునటుల
హృదయపు సుగంధదీప మర్పింతుఁ గొనుము.

ఫిబ్రవరి 1921.

---

* కర్ణధారి.

సందెచీఁకటి దెసలఁ జక్కఁ నలమెం;
గాలుమబ్బు చుక్క-గములఁ గ్రమ్మెం;
బ్రబలవేగాన దుపాను వీచెఁ;
ఆకసము గీకసం బావిలింపఁ
గర్జించె మేఘాలు కంపమెత్తఁ;
నటియించు భైరవు జట లొకో నాఁ
నురుగుఁ గ్రిక్కెఁడి కడలి తరఁగగుంపుల్
చెలియలికట్టపైఁ జిందులాడఁ;
ఉన్మత్తప్రకృతి నృత్యోత్సవంబుల్
మింటిని మంటిని మేళవింపఁ
గడిమి విడువకు కర్ణధారీ,
పడవ నడుపుము భయమునుదీఱీ.
నడిసముద్రంబునఁ బడితినంచుఁ
జడివాన నిలువంగ జాలనంచుఁ
వడగండ్ల 'బాంబులు' పడునో యంచుఁ
గటికచీఁకటి గన్ను గాననంచుఁ
ఒంటినైతిని సాయ ముండదంచుం
బరిపరి విధముల భావింపఁగం
బ్రాణ సంశయమునఁ బలవింపఁగఁ

సమయంబు గాదిది జడచిత్తుఁడా,
చినిఁగిన తెఱచాప చెఱఁగులెల్లఁ
సపరించి, యాత్మవిశ్వాసంబునం
గడిమి విడువకు కర్ణధారీ,
పడవ నడుపుము భయముడీఁకీ.

పుడమిఁబాఁకెడు చిన్న పురుగువోలెఁ
గష్టనిష్ఠురవిధి కాలిక్రిందం
బడి చిందుచిందుఁరై ప్రాణమేదం
బుట్టలేదోయి యే పురుషుఁడైనం
గ్రిందికి దింపకు కేతనంబుఁ;
'సెర్చిలైటులు' వోలెఁ జీఁకట్లలోఁ
మెఱసెడిఁ జూడు! క్రొమ్మెఱుఁగుఁదీఁగల్
దారిఁజూపెడు ధ్రువతార పైనఁ
మిక్కుమిక్కుఁనవెల్గు మేఘాలలోఁ.
జీవనదీపమై చెలఁగు నాసఁ
మలపక పాథోధి మధ్యంబునం
గడిమి విడువకు కర్ణధారీ,
పడవ నడుపుము భయముఁదీఁకీ.

29-5-1922

బా ట సా రి.

నిశ్శబ్దయామిని నీరవ వీణ
తంతులఁ గదలించు తరుణీలలామ.
యింత తటాలున నేల నిల్పితివి
రమ్యమూర్ఛన లీను రాగంబులెత్తి?
యానందమదిర పొంగారు పాత్రంబుఁ
బెదవులకంటించి పెఱికివైచితివి.
ఆ కణంబొనిన యనుభూతివలన
హృదయంబు పిచ్చెత్తి యెగురు నెందెందో!
యర్ధరాత్రం బాయె; నంధకారంబు
దిక్కుల వ్యాపించెఁ; జుక్కల గములు
మబ్బుచాటునదాఁగి మాయమైపోయె;
జల్లుజల్లున వాన జడివెట్టి కురిసె;
బాటసారిని, వన్యపథమందుఁ జిక్కి
దిక్కుదోఁపక యొంటి దిమ్మరువాఁడ;
ఆరుసఁబోకు గవాక్షంబునందుఁ
గాంతిల్లు దివ్య సుగంధదీపంబుఁ;
దలుపుదీయుమ డీర్ఘ దైనిక శ్రమము
స్వప్న శీత స్పర్శ సమసి సుఖింపఁ,
గాంత, యొక్కింత నేఁ గన్నుమోడ్చెదను.

మర్మకవి.

అనవరతంబు నీ వంతఃప్రపంచ
గంభీర నిర్మల గగనంబునందు
నెగిరిపోయెద వోయి, యెటులఁబట్టినను
ఓ మర్మకవిమౌళి, యూహ వంచించి
యేకాననంబున, నే మూలయందో,
యేపూవుఁబొదరింట నేయాకు సందో,
వినరాక కనరాక వికసించి తావి
యూర్చెడు క్రొంబువ్వ నోజ నెయ్యెడనో
వసియించెదవుగాని, వన కుటీరమున
నీ యపూర్వపు సృష్టి నీలాంబరమున
రతనాల విల్లునా రమ్యమైతోఁచు.
అప్సరోవీణల యం దుద్భవించు
రాగంపుగఱులు స్వర్గద్వారమునకు
హృదయంబుఁ గొంపోవు రీతి, నీకావ్య
పుష్పకంపు రసార్ద్ర పులకితాత్మ్మలను
జీవన యాథార్థ్య సీమలం దుండి
కొనిపోవు నందన వన గంధవహము
వీతెంచుకల్పనా శీత నగంపుఁ

గడపటిశ్యంగంబు కడకొక్క త్రుటిని.
చంద్రకిరణంబుల జనియించినట్టి
యా స్వప్నలోకంపు టచ్చటిబోంట్లు
పటికంపుఁబాత్రల పైయంచు పోరల
ద్రాక్షాసవముఁ దెచ్చి దగ్గఱఁజేటి
యందీయఁ దమిదీఱ నాని, మత్తెక్కి
యఱగన్ను మోడిచి, యన్నికష్టముల
మఱచి సుఖింతు నీమహిమంబు వలన.
మిన్నుపైఁబడినను మేలుకొల్వకుము;
ఆనంద రసవార్ధి యం దీఁదనిమ్ము.
కవికులాభరణ, నీకావ్యమాధురికి
వినిమయంబుగ నీయ విశ్వంబునంము
నేనియుఁ గన్పట్ట దీఁడైనయటుల!
ప్రార్థనాంజలి పుటి బాష్పముత్యముల
యుపహారమిచ్చి నేనొక్క వందనము
సర్పించుచున్నాఁడ నందికోవయ్య.

30_5_1922

రాధాకృష్ణులు.

రాధ

ఏమోయిశ్రీకృష్ణ, యింతపొద్దాయెఁ
గనులకు నీహూపు కఱవాయెనేమొ!
సంజరంగులలోన సమసె గోధూళి;
వేణుసంగీతంబు వినువీథి ముట్టెఁ;
కాళింది మడుగులోఁ గలఁ బూచియున్న
కలువపూ నెత్తావి గాడ్పులు విసరె;
ఆమనితోఁటకు నతిథియౌ పికము
ప్రేమపరీవాహంబు వెలికుబ్బిపాఱ
హృదయ తటాకంపుఁ దుదితూమఁ డెఱచె;
నీయందు లీనమై, నినుఁగాంచు వేడ్క-
నాతురపడు మతి నాఁపంగ లేక
వాకిట నిలుచుండి వసవీథి నెపుడుఁ;
గనికని నాకన్నుఁగవ నీరుగ్రమ్మె.
ఇంతకక్కస మేల? యింత కసియేల?
చంపనెంచిన నింత చాటుఁదన మేల?
నీ నవ్వు విన్నంత నిన్ను గన్నంత
వచ్చె నాప్రియుఁడంచు భావింతుఁగాని,

యవ్వల స్మృతిదక్క నంతయు నింద్రి
జాల మట్లెడకో జాతిపో యెదవు!
నిన్ను నమ్మినదాని, నిన్వలచుదాని,
నీపదంబుల జిత్త నీరేజ కళిక
నిడు తపస్విని జీవనేంద్రీచాపుబు
ఖండించెదేమోయి, కఠినహృదయుండ!

కృష్ణుడు

ఓముద్దరాల, నన్నూరక యేల
కానిమాటలు పల్క కటకటించెదవు?
యమున గట్టులనుండి యూల మరలించి
వచ్చితి నిప్పుడే వనసీమదాటి;
కావి దుమారంబు గ్రమ్మిన చేల
మైన దీలేదింక నరయు మోచెలియ.
నిపారణపు శంక నిందింప దగదు,
తథ్యమూరసి నన్ను దండింపరాదె?
లావణ్యసరసిలో లాస్యంబు లాడు
నీమోముదమ్మి యే నిమిషంబెకాని
చూడకుండిన నాకు శూన్యమా జగము.
మున్నటి వలపులు, ముద్దుముచ్చటలు
మఱచి యిట్లాడెదో మతిలేనిదాన!

రా ధ

జోగాని, శ్రీకృష్ణ, యీ మాయవలపు
బయలయ్యె, నింతగా వర్ణింపనేల?
వలిపపు వలెవాటుపైఁ బసపుగుర్తు
లతికినట్టుల నేల యయ్యెనో చెపుము?

కృష్ణుఁడు

మోదుగాకులుగోయ ముదిమోక లెక్కఁ
బువ్వుల రసమంటి పుట్టి మిట్లాయె.

రా ధ

తాఁకినఁ గండెము తనువుపై నేల
గోటిగిచ్చులు పడ్డ గుర్తు లగుపట్టు?

కృష్ణుఁడు

ఇందుకే శంకించితే! పువ్వుఁబోఁడి,
కోరిందపొదలోనఁ గోడెమూ డేఁగ
వెన్నంటి పోయెడివేళఁ గంటకము
లంటి గీతలుపడెఁ, ననుమానమేల?

రా ధ

చివురుటాకులువోని చెకిళ్ళసొబగు
కలఁగిన రుచి దోఁచు కారణంబేమి?

కృష్ణుఁడు

మావిగున్నల నీడ మధ్యాహ్నవేళ
నలసి నిద్రించెదము సప్పుడు గటీక
యొరయిక నొక్కింత యొత్తిగిలె నేమొ.

రాధ

అందాల కందవా యధరబింబమునఁ
గాటుక మరకలు గనుపట్ట నేల?

కృష్ణుఁడు

నీకన్నులకు సాటి నిలిచి పలపింప
ముదముతోఁ గల్వల ముద్దిడికొంటి;
ఆ రంగు పెదవుల కంటెనో యేమొ!
ఏ నొక్కతప్పిదం బెఱుఁగ నోసకియ.

10-5-1922

వాల్మీకి.

వాల్మీకి కవిచక్రవర్తి, నీవెవరు?
సరస కవితాలతా శాఖలందుండి
యామనికోయిల యట్లు గూసెదవు?
ఎచ్చోటఁ బుట్టితి వేడ పెరిగితివి?
యేతల్లి చనుఁబాల నింత మహిమంబుఁ
గాంచితో చెప్పుమ కవిసార్వభౌమ;
నింగిని భేదించు నీమహాసృష్టి
యెదుట నీచారిత్ర మెం దడఁగిపోయె?
గంగానదీ శీతగర్భాబునంపు
నిదురించుచున్నదా నీచరిత్రంబు?
అభ్రంకష హిమాచలాంతర కటక
గంభీర గహ్వ రాగాధ శూన్యమున
మాఱుమ్రోసెడు నె నీమహనీయ వాణి?
ఓ యాదికవిరాజ, యోదివ్యవాగ్మి,
యెన్ని యేండ్లనుబూండ్లు నేఁగెనోకాని,
మున్ను హిమాలయ మోహనాటవుల
నీవుమీటిన కావ్య నిర్ఝరవీణ
నేఁటికి వినఁబడు నిఖిలదేశముల!
భావ కిరణాబులు పడుగుపేకలుగ

నీ వల్లినట్టి రమణీయదృశ్యంబు
బంగారుస్వప్నంబు ప్రజలనెల్లపుడు
నానంద రసవారిధిం దేలించు.
నీచేయు సోకిన నిమిషంబునందె
బంకమన్నైన రూపముందాల్చి నిలుచు!
ఈ యింద్రజాలంబు నేడ నేర్చితివి?
యీశిల్పనైపుణి యెట్లు లలవడియె?
ప్రకృతిభాండారంపు ద్వారంబు దెఱచి
గు ప్తరత్నంబులఁ గొల్లగొట్టితివి!
ఆకాశమునఁగల యన్ని తారకలు
కడలి గర్భమునందుఁ గల జీవమణులు
సరిరూఁగలేవు నీ సౌభాగ్యమునకు!
భావవారిధిఁ బూల పడవ నడిపించి,
ముత్యాలరేవులో మునిఁగి యడుగంటి,
పలురంగు మణులను నలలీడ్చి తెచ్చి,
నవ్యమా కావ్యమండన మొండొనర్చి
విశ్వసాహిత్యంబు వెలిఁగించినావు!
కవితా నభో రవీ, కవిచంద్రులెల్ల
నీకాంతిపూరంబు నిండారఁ ద్రావి
తమ కళ పెంపొంద దైవాంశుచంద్రు.
నీ మనోవల్లకీ నినదంబుఁ గాంచ

సాధ్యంబుగామి నాశారద వీణ
నేమూలవైచెనో యెఱుఁగంగరాదు.
నీసృష్టికెదురుగా నిలిచి నిట్టూర్చి
తమ్మిచూలియునైనఁ దలవంప వలయు.
పుట్టించితివి పో యపూర్వమూర్తులను
హైందవ సామాజి కాదర్శములను;
రామాయణము నీను రమణీయ భావ
నందన వనిఁ బొలు నవ్యనిర్ఝరము;
హైందవసంఘ మీ యమృతంపుటూఁటఁ
దరతరంబులనుండి తమిదీఱి నాని
నవజీవనపు శక్తి, నవధర్మరక్తిఁ
గాంచి లౌకికయాత్ర గడిపెడి నహహా!
జాతీయకవి, నమస్కారశతంబు
లర్పించి నీచరణాబ్జ రేణువులఁ
దలఁదాల్చితినిఁ; జంద్ర తారకా భరిత
నీల గగనముక్రింద నిలుచున్నయపుడు
మనుజుని యల్పత మఱిఁదోఁచునటుల
నీ ప్రతిభావాహినికి ముంచునిల్చి
నా కవిగర్వంబు, నాభావశక్తి
దుమ్మొదుమారమై తూలిపోయెడిని.

24-5-1922

కవి: సన్న్యాసి

[అస్తమయము: సముద్రతీరము. ఒకసన్న్యాసి యింద్రధనువు రంగులు గల గుల్లలను నొడినిండ నేరికొని, సముద్రతరంగములు పాదముల నభిషేకించు నట్లు తీరమునఁగూర్చుండి, గుల్లపడవలను జేలించుచుండును. ఇంతలో నొక దివ్యపురుషుఁడు వేణువును మ్రోయించుచు నాకసమునుండి యచ్చోటికి దిగును.]

సన్న్యాసి

(స్వగతము)

సాంధ్యవర్ణాంకిత జలధరచూత
యనఁగ నెవ్వండీతఁ డంబరమునుండి
తీరస్థైకతమున దిగుచున్నవాఁడు!

(ప్రకాశముగ)

ఎవ్వండవోయి, నీ వివ్వేళయందు
తొక్కలుపుట్టి చరించెడు నింద్ర
జాలంపు మురళివై స్వర్గంబునుండి
యవతరించెదవు మానవలోకమునకు?

కవి

సన్న్యాసితిలక, నే స్వప్నపురవాసి
శిల్పినిగాని,—నీచేష్టలు గాంచ
నుబుసుపోకకు వచ్చి యుదధి వీచికల
గుల్ల పడవలుతేల్చి క్రుంగంగ నవియుఁ
గన్నీరు నించినగతిఁ గానిపించు.

స న్నా స్య సి

స్వప్న పురవాసి, నే జాలరిభంగిఁ
గడలిమధ్యంబునఁ బడవ నడిపించి
మంచిముత్యంబుల మణుల గడింపఁ
బలుమాఱు వలలీడ్వ వత్తునేగాని,
చటుల ఝంఝూవాత సంక్షుబ్ధ వార్ధి
కల్లోలములఁజిక్కఁ కడగానలేక
పడవ తుత్తునియలై పగులునో యంచు
నూహించి, భయపడి యొడ్డుకు నెట్టి,
శూన్యభావంబున శుక్తిపోతములఁ
దీర వీచులయందుఁ దేలించుకొనుచుఁ
గాలంబుఁ గడపెదఁ గపటసంతృప్తి.
ఔ గాని, నీవేమి యాచరించెదవు?
వేణువాదనమె నీవృత్తియూ యేమి?

క వి

అంబర చరులైన యధ్వగుల కొఱకు
విశ్వంబునంగల వివిధ నక్షత్ర
గణముల నొండొంటిఁ గలుప రత్నాల
వింటి వంతెనలు కల్పింతు రమ్యముగఁ;
గడలిద్రచ్చిన గాధకావ్యంబు లల్లి

యున్మత్తవీచుల యుద్ఘోషలెల్ల
నిశ్శబ్ద రజనీ వినీలగర్భమున
శ్రావ్యమౌ యప్సరస్సంగీత మటుల
నొసరింప వేణువు నూఁదుచుండెదను.

సన్న్యాసి

ఓమంత్రకాఁడ, నీవేమేమొ నుడివి
మోసగించెదవు సమ్మోహంబుఁగొలిపి.
ఒకచేత నమృత మింకొకచేత విషము
నాను మానుమటంచు నందియిచ్చెదవు!

కవి

అదియె జీవనరహస్యంబు సన్న్యాసి,
చేదుతీపులు రెండుఁ జేరియే యుండు,
నొకటి యుండినచోట నుండు రెండవది.
పడవ ప్రీలునటంచు భయపడెదవేని
జలధి దున్నెడు కోర్కిఁ దలపోయఁబోకు.
అలల రాపిళ్ళకు నాగలేవేని
ముత్యాలపై నాస పుట్టంగనేల?
పన్నీరుపువ్వును బడయ నెంచినను
ముల్లు దాఁకునటంచు నల్లాటమేమి?
నీ నీడ నెడఁబాయు నిఖిల యత్నములు
వ్యర్థమౌనని వేఱె వచియింప వలెనె?

స న్నా స సి

అచ్చైన నోశిల్పి, యల్లవిగొ గనుము!
భగ్నమై పడియున్న పడవ చెక్కలను
యాత్రకు యోగ్యమానటుల జోడించి
తెరచాపలం గట్టి తెడ్ల నందిమ్ము.

9-6-1922

మాతృమందిరము.

[మాతృమందిర సందర్శన తత్పరులైన కొందఱు యాత్రికులు, కొండ నెత్తమున నొకనాఁటి చేయి గడపి, ప్రొద్దుపొడుపున మేల్కొందురు. కను చూపుదూరమున వారికి మాతృమందిరము కనుపట్టును.]

మొదటి యాత్రికుఁడు

అవనీధరంబుపై ననిల డోలికల
నల్లనల్లన నూఁగు నంబుదార్భకులు
బంగారుకలలలోఁ బడి చిక్కుకొనిరి.
మంచుముత్తెపుఁ దెరలు చించి తొలఁగించి
పడకింటి కిటికీని భాగుగాఁ దెరచి
నవ వధూతిలకంబు నాఁ దొంగిచూచు
దినరమామణి తూర్పు తీరంబు నందు.

రెండవ యాత్రికుఁడు

విరిసెడి క్రొంబూల వింత నెత్తావి,
చుట్టుపట్టుల నున్న సొగసైన గిరులు,
కర్ణపేయంబైన ఖగపాళి గుతము,
ఆనందజనకమై యలరు నిచ్చోట!

సూడవ యాత్రికుఁడు

మాతృమందిరమున మంగళధ్వనులు,
బంగారు గంటలు పలికించు రవము,
శంఖ నినాదంబు, సామగానంబు
నాలకింపుఁడు! కాలహరణంబు తగదు.

నాల్గవ యాత్రికుఁడు

అమలసౌరభ మీను నగరు ధూపంబు
కర్పూరఖండంబు గనిపించు త్యాగ
మాత్మలో వెలిఁగించు నమృతదీపంబు!

ఐదవ యాత్రికుఁడు

అల్లదే! సోదర యాత్రికులార,
పర్వతశిఖరంబుపై మాతృమంది
రంబు సూర్యాంశుల రమణీయమగుచు
మణిమయ మకుటంబు మాదిరిఁ దోఁచు;
పూజసల్పఁగ ఫల పుష్ప చయంబు
దోసిళ్ళఁ గొనితెచ్చి ప్రోవహట్టుదము.
మందిర మార్గంబు మహితవృక్షముల
నీడలఁ జల్లగా నిమరించుచుండు.

పలువన్నెమణులను బఱచిన పోల్కి
రాలిన పువ్వుల రాజిల్లు నేల
సూర్యతాపంబున సుక్కిక-క మున్న
మాతృసాన్నిధ్యంబు మనము చేరుదము.

ఆ కా శ వా ణి

నిలుఁడోయి, నిలుఁడోయి, నిశ్చింతులార,
సత్యమెఱుఁగరు బాల్య చాపల్యమునను;
సరణి యెల్లను బుష్పసంకీర్ణ మనుచుఁ
జల్లనీడలఁ బోవు సమతలం బనుచు
భావించెదరుగాని పరిచితిలేమి,
నిదియె యాత్మకులఁ బరీక్షించు పథము!
మెఱసెడి నదియెల్ల మేలిమిగాదు,
బాహ్యచిహ్నంబుల భక్తుఁడు గాఁడు;
ఎంద ఱెందఱో యాత్మ కేఁగుదెంచెదరు
విజయ మొందెడివాఁడు వేయింటి కొకఁడు,
అధమ లోహములెల్ల నగ్నిపుటాన
నంతరించును నొక్క యపరంజి దక్క.
దుర్బలచిత్తులు, దుష్ట చేష్టితులు,
కార్యశూన్యులు, మోసగాండ్రును, జడులు
మార్గమధ్యమునుండి మరలెదరు గాని,

తిలకింప లేరు మందిర పుణ్యభూమి.
ధర్మజీవనుల పాదస్పర్శచేత
ననుదిన పావనంబైన దీ పథము!
ఆత్మసమర్పకులౌ వీరవరుల
యస్థులచేఁ బూతమైనదీ పథము!
త్యాగవ్రతుల శోణిత ప్రవాహమునఁ
గడుగంగఁబడిన దీ కఠినంపుఁ బథము!
దీని తత్త్వంబును దెలిసికోలేక
యాటపట్టని యెంచి యరుదెంచినారె?
భోగలాలసులార, పొండు మీపురికి.

[ఇంతలో దారిప్రక్కనఁ బడియున్న యొక పుస్తక యాత్రికులను
జూచి, కలకలనవ్వి, యిటులఁ జెప్పసాగెను:]

పు ను క

ఏండ్లు పూండ్లాయె మేమిచ్చోట నొరగి,
దుమ్ము దుమారంబు తొట్రుల నిండి
పుట్టగొడుగులు పచ్చపూరియు మొలిచె;
మాయెమ్మె లెచ్చోట మట్టిలోఁ జివుకు
నచ్చోటఁ దీవియ లల్లి పుష్పించు;
ఆ సుమ మకరంద మానిన నరుఁడు
పరమ విజ్ఞానియై పరిభవిల్లెడిని.

జనన మొందిన యప్డె చావు నిశ్చితము,
మాతృదేవి బలిమంటప మందు
యజ్ఞ పశువుగ నిల్చు నంతటిభాగ్య
మెవనికి సిద్ధించు నిందటిలోన,
నా మహాపురుషుని యఁఅకాలి దుమ్ము
ప్రజల శిరం బెక్కి భవ్యంబుసేయు;
ఆతని కన్నుల యం దుద్భవించు
బాష్ప బిందులు డేవభాండారములను
వెలలేని ముత్యాల విభమున నుండు.
ఆ యశస్వి చిర నామాంకురపంక్తి
యహస్సరో గేయమై యలరారుచుండు;
ఆ ధీరు క్రొన్నెత్తు రన్నిడిక్కులను
విజయాంకములు వ్రాసి వ్రేలాడఁగట్టు.
యాత్రికులార, మీరయందటిలోన
నట్టి వీరుండున్న నడుగు పెట్టుండు.

[యాత్రికు లొకరి మొగ మొకరు చూచుకొని దిగాలుపడుదురు; కొం
దఱు తలకొక్క దారిపట్టుదురు; మఱికొందఱు వేషధారులు నోటఁ దడిలేక
వెనుకంజవేయుదురు;ఇంకఁ గొందఱు దుర్బలహృదయులు అందఱికన్న మున్ను
దుగ వెనుకకు మరలుటకు యత్నించి గిరిసానువునుండి కూలఁబడుదురు. కాని,
యొక్క యువకుఁడు మాత్రము, సజల నయనుండును, పులకిత శరీరుండును,
పుష్పాంజలి బద్ధుండుసై నిలుచుండి పునఃక కిట్లు విన్నవించును:]

కడపటి యాత్రికుఁడు

ఆటపట్టగు నాకు నఖిల విశ్వంబు,
విశ్రామభూములై వెలయు గ్రహంబు,
లంగంబు చెండుగా నాటలాడుచుందు!
విత్తు నశింపుగ వెలువడుఁ జెట్టు;
వత్తి కాలకయున్న వటులనే కాంతి?
యభ్యుదయ హేతువై యలరుఁ ద్యాగంబు;
అట్టిత్యాగము నాకు నాదర్శకంబు!
బాధలే నా కాప్త బంధువర్గంబు;
బీదతనంబె నాప్రియమైన హక్కు;
లోకహితంబు నాలోచించు పనియె
కఠినంపు విధి; దైవఘటితంబు నదియు.
స్వాతంత్ర్య రథ మెక్కి సంసిద్ధుఁడనుగ
మునుకొంటి; గుఱ్ఱాలఁ బూనింతు నిపుడె.
విజయాపజయములు విధిమూలకములు;
యత్నంబె మనచేత నైన కార్యంబు.
మాతృపాదంబులం బడు భాగ్యమున్న
గిరులైన నన్నడ్డగింపఁ దరంబె?
మార్గ మధ్యంబున మడసితి నేని
మీవలె నెమ్మోలు మేదిని వైచి

నక్షత్రములలోన నటియించు చుందు.

పు ను క

ఓయి కుమార, నీయుత్త మాశయము
వెలిపుచ్చితివి త్యాగవీరుండ వీవు!
మాతృమందిర బలిమంటప వేది
నాత్మకర్పూరంబు నంటింప వోయి.

ఆ కా శ వా ణి

పూజారి వాఁడుగో! పువ్వు లెత్తులను
దెచ్చి ద్వారముకడఁ దిలకించు వాఁడు.
కాల మమూల్యంబు కదలు కుమార,
కాలిగుర్తు లనంతకాల సికతములఁ
బూర్వవీగుల పోల్కి ముద్రించి పొమ్ము!

5-10-1922

హృదయాభిలాష.

శ్రీగోపపాల, యాశ్రితభక్త జాల,
దివ్య వేణువినోది, దీన శరణ్య,
నలినాక్ష, నాజీవనంపుఁ బాత్రమున
నీ గానసారంబు నిండింపుమయ్య.
ఆనందమున నందు నంగంబుగరఁగి
గీతారస స్రుతి రీతి ననంత
కాలసాగరమునఁ గలసి పోయెదను.
విశ్వ కావ్య కవీశ, వేదాంతవేద్య,
విజ్ఞాన మయమైన నిస్ఫులింగమున
నంటింపు నాహృదయంపుఁ గప్పురము.
నిరతంబు నీపాద నీరేజపీఠి
నెత్తావిఁ జల్లుచు నేను వెల్గెదను.
ఓ జగజ్జ్యోతి, నీ యుజ్జ్వలశోభ
నా మనో నేత్రంబునకుఁ దోఁపనిమ్ము,
కన్నులఁ బ్రమదాశ్రు కణములు దొరఁగి
పూజకుఁ బువ్వులై పోసరునో దేవ!

7-10-1922

భవిష్యద్దర్శనము.

సందెమున్దైదువ, సరిగవలిపంబు
వరివెన్ను పాపలు పట్టిలాగంగ
వాత్సల్యమునఁ బైకి వంగెనో యనఁగఁ
జెంగావి నిగ్గులు చేలపై నలమె.
ఈ రామణీయక మీక్షించి యిటఁ
గాలునిలువక యూరి కిడపటనున్న
పొలమున విహరింపఁ బోతి నొంటరిగ.
తిన్నతిన్నగ వీచు తెమ్మెరల వలన
వెన్నులు బంగారు వీచులై రేఁగె!
కాంతియు గానఁబుఁ గలసి యనూహ్య
మగు నింద్రియవిషయమై కానిపించె.
అచ్చోట నానంద మనుభవించుచును
నొక్కింత కూర్చుండియుంటి నిశ్చలత.
అంతలోఁ గెంజాయ లంతరింపంగఁ
గప్పెను బ్రకృతి నక్షత్ర సంఖచిత
కోమల తిమి రావగుంఠ నాంబరము;
గాలి వీచుటమానెఁ, గదల వాకులును;
అమ్మ పేరెదనాడి యలసి కనుమోడ్చు
పసికూనలటు సరోవర మధ్యమందు

నిశ్చలశాంతిమై నిదురించు నలలు;
గాంభీర్యమును దాల్చె గగనతలంబు;
సగము జాగ్రదవస్థ సగము స్వప్నమున
భావించుచును గట్టుపైన గూర్చుంటి.
సత్యమో, భ్రాంతియో, స్వప్నంబొగాని,
యింద్రజాలము వోలె నెదుటఁగన్పట్టె.
అది సత్యమైయున్న నాశ్చర్యకరము!
అది కలయేయైన నానందమయము!

* * *

మావితోఁటను బర్ణమంటపమందు
జనరంజకంబైన సభ యొండు జరిగె.
మొగలిరేకులు తమ్మి పూఁదోరణంబు
లందంబు నెత్తావి నర్పించుచుండె.
రారాజు కొల్చంబచ్చఁ గద్దె డిగ్గి
యందఱితోఁబాటె యవనిఁ గూర్చుండెఁ;
బనిపాటు లేనట్టి బంటుసిపాయి
త్రుప్పుపట్టినకత్తి తొంటిపై రాయఁ
దనపూర్వ జయములఁ దలపోయుచుండె;
బురదచిట్టలు పడ్డ పుట్టములఁ గాఁపు
వర్తించె నృపపరివారంబుఁ గలసి;
కూలినాలి యొనర్చి కుడుచు నిరుపేద

యజమాని సరిబంతి నాసీనుఁడయ్యె.
సకల మానవజాతి సంతతులు కుల
వర్ణ భేదంబులఁ బాటింపఁ బోక
యొక్కఁకడుపునఁ బుట్టి యొకచన్నుఁబాలు
ద్రావినటీతి సౌదర్యంబు గలిగి
యన్యోన్య సాహాయ్య మర్థించువారు.
స్ఫటికపాత్రంబున శాంత్యాసవంబు
ధర్మదేవత తెచ్చి తనిపె నందటిని;
ఏక కుటుంబమై యీప్రపంచంబు
స్వర్గంబు భూమిపై స్థాపింపఁ బడియె.
అభ్యుదయాంశువు లన్నిమూలలను
నవనవోజ్జ్వల జీవనంపు దీపముల
వెలిఁగించుచుండె; నీ విశ్వమంతయును
మానవకళ్యాణ మందిరం బయ్యె.
అంతలో లౌకిక యాథార్థ్యములను
భావంబు వ్రాలెను బఱ్ఱివిధాన;
బొగ్గుకంబము లట్లు పొడకట్టుచుండెఁ
దత్ప్రాంతముల నున్న తాళవృక్షములు!
చిమ్మచీఁకటి నొంటిఁ జిక్కుకొనియుంటి.

7-10-1922

సమరతృష్ణ

సంగరతృష్ణచే స్వాంతంబు రగులఁ
బటు దురాశావేశ పారవశ్యమున
నధికారదాసుఁలై యనని బీడించు
మనుజ సంతతులార, కనికరము లేక
బలహీన జాతులఁ బట్టిచంపెదరు.
దేహంబు నలుపైనఁ దెలుపు పసుపైన
నాత్మబంధులుగారె యఖిలజనంబు?
కామంబు, క్రోధంబు, గర్వంబు, జాతి,
దేశంబు, భాషయ్ దెరలు చింపంగ
సర్వసామాన్యమై చను మానవత్వ
మొక్కతీరున గాకయున్నె వేర్వేఱ?
మానవరక్త సంభార విక్రియము
గావించు నక్రోస్తు ఘాతుకులార,
విజయ మదిరాపాన వీతచిత్తమున
నేల పావనమూర్తి నేసు మహాత్ము
మఱియొకమాఱు కర్మాగారపంక్తి
చిమినీలపైకీడ్చి సిలువ వేసెదరు?

నిస్సహాయయు, దాస్య నిగళబద్ధయును
నగు నమాయికజాతి యస్థిపునాదిఁ
గనకమందిరములఁ గట్టుచున్నారె?
యూలపోయెడినారి యుసుకు నిట్టూర్పు
విసరదే మీచితి వేఁడిమంటలను?
సొంత యక్కఱకన్న నెంతో యెక్కుడుగ
వస్తుల నిర్మించి వాని వెలపుచ్చ
జనసంఘముల బానిసలుగఁ జేయుదురె?
ఇట్టి యన్యాయ్య మింకెంతకాలంబు
అవును గాదనకుండ రవులుకొనఁ గలదు?
ఐశ్వర్యవంతుల యఱచేతి ఫలమ,
కష్టజీవుల పాలి కంఠపాశంబ,
ఓ నాగరకత, నీయున్న తాదర్శ
మిదియె యైయుండిన నింకఁ జాల్చాలు!
మానవ హృదయమ్ము మంటవెట్టకుము.
చీఁకట్లుపెనుగాలిఁ జిమ్ముపొక్కలను
భూమిపై పైఁగప్పి పొదుగంగఁబోకు
కాలకూట జ్వాల గ్రక్కుఁ సర్పముల
వాణిజ్య దేవతా, వాయుసామ్రాజ్య
మంనుఁ జరించు మాయల మంత్రికత్తె,
అతిదురాశా తృషఁ బతితులౌ జనుల

బాగారు పావలకుఁ బట్టి బంధించి
కొండలం గానలఁ గోనల గుహల
మింటను మంటను వెఁటఁ జీకాడ
నీడ్చికోఁ బోయెద వేమి నీ మహిమ?
నీపాదచిహ్నాల రాపాడి వచ్చు
సంగర పశుశక్తి చచ్చి చావకయ
యాత్మకృతాపరా ధాంకమై నిలిచి
బహుళ పశ్చాత్తప్త బాష్పపూరములఁ
దన మనోవికృతుల దాహంబుఁ దీర్చు.
శాంతి నానాజాతి సమితి చేకూర్చుఁ
జాలునే చిత్తముల సలసలఁ గ్రాగు
పాపాణ రసఘులు పైకిఁ బొంగంగ?
సమర పరాజిత శత్రివర్గముల
కొల్ల ద్రవ్యము పంచుకొనువేడ్కఁ బెద్ద
భాగంబులకుఁ బోరు 'పరమ సౌహార్ద
చక్రివర్తుల' కేల శాంతిపీడనము?
ఖండాంతరంబుల కపటనాటకమ,
కాలమెప్పటికైనఁ గనికరము లేక
నీముసుంగును జీల్చి నిజమూర్తిఁ జూపు.
భావి సంగర ముష్టిఁ బట్టుపడసేక
జగతినిఁ గాపాడ సకలదేశములు

కవిమహాశయు లొక్క కట్టుగావలయు.
ఇదియె నాస్వప్నంబు; నిదియె నాయాశ.
కలయు నిక్కంబగు కాలంబురాదె?
ఓ కవివరులార, యో జగదేక
శాంతి దాయకులార, సర్వజనీన
సేవా సమాసక్త చిత్తాబ్జులార,
అల్లదే! దర్శించుఁ డవతరించెడిని
ఆధ్యాత్మిక యుగంబు! నానాండమఖము!
జ్ఞానహోమాగ్ని మీ కరదీపికలను
వెలిఁగించి, జెండాలు వినువీథి నెగుర
నఖిల మానవ హృదయధ్వంసి కీట
కములకుఁ దల్లియా కటిక దురాశ
సమయింప సంగ్రామ సన్నద్ధులగుఁడు
నిభృత శాంత కుటీర నీడములనుండి
కవికోకిలములార, గగనంబు గనుఁడు.
ఎంతవిశాలమై యొంత గాంభీర్య
రామణీయకముల రాజిలునదియె!
లేలెండు తటి యిదే లెండు సఖులార!

25-10-1922

* మేలుకొలుపు.

మేలుకో భారతకుమారా,
మేలుకోరా తరుణధీరా,
మేలుకో!

కష్టనిర్భర దాస్యమట్టులఁ
గాఱుచీఁకటి సడలిపోయెను,
భావి ప్రత్యూషమును జూటఁగ
వాఁడుగో! శుకుఁడు రహించెను,
మేలుకో!

మంగళ ధ్వనులటుల పక్షులు
మంజులా లాపములు సల్పెను,
మాతృభూమి జయాంకమై రవి
మండలం బుదయించెఁ దూర్పున,
మేలుకో!

మేలుకో భారతకుమారా,
మేలుకోరా తరుణధీరా,
మేలుకో!

30-10-1922

వానకాలపువరిచేలు.

క్రొక్కారుమబ్బులు గుంపులుగూడి
యాకసంబునఁ దేలు నట్టి తరుణమునఁ
బసినాఁటి యానంద రసము పొంగంగఁ
బలుమాఱుఁ గాంచితిఁ బచ్చవరిచేలు!
వానము త్తెసరాల వల ముసుఁగుఁ దాల్చి
దినలక్ష్మి కోమల దీధితులు చిలికఁ;
జల్లులం దడిసిన సస్యపుంజంబు
దుమ్మి కప్పుదొఱంగి తొలకాడెఁ గాంతి;
గాలిలోఁ దడిపచ్చికల తావి విరిసె.
పొగవన్నె మబ్బుపై నెగిరెడి కొంగ
బారు భౌతికరూప బంధంబు లెడపి
పుణ్యలోకముఁ జేరు ముక్తాత్మ మాల
యన భావవీథిఁ దోఁచెను విచిత్రముగ.
వానచినుకులు సేయు గానంబు నేఁడు
అఖిల లీలామనోహరమైన బాల్య
కాలంపు స్వప్నంబుఁ గనులఁగట్టించు;
నిందిరాలమురీతి నిగురొత్తఁ జేసె
నెన్నఁడో మఱచిన పిన్నతనాపుఁ
బొనపొచ్చెములు లేని బుజ్జికోరికెల.

1-11-1922

పాఠము 5.

అర్ధరాత్రపువేళ, నంబరవీథిఁ
దారలు వికసించు తరుణంబునందు,
స్వర్ణమయంబైన స్వప్నమోహమున
మానవలోకంబు మగ్నమైనపుడు,
ఒంటిగావచ్చి నా యుపజంబు కడకుఁ
దఁపుఁ దట్టుమటంచుఁ జెలికిఁ జెప్పితిని;
'అక్లిపో' యని తలయాడించె సకియ.
రెండుజాములు దాఁటె రెండేండ్లు పగిది,
వేచియుంటిని—మది విసిగి వేసారె;
నింకైన నరుదేర దేమి కారణమొ?
రమణి దగ్గఱలేని రాత్రులయందుఁ
గడతెంపఁ గారాని కాలభారంబు
సీసంపుగొలుసునాఁ జిత్తాంతరమున
వ్రేలెడి నిసి!—యెట్లు వేగింతు నిశను?
ఇంక మాకుఁ బరస్పరేక్షణ ప్రాప్తి
గలుగుట నిజమేని, కన్నిటిబొట్ల
మాలను రచియించి మాయలమారి
చేడియ కర్పించి శిక్షగావింతు.

నా యవివేకంబు నాకుఁ దోఁపింప
నమణుండు తూర్పున నావిర్భవించెఁ;
బొలఁతి రానూవచ్చెఁ బోవనుంబోయె!
పచ్చి లత్తుకపూఁతఁ బైదలి యడుగు
ముద్రలు వాకిటి ముంగలం దనరెఁ!
సకియ మేలిముసుంగు సందడి వినియుఁ
బవన కంపిత పర్ణరవ మనుకొంటిఁ;
బ్రేయసి చేతి దీపిక కాంతిఁ గాంచి
యమలతారాశోభ యని భ్రాంతిపడితి;
నెంత ముగ్ధుఁడ నైతి! నెంత పొరపడితి!
అభిశప్త జీవనుండైన నేనేడ?
సకియ కంఠాశ్లేష సౌఖ్యమదియేడ?

3-11-1922

శైశవస్మృతి.

శైశవస్మృతి! యిహ స్వర్గానుభూతి!

వానమబ్బులపై సవారిచేయుచును
వర్షాగమంబున వచ్చితే నీవు!
నవసెడి మనచిన్ననాఁటి నేస్తముల
వానచినుకులు సల్పు గానములగుండఁ
జెవిలోన గుసగుస చెప్పుచున్నావె?
అల్లిబిల్లులు దిరుగ, నాటలాడంగ,
వాఁగులై వీథులఁ బ్రవహించునీటఁ
గాళ్ళడ్డముగఁబెట్టి కట్టలుగట్టఁ
బ్రతి వానకాలంబు బొల్యాంబుఁదాల్పి
నుల్ల మెవ్వేళ నువ్విళ్ళూరు చుండు.
ఉల్లాసమున నాడు నోమబ్బులార,
జ్ఞప్తిలేదా మీకు నాముద్దుమొగము?—
మటుమాయలెఱుఁగని మందహాసములఁ
జిందు సుకుమారంపుఁ జిన్నారి మొగము!
భావింపలేరె నా పసినాఁటి కనుల?—
ఆశ్చర్య మిళిత దివ్యానందమునను

మిమ్మ్మీ గన్నట్టి యాకమ్మని కనుల!
మఱవరు గద నాదు చిఱుకేలుగవను?—
పొద్దు నిగ్గులు పైడి పూత పూయంగ
సరిగ పేటు విధాన మెఱియు మీయంచు
జాలరుం బడయు కోసము చాఁపి చాఁపి
పలువగాలు వేసటపడిన కేల్గవను!
అట్టి శైశవ మిప్పుడలరునే నాకు?
బాల్యంబు గడచె; యౌవన మంకురించె;
నిరువది యా రేండ్లు జరిగె నిప్పటికి.
అంబరచరులార, యంబుదములార,
యే దానధర్మంబు లే జపతపముఁ
బూర్వజన్మంబునఁ బొనరించి నారో!
యిట్టి నిర్మలవృత్తి, యిట్టి జీవనము,
నెడలేని శైశవం బీపుట్టు వందుఁ
బడసినారలు మీరు పావనాత్మకులు!
కాల హాలంబు నా కనుబొమలపైన
నడ్డచాళ్ళులు దున్నె; నైన మీ రేమొ
పసినాఁటి చిన్నారి ప్రాయంబు విడక
యనుదిన నవ్యులై యలరుచుండెదరు!
మిన్ననఁ జరియించు మిమ్మ్మీ గన్నపుడు

నా వయస్సు గియస్సు భావింపఁ బోక,
వానచినుకుల నాడ వలతునేగాని,
పరుల యాజ్ఞికలకు భయపడి, యింటఁ
బట్టి బంధించిన పగిది నుండెదను.

మే ఘ ము లు

ఓ మిత్రమా, విధి కుమ్మలింపకును
ఇంట నీవుండిన నేమి, నీయెడఁద
పిన్నటవలె మోదు బిగి కౌగిలింత
స్వర్గా సుఖంబును బడయుటలేదె?
కాల దౌర్జన్యంబు కాయమును దక్క
నీహృదయ మంటనే యంట లేదు;
ఓయి బాల్యసఖుండ, పోయివచ్చెదము,
మఱుల నేడాదికి మనకు దర్శనము.

3-11-1922

అభిసారిక.

మల్లెపూవుల దండ లల్లు సుకుమారి,
పరవశంబైన భావంబున మఱచి
యేల పూఁతేకుల నిట్లు చిదిపెదవు?
కడుమెత్తనైన నీ కన్నెమనంబు
నెవ్వాఁడు హరియించె నీ నిశీథమున?
ఈ పూవు బొదరింటి కేఁగెద నంచు
బాసచేసి ప్రియుండు మోసగించెడినో?
యటుగాక, నీ మృదులాంతరంగమును
బీడించువేదన వెలియార్ప నొక్క
నిర్జన శాంతంబు నిభృతంబునైన
స్థలమునుగోరి యిచ్చటకు వచ్చితివో?
ప్రణయ దీపమువెల్గి బాట గాన్పింప
నర్ధరాత్రమునందు నభిసరించితివో?
నీ యంద చందంబు, నీ నీటు గోటు,
నీ ముద్దు మురిపెంబు, నీ విలాసంబు
నెంత వ్యర్థంబాయె నింతిరో నేఁడు!
చెమరించు నీమోము చిన్నెలయంచుఁ
బ్రతిఫలించు నగాధ భావఘుర్ణము!

భగ్నాశ నీ విటు పరితపింపంగ
నెడలేక తొరఁగిన కడగంటినీటఁ
దడిసె నీవు రచించు దండ, పూఁబోఁడి.
తనచేఁతఁ దలపోసి తలవంచు కొనఁగఁ
బ్రొద్దువొడుపున నీ పువ్వుల మూలఁ
బ్రేమదూతి యనంగఁ బ్రియునకుఁ బంపి
మంచికాలము రాక మదినెంచి కొనుము.

3-12-1922

గజిక.

దారికోవల క్రేవఁ దనరారు గజిక,
యెంతమెత్తందన! మెంతటి పోర్మి!
యెంతకొత్తందన మిగురొత్త నీవు
మొన్నగాఁ గురిసిన ముత్యాల జడికి
మురిపాల గుబురువై పెరుగుచున్నావె?
దైవసృష్టిని నీకుఁ దావొండుగలదు;
నేనును నీపైన నెనరూనియుంము.
ఏను నీవైతినో యెవరికిందెలియు
మున్ను గతించిన పుట్టువులందు!
ఈవు నేనౌదువో యెవ రెఱుంగుదురు
రాఁబోవుజన్మాల రాకపోకలకు!
గుసగుస చెప్పెదు, గునిసి యాడెదవు.
నీలోన వెలిఁగెడు నిర్మలజ్యోతి
వెలికొత్తఁ బోరాట పెట్టుచున్నదియె?
నీ యందచందంబు, నీ సంతసంబు
నంతఁ బాల్గొన నాకు డెంద ముప్పొంగు!
పంచవన్నె ముసుంగు వలిపంబుక్రింద
నొకవేళ నిరువుర మొకరమే యేమొ!

దీపనిర్వాణము.

ఏదిక్కుఁ జూచిన నిసుక యెడారి,
నిబిడాంధకారంబు, నిస్సీమ తలము!
జగతి గర్భంబెల్ల చైతన్య రహిత
గంభీరశూన్యమై కనుపట్టుచుండె.
ఒంటిగా నేనొక్క యొంటెపై నెక్కి
యీ బయలు తరింప నేఁగుచున్నాఁడ.
రేయిఁ బొంధునకు దారిని జూపుచుక్క
లాకసంబున నెందు నగపడవేమొ!
ఒంటెపదముల చప్పు డొకటియు, గాలి
నిటూర్పు సడిదప్ప నిశ్శబ్దవీథి
వేఱు సందడి యొండు వీనులఁ బడదు.
హృదయదౌర్బల్యంబు వదలించి నూత
నోత్సాహముం గొల్ప నొక్క కోకిలయు
నమృత తుల్యంబైన యానందగీతిఁ
బాడ దక్కట! నాదు పాప మేమందు?
పలుమాఱు నాచేతి బంగారుదివ్వె
వెలిఁగింతుఁ గాని, కంపిలి యీ నిమేష

మండె పయ్యర నీచి యారిపోయెడిని!
వెలిఁగించి వెలిఁగించి విసిగి వేసారి,
పెను దుపాను కళ్ళ గునిసి త్రుళ్ళింత
లాడు చుక్కా-నిలేనట్టి పోతంబు
తీరున, విధి యీడ్చ తెఱఁగులనెల్ల
ధూళి బ్రుంగుచు నేఁడు ద్రొక్కు-చున్నాఁడ.

3-12-1922

వీణా ప్రియ.

తంత్రులుడిగిన నా ధ్యానవిపంచి
విశ్వమోహనగీతి వెలికూర్చు నీవు
వీణ తంత్రులువేసి బిగియించి మర్మ
నీరవ మూర్ఛన నెఱిపించు శ్రుతికి
మేళగించి, రహస్య కేళీగృహంబు
నకుఁ బంపుఁడని ప్రేమ నాప్రాణపతికిఁ
జెప్పిపంపితి దూతిచే నొకనాఁడు.
ఎన్ని యో దినములు నేండ్లును బూండ్లు
గబుసిపోయె ననంత కాలశూన్యమున!
హృదయేశుఁడేమొ నా వదఃనబుఁ గనఁడు,
వీణయుఁ బంపఁడు, వినిపింపఁ డెట్టి
వార్తయున్నైన; నాపాపమెట్టిదియొ!
నా గానగర్వంబు, నా సోయగంబు,
నా భూషణప్రీతి, నా వచోర్తి,
నా యభిమానంబు, నా గౌరవంబు,
నాదు కాలీనంబు, నా సిగ్గుసెరము
తొలఁగి, మేలిముసుంగు వలిపంబుఁ దిగిచి

యంతఃపురము వీడి యలజడికోర్చి
బిచ్చకత్తె విధాన, బృథ్వి యెల్లెడల
దుమ్మునుమారంబు గ్రమ్మిన చీర
ధరియించి త్రిమ్మరు తరుణంబునందు
నా ప్రాణనాథుండు, నామనోహరుఁడు
వనకుటీరంబున వసియించి నన్ను
'రమ్మ నాకోర్కెలరాణి! రమ్మిటకు
నిపు డ్వ్రాతివి యీదివ్య వీణ
సారింప రమ్మ నాసరస గూర్చుండి.'
అని తియ్యగాఁబల్కి యానందబాష్ప
ములు కన్నులఁ దొరంగ ముద్దాడె నన్ను.

5-12-1922

---

* సేవ.

మముఁగన్న భారతమాత మందిరమున
దివ్వెలై మన ముందామా, పైఁడి
దివ్వెలై మన ముందామా.
పరమ పావని తల్లి పాదపూజల వాడు
పువ్వులై మన ముందామా, పొన్న
పువ్వులై మన ముందామా.
భారతిదేవి విపంచిక రవళించు
తంత్రులై మన ముందామా, దివ్య
తంత్రులై మన ముందామా.
జన్మభూమిశౌర్య సౌరభ్యములు చల్లు
గీతలై మన ముందామా, భావ
గీతలై మన ముందామా.
కదనవీరులచేతి ఖడ్గ ధారలలోని
మెఱుపులై మన ముందామా, కారు
మెఱుపులై మనముందామా.

16-2-1923

* ప్రబోధశంఖము.

ఏల తెలియక సంశయించెదవు?

భారతకుమారా,

డీలుపడి వెనుకంజ వేసెదవు?

విన్నదనమున మోము వాల్చెదవు?

చాసోఁహా మంచును

జిన్నతనమునఁ గేలుమోడ్చెదవు?

తెల్లచర్మము నీకు లేదనియో,

బలమైననాడులఁ

బెల్లునెత్తురు పాఱ లేదనియో!

భారతీయుఁడ ననెడి గర్వమునఁ

దలయెత్తి నిక్కి

తేటిచూడుము సకల లోకమును.

ఎంతకాలము స్వప్నసింహంబు

దడిపించు నిన్ను?

జింతసేయుము తొలఁగు మోహంబు.

పలనోయీ గద్గద స్వనము!
ఆక్రోశగానము
చాలుచాలిఁక విఫల యాచనము!

వీరపూజోత్సవపు సమయమునఁ
బూరింపలెమ్మా
ఘోరభీషణ విజయ శంఖమును!
ఏల తెలియక సంశయించెదవు?
భారతకుమారా,
డీలుపడి వెనుకంజ వేసెదవు?

10-3-1923

---

*రజని.

నిర్మల నీల నభంబునఁ జుక్కలు
నిండె సజీవ వికాసములన;
మర్మ విపంచిక నీరవ రజనీ
మానిని మీఁటెను మూర్ఛనలన.
ప్రాంత కుటీర లతా ద్రుమసౌధము
లస్ఫుటతారా కాంతిన,
వింతగఁ గరఁగెడివో యన ఛాయా
కాంతములై కనుపట్టెన.
నిశ్చలశాంతిని నిఖిల జగతి సుఖ
నిశ్వాసము వెడలించున,
నిశ్చల నిబిడ గభీరానందము
నిండి పొరలె లోకమునన;
ధైనిక కలకల మూర్ఛితభావము
తారా శిశిర స్పర్శన
మానస గగనమునందు విహంగము
మాడిరి నెగిరెఁ బ్రిబుద్ధంబై.
గోరీపైని ప్రదీపిక యట్టులఁ
గూర్చుంటిని నే నొంటరిగన

సారెకు జాగ్రత్స్వప్నము నందుఁ బ్రి
సక్తుఁడనై మఱిమేలొకాంచుక.
అహహా! నామది విశ్వముతోడ ల
యాన్వితమై నటియించుక,
అహహా! విశ్వము నా హృత్సాత్రిక
నాసస రసమున లయమొందుక.

14-3-1923

---

* అభిసారిక.

గాలియడుగుల నెవరికోసరము

—బీ మోహశీలా,

కదలివచ్చితి వీ నిశీథమున?

కాలియందెలు ఘల్లు మనుననియెు

బీ వలపుర్రాణ్ణీ,

కేలఁగైకొని మెల్లనడచెదవు!

పులఁగు లొకుటుము తటాన కీచనుచు

అర గూర్కి గూళులఁ

బలుక, వేఱపున దెసలు గాంచెదవు

నిలిచి యేమని యాలకించెదవు?

నీ యడుగుసడికే

యులికిపడి 'యెవర' నుచు మఱలెదవు!

తెల్లవెన్నెల నీ దుకూలంబు,

మైపూత నిగ్గులు

తెలియరావని యూహ సల్పెదవు!

నీవు నడచెడి బాటయెల్లెడల

వ్యాపించు గండపుఁ

దావు లెట్టుల గప్పిపుచ్చెదవు?

బీ ముద్దరాలా,

నీ విహారము బయలు పఱచెదవు. 15-3-1923

* అగంతుకి.

చాలు లజ్జా మధుర వినయము!
ఏల యవగుంఠనము వై చెదు
పూలదండలు గట్టియ్యఁ మెడఁ
గీలుకొల్పక కేలఁ జిదిపెదు
శోభినీ,
యప్సరఃకామినీ!

సందెవేళలఁ బూలతోకులు
కిందిదికురులఁగఁ గాంచి కాంచి
రందబిందులు కన్నుఁ దమ్ములఁ
జిందఁ బొగిలెదు ప్రకృతిచేష్టకు,
కామినీ,
సుందరగామినీ!

పలుకరించినఁ బలుకవేమొ!
పులుకుఁ బులుకునఁజూచి, చూపుల
వెలువరించెను లలిత హృదయా
విల కఠోర వ్యసనభారము!
ఏలనే?
మౌనం బేలనే?

ఎపుడు మౌనవ్రతపు టుద్వా
సపు దినంబులు వచ్చుఁ గోమలి,
యెపుడు విరియునో మూకసంజే
శపు నిలీన రహస్య భావము;
పోలునే,
చింతన చాలునే!
తేలివచ్చెడి కల విధంబునఁ
గాలియడుగులు సాఁదడింపక
యేల వచ్చితి వీ వసంత వి
నీల గగన చ్ఛాయ నొంటిగఁ?
బలుకవే,
భావముఁ దెలుపవే!
చీఁకటులు బలమయ్యెఁ; జుక్కలు
రాక పోకలనేల తలఁచెదు?
నా కుటీరమునందు వెన్నెల
సోఁకి తమము నశింప దీపము
పెట్టవే,
నామది ముట్టవే.

16-3-1923

పిచ్చి బికారి.

మాయాకుమారి

ఓయి యోగంతుకా, ఒయి విరాగీ,
పాములు వ్రేలాడు పగిది జడివాన
కుమ్మరిల నెడలేక కుండపోఁతలుగ,
ఝుంఝూ మరుత్పటు చాలితంబగుచుఁ
బెనఁబడి చెట్లెల్లఁ బెల్లగిలి కూలఁ,
గన్నుపొడిచిన యట్లు కాఱుచీఁకట్లు
నలుగడ వ్యాపింపఁ, బలుమాఱు మెఱుఁగు
తీఁగల వెల్గునఁ దీవ్రభీకర ఘోర
భీతికోన్మత్త దుర్వార ఖేలనము
కనులకు వ్రేఁగయి కనిపింప, నేమి
బిచ్చంబుఁ గోరియీ వెఱగొల్పు రాత్రి
వచ్చితి వొంటిగాఁ బిచ్చిబికారి?

బికారి

ఓ యైంద్రజాలిక మాయాకుమారి,
ప్రళయ లీలోద్యత ప్రకృతిసంగామ

భూమి సింహాసనంబునఁ గొల్వుదీరి
యుచల ప్రదీపికయటు వెల్గు నిన్ను
నివ్వేళగాక నే నెవ్వేళఁ గందు?
నీ చేతిభిక్షకై నిఖిలంబు విడచి
కాలవీథిని నొంటిఁ గదలివచ్చితిని.
నీ పాదములకడ నిలిచి వేడెదను;
నీ తేనె చిఱునవ్వు నెఱపి 'కొమ్మ'నుచు
బిచ్చంబు పెట్టును ప్రేమమై రమణి!

మాయాకుమారి

యేమి బిచ్చంబోయి, యీ నిశీథమున?
ఉత్తచేతుల రాణి; నిత్తఱి నీకు
నేమియ్యఁ గలను?

బి కా రి

ఇం కేమికావలయు?
నీ జడకట్టులో నిద్దుర వాడి
నలఁగిన చంపక దళముల మాల
బిచ్చంబు పెట్టుమీ పిచ్చిబికారి
సంతృప్తి నొందును; జాలించు యాత్ర.

20-3-1923.

* పాపపరిత్యాగము.

జీవనగంగా హరిత తటంబున,
జాతా వటతరు మూలమున,
ఏల యధోముఖివై గడతొంచెద
వివ్విధి యూనన నిశలన?
ఆవలిగట్టున స్వప్న పురంబున
నవ్యయ నిర్వృతి వనులన
డోలాఖేలన రతుఁడౌ ప్రియునిఁ గ
ణంగడు భావన సల్పెదవో?
నీ వయసెల్ల హృదీశుని చింతన
నిర్మల ధూపము పగిదిన
గాలెడి నబలా, రేయుం బవళులు
గందముఁ జిమ్మిచు నల్గడలన.
ధావమాన శరదంబుద శకలపు
డాత్యము నమ్మిటు వేచెదవే?
చాలు నిరీక్షణ! చాలిఁక జింతన!
చాలు రహస్య వియోగహతుల!

జీవన సంధ్యా పరిణత బాష్ప స
చేతన నీరవ దూతికలఁ
గాల పయోనిధిఁ బర్ణపుటంబులఁ
గదలింపుము ప్రియు కడకుఁ.
హా! విధివశ్యతఁ జేరుదు రవ్వలి
యంబర చుంబి తటంబుఁ.
బాలతపస్విని, యెపు డేవేళనొ
వల్లభుఁ డొసఁగును దర్శనముఁ,
శ్రావణ నీరద మాలిక లిరువురి
శమ్యాడోలిక లై యూఁగఁ.

22-3-1923

* అతిథి.

లైఁచియుంచితిని జీవన మందిరద్వారంబుఁ
దీర్థవాసీ, కొను మాతిథేయ సత్కారంబు!
ఓ యాత్రికా, ఓ నక్షత్ర మండల పథికా,
యే యజ్ఞాత సాగర శాంత తట తరువీథి,
నే యానందకూల సమీరణ శిశిరచ్ఛాయ
నేకాకివై తిరిగితివోయి, నిశాముఖవేళ?

ఏ యలౌకిక మార్గ సమర్థిత కాంచనధూళి
నీ జీర్ణ వస్త్రమిటు కావిరిపట్టె బికారి!
ఏ నిగూఢ విపంచీరాగము వింటివొగాని,
ఏ చిన్మయానుభవ స్వప్నముఁ గంటివొగాని,
యిటు విహరించెదు ముక్తపథంబున నతిథీ!

26-3-1923

* మోహిని పత్రిక.

జిలిబిలి తియ్యని రాగము లెత్తీ చేసెను గానము సెలయేఱు,
తళతళ వెన్నెల నిగ్గుల నలలుం దాండవమాడెను మైమఱచి;
కలకల కోకిల రవములు రజనీ గాంభీర్యమునకుఁ దోడ్పడియె;
జలజల దేహము పులకించి ప్రేళ్ళులు జాఱెను వీణాతంత్రులను.

ఓరె! నా జీవన శుష్కఝరంబు
పాఱెఁ గూలంకష పూర్ణముగ;
జాఱెరా, పరలోక జీర్ణతటంబు
పూరసంఘర్షణ శీర్ణముగ!
పగిలెఁ గమండల పాత్రిక!
చిగిరించె సంసార వల్లిక!
తగదీక బైరాగి జీవిక!
జగమెల్ల నందనవాటిక!

27-3-1923

---

*జీవన ద్వేషి.

యా మి ని

ఏడకయ్యా చిన్నవాఁడా,
కోడెప్రాయపు వన్నెకాఁడా,
యేఁగెదవు నడిరేయి వెలుపడి
వాఁగువట్టుల దారివంకకు?
ఏలరా?
యీ వింతనడవడి చాలురా!

ఆకసంబునఁ జుక్కదివ్వెలు
చీఁకటులఁ గడు బలుచచేయఁగ
జీవలోకము చల్లనిద్దురఁ
గేవలము మైమఱచి తేలఁగఁ
దల్పముఁ
విడి తిరుగఁ గారణమేమిరా?
కన్నుబొమ్మలు పంగి సొంపతి
చిన్నవోయిన చిన్నె లొలికెడి
నెట్టివేదన లెట్టిచింతన
లిట్టితటిఁ జెలరేఁగె మదిలోఁ?

దెల్పరా?
నా మెద నెత్తురు లొలెఁకా.

జీ వ న ద్వే షి

ఓసి వలపుల రేయిసానీ,
ఓసి కల్వల సిరులరాణీ,
విసిగి వేసరి జీవబంధన
విసరమును దెగఁదెంప వచ్చితిఁ
గాసవే,
జేనెఁడు తలంబును జూపవే.

యా మి ని

ఓయి ప్రాయపు టందగాఁడా,
ఓయి ముద్దుల మురిపెగాఁడా
ఏల యంకెర చీడపుర్వ్వి
శాలజీవన పుష్పదళముల?
మానరా,
యీ పిచ్చియత్నం బేలరా?
సరసి నీటను బ్రాణములు విడఁ
దరలుటయె నిజమేనిఁ జెప్పుమ—
నా హృదయం బంతకన్న న

గాఢ, మమ మునింగి తాపము
వాపరా,
నీ విసుగువేసట లడఁగురా.
నేలపై నీ తనువుఁ బాపుట
చాల నిష్టంబేనిఁ జెప్పుమ—
నాదు మెత్తని రోమ్మ్నాతలగడ
నాదరంబున మోమునానిచి
తూఁగరా,
యెడలేని యూరట నొందరా.
జీవనము నురికొ్పాట వీడుట
నీవు తలఁచెదవేనిఁ జెప్పుము—
జడను నలఁగియుఁ గమ్మతావులఁ
గడలఁ జిమ్మెడు పూలదండను
నిత్తురా,
మరణాభిలాషము మానరా.

28-3-1923.

---

* ఆనందసత్రము.

ఈవసంత యూవన రజని,
నీ మృదు తారాకాంతి,
బార హీన గంభీర జలధి
వాయు తరంగాహతుల
మోగెరా నాదు హృదయ మురళి
మోహన గీతాగతుల!

ఆడెరా నా జీవనపాత్ర
నానంద ఫేనిల మదిర!

విరిసెరా నా భావమునందు
విశ్వజనీనానుభూతి!

ఆహ! ఈ మనోహర రాత్రి
నైతి నసంత స్పర్శి.

ఓరే, విరహ విహ్వలకామి,
ఓరె, దరిద్ర కుచేల,
ఓరే, నిష్ఠురజీవన పథిక,
ఓరె, మానవ ద్వేషి,

రండిరా, రారండి! హిమకర
రంజిత గగన చ్ఛాయ
నానంద సత్రద్వారముల
నన్నింటినిఁ దెఱచితి, రండి!
అతిథులారా, చెఱియొక పాత్ర
యాసవ రస మానెదము!
ఆ మత్తులోనఁ గరఁగిపోవు
నైహిక యాతాయాత శ్రమము.

30-3-1923.

*ఆవనినిపా.

జాగ్రత్త! జాగ్రత్త! మాయ జగత్తని
శాస్త్రము లెల్లను విప్పెదవు;
భాగ్యము భోగము చంచల మంచును
బైరాగి ధర్మముఁ జెప్పెదవు;
ఎవ్వారు విందురీ పిచ్చి బోధనము
లీ మధుమాస నిశీథమున ?
క్రాఁకురసాయన పాత్రిక పెదవులఁ
దవులఁ దలంతురె చేఁదనుచు ?
ఓయి యతీశ్వర, చాలిఁక బోధన
మూరక తెల్పకు నీమతము.
ఆనంద భాండము నంపు హలాహల
మయ్యయ్యో! విరసుఁడ, కలుషకుము,
ఉన్మత్త కోకిల గానము సల్పెడి
నుద్యాన వాటిక మధురముగ.
పొడవాటి లొద్దుగ కొమ్మల నూఁగెడిఁ
బున్నమ చందురుఁ డయ్యెలలు.

ఆమని మత్తునఁ జైతన్యలోకము
ఆనంద పరవశమై సొగియు;
సరిచేయు మో సఖి, భగ్న విపంచిక
సంధ్యలు పాటలఁ బుచ్చెదము!
సౌఖ్యనదీ రసపూరముసం దంచ
జంట విధంబున నీఁదుదము!

---

* లూఠీ.

ఎవరురా నావీణా తంత్రుల
నిట్టుల సళ్ళించి పెట్టిరి?
ఎవరురా నా గంగా తీర్థము
నిట్టులఁ గలయంపి చల్లిరి?
ఎవరురా నాపూజామాలిక
నిట్టులఁ దెగద్రెంపి వేసిరి?
ఎవరురా నాగీతాపుస్తక
మిట్టులఁ బుటలెల్లఁ జింపిరి?
ఎవరురా నా యర్చ వేదిక
నిట్టుల దీపము నార్పిరి?
ఎవరురా నా హారతి పళ్ళెర
మిట్టుల బోరల దోసిరి?
చోరుఁ డెవ్వడో యతిథి వేషమునఁ
జొచ్చెను నా పర్ణశాలను?
నామాల ధనమెల్ల లూఠీగొట్టి
నన్ను బికారినిఁ జేసెను!

పూర్వజన్మస్మృతి.

రారప చంద్రికా మధుర శర్వరులఁ భవదీయ వేణు గీ
తారవ మాలకించి యెడఁదల్ నిలుపోపక మోహమాధురీ
ప్రేరిత చిత్తలై యభిసరించిన గోపిక లొందినట్టి గం
భీర మనోవ్యథల్ కలఁతవెట్టిడి నన్ను యశోద నందనా!

ఏకాలంబున నేయుగంబుననో యిం కేపూర్వ జన్మాంబునఁ
నీ కల్యాణ మనోహరాకృతిని నే నిత్యంబు దర్శించిన
ట్లే కన్పట్టిడిఁ గృష్ణ! కానియెడ నిట్లేలా మనోవీథి నీ
యాకారంబు సువర్ణ ముద్రితముగా నానందముం గొల్పెడిఁ?

పోతన లేఖినీ మహిమ పూర్ణ సుధారస ధార నాని, నా
చేతము నందు నీస్మృతి విచిత్ర గతిం జివురించెనేమొ! లే
దా. తనివార నీచరణ తామరసంబులఁ జిఁతసేయ నా
కీ తలపోఁతగల్గెనో గ్రహింప నసాధ్యము లోకమోహనా!

తెలుగుంగైత యొయారిపోకడలలోఁ దీపుల్ పిసాళింప ని
శ్చలభక్తిఁ రచియించెఁ బోతన భవచ్చారిత్రముల్; తత్క
థాకలితానేక విశేషముల్ మనసుఁజకఁ రేఁప నాపూర్వజ
న్మలచర్యల్ పొడకట్టు భావమున బింబ బద్ధమంచుం బలెఁ.

పూతన పాలుద్రావి విసపు న్నురువుల్ వెలిజాఅ, ముగ్ధో
బాతరభాళూలక్ నగవుపట్టగలేక యొకింతమోడ్చుచుక్
వ్రేతల గుండియల్ వగులు వేడుక జరించెడు నిన్నుగాంచి నే
భీతిలి తల్లి జానువులఁ బెట్టునఁ గౌగిలినట్లు దోఁచెడిక.

తరువులు పెల్లగిల్ల, గిరితండము కొమ్మ్మలు వ్రీల, దిద్దిరం
దిరుగుచు నిండ్లు నిండ్లుగనె నింగి సుడింపఁగ రేగి వీచు నా
మరుతమునంము నిక గగనమధ్యమునం గనుగొన్న నాఁటి యా
వెఱ పిపుడైనఁగాని ననువీడము; నిద్దుర నులుకగొల్పెడిక.

చీటికి మాటికిం దులిపిచేతలు చేసెడి నిన్నుఁగాంచి యి
కాటలు మానరా తనయ, యంచు యశోద వచించి వ్రాటితో
ఓటికి నిన్నుఁగట్ట నెగరొప్పుచు మద్దుల సందుకీడ్చి యు
ద్ఘాటనముంబొనర్చు నిను గన్గొని కాలికి బుద్ధిసెప్పితిక.

మఱిచితి ముద్దుకృష్ణ, యొకమాపటివేళ యశోద మందలోఁ
దిరుగుటఁగాంచి మీఁగడలు దెచ్చి, సకుల్మసవెంటరాఁగ నం
దఱమును నారగింప, నది తల్లి కనుంగొన, వేచి, మీఁగడే
మెఱుఁగమటుంచు నమ్మయొడియొక్కిన నీచెయిదంబుదోఁచెడిక

కన్నిటిధారలం గరఁగిన కాటుక

మఱికలు బుగ్గల మెఱియుచుండ,

గ్రీఁగంటిచూపుతోఁ గేల్దోయిఁ గాపీన

మును మెలివెట్టుచు, ముద్దులొల్కఁ

వినయంబు మూర్తీభవించిన తెఱంగునఁ
దలవంచి నిలఁబడి: 'తల్లి, నేను
ఏమిచేసితినంచు' నేమియెఱుంగని
పసిపాప యట్టులఁ బలికి, విశ్వ
మోహనాలోకనంబుల మోసపుచ్చి,
తప్పులెల్లను మఱిపించి, దండనంబుఁ
జేయనుంకించు తల్లి యాశీస్సునఁబడసి
మురిపెముం జిల్కఁ నిన్ను నే మఱవఁగలనె?

సిగలోని పించెంబు చిన్ని తెమ్మెరలకు
రతనాలవింటి వర్ణముల నీన;
నీలిమబ్బులవంటి నెమ్మేని నిగ్గులు
చల్లని శాంతరసంబు గురియ;
మొలకౌటఁ జెక్కిన మురళి కొండలగాలి
కొకవింత రాగంబు నూఁదుచుండ;
సగము మెక్కిన వెన్న వెగటు గొట్టిన వెన్న
ముద్ద యొండఁ గరంగి బొట్లుగాఅ;
నలువ దాచినయావులఁ జెలులవెదుక
నేటిపచ్చిక గట్టుల నేగుచున్న
నిన్నుఁ గనుగొన్నజ్ఞప్తి నా కున్నదోయి,
యిన్నిజన్మంబులకు నైనఁ జిన్నికృష్ణ!

మటమట యొండలం బసుల మావులక్రిందఁ బరుండఁదోలి చి
క్కటి పెరుగన్నముఁ బిరపకాయలు నంజుచు నారగించి యొ
క్కట గుమిగూడి, యాదవుల గాథలు నీవు వచింపఁగఁ నదీ
తట పవనంబు వీవఁ గడుఁదాఁకిన సంజలు నేఁడుఁ గల్గునే?

కాళింది మడుగులో నా
భీల విషజ్వాల లెపుము వెలిగ్రక్కుచు మా
బాలురఁ బెయ్యలఁ జంపిన
కాళీయఫణి కథలు దలఁపఁ గాయమువడఁకున.

ఆ సర్పంబు భయంబునం బసులు నీరాన విలంబించి యా
కాసారంబును డాయఁబోయి వెనుకోఁగాఁజూచి నాగేంద్ర, చా
వాసన్నంబయియుంట నీ పొగయుఁబోతాటల్ విజృంభించెఁగా
నీ సై లెమ్మని హుంకరించిన నిను నేఁడైన నూహించెదన.
బరబరఁ జేలమున నడుముపై బిగియించి, కిశోరసింహ మ
ట్లురవడిఁజూపి, మమ్మ్రోఁగని యోసఖులార, భయంబులేదు; నే
నురగముఁ జంపివత్తు నని యొడ్డుననున్న కుజంబునెక్కి మో
హరమునఁ బ్రాముపై నుమికినప్పటి నీ రభసంబుదోఁచెడిన.

బుస్సుబుస్సున గాలి భోకొట్టినట్లుల
విసపు నిటూర్పులు దెసలుముట్ట,
పాతాళగర్భంబుఁ బగిలించి శేషాహి
పైకిలేచిన రీతి ఫణములెత్తి

తోఁకజాడింపంగఁ దోయపరివాహంబు
అభ్రంకషోర్మ్మలై యాకులింపఁ,
దరిగొండ మున్నీట గిరికొట్టి నట్టలఁ
గాళింది మడుగెల్లఁ గలదిరుగుచుఁ,
బ్రాణిభీకర విహరణ పారవశ్య
మునఁ జరించెడి కాళీయు ఘన ఫణముల
మణిగణ ద్యుతి యడుగుఁ దామరలఁ బూఁత
వెట్ట నటియింపవే కృష్ణ, విజయి వగుచు!
గోవర్ధన గిరి యెత్తి శ
చీవల్లభు గర్వశాంతిచేసి, మమ్ము మా
గోవుల వానలఁ జావక
కావవె శ్రీకృష్ణ, దివ్య కారుణ్యమున!
యమునా శ్యామల వీచికా తతుల లాస్యంబుల్, శరచ్చంద్రికా
కమనీయామల సైకతంబు, మురళీగానంబు బృందావన
ద్రుమవల్లీ కృతడోలికల్ మనమునంమందోఁపఁ బూర్వను భూ
తములొ కోర్కెలు మోసులెత్తెడిని రాధాకృష్ణ,యీవెన్నెల
చిరవిరహంబునం బనవు స్వీయవిధంబున బృందనేఁడు నీ
చరణ సరోజ సంగతుల సౌఖ్యముఁబాసి కృశించెఁ; గ్రమ్మఱి
మురళిని మర్మమూర్ఛనలుమ్రోయుచురమ్మికఁబ్రేమరాజ్య సం
భరణ మనోహరాంగవిభవంబుల లోకము మోహపుచ్చుచున్.

రా జ భి క్షు కు డు.

పగ లెల్ల వరిచేల బనిపాటు చేసి
ప్రొద్దు క్రుంకెడివేళ బొలమునుపీడి
యిలుసేరి నూకల నిగిరించి, వేడి
సంగటి గుడిచెడి సమయంబునందు,
సన్నచీకటి రూప సౌందర్యగరిమ
మబ్బువాఱుచునుండ, మా కుటీరంపు
ద్వారంబు కడసల్చి ధరణీవిభుండు
ముసిముసి నవ్వుల మొగమందగింప
సందె కబళము వేడెఁ!—జకితనై నేను
నోడలు కంపింపంగ నొక్కమాఱైన
బలుకఁ జాలక మోమువంచి నిలుచుంటి;
సంతనెచ్చోటికో యరిగె రారాజు.
అవి యివియని యెంచ నలవిగాకట్టి
చిదురుఁ దలంపులు చీకాకువెట్టఁ
జేతిలోఁ గబళంబు చేతనేయుండ
నూరక కూర్చుండి యున్నతరుణమున
నెచ్చటినుండియో వచ్చి బిచ్చకుఁడు

జాలిపుట్టగ వేఁడె సందెకబళంబు;
కనికరంబున నేను గడియన్న మెత్తి
"యిదిగొ కొమ్మని" చేత నిడితి; బికారి
యానవాలుగ దీని నర్పింతు ననుచు
నుంగరంబొక్కటి యొసఁగి తా నేఁగె;
నంత దీపపు వెల్గు నంసు నే దానిఁ
గన, రాజముద్రిక యనితోఁచె; నేఁడు
రాజు భిక్షార్థియై రాఁగతంబేమొ
మాబోఁటి నిఱుపేద మాలకొంపలకు?

మృత్యువు.

ఓ మృత్యుదేవతా, యో జగద్భీక్షి,
జంటబిడ్డలపోల్కి జన్మించినారె
జీవితంబును నీవు సృష్ట్యాది యందు!
మనుజుండు నీదివ్య మహనీయమూర్తి
భయ సముత్పాదక బహుళవర్ణములఁ
జిత్రించి యాత్మీయ సృష్టిని గాంచి
భీతచేతస్కుఁడై విభ్రాంతినందు!
మూఢభక్తియుఁ గాలమును బడుగుపేక
యనఁగ, భావమునాడె యట్టులఁ దిరుగఁ
బ్రీతిఁ బ్రాణిక విశ్వాసమనెడి
వల నేసి దైవ విపాకంబుకతనఁ
బాపము! తానందుఁబడి చిక్కుకొనియె.
తప్పించుకొనుటకు దారి గన్పడదు.

నీ కన్నుబొమ్మలు నీహారఖండ
శిశిరంబులంట! నిర్జీవధావళ్య
జలదంబు నీకన్ను జంటచుక్కలను
గబళించునంట! యో కాలస్వరూపి

ణీ! మానవునితోడ నీవు నెల్లపుడు
దాఁగిలిమూఁతల తండనాలాడి
చేయిఁ జిక్కఁకయొంఁటఁ జేరఁబోయెదవో!
మూఢచిత్తులు నీకు మున్నొసఁగినట్టి
పౌరాణిక విచిత్ర వస్త్రములఁదాల్చి
మహి విహరింతువు మాఱువేసములఁ!
నీకాలిచప్పుడు సోఁక దిగులొందిఁ
కంపిల్లు మనుజులఁ గని రహస్యముగఁ
జిఱునవ్వు నవ్వెదో చిన్నారిరాణి?
నీ మోసగింపులు, నీ టక్కుఁదనమ్ముఁ
జాలింక! నెఱపుము సఖ్యంబు సకియ.
దయ్యాల ముసుఁగేల తాల్చి త్రిమ్మరెదు?
నీ దొంగవేసంబు నే లాగివైతు;
ఎటువంటి నగుమోము, ఎట్టియందంపు
ముసుఁగుఁజేఁకటిలోన మునిఁగియున్నదిర!
కవిత్వల్లజుండగు కాళిదాసైన
నీమోహనాకృతి నీదివ్యమూర్తి
నభినుతింపగలేక హతమనోరథుఁడు
కావలెనని చెప్పఁగా నన్నుబోఁటి
కర్కశ కవియెట్లు కడతేరఁ గలఁడు?
అందంబులకు నెల్ల సందంబ వీవు;

నీకు నీవేసాటి నిఖిల లోకమున!
గారడికొలనులోఁ గలకల నగుచు
నిప్పుడిప్పుడె విచ్చు నిందీవరముల
సరిపోలు మురిపాల చక్కనికనులు
సౌందర్యరాజ్య విజయ లాంఛనములు.
చెమరించు నీలేత చెక్కుటద్దముల
పన్నీరుపువ్వుల పస వెల్లివిరియు;
పచ్చిదాక్షి రసానఁ బలుమాఱునాన
వైవ మెత్తగనైన పవడంబుచేత
రచియింపఁబడెనో యోరమణి, రసార్ద్ర
మైన నీవాతెఱ! యానందదాయ
కంబైన వాసంత కల్యమో నీవు!
జీవరత్నకలాప చిత్రిమకుటంబు
ఖద్యోతకాంతులఁ గనుబొమలపైనఁ
గురిపించు నోపెండ్లికూఁతురా, మనము
ఆశ్చర్య పారవశ్యంబున నీదు
చుంచ్రిశిలా రమ్యశాల, రహస్య
లీల ననోన్యముఁ గేలఁగేలూని
విడిపోని మమతల విహరింపలేదె?
ప్రీతినిశ గాఢనిద్రావేళ నీదు

సుఖకర నిశ్శబ్ద చుంబన స్పర్శ
ననుభవించుచు నుండు నలసటదీఱ.
జీవనాంభోధి వీచీమార్గ మందుఁ
బ్రాణికోటులఁ బరపారంబుఁ జేర్చు
నుడుపంబు నేర్పుతో నడుపంగఁ, బ్రకృతి
నియమించెనిన్ను; నో నిశ్చలకర్ణ
ధారిణీ! నవమూర్తి ధరియింపు మింక.
విపులపౌరాణిక విపిన సంచారి
ణీ! రుద్రమృత్యువా! నీకు వీడ్కొలుపు.

బిడ్డ : బాటసారి.

బిడ్డ

పైపై బాటలం బోవు నో బాటసారి,
నిసుగులకును నోట నీరూరునట్లు
దోరగిల్లి పసండి తీరులొలికించు
పండ్లగుత్తులు వీపు పైన వ్రేలాడ
నలసట సోలుచు నరుగుదెంచెదవు.
నీపయనం బింక రేపుమాపులను
ముగియదా యేమి యోమునలి తాతయ్య?

బాటసారి

నీవలె నొకనాఁడు, నిండారఁ బూచి
పచ్చితావులు చల్లు పన్నీరుపువ్వ
పోల్కి నవ్వుచు నేనుబుట్టుతిఁ; గాని
పుడమి సంతను నాదు పొలుపునెత్తావి
వెదచల్లి, కారాకు విధమున నొంటి
నేఁగుచున్నాఁడ మాయిఁటికి నేఁడు
యుగయుగంబులనాఁటి సొగసైన పసిఁడి

పండ్లబరువులు వీఁపు పై మోచికొనుచు.
పలు గ్రహణబులకును బయనంబు చేసి
భవపిపాస హరించు పండ్లుఫలాలు
అలమట పడియైన నార్జించుకొంచు.
ఎనలేని యైశ్వర్య మెపుడు గడించి
విశ్వసామ్రాజ్యంబు విలుతునో గాని
యాతదనుకను నేను నటికాళ్ళు లరగఁ
దిరుగుచుండెద నోయి మురిపాల బిడ్డ!

బిడ్డ

అల్లెన నింకెప్పుడలసట కోర్చి
పండ్లగుత్తులు వీఁపు పైనూఁగులాడ
నీవలెఁ జరియింతు నేను నీబాట.

బాటసారి.

చరియించుచున్నావు చక్కనికూన!

బిడ్డ

నీవలె నేనెపుడు నిఖిలవిశ్వంబు
విత్తుఁబుఁ గడియించి విలుతునో చెపుము?

బాటసారి

గడియించుచున్నాను; కడకొక్కనాఁడు
నేను బోయినదారి నీవు రాఁగలవు!

మేలుకొలుపు.

ప్రత్యూషశ్శాంత నిర్మలాంబరమునందు
నరుణరక్తిమ వ్యాపించె జయాంకములను;
జిమ్మచీఁకటి తెరలను జింపి వైచి
మేలుకొనుమమ్మ! యింకనైన మేలుకొనుము!

పవలు రేయు నతీంద్రియ స్వప్నములను
గనుచు నవియెల్ల సత్యమ్మనని తలంతె?
కలలకును వీడుకోలుగాఁ బులుఁగు లిపుడు
గానములు సేయుచున్నవి; కనవొ? వినవొ?

నిద్రయే జీవనంబని నీకు మున్ను
నూరిపోసిరి మాయలమారు లెవరొ!
మచ్చు మంచుల మతకమ్ము విచ్చిపోవఁ
గడపఁ గాల్మెట్టి లేయెండఁ గ్రాఁగుమమ్మ!

అపయశఃపంకిలంబైన యాత్మకన్న
చచ్చుటే కొంత మాన్యక్షణము సుమ్ము;
పారతంత్ర్యభరంబున బడలి సడలి
యదవ త్రాఁవుదు త్రాఁవెదో యమ్మ, నీవు?

కాలగర్భంబునఁ దాఁగి కానరాని
భావిదృశ్యంబు కన్నులఁ బడినయట్లు
నలువెసలఁ బ్రొద్దువొడుపు నిగ్గులు రచించె
నభినవ జగంబు; ముసుఁగెత్తి యరయు మమ్మ-

కర్మ, విధిచేష్ట, దైవ నిగ్రహమటన్న
పిచ్చివేదాంతములఁ బోయెఁ బెద్దప్రొద్దు;
ఆత్మవిశ్వాస సూర్యోదయంబు కెలన
నిద్దుర తమంబు కాలొడ్డి నిలువఁగలదె?

వసంతోదయము.

ఏలొకొ మావులం జివురులెట్టుగఁ, గావ్యరమా కరంబులఁ
మేలన మాడునట్లు ననునీడలు దేలుచు నందగించు? నే
మూలనునైనఁ జాల నుపభోగ్యముగా ననిలంబు విచ్చుక్రొం
బూల యనుంగుఁదావి తడిపుప్పొడి తాఁకుల నామతించెడిఁ.

ఎవరికి నెఱుంగరాక యే యిందజాలి
కుండు వీచెనొక్క నెమ్మికుంచె నిపుడు!
చెట్టు చేమలు విలసిల్లెఁ జిత్రగతినిఁ
బువ్వు లాకులఁ బిందెలఁ బుష్కలముగ.

కోకిలాగంతుకులు మావికొమ్మ లెక్కి
యాలపించెద రిప్పు డయాచితముగ
హృదయ సంస్పర్శి రాగంబు! నే నియంత
వారి కాహ్వానపత్రికఁ బంపినాఁడు?

గతిక మొదలుగఁ దారకాగణము వఱకుఁ
గలుగుసృష్టి నీరవభాషఁ దెలుపుచుండె
నవ నవోజ్జ్వల సుఖజీవనప్రభాత
దివ్యసందేశమును నేఁడు! తెలిసెఁ! దెలిసె!!

ప్రభువసంతుఁడు నందన వనమునుండి
యాత్రసేయఁగ భూమిపై కరుగుదెంచె;
సతీఁడు విడిసిన తలము లల్లవిగొ! పచ్చ
నాకుల గుడారముల పట్నమనఁ జెలంగు.

పండితప్రతిజ్ఞ.

మొన్నటి పుష్యసంచమికినుప్పదియేండ్లవయస్సు చెల్లె, నిం
కెన్నిదినంబు లీగురువునింట వసింతు? సమస్తశాస్త్రముల్
తిన్నగ నేర్చుకొంటి 'మన తిమ్మయశాస్త్రి కుమారుఁ డెంతలో
నున్నతి కెక్కె' నంచు ననునూరిజనుల్ వినుతింతు రెప్పుడున్.

సగము ప్రాయంబు విద్యావిచార మందె
కడచె; సంసారసౌఖ్యంబుఁ బడయ నైతి;
గొప్పవారింటఁ బెండ్లాడఁ గోరెఁ గలదు,
కాని, దారిద్ర్యదోషంబు కంటకంబు.

ఎవరి నడిగినఁ గాని 'మీ కెంతయాస్తి?
పెండ్లికూఁతురి కేనగ పెట్టఁ గలరు?
ఇంటిమర్యాద లెటిఁగి మా హెచ్చు నెంచి
పెండ్లివేడుక నడుపంగఁ బ్రీతి గలదె?'

అని, మఱి యేమొయేమొ మరియాదలుగీదలు దెల్పనోర్చుతో
వినివిని, చీదరించుకొని, పెండ్లిపెడాకులు మానుకొంటి; నై
నను జెలికాఁడు నామనమునం దొక కోరికవిత్తు నాఁటి తి
య్యని నుడికారపుం దడిని నంకురమెత్తఁగఁ జేసి యిట్లనెన్:

'జను లనుకోఁగ వింఁ; నెలజవ్వని, తాఁకినఁ గందిపోవు మె
త్తని చివురాకుమేను, కనుదమ్ముల లోకము మోహపుచ్చు మో
హనమగు నింద్రిజాల మెదో యాడుచునుండు, వివిక్తకాననం
బున నెలయేళ్ళకూలములఁ బూఁబొదరిండ్లఁ వసించునొంటిగఁ.

' పేరు కవిత యంట, పెద్దలుం బిన్నలు
గారవింఁ బెంపు గాంచునంట;
ఇష్టమున్నఁ, గోర్కి లీడేర్ఁ దనకుఁ దా
వరుని సరసహృదయు వలచు నంట!

' కులముం జూడదు, డబ్బు గోరదు, మనగకూలంకష ప్రేమతో
వలచుం దాను గురూపినైన; నెటు నిర్బంధించి కామింప భూ
వలయాధీశునకైనఁ గానిపని; నీ పాండిత్యముం జూపి యా
పొలఁతిఁ లోగొనుమన్న 'మాటలుమదిం బూరించెఁ బేరాసలఁ

అఖిలశాస్త్రపురాణే తిహాసములను
సంసృతాంధ్రి కావ్యకలాప సంపుటముల
మూటముల్లెలుగాఁ గట్టి మోసికొంచుఁ
దరలితిని గవితా స్వయంవరమునకును.

జనకుఁ డొసఁగిన దేవతార్చనపుఁ బెట్టె
నంచు చినిఁగిన మడిపట్టుపంచఁ జుట్టి,
చంకఁదగిలించి, వెలిబూది సంచిగూడఁ
బదిలముగ దాఁచికొని దారిఁ బట్టినాఁడ.

తలయూఁచినపుడెల్లఁ దళతళద్యుతి నింపు
మకరకుండలములు మాకు లేవు;
పాండిత్యమున కనివార్యలాంఛనమైన
కాశ్మీరశాలువఁ గప్పలేదు;
లలితంపుఁ గవులగుండెలు ఝుల్లుఝుల్లన
గండపెండారంబుఁ గాలఁ దొడుగ;
మునుకొని తనకిన్న ముంపు బారెఁడు వోవు
బిరుదు పేర్లైనరైనఁ బెట్టరయ్యె!
ఐనఁ గానిమ్ము, నా కున్నయంతవట్టు
కేమి లోపంబు లే దెవ రేమి యన్నఁ
గంచుగంటపు వ్రాయసకాఁడఁ గానె?
మిగత భారంబు దైవముమ్మోఁద నిడితి.

అని తలపోయుచుం, దుదకు నా కవితాలలితాంగిఁ బొండ్లి యాడినగతి మోర శీవి, నడచెకుఁ సుమాళము సందడింప లోఁ దొనికెడి భావి భోగ పరితోషపు భావన తెప్పలార్చుచున్ వనమున కేఁగుచుండె మనపండితశాస్త్రి జయాభిలాషతోన్.

చనిచని కొన్ని నాళులు, వసంత శుభోదయవేళఁ గొండదా పున దిగఁబాఱువాఁక కిరు పుంతలఁ బూఁబొద లందగించు చక్కనివనిఁ జొచ్చి, దప్పి నడగాసియుఁ దీఱ జలంబుఁ గ్రోలి, చల్లని పొదరింటినీడఁ బదిలంబుగఁ గూర్చి సుఖంబు చేకుఱ్ఱ.

అంతలోన నెండ యారాట మొక్కించ
దొలఁగఁ బూలగాలి తోడ వీచె;
కొండసెలల సడులు, కోయిలపాటలు
మిళితమయ్యె నోడలు పులకరింప.

చివురాకుల్ దెగమేసి పోతరమునం జెంగించుచుఁ దాఁటుచుఁ
దవుదవ్వేఁగుచుఁ గొమ్మ పుట్టుతఱిఁ బంతాలాడి కందూతి వో
వ వడిఁ మున్దల డీలుచుఁ హరిణశాబంబుల్ వినోదించుఁ గే
ళి విహారంబుల నిర్భయంబుగను, వల్లీచ్ఛాయ లాసించుచుఁ.

అట్టి నవమోహనారణ్యమందు నొక్క
మావికొమ్మకు నల్లిన పూవుఁదీవ
తూఁగుటుయ్యెలఁ గూర్చుండి, తునిఁగి రాలు
విరుల జడిగొట్ట నొక వన్యతరుణి యూఁగు.

ఆ వలపించుతొయ్యలి కొయారము నేర్పఁ గలాపి ప్రేమ సం
భావనతోడఁ గుత్తుకను బయ్యెదమీఁదుగ మూఁపుఁజేర్చి పూఁ
దావులఁ జల్లు కొర్విచ్చెద తలాపిని మో మురమోపి, మెత్తగం
జేవిరిపెకఁ్కపై నిమురఁ జెల్వ యెడింగను మోడ్చె హాయిగఁ.

కోయిలపాటకత్తె తనకూఁతల తప్పులెలుంగు దిద్దికోఁ
బాయక యభ్యసించుఁ జెలి పజ్జన పాఠము; గోరువంక కా
ర్యాయతశిక్షనైన దొసఁగంతయుఁ బోదు; సమర్థుఁడౌ గురుం
డైయును జక్కఁజేయఁగలఁడా ప్రతిభా పరిహీన శిష్యులఁ?

అపుడే నిద్దుర లేచి పండితుఁడు, నుయ్యాలూఁగు నాలేమ యం
దపుఁజండంబునుఁ బూపు రేక వెఱఁగొందంగాంచి యీమించుఁబో
ణి పదాబ్జంబుల మ్రొక్కినం దొలఁగవే నిహ్నలమై పాపముల్!
అపుహూపంబిటువంటిమూర్తియని వెయ్యాఱుల్ విలోకించుచున్
పలుకరింప నెంచి, పలికిన నేమేని
బెడఁద వచ్చు నన్న బెంగతోడ
నీళ్ళు నములుకొంచు నెత్తిగోఁకుచు నిల్వఁ,
జూచి చూడనట్లు చూచి చెలువ;

ఉయ్యెల డిగ్గి, పయ్యెదను నోర ముసుంగిడి, జవ్వనంపు లా
గియ్యది యన్న పోల్కిఁ గను లెత్తియు నర్ధనిమీలితంబుగా
న య్యలినీలవేణి నడయందము దోఁపఁగఁ జెట్టుచాటుకుం
జయ్యనఁబోయి తేనియలుజాలొక్కనఁబల్కెఁదెనుంగుమాటల.

సిగ్గు పైకొని చెక్కిళ్ళు జేవురింప
సగముసగముగఁ బల్కె నా సొగసులాడి:
'అతిథులరు, మీకు స్వాగతం' బన్ననుడులు
పడెను జెవిలోన విని వినఁబడని యటులు.

ముగుద మాట సూదిమొన మోపునంతటి
సంగఁ జేయ నళుకు జూఱవిడిచి,
పండితుండు పల్కెఁ: 'వనిత, నీవెవ తెవు?
ఒంటికత్తె విచట నుండనేల?'

అన విని, కాంత: 'నేఁ గవిత నయ్యా, వనాంతకసీమలందు రే
యును బవలెప్పుడుం బ్రకృతియుత్సవముం దిలకించుచుం, బికాం
గనలు మయూరముల్ సఖులుగాఁ బరిచర్యలుసల్ప నొంటిగ
దినములఁ బుత్తు జన్మనముఁ దీరును దియ్యము శాశ్వతంబుగ.

'కలికీ, యెంతటివింత! నీవె కవితా కళ్యాణివా? బాపురే!
తెలియం జాలకయుంటి, నీకొఱకు నే దేశాలు పట్నాలు కో
టలు పేఁటల్ గిరు లేళ్ళుదాఁటుకొని మూఁగాముల్లెభారంబున
దల చెప్పట్టగ బట్టగట్టి విసుగెత్తక వచ్చితిఁ గానకున్.

'నిన్నుఁగూడి ధర్మనియతులఁ బాల్గొనఁ
దలఁచి వచ్చినాఁడ, వలచినాఁడ;
నన్నుఁ దోసిపుచ్చ న్యాయంబె? వైదిక
విధిహితంబుగాఁగఁ బెండ్లియాడు.

'అన్నవేళకు నతిథు లభ్యాగతులును
నింటికరుదెంచి కూర్చుండ, వంట గింటఁ
జేయ నిల్లాలు లే దని చెప్పలేక
తెగఁబడితిఁ గాంత, యాకొఱ దీర్పు మింక.

'హేమంతమున నైన నేటిసేట మునింగి,
మడిదోవతులు పాఁతమైల లుదికి,
యిలు నూడ్చుటాదిగాఁ గల ప్రాఁచిపనులెల్ల
విసుఁగు వేసట లేక వెళ్ళఁబుచ్చి,

దేవతార్చనవేది దీపంబు వెలిఁగించి
భానసంబున వంటపనులఁ దీర్చి,
యిరుగుపొరుగు నిండ్ల కేఁగక తనయిల్లు
కనిపెట్టుకొని, దూది పెనఁచి దివ్వె
వత్తులను జేయుటో, లేక వలయు విస్త
రంట్లు గుట్టుటో, తడిబట్ట లార్చుటయునో
గాక యిల్లాలి కింకొక్క కార్యమున్నె?
యట్టి గృహిణీపదంబు నీ కొను చాన!

"వేదవేదాంగముల్ వివిధ పురాణేతి
హాసముల్ నాబుద్ధి నరగిపోయె;
పంచకావ్యాల నేపట్టున నేశ్లోక
మడిగిన వల్లింతు నప్పుడపుడె;
ఆఱేండ్లు పాణినీయము పీల్చి పిప్పిఁ జే
సితి, నది నాయందె జీర్ణమయ్యె;
వసుచరిత్రంబున వ్యాఖ్యాన యుతముగ
శ్లేషభంగుల విమర్శించినాఁడ;
కడకుఁ జిన్నయసూరి వ్యాకరణ మెల్లఁ
బుటలు మలిసంబుగాఁగ నెప్పుడును జదివి
సిద్ధివడిసితి; నమరంబుఁ జిత్తశుద్ధి
తోఁ నుపాసించి పొందితి దొడ్డఫలము.

'శాకుంతలములోన శతసహస్రములుగ
వ్యాకృతిదోషముల్ బయలుపడుతు;
భవభూతిసాహిత్య భాండార మెల్లను
గాసుకుఁ గాకుండఁ గడిగి వైతు;
బాణుని శ్రీహర్ష భారవి ఝూడింపఁ
దొలిదెబ్బకైనను నిలువఁ గలరె?
తికఁయజ్వకుఁ దలతికఁ మాన్పెద నన్నఁ
దెరపిగా నొకనాఁడు తీఱలేదు;

ఇంకఁ దకిఁనవార లడేమి లెకఁ?
ముకుఁఁ బట్టినఁ బ్రాణంబు మొదలె పోవు;
కాంత, నాకన్న నేర్పరుల్ గలరె చెపుమ?
నేను ననుఁగూర్చి పొగడుట నియతిగాదు.

'సత్కవి, ప్రబంధవేకకేశ్వర విజయ వి
లాసకర్త నామది కెకుఁలాగు వాసెఁ
గాని, కొందఱు పాండిత్య గణ్యతా వి
హీనతను దాఁచ, రస మని యేడ్చినారు.'

అని తనమాటములెలెలు రయంబున విప్పి: 'నెలఁత,పొ త్తములో
గనుమ, యధీతమయ్యెనివి; గ్రంథములెన్నియొమోయలేకయుం
టను బదిలంబు చేసితిని; నా శ్రమ లెల్లను జింతచేసి నీ
గనుమ కృపాకటాక్షములఁ గామిని, నీ మన సేమి చెప్పుమా!'

తనకుఁ బరమతత్కృ డైనలేనిచాందసుం
డింత కెటులో దొరకె; నింతతోడ
విడువరాదటంచు వెలఁది సంతోషించి,
హాస్య మనుభవింప నభిలషించి:

'ధర్మశాస్త్రమెల్లఁ దనువున జీర్ణించె
నిగమవిధులయందు నిధులు మీరు;
అట్టు లౌట దలఁప కెట్టుల నీనాఁడు
కులటతోడి పొందు గోరినారు?'

అనిన విని, ఛాందసుం డపు డదరి లేచి:
'వెలఁది యేమంటి? వీవెటు కులట వెత్తి?
బహుపతిత్వము స్త్రీలకు భావ్యమగునె?
ధర్మవైరుధ్య మకట! దాపురించె.
'ఇందుకా నేను బలుపాటు లెల్ల సైఁచి
యింత దూరమ్ము వచ్చుట యెమ్మెలాఁడి?
బ్రహ్మచారిని, బ్రాహ్మణపండితుఁడను
కులటసాంగత్య మేరీతిఁ గోరుకొందు?'
అని కపటంబులేని వెత లాననసీమను దేలియాడఁ: 'గా
మిని,కులటత్వ మెట్టు లనుమేయము నీయెడ'నన్నఁ గాంతయుఁ
మనమున నుబ్బహాస్యరసమాధురి కన్నులఁ జిప్పిలంగ లోఁ
గొని మొగమందు మాయవగఁగూర్చి వచించెఁజరిత్రమంతయుఁ

'వాల్మీకి ముసలితాపసి యయ్యు ననుఁ గూడి
రమణీయ కళలఁ గరంచి యేలెఁ;
గాళిదాసుఁడు బిగ్గఁగౌఁగిట లాలింప
శృంగార భోగ నిర్వృతిని గంటి;
భవభూతి పాండిత్యపటిమతో శాస్త్రస
మ్మతముగ ననుఁ గూడిమాడినాఁడు;
భట్టబాణ మయూర భారవి ప్రముఖులు
దివ్యభూషాపేక్ష దీర్చినారు;
నన్నపార్యుఁడుఁ దికన మున్నుగాఁగఁ
దెలుఁగుఁగవు లెల్ల నాముద్ద సలిపినారు;
ప్రీతవారల యనుభోగ్యపటిమ సడలఁ
గొత్తగోవాళ్ళ నాసించి కూడుచుందు.'

అన విని పండితుం డనును: 'నందఱ ముంచిన ప్రాఁతలంజ వ
య్యను బడుచుందనంబుఁ గనులోరలఁజూచెడి ముద్దరాలిసొం
పును,దనుసౌష్ఠవంబు, వలపుంబస, లెట్టులుగాచి యుంచితో
వనిత? శరీర రమ్యతకు బ్రహ్మ వినీతిని గూర్పఁ డేలొకో?'
అనుచు గ్రంథంబు లెల్లను నట్టె జవిరి
మూటముల్లెగ సవరించి: 'పొలఁతి, నేను
బోయి వచ్చెద, మన పొందు పొసఁగ' దనినఁ,
జెలియ చిఱునవ్వు నవ్వుచుఁ జెంతఁ జేరి:

ప్రేముడితోడ నాయురము బిట్టుగ నీ 'కవుఁగిఁటఁ జేర్పకే
యోమనుభర్మశాస్త్రరత, యూరకపోయెదె' యంచుఁ దెచ్చికో
ల్దీమస మూని కొఁగిలిడఁ దేరకుఁ దత్తఱమంది చూచు చే
మేమెయి వచించుచుం గనుల నెత్తక చేతుల నూడఁబీఁకినన్.

ముద్దుమాటలు వలఁ మోము చిట్లించుచు
శబ్దసంస్కారంబు చాలదనును;
అడవిపూఁదొడవులఁ దొడిగియుండుటఁ గాంచి
యీ యలంకృతి లోప మెసఁగె ననును;
మురిపంబు దళుకొత్త మోవి యానఁగఁ బోవ
నెంగిలి రస మంచు నీసడించు;
బలిమిమై గిలిగింప నులికి బారెఁడుదాఁటి
జిలిబిలి నడలెల్లఁ జెల్లవనును;
పెట్టరానట్టి సిలుగులఁ బెట్టి చేఁయువ
యాటపట్టించి చెర్లాట మాడుచుండఁ,
గాననంబున నేడనో కానరాక
మురళిరావంబు వినవచ్చె మోహనముగ.

పూలగుత్తులఁ గాంచి పునికి ముద్దాడును,
పికమనోహరగీతి విన్న మెచ్చు,
సెలయేళ్ళపాటలఁ జెవియొగ్గి యాలించు,
రాలుఁబువ్వుల నేరి మాల గుచ్చు,

పొదరిండ్లలోఁ దూఁతి పొదలయల్లికఁ జూచు,
నడవిజింకల తోడ నాటలాడు,
సాంధ్యారుణాంకిత జలద ఖండముఁ గాంచు,
వనరామణీయకమును దలంచు,

మధుర రసము తనదు మనమునఁ దొలఁకాడ
లోకమెల్లఁ దేనెపాక మనును;
నిట్టి మృదులహృదయుఁ డెచ్చోటనుండియో
పిచ్చివానిపోలిక వచ్చుచుండె.

ఆతనిఁ జూచి కాంత, తన యంతు నెఱింగినచెల్మికాఁడు, సాం
ధ్యాతపకాంతులం బ్రకృతియందముఁగాంచఁగ నేగుదెంచెఁదా
నా తరుణుం డొకళ్లొకరి యంసమునం జెయివైచి ముగ్ధసం
గీతములఁ రసంబు లొలికింపఁ దలంపులు దీవరింపఁగన్;

వచ్చి రాక మున్నె వరునిఁ గౌఁగిటఁ జేర్చి
మూఁతవడ్డ కనుల ముత్తెసరుల
గతినిఁ బ్రేమదబాష్పకణములు చిప్పిల్ల
నొడలఁ బులక-నారు లుప్పతిల్ల.
రెండుకీలలు నేకమూర్తి నిరువు
రొక రొకరి కౌఁగిళ్ళలోన నుండి రపుడు;
వసుధఁ బ్రీతిదియుఁ బ్రణయ పిపాసతోడ
నొకటినొకటి నాశ్లేషించు నొప్పు దోఁచె!

అనిమిషత్వము నొంది యాయభ్రతంబు
నరయుచుండెను శాస్త్రి నోరంత దెఱచి;
యంతఁ గొంగిలి వీడి యీ యబ్జనేత్ర
పిన్ననవ్వులు మోమునఁ జిన్నెలొలుక:
"చాలిఁక! శాస్త్రిగారు, శ్రమ చాల వహించివఁ దర్థమయ్యెనో
కాలుకుఁ గాలు గొట్టుకొనఁ గాననసీమకు వచ్చి, యింత కే
మేలునుబొందకే తిరిగి మీపురిఁ జేరుటఁ జూడ నాకునున్
జాలిజనించె; దైవముప్రసన్నముగా, దిఁక బొండు' నాపుష్క;
ఈర్ష్య యొకవంక, బరిభవ మింకనొక్క-
కడను, జిత్తమ్మునఁ జుఱచుఱఁ గాల్చుచుండఁ
గటువు లదరఁగఁ గనుబొమల్ నటనసేయఁ
బండితుఁడు పళ్ళు బిగఁబట్టి ప్రతినచేసె:
"నేనే తిమ్మన్నయశాస్త్రిపుత్రుఁ డయినన్ నిత్యమ్మునఁ గాత్యాయనీ
ధ్యానారూఢహృదబ్జతర్క విధులఁ సద్ధర్మంబులం బ్రత్యుష
స్నానంబుం బొనరింతు నేనఁ గవితా, సత్యంబుగా నీ జిగుల్
సీనాణెంబు నొయారి యంచనడలుల్ నిర్మూలముం జేసెదన్."
అని కోపంబున మాటములెగొని సంధ్యావందనాపేక్షచే
వనమార్గంబునుబట్టి యేటిదరికిఁ బాండిత్యవాహుండు పో
యిన, నా యిద్దఱు నెచ్చెలుల్ వనవిహారేచ్ఛ నదీసైకతం
బునకుంబోయిరి జంటఁ బాయకమనంబుల్ దేహముల్ వర్తిలన్.

సంజెచీఁకటిలో నెదో చాయనుండి
వీనులం బడె నశరీరగాన మొండు;
ప్రకృతి నిమురించె నాజోలపాటలోని
తియ్యదేనియ లక్ష్మఁ దీఱ నాని.

29-12-1923

అనారాఓలి.

అతిలోకసుందరీ, యవనకుమారి,
ఓ మోహమాధురీ, ఓ యనారాఓలి,
ఏలోకో యీవేళ నిహలోక రంభ
వేషంబు ధరియించి వీక్షణంబులకు
నవ్యక్త మధుర దివ్యానంద లాభ
మొనగూర్చెదవు నర్తనోన్మత్తగతుల?
అగ్బరు పాదుషా హర్మ్య మంటపము
అప్సరఃపాద యావాంక పల్లవిత
సురనాథ సభపోలిఓ వఱలె నీకతన;
అనుభూత పూర్వంబులౌ కోరెఓలెల్ల
మరల మోసెత్తె నా మధుమాస నిశల!
విరఁబూయు రోజాల వీతనెత్తావి
నాసవ పరిమళ మైక్యంబు నొంది
సంయమి మతినైన సడలించు నిపుడు;
అర్ధ నగ్నాంగియౌ యచ్చరవోలె
నయన నిర్వృతిఁ గూర్ప నటియించె డార!

ఏ భావనస్పర్శ, మే రసావేశ,
మీ యపూర్వపు రాగ మీమూర్ఛనంబు
లేపెనోగాని నీ హృదయ విపంచి
నానంద మదిరాబ్ధి యపర పారమునఁ
గనక శైకతమునఁ గాలు మెట్టెదవు;
గాలిలోఁ దేలిన లీల భూతలము
నమగు లంటీ యంట కమర నాట్యంబు
నొనరింతు వరరె! నీవూర్చెదు నపుడు
పైకిఁ గ్రిందికిఁ బోవు పాలిండ్లతోడ
సభ్యుల భావంబు స్వర్గమర్త్యముల
నడుమఁ దిమ్మిరుచుండు నాడె విధాన;
మంజీర కింకిణీ మధుర రావముల
జంగమ వీణలై చరణముల్ మ్రోసె;
అను నిమేష నవంబులై యంగ భంగు
లలరెఁ గన్నులపండువౌచు నాట్యమున;
సంభ్రమించె మనంబు, చక్కందనాల
పడుచుదానా, నీవు పరిణయనాట్యంబుఁ
జాలింపుమింక! నాస్వర్గమునఁ దక్కఁ
నింత సంతసమున కిలఁ దావు లేదు;
చావైనఁ దీపె యీ సమయుంబునందు!

ఓ యనారాఁకలి, రాగోజ్జ్వలపాద
పల్లవంబుల నేల మెల్లగా నిడుము,
మాచిత్త చంపకమాల లచ్చోట
స్పర్శ సుఖాపేక్షఁ బడియున్న వవిగొ! ౪౦
ఈ విలాసంబున కింకేది హద్దు?
ఈ నాట్య లహరికి నేది కూలంబు?
ఈ రసోన్మత్తత కేది యంతంబు?
ఈ రాగవీచుల కేది మూర్ఛనము?
మగమాపు దిద్దిన మగఁతాతికైనఁ
బ్రేమ రసంబులు పిచ్చిల్లె నన్న
సకల భోగంబులు చవిగొన్న రసికుఁ
డా జహాంగీరుని యాత్మ యింకెట్లు
పరవశంబాయెనో భావింపఁ దరమె?
ఆ యనారాఁకలి మోహన మూర్తిఁగాంచి, ౫౦
ఆ కన్య యంగవిన్యాసంబుఁ జూచి,
పాప! మా యువరాజు వ్యంగ్యగర్భముగ
దరహాస మొనరించె; దానికి మాఱు
చేఁతగా ముద్దియ చిఱునవ్వు నవ్వె;
ఆ నవ్వు దర్పణంబందు బింబించి
ప్రకటన నేఁగు నగ్గరు కంటఁబడియె.

కనుబొమల్ ముడివడెఁ; గను లెఱ్ఱనా యెఁ
నిరయ ధూమంబట్లు నిట్టూర్పు వెడలె;
ఒడలెల్లఁ గంపించె; నోర్పు నశించె;
నగ్గరు పాదుపా యసుర యై నిలిచె! ౬౦

అయ్యయో! చల్లని యంబుద చ్ఛాయ
నటియించు నెమిలిపైఁ బెటిలెరా పిడుగు:
నర్తకి పదములు నాట్యంబు మానె;
వీణా నినాదంబు విశ్రాంతి గొనియె;
బానిస లెల్లరు భ్రాంతులై చనిరి;
చంచలా లతిక నిశ్చలత మ్రాన్పడియెఁ;
నందజిమోముల నడలు గన్పట్టెఁ;
మధుపాన పాత్రికా మర్మరధ్వనులు
శమించుచె, సభ్యులు క్షణములో నెటకో
జాఱిపోయిరి, జహాంగీరు నర్తకియు ౭౦
నగ్గరు దప్ప నింకచట లేరెవరు.
కనుఱెప్పపాటులోఁ గమనీయ దృశ్య
మాభీల మరుదేశ మట్లు మార్పడియె.

కుపితుఁడై యగ్గరు కొడుకును గాంచి:
'ఓరోరి దుశ్శీల, యో నీతిహీన,
అభిజాత్యం బేడ? ఆతొత్తు కూఁతు

సైని మోహం బేడ? బానిస వైతె?
ఎవరురా లషరు? లీ యనారాకలిం
గొంపోయి యిప్పుడే గోరిపెట్టుండు.'
అని యాజ్ఞ పెట్టి రాజరిగె లోపలికి. ౮౦
విగత చైతన్యుడై వెలవెలవాఱి,
యొకక్షణంబులో యుగములు గడపి,
రాజాజ్ఞ త్రిప్పనేరక వేలుకఱచి
శోక దావాగ్నిచే శోషిల్లి, మాట
లాడఁ జాలని యా జహాంగీరుఁ గాంచి:
'ఓ జీవితేశ్వరా, యుమ్మలంబేల?
నాప్రాణ మూల్యంబునం గొంటి నీవు
పరిణయ బంధంబగు బాహు బంధనము;
అద్దాని నామెడయుందుఁ గీలింపు'
మనఁగ, జహాంగీరు ఆముద్దులాఁడిఁ ౯౦
గౌఁగిటిలోఁ జేర్చి కన్నీరు దుడిచి,
నును గులాబీపూల కెనయౌ కపోల
ములు వేఁడియూర్పుల వెలవెలవాఱఁ
గడసారి ముద్దిడి కన్నీరు నించె.
'ఇంకఁ జావైన నా కిష్టమౌఁ బ్రియుఁడ,
నెలవిమ్ము స్వర్గానఁ గలిసికోవచ్చు.'

అని యూరడించుచు నా యనార్కాలి
విడరాని కౌగిలి విడిపించులోన,
'రమ్మ, తడయంబోకు, రాజాజ్ఞ యయ్యె'
నను చొక్కభటుండు ప్రేయసి వెంటనడిచె; ౧౦౦
యువరాజు హృదయంబు, యువతి దేహంబు
నొక్కగోరియుండె యునికి గైకొనియె.

ఏమి యీగారడి! ఏమి యీమాయ!
ఏమి సుఖస్వప్న! మేమి మేల్కొలుపు!
పెదవి పాత్రలమధ్య విశ్వ విప్లవము
జరుగు నవకాశంబు! సంసారమింక
గతికయుం బట్టని కాటిచౌడేన?
సన్న్యాసి, నీకొక్క తృణము జయంబు!

ఓయి యగ్గబరుషాహి, ఓకఠోరాత్మ,
ప్రణయంబునకుఁ జావె ప్రతిఫలంబేని ౧౦౦
అవనియెల్ల శ్మశానమట్లు మార్పడదె?
నీతికిఁ జిహ్నంబు నిర్దయత్వంబె?
మానవ తత్వంబు మఱచిపోయితివో?

ఓ యనార్కాలి, మాయల్లంబునందు
నీకాలి గుర్తుల రేక లగపట్టు;
ఈర్ష్యామయంబైన యీలోకమందు

నిలువ నీడైనను నీకు లేదమ్మ!
కల్పసుమంబవై గంగాతరంగ
శీతల శీకరాసేచనం బొంది
చల్లగా బ్రతుకు నీ సౌఖ్యంబుమాన్సి ౧౨౦
ఏ పాడుగాలి నిన్నీ వల్లకాటి
దుమ్ములో బడవై చె? తుద కెండవాడి
ధారుణీ గర్భగంధంబు సొంపెక్క
నీమ నెత్తావులు నింపుచున్నావె!
నీ రమ్యలాస్యంబు, నీ సోయగంబు
గాంచ మర్త్యులకు యోగ్యతయుండ బోదు;
నక్షత్రమండల నాట్యరంగములఁ
జంచలా లతికల సాహచర్యమునఁ
గాన్పించుమా నీ యగణ్య నర్తనము!
పన్నీరు పూఁబొదల్ ప్రక్కల బలిసి ౧౩౦
నీ గోరిపైఁ జల్లు నిత్యమ్ముఁబూలు;
కవులు కన్నీటిబిందువుల నీ గోరిఁ
దరతరంబులనుండి తడుపు చున్నారు.
ఎందఱెందఱో పాంథు లెన్నెన్నిమార్లో
నిట్టూర్పు సెగల నెండిన పూలుచల్లి
గౌరవించిరి నీదు గోరీని సకియ!

ఓ తెల్లు యాత్రికా, మెఁక-మాటైనఁ
పాంచాల భూమికిఁ బయనింతువేని,
లాహోరు నగరవిలాసంబుఁ గాంచ
నరిగెదవేని, నీవా యనారాఁక-లి
ధన్యసమాధిని దర్శించి రమ్ము! ౧౪౧

వానాకాలపు పల్లీజీవితము.

శ్రావణనీలమేఘముల చల్లనినీడలఁ బెంపు నొంది, క్రొం
దావులఁ జల్లుచుం బొలముదాపునఁ బూచెను గేతకంబు; లే
తావులనైన యూవనముఁ దాల్చె వసుంధర పైరుపచ్చల;
ఆవుఁ కండపెట్టెఁ దనివారఁగఁ బచ్చిక మేసి బీళులన్.

కాఱుమెయిళ్ళపైన హరికార్ష్మక కేళులు స్వర్ణపట్ట
ద్వారపుఁ దోరణంబు సరిదాఁక, బలాకలు మాలగట్టి యా
దారిని సంచరింప, నిశితత్వముఁ బాసిన సూర్మరశ్మి లేఁ
బైరుల సేవఁజేయఁ గనుపండువుఁ గొల్పు దినంబు లియ్యెడన్.

ప్రకృతి లీలావిలాస కావ్యంబునందు
రసవదధ్యాయమేమొ వర్షంపు ఋతువు!
కానిచోఁ దదధ్యేతలౌ కర్షకులకు
నెటులఁ బరనిర్వృతిం గూర్చి యింపెలర్చు?

పనిపాటుల్ ముగిసెం గదా, యిఁకను లేఁబ్రాయంపు టిల్లాలితో
దనపైఁ బ్రక్కలఁ ద్రొక్కిమూఁగు పసిసంతానంబుతో వర్షపున్
దినముల్ తిన్నగఁ బుచ్చవచ్చునను నుద్దేశమ్మునం గాఁపు గ
న్గొనుచుండుం దన పైరుచేల శ్రమకున్ జోడైన సంతృప్తితోన్.

కలకల నవ్వుచుం గలుపు గంటలు దీయుచుఁ బాట పాడుచుం
బొలములఁ జుక్క- గుంపటులఁ బోడిమిఁ జూపెడి పల్లెటూరితో
య్యాలుల నిసర్గ రమ్య దరహాస విలోకన చేష్టలంచు ని
ష్కలుషపు గ్రామ్యజీవనపుఁగమ్మదనంబు బలే! గుబుల్ కొనున్.

ఎన్ని యిక్కటులుండిన, నేమియైనఁ,
గుమువఁ గట్టను నొకవేళఁ గొదవయైనఁ
బ్రకృతి సామ్రాజ్య జీవన భాగ్యమొకటె
యున్న కడగండ్లఁ మఱపించు నూఱడింపు.

అక్టోబరు 1924

కవిసంశయావస్థ.

కవితా, వింతయూనర్చె నీదగు నుపేక్షాభావముం జూడ, హే
తువు లేవేనియు లేక నాపయి నసంతుష్టిం బ్రదర్శించి క
న్నవకుం గన్పడనైనఁ గన్పడవు; సఖ్యం బిట్లు మూన్నాళ్ళ భా
గవతంబయ్యెనె? తెచ్చికోలలక వేడ్కలే మీకు సామాన్యముల్

వలపుఁ బరీక్షసేయ నిటువంటి విరాగముఁబూనినావొ? నీ
చెలిమియె సన్నగిల్లెనొ? విశేషత నాయెడ నంతరించెనో?
పిలువని పేరఁటంబునకు వేమఱుఁబోఁ గడుఁ జుల్కనంచు నో
చెలియ, బిగింపుఁజూపెదవు? చెల్లెను వత్సర మింతమట్టుకున్.

నిమిషములోన నీమొగము నీడగఁ గన్నులఁగట్టి 'నేది?' యం
చమితపు టాస నే దెసలనారయ, మాయలమారివౌచు వే
గమె కనుచూపు దాఁకెదవు! క్రౌర్యము నీకు వినోదమేని నా
కమలిన సున్నితంపుఁగెదఁ గమ్మగ విందొనరింపు మంగనా.

వరిచేలం గడసంజలంబుఁ దిరుగన్ వాంఛితునేగాని, నా
సరసన్ నీవును లేమి, మున్నటుల నచ్చంబైన యానందముం
బొరయంజాలకపోతి, జీవితమె దుర్భాగ్యంబుగాఁ దోఁచెఁ; బా
గరు స్వప్నంబు తటాలునన్ మఱఁగయ్యెన్; ఱెక్కల్ భారమైక్రుంగెడిన్

ఇట్టి దాఁగిలిమూఁతల నెంత దనుక
నన్ను వంచింప నెంచెదో చిన్నదాన?
రసపిపాసల నడఁచు నీరమ్యమూర్తి
మెఱుపువలెనైనఁ జూపించి మఱేఁగి పొమ్ము.
జలదపథంబునం దిరుగు చక్కని చుక్కవె యయ్యు నాపయిం
గల పరిణయంబునం బసిఁడిగద్దియ డిగ్గి పొలానఁ బచ్చ కం
చెలకడఁ గూరుచుంటివి కృషీవలబాలిక యట్లు; గడ్డిపూఁ
దలిరుల కాసక్తతోఁ బ్రథమదర్శన ముత్సవమయ్యెఁ దొయ్యలీ.

ఆ దినం బాది యిరువురి యాత్మలంచు
వలపుఁదీవియ లల్లెఁ; బూవులును బూచె;
ఫలము లట్టుల సంతానభాగ్య మబ్బె;
నింతకాలాని కేల నీ కిట్టి యలుక?
నీవు రాణివె యీదుపు; నేను బిచ్చ
మెత్తు పిచ్చిబికారినె; యిద్దఱకును
దారతమ్యంబు కొండంత; తరుణి యింత
పోల్చలేనైతి; నిను నమ్మి మోసపోతి.
'కడపటి వీడుకోలె' మన కాఁగిలియొత్తుల మిద్దులాటకుం
గడపటి వీడుకో లగుటకాదు గదా! యదియేమొ నీవు నన్
విడుతువటన్న సంశయము వేమఱు జీవిత వీణయందు కీ
ల్నడలిన తంత్రియట్లు వికలంబుగఁ బల్కఁ నహస్వరంబుల.

క వి త

ఓయీ పచ్చపొలాల కాఁప, యిఁక నీయుల్లంబె శోధింపుమా,
హేయంబౌ యపరాధకల్మషము నాకే గట్టయత్నింతు వో
హో! యీ నైపుణిచాలుఁజాలు! నట నీయుత్సంగసౌఖ్యంబునెం
తో యాసించెడి చిత్రలేఖ విడి నాతోడేల నీకిప్పుడు?

నేఁటికైనను నాయున్కి నీకుఁ దలఁపు
వచ్చె, నది కొంతభాగ్యంబు మెచ్చుకాఁడ,
బహుళ సంతానవతియైన భార్యవలపు
సాటిగాదయ్యెఁ గ్రొత్త దగులాటమునకు!

ప్రేమసూత్రాలఁ దెంపెడి బిగివి సడలి,
బిచ్చకత్తియపోల్కి నీ పిలుపులేక
వచ్చి నిలిచితి ముంగిట, నిచ్చకాల
కైఁకఁ దలయెత్తిచూడవు; మౌని వైతె?

చిత్రలేఖకు నీ కెడసేయలేక
యర్హాశిక్షను గొంటి స్వయంకృతాప
రాధమున, కింక నాగుండె తాఁయిఁజేసి
వెడలిపోయెదఁ, గడపటి వీడుకోలు!

క వి

నిలునిలు మోసఖీ, మనసు నీఅయిపోయె; నవజ్ఞగాదు; నీ
వలె నను జేరవచ్చె బహువర్ణ సుశోభిత చిత్రలేఖ; నే
వలదనఁ జాలనైతి; నెలపాయము మోసముఁ జేసె; నిక్కముం
దెలసిన నీవునుం జెలినిఁ దియ్యనికోఁగిటఁ జేర్చు వింతకుఁ.


దేని నకార్యముం మఁ గడుదీనత వాకొనుచుంటివో యదే
చానరొ, సంతసంబునకు సాధనమాను; సపత్నియంచు లో
బూనకు మచ్చరంబు; నడెపో నిను గొల్చెడి తోడఁబుట్టు; వా
మానిని సాహచర్యమున మంజుల వౌదువు నీవు నింకనుఁ.


ఇద్దఱును సీటికాలువ యొద్ద నిలిచి
మొగముపోలిక లెల్లను బోల్చుకొందు;
అక్కఁ సెల్లియ లొకఁ కైన యపుడు నన్ను
నొక్కఁ కంకైనఁ గనిపెట్టి యుందురు గద!

అతివ, పొరపాట్ల పరిహసనం బాడినాము,
భరతవాక్యంబుగాఁ బెట్టు వలపుముద్దు;
మిమ్మ నిరువురిఁ గూడి సుఖమ్మొగాఁగఁ
గడచు జీవితశేషమ్మ కల విధాన.

చాలకాలమయ్యె సఖియ, నీ కొంగేల
నాసవంబుఁ బెడవులానఁ బెట్టి;
పానపాత్రిమందు భవవిషాదంబును
మించి కొంతసేపు ముక్తిగంచు.

15-10-1924






భగవద్ హృదయము.

1925—30.

19



I some times hold it half a sin
To put in words the grief I feel;
For words, like Nature, half reveal
And half conceal the Soul within.

But, for the unquiet heart and brain,
A use in measured language lies;
The sad mechanic exercise,
Like dull narcotics, numbing pain.

In words like deeds, I'll wrap me o'er,
Like coarsest clothes against the cold;
But the large grief which these enfold
Is given in outline, and no more.

—*In memorium.*



భగ్నహృదయము.

ప్రియావియోగము.

జలధరమాలికా మలినశయ్యను మిత్రుఁడు గూలె; నేడ్పులా
ర్పులఁ బులుఁగుల్ కులాయముల పొంతల కేఁగక కొమ్మలెక్కి మూ
కుఁలఁ దడిలేక యూర్చు; వడఁగూరినపోలికఁ బూలతీఁగలుం
దలలనువాంచు; గాలి వెతతాఁకున మ్రాల్గు సహానుభూతితోఁ.

మును గనుపండువై తనరు మోహనవస్తువులెల్ల వెల్లఁబో
యినగతి బాష్పముల్ దొనఁక నేడ్చుచు నీరవభాషఁ బలెఁడి
'గనుఁగొన, మాకునుఁ నెగులుగల్గెడి నీవు ప్రియావియోగ సం
జనిత దురంతతాపమున, శాంతిలుమోయి' యటన్న మాటల.

ఇరువురి చిత్తఖండముల నేకముచేసిన ప్రాణకాంత యం
తర విరహాబ్ధిపంకమున నాఁటుకొనక ననుఁ ముంచిపోయెఁ; గ్రీ
మ్మాఱ ధరఁ జేరరా దనెడుమాట నెఱింగియు నేమొకాని, నా
తరుణ మనంబు స్వాప్నికపథంబునఁ బోవును బ్రేమవాసన్న.

కన్నులువిప్పి చూచితిని గాంతశవంబును, జేతితోడనే
యన్నులమిన్న కాష్ఠమున కగ్గి రగిల్చితి, నింతచేసియుం,
జన్న తెఱంగెఱింగియును సంశయమొందును బాడుబుద్ధి! యా
పన్నుల చిత్తవిభ్రమపుఁబాటులు నిట్టివియేమొ యెల్లెడన్!

కలలోనైనఁ దలంపలేదుగద యోకల్యాణి, నీ కింతలో
పల నూఁతేఁడులు నిండుసంచు, విధి దుర్వారప్రభావంబు మ
ర్త్యులయత్నంబు నధఃకరించుగద! వైద్యుల్ దివ్యసంజీవిఁ జెం
బులఁ దావించియుఁబూర్వదుష్కృతఫలంబుల్ మార్పలేరైరిగా!

ఇరువదియేనువత్సరము లేఁగకపూర్వమె, యౌవనంపు బం
గరు చషకంబులో నురుగుగ్రిమ్మిడి యాసవమింకకుండఁగన్,
సరస మనోనురాగ తృష శాంతిలకుండనె, జీవితంపు మా
ధురిఁ దనివార నానకయె తొయ్యలి, పోయితె కాలదుర్గతిన్!

పది పదునొండు వర్షములపాటు నిరంతర దుగ్ధకుల్యయై
హృదయ తటంబు లొత్తి ప్రవహించిన ప్రేమరసంబు లింక, నీ
యదనున సార్థవాహము జలాశయహీన మరుప్రదేశ దు
ష్ప్రసమున నెట్లు నే నడుపఁజాలుదు నిర్దయ దీర్ఘయామినిన్.

దర్పణంబున బింబంబు దనరినట్లు,
నీమురూపంబు మదిలోన నిలిచియుండు!
ఇదిగో! నెచ్చెలి, యని చేతు లెదురుచాఁప,
గతినసత్యంబు నామోముఁగాంచి నవ్వు!

గాజులును మెట్టె లెవరివో ఘుల్లుమనఁగ,
దెలియకుండనె కన్నులు తెరిగిచూచు;
నంతదారుణ యాధార్థ్య మాత్మమెఱవ,
గుండె జల్లను, నిట్టూర్పు మెండుకొనును.

ఇరువురకుఁ దప్ప నితరుల కెఱుఁగరాని,
మన రహస్యంబు లెవరితో ననుదు నింక?
హృదయ మంజూష నాచేత నిడి యదేల
తాళపుంజెవి నీయొడి దాఁచినావు?

మఱి పెట్టుగల్లు నీ నగవు మాటలు నీ దరహస చంద్రికాం
కురములు,వచ్చిరాని మృదుకోపము,చామనచాయరూపముల్,
సరసత, మన్మనోనుసరణత్వము, నిర్భరమైన ప్రేమయుల్,
మురిపెపుఁజూపుఁగావ్యములు, ముద్దులపేటికలాకపోలముల్.

పరలోకంబున కేఁగువేళఁ బ్రణయవ్యామోహ మొక్కండె నీ
పరమై పోయెను నటంచు నుంటిఁ; దెలిసెం బ్రచ్ఛన్నసత్యంబు; నీ
కరముల్ నాహృదయంబుఁ, గోరికల, సౌఖ్యంబుల్, భవిష్యన్మనో
హర గార్హస్థ్య సుజీవితం బడుగుబొయ్యలాగి కొంపోయెఁగా

పరలోకంపుఁ గవాటముల్ దెఱచి నాపై నొక్కమాఱైన నీ
సరసాలోల కటాక్షముల్ నెఱపుమా, సర్వంబు నీ కాత్మగో
చరమా; నన్ గురుతింపఁజాలుదువె యో చానా, నిరంతంబు నీ
కొఱకుం బిచ్చిబికారినై తిరిగెదన్ ఘూర్ణిల్లు చిత్తంబుతోన్.
తెలివి నశించినప్పు డొకతేప నినుం గను కోరెఁతోడ నే
వెలుపల కేఁగి, కాఁటిదరి నెచ్చగనూర్చుచుఁ గూరుచుండి నీ
లలిత మనోహరాకృతి నిలాతలమంచునఁ బాఱ జూడ బో
గ్గుల మసి భగ్నశల్యములు గోచరమయ్యె నిఁకేమి చెప్పుదున్!

స్థిర మిహలోక, మీతనువు జీర్ణముగాదు, సమస్తసౌఖ్యముల్
మఱగవటంచు యీవనపుమత్తున నుండిన నాకు నెంతలోఁ
గఱపితి వీవు: 'సర్వమును గాలవశంబున నంతరించు, న
శ్వర మగు నీప్రపంచకము స్వప్నమయం' బనుసత్య మంగనా!

కవితా కల్పిత లోకనుందు మురళీగానంబు గావించుచున్
బవలున్ రేయు సుఖంబుగా నెగురు నాపక్షంబులం దుల్చి న
స్సవలీలన్ ధరణీతలంబునకుఁ ద్రోయన్ మేలఁటే కాఁత? క
స్సవమోడ్తుం, దిలకింపఁజాల నిలలోఁ గస్పట్టు యాథార్థ్యమున్!
హృదయమును దొంగిలించిన రీతిగానె
స్మృతిని సైతంబు నీవు హరింపు మతివ,
అంత సుఖదుఃఖములు భేద మురయరాక,
భావశూన్యత లీనమై పట్టువిడచు!

చేతఁ జాఁటిన గాజుగిన్నె మరలం జేఁజిక్కునే? వ్యర్థ చిం
తా తాపంబున లాభమేమని పరిబోధజ్ఞాత తత్త్వుండ నై
చేతఁ గ్రింథముఁ బూని యక్షరములం జిత్తంబు లంకింతు; నా
చేతం గాదొకవాక్యమైనఁ జమవం, జిత్రంబుపో తత్కథల్!

అనివార్యంబగు దైవనిర్ణయము; దేహం బొక్కఁడే పంచభూ
త నిలీనంబగు; నాత్మకుఁ మరణబాధల్ లేవు; లోకంబునఁ
జననంబుఁ మృతి నై జమంచు నెటులో స్వాంతంబుఁజిక్కించుకో
నసయంబుఁ యతినింతుఁ గాల గురుపాదాబ్జంబులే దిక్కుగఁ

వేఁగు మాంసంబురీతి నావిళ్ళువాఁటు
నుల్లమునఁ దత్త్వబోధ కాలూనఁ గలదె?
యూరడింపులు పుడమిపై నుప్పగల్లు;
ఇంక నేకాంతమే నాకు నేడుగడయ!

12-7-1925

స్మృతి కణము.

కనులు మూసినఁ దెఱచినఁ గానుపింతు
వింట నడయాడినట్టులె యిందువదన!
సంతత ధ్యానలీనమా స్వాంతమునకు
వెలుఁగు జీకట్ల భేదంబు దొలఁగునే మెయి!

హెల్లవాటినఁ బూదండఁ దీసివైవఁ
దరుణి వేణిక నిలుచు నెత్తావి పోలిక,
మర్త్యమా నీస్వరూపము మాటువడియు
సార వర్ణాంకిత స్మృతి సమసిపోదు.

చావు బ్రతుకులమధ్య విశాలమైన
కలలవంతెన గట్టితి తలిరుఁబోణి,
కార్యలంపట దినమునకన్నఁ బ్రకృతి
ముసుఁగుఁ దీసెడి రాతి నాకొసఁగుఁ బ్రియము.

పవలు రేయికిఁగల భేద బాంధవములె,
యిహపరంబులయందు నూహింపఁగలము;
రెంటి కూడలియగు సంజ, మింటికొనల
విమలరాగంబు వెదజల్లు, వెఱపునిడదు.

మే 1926.

శిశువియోగము.

కొలచక్కింబు మును శీఘ్రిగామివోలె
నంచు జాడలు గనరాక యరుగుచుండె,
నేడు ప్రియురాలి పోకకు గోడుగుడుచు
కతన, నిమిషంబు యుగముగాఁ గడచునాకు.

పూవురాలిన జిఱుపిండె పూపయైన
నంటుకొనియుండు నన్న పేరాస నుంటి;
మృత్యునిశ్వాస పవనంబు రేఁగిసుడిసి
భావిఫలమును గసుగంపుఁ బైకివిసరె.

చెట్టువోయిన విత్తైనఁ జిక్కెనన్న
యాసయుంగూడ నేటితో నంతరించె;
నకట! నా పూవుదోఁటకాడాయె నోయి
తోఁటమాలి వసంతుఁడా, తొలఁగిపొమ్మ!

పూవుంగిన్నెల డేనెలాని, లతికాపుంజంబు లుయ్యాలకుం
దావుల్గాఁగ, నిరంతరంబు సుఖయాత్రల్ సేయు తేఁటుల్ ననుక్
భావా భ్రింకషపక్షుఁగాంచి మదిలోభావించు నాత్మీయ లీ
లా వాల్లభ్యముఁ గ్రిందుసేయు నితఁడేలా వచ్చెనం చెప్పుడుక.

ఇపుడన్న విధి వేఁటకాని వలలో నేకాకినై చిక్కి, పూ
ర్వపుటుత్సాహముగోలుపోయి,గఱుల్క భగ్నంబులై చిందఁగం
గృపతో వీడిన, నీడ సంస్థితుఁడన్నై రేయుంబవల్ చీఁకట్ల
అపనోదించు తలంపుతో బ్రిదుకు నాయాధిక్య మింకేటికిక్?

చిత్తతాపంబుఁ బాపుకోఁ జేలగట్ల
కదిగి కూర్చుండ, మూక సహానుభూతిఁ
బైరు తలవంచు భారంబుఁ బంచికొన్న
ప్రాణసఖులట్లు; కవులకు బ్రికృతితోడు!

అపర దిక్కాంత సైతము నస్తమించు
నరుణ బింబాబుతోఁ గన్ను లవియఁజేయు,
దనము పూజారి యిక్కట్లు తలఁచి కుంద
నెట్టి పుండాయెనో యేమొ హృదయమనఁగ.

ఈ యిలకున్ ననుం బెనచు నే గుదిబంధము లేదు; ప్రేమ యా
దాయము సన్నగిల్లె; నది దాఁటుట కింకఁ దయారు; లేవునం
బాయక వేచి యుండు నుడుపంబులు నచ్చెడిదారిఁ జూచుచుం
జేయునదేమి? యా పడవ శీఘ్రమువచ్చునో! యాలసించునో!

మునుపటిరీతిఁ బ్రత్యూషము మోహనవేషము దాల్చి శయ్యపైఁ
గన్నుగవమోడ్చియున్ననునుగాంచి'సఖా'యనిమేలుకొల్పు;మో
మునఁ దన మోము నాన్చి సుఖముం జిలికించెడి ముద్దునెట్టు; నై
నను బరిదగ్ధసారము మనంబు ముదం బెటు లాశ్రయించెడిక్?

ఎంతకాలంబు చీఁకటింయింటియందుఁ
గాఁపురం బుంట? యడుగంటఁ గాలిపోయి
స్నేహహీనంబుగా వట్టి శెమ్మె నిలిచె,
నెవరు వెలిఁగింతురో? తైల మేడదింక!

యీవన నవ్య సౌరభ విహంగ మనాది కులాయవీథికిం
బోవ నుపక్రమించెఁ జెలిపోయిన దారి, శరీర వల్లికిఁ
రావిఁక రెండుమాఱులు, తిరంబు, వసంత శుభోదయంబు; లిం
కా వివరంబులేల? గతమయ్యె సుఖంబు, శ్రీమంబె దక్కెఁడిఁ!

పొలములనుండి రాఁగనె పరిపూర్ణ కళా శశిబింబమట్లు వా
కిలి కడనిల్చి, సిగ్గుమెయిఁ గీగనులం దిలకించుచుఁ మనో
విలసన మాననంబున స్రవించెడినోయన నవ్వు స్వాగతం
బుల నుపచర్యసల్పి చెలి వోవ మఱంబుగ మాఱె గేహముఁ.

పూవులఁ బిందెలఁ లతలఁ బుప్పొడితావులఁ నందమైన నా
యీవన నందనంబిటు ప్రియార్ద్రవియోగ మురంత తాప చిం
తావిల కీలలందు నుసియయ్యెను; ఆ మసి ప్రేమదేవతా
జీవ విహీన మూర్తిపయిఁ జిట్టెముగట్టె సమాధి పోలికఁ.

ఊప్పు లోపింప మిగతపి యుండిగూడఁ
జవియు సారంబు కొఅవడు సాదకమున;
మనసుగలసిన యిల్లాలు మఱఁగిపోవ
నన్ని యుండియు లేనట్లలయ్యె నాకు!

హృదయపు వల్లకాటి రసహీనత దేహమునందె గాక నా
మృదుల కవిత్వపుష్ప లతల మ్రోడికి సైతము నల్లునంచు నా
కొదవెడి సంశయంబు; కృతియుష్ సతియట్టుల జంటవాసిన్ష్
బ్రిదిమికి నువ్వునీళ్ళనుచుఁ బాద పరాగము రాల్చిపోయెదష్.

విరహపు దుమ్ములోఁ బొరలి వెట్టిదనాల బికారినై వ్యర్థా
భర కబళంబులష్ హృదయపాత్ర భుజించుచు బ్రేమవాకిట్ష్
జిరముగ వేచి యీ కఠిన జీవితముష్ గడుపంగనేల? యం
బరచర కామినీ ప్రణయ మందిరముల్ కఱవాయె నేమొకో!

ఆసవ మింకి క్రొన్నురుఁగు లారిన కొంచెపు మట్టిపాత్రలో
నాసలు నింపి, క్రొత్తఁదన మంటుకొనం బునరుద్ధరించు నా
యాస మడేల నీకు; బ్రభువా? యిఁక ననొక్నిక భగ్న పాత్రలష్
వేసెడి మ్రూలలో విసరివేయుము భుక్తము సంస్మరింపఁగష్.

24-9-1926.

కవితాచితి.

నాలుక త్రిప్పవచ్చు; నొకనాఁడయినం జెవి కింపుగొల్పు కా
వ్యాలపనం బొనర్చు తల పంకుర మెత్తదు; వాగ్యఁబూనినం
దేలికకాలిగుట్రపు గతిన్ మఱిపించెడు భావ మిప్పు డ
బ్బే! లివసచ్చి ముందడుగు పెట్టను చాకలియెల్లి బేపినాన్.

రమణీయంబగు నాట్యరంగము నటీరాజ్యంబుగా మాటి యం
దము నానందముఁ గూర్పఁ, బండిరి హఠాద్దగ్ధంబుగాఁ జూచి ని
ష్క్రమణద్వారముఁ గాంచలేక పొగలో గగ్గోలుగాఁ బర్వ్వి
చ్చిమనుష్యుల్ గతి భావముల్ దిరుగు నాచిత్తంబునన్ మొత్తమై.

ఇదివఱకెన్నఁడైన నుదయించిన యంతనె భావపంక్తులన్
బదుఁడని పంపుచుంటిని బ్రసంచపు సంతకు; నిప్పుడన్న నా
చిదగొద కాఱుచీఁకటులఁ జీకగు నాశ్రియ లుబ్ధభావముల్
మెదలవు నీరు మొండలఁ; దమిస్రమె స్వర్గము భుక్తిసారతన్.

కలమును కాగితంబు తనఖాపడె! 'గుడ్బయి!' రామిరెడ్డి, నీ
పలుకులు వీనులార విని వత్సరముల్ సనె; నంత చెల్లె! చి
క్కెలుక విధాన దాఁగికొని యేమొనరించెదవోయి యంచున
బలుమఱు హెచ్చరించు హితవర్యుల కేమని విన్నవించెదన్.

కలకల ముగ్ధమంజుల వికస్వర సుస్వర గీతికాగతిక్ర
దొలఁకు కవిత్వనిర్ఝరము నూత్న పథంబులఁ దొక్కుఁగాని, శీ
తల హిమరాశి పేరి జలధారలు నిర్గతిమాని గడ్డలై
యలమట వేచియుండుఁ దరుణార్క- కరాంకుర హాసరోచికిక్ర.

కమనీయంబగు వింతవస్తువులతోఁ గాంతిల్లు నా గేహరా
జము మధ్యక్ర వెలుఁగొందు దివ్వెగనువై సర్వంబు పెంజీఁకటిక్ర
సమసెక్ర; నే నిఁక గొన్ని నా ళ్ళికిథిపూజాసేవకుం జాలనం
చు మదిందోఁచెడి; దీపమెప్పు డనర్చక్ర శోభిల్లునో కర్మిమ్మిక్ర
పలుకగు కొపురాల పరిపాటి నగంవగు నాసవంబు నం
చులు పొరలంగ నింపి సరసుల్ చవిచూడఁగఁ బానశాలలో
నిలుపుదుఁ గాచపాత్రికల; నేఁ డదెయొ! యన్నియు బాష్పవారిబిం
దులఁ బరిపూర్ణమై రుచికి దూరమునై వెతగూర్ప వేరికిక్ర?
కనఁగ మనోహరంబులగు కల్యకు సంధ్యకుమధ్యఁ బొల్చు మో
హన భువనంబు నాదు హృదయాక్తి మలీమస వర్ణవర్ణికక్ర
బెనమటు పూసిపూసి కడువెక్కసముం బొనరింపఁగోర; నక్ర
బెనఁగొని పిప్పిసేయు పరివేదనతోఁ బనియే మొకళ్ళకుక్ర?
శిరము నిశీథ తారకల శీతలకాంతి సుఖంబుఁ గోరి యు
బర చరవాసనక్ర మరలఁ బైకెగ నిక్కునుగానిఁ, పాదముల్
మరగొని కర్దమహ్రద నిమగ్నములౌట వృథాపరియత్న ము
షరతఁ గలంచుసుక్ర మకరసంభృతమా కలభంబు పోలికక్ర.

కడచెను మూడువర్షములు కాంతవియోగము సంభవించి; యా
పిడుగు కండిది తాఁకులకు బీటలు వ్రయ్యలు వాఱినట్టి నా
యెడఁదను బూర్వరూపమున నేరిచి కూరుచు మంత్రికత్తె యె
ప్పుడు పొడకట్టునో యమృతపూర్ణ కళోజ్జ్వల పాత్రహస్తయై.

రూపములేని సంస్మృతికి రూఢిగ నల్లుకొనంగలేక దా
దాపుగఁ బ్రేమవల్లి కృశతంగని దగ్గఱనున్న కొమ్మనే
పాపుగఁ జేసికోఁ దలఁచి పాకెడినాఁడ! గతానుభూతముల్
తీపులె యయ్యె మానవహృదిక్ సతతంబును బాధసేయునే?

భావము మాఱినంతనె ప్రపంచముమాఱును; బూర్వమట్లు సం
ధ్యా వివిధాభ్రవర్ణముల తట్టుకుఁ బోవను బుద్ధి; కోకిలా
రావము లింపు నింపవు; నిరర్థక దాస్యములయ్యె యామినీ
సేవలు; రమ్యమా ప్రకృతి ఛీ! యనిపించు విరక్తి పెంపునన్.

ఇట్టి మాటల నింకెట్లు లించుకైన
నవురు వెన్నెల కవిత మనంగ నేర్చు?
నదియుఁ గాలావధింగాంచి యరిగెనేని
దాని చితిపైన నిర్మింతుఁ దాజమహలు!

మే 1927

మనోవిప్లవము.

సృష్టి చిత్రంబునకు మూలజీవమైన
జనన మరణ క్రమంబుఁ జింతన మొనర్చి
యంతుగనలేక యత్నంబునాఁపుకొంటి;
దేవ, పరమేశ, యున్నావో? లేవో? చెపుమ!

చాల ప్రసిద్ధ శిల్పివని చాటుచునుండును బండితాళి; నీ
లీల లనంతముల్; దెలియ లేము రహస్య; మదేలొకో నమూ
నాలను వ్రాసి వ్రాసి కరుణంబును దృప్తియులేక చింపె; దీ
కీలెఱుఁగంగ రాని కృతికిఁ లభింపుంచున దేమి దెల్పుమా?

కొందఱు సృష్టి నీదయని కొందఱు కర్మఫలంబటంచు నెం
దెందఱో వ్రాసినార లది యెట్లగు? కర్తవు నీవయేని నీ
చందము దూష్యమౌను; మఱి సర్వము కర్మఫలంబటన్న నీ
వెంచు కజాగళ స్తనమ వీ యపదూఱు వహింప దైవమా?

తీవలునాటి, పాదులకుఁ దీయక నీరముపోసి, యీమనిం
బూవులు పూవనున్న తఱి మూలములం దెకలించివైచు నీ
భావ మదేమి? యీముడిని బండితులైన సడల్పలేరు; కా
లావధి డగ్గఱించు! వృథ యయ్యెను జీవిత ముత్తచర్చలఁ.

మనమున కందరాని యను మానపుఁ జిక్కనువిప్పయత్నముల్
దినదినముం బొనర్చి కడతీరము గానక బమ్మరింపఁజా
లను; నెటులైన రాఁగల ఫలంబులు, కాఁగల మంచిచెడ్డలుఁ
బెనఁగొని వచ్చు నొక్కటిగ, వీడుఁ దమంత నయాచితంబుగన్.

కర్మఫలమైన దైవాధికార మైన
నింక నేమైనఁ గానిమ్ము; సంకటములు
పోకమానవు, సుఖములు రాకపోవు;
వానియెడల తాటస్థ్యంబు నూనియుండు.

కవి యలౌకికత.

ఓయి కవీశ, భావ రుచిరోజ్జ్వల దృశ్యములఁ సృజించి త
చ్ఛాయలు లౌకికంబులగు సత్యములంచు భ్రమించి, నమ్మి, నీ
ప్రాయము జీవితంబు నిటుపాడొనరించెద; వొక్కనాఁడు నిఁ
బాయక మేలుకొల్పు విధి భగ్నమనోరథ తోదనంబునఁ.

భావన నీకుశత్రువు; విభావరి దాఁటక మున్నె, సూక్ష్మతా
రావళి కాంతిఁ గాంచి గగనాంచలమందు మనోజ్ఞ వర్ణ రే
ఖా వలితేంద్రచాపమును గల్పనసేతువు; గుడ్డగూబ ఘూ
ఘావనికూయ, నుల్కఁపడి కాంతువు నిక్కపు టంధకారమున్.

కావ్యరచనలందుఁ గవివి కావచ్చును;
దివ్యలోకమందుఁ దిరుగ వచ్చుఁ;
గామ్య వస్తువులను గవిదృష్టిఁ జూడకు;
గట్టినేలఁ దడవి కాలు మోపు.
కంటి కందని యాదర్శకంబుఁ గోరి
యకట! దుఃఖాంతనాటక మాడెదీవు!
వెనుక ఫలమేమి?—మానవద్వేషవహ్ని!
రక్తసిక్త హస్తముల నిపాఁకింతి నీకు!

21-2-1928.

నిస్సహాయత.

చెలిచనినంత నాయెడఁదచిక్కము, లుబ్ధుని ముష్టిరూకలఁ
బలముగఁ బట్టియుంచుగతిఁ బల్లవకోమలమైన ప్రేమఁ జి
క్కులనిడె; నిచ్చిపుచ్చుకొనఁ గూడని యీదురవస్థ కెన్ని నా
ళ్ళులనెలలేడులోర్చుకొని లొంగుదు,మ్రింగుదులోనమఃఖమ్ము!

కొలఁదికి మించు భారమగు గోనెను గాడిదమీఁద వైచి దొ
త్తిలఁ బడి కాలుపూనుకొలఁదిఁగొరడా మెదలించు నిర్దయ
దలఁపున కీడ్చె దైవకృతి; తన్నును గార్దభమేని నోర్చుకో
నలవి దొలంగ; మానవునకా తుదిమార్గము గూడ లేదుగా!

2-7-1928

పరిణయబలి.

బిచ్చెన పండుఁగీర మటు భ్రాంతిమెయిం గని పెట్టుకొస్న నా
పిచ్చితనంబు కొందఱకు వేడ్కయు, నా కనవాస్తిలజ్జయుం,
బచ్చని కోరెకుం దెవులు, బంధుహితాళికి జాలిఁ గూర్చిపై
పెచ్చుగఁ దీఱరాని వెత వెట్టునొ జీవితశేష మంతయున్.

రాజరాజ హృద్దేశ విభ్రాజమాన
కమ్రిముక్తాఫలము శుక్తి గనును గాని
మూల్య మెఱుఁగ ద డెంతటి మూఢమతమొ;
వింత యొనగూర్చెఁ భ్రారబ్ధ విలసనంబు.

ఈఁక లెదిగినఁ గనుదాఁటి యెగురు నంచు
పెకలను దుంచెఁ బిల్లకు నొకపు పులుఁగు;
ఇదియె వాత్సల్య దృష్టాంత మేని యింక
స్వార్థపరతకు ముద్దుపేర రబ్బినట్లు!

అతివ, యవివేక దూషితంబైన బంధు
జన సదుద్దేశమే భావి సమయ భోగ
భాగ్యములకు నిరోధక బంధమయ్యె;
దల్లి విషపాత్ర నందీయఁ దాఁగ వలెనొ?
సదనురాగంబు పరిభవక్షతి నొగిలియు
ద్వేషముగ మాఱఁబోదు పవిత్ర మగుట;
వే ఱొకని జీవితంబు నీపేర్మి కతన
సౌఖ్యపడునేని యది కొంత సంతసంబె.
మగనాలి వౌట, నాకుం
దగ దిఁక దలపోయ నిన్నుఁ దగుణీమణి, నే
నగపడను పెరల మాటున;
విగతాశుని నీడుకోలు వేడకు మింక.
కాని, యొకకోర్కె గలదు; నీ మానసమునఁ
బ్రణయ బలిర క్త ధార లార్ద్రముగ నున్న
మఱువఁ బోకు మత్ప్రేమసమాధిమీఁదఁ
గనికరంబున నొక బాష్పకణము రాల్ప.
నెలఁతా, భగ్నమనోరథుం డగుట నేనే కాని వాంఛింపకే
కలిగెఁ నీ కమృతత్వసిద్ధి, కవితా కల్యాణ సౌధంబునఁ
నెలకొంటిం; గవియాత్మ్రముచ్చిలవయేఁ నీతోడి సామాన్యలా
పెలులల్లి నివఁగింతువేమొ యిల నజేయంబుగం జీఁకటిఁ.

అన్నిదినాలు భావపటమందున నే లిఖియించికొన్న య
భ్యున్నత భావిచిత్రము లొకొక్కటిఁ జింపి, నిరాశ మంటలం
దిన్నగ వైచి, పై కెగసి తేలెడు ధూమముఁ జూచి చూచి, మే
లొఁకన్నటు కన్మ్రొఱ బడయఁ గోరుదుఁ గీలల రూప రేఖలన్.

అమలంబైన ప్రభాతరాగరసవిన్యాసంబునం బ్రేమ చి। త్రము
లన్ వ్రాసియు వ్రాసియున్నటికివర్ణంబంతయుం, గుంచెయు [మా
హిమికాస్వచ్ఛమనోంబరంబువ్యయమాయెఁ; దచ్చిమపాప్త
కమనీయ బగుసృష్టి నాయెదుట దగ్ధంబౌట కెట్లోర్తునో!

కవితలు వ్రాసి చింపునటు గాదు! హృదంతరలగ్నమైన యా
యువతి మనోహరప్రతిమ నూడఁ బెకల్చెడునప్డు జీవిత
ప్రవిమలరక్తపూరములు పై కెగఁజిమ్మెడు బాధ నోర్చుకో
సవునెవిధాత, నీకయిన; నారునె గాయము; మచ్చమాయునే?

ఆశాభంగ కఠోరశస్త్రికల న న్నంతంబు గావించి యా
వేశోన్మత్తతఁ దొక్కికొన్న సరియె! దుర్వీక్ష్యంబు కోటీన సం
కాశ ప్రాభవ దివ్యతేజము మనఃకంజంబునఁ వెల్గెఁ; ద
చ్ఛాశీభూత పవిత్రశక్తియెమటన్ దర్పింతువే దుర్విధీ?

తలవంపులు ఘటియించితె
పలువంతల సన్నగిలినవానికి; విధి, నీ
బల మెంతో దెలిసికొందును;
కలకాలము నీకు నాకుఁ గలహము సుమ్మా.

కాలకరాచి విదల్ప నేఁ బురుగునే, కాలానలజ్యోతి యం
చేలా నీ వెఱుఁగంగ లేవు? నిను నీసృష్టిం దుటారించి భా
హాలంబంబున దివ్యలోకములు రమ్యం బౌనటుల్ సల్పి నీ
యాలిక దొంగిలిపోయి మత్పరిణయరాజ్యశ్రీ నొనర్తున్ విధీ!
తలఁపులయందె నావెతను దాఁచఁదొడంగితిఁ గాని, వాతసం
చలిత పయోధి వీచికల చాడ్పున రేఁగు విషాద మేఁచి, యా
కులమయి, గాఢసంయమనకూలముఁ ద్రెంపి క్రమించెనాలుకం;
దలఁగెను దానఁ గొంతపరితాపము; నర్థవిముక్తి చేకుఱెన్.
కరుణను నా కయాచితముగా వరిషించిన నీ వరంబులన్
మరలఁ బరిగ్రహింపుము రమాధవ, రమ్యకళావిభూతి, యం
బరచర భావలోలతయుఁ, బల్లవకోమలమౌ మనంబు దు
ర్భర రుజలొంచు నైహిక నివాస మసహ్య మొనర్చునెంతయున్.
గఱులను ద్రుంచి, నేలకును గాలికి బంధము వైచియుం, బయో
ధర రథచక్రముల్ పగులఁ దాఁచి, తటిల్లత జాటిఁ ద్రెంపి, క
ర్బుర రమణీయతా కిరణ రోధకమౌ కవచం బొసంగి, ప్ర
స్తర కఠినాత్మునిఁ జేసి నను సంసరణార్హు నొనర్పు మీశ్వరా.
కవితానిర్ఝరి, కూరిమౌ విధి తిరస్కారంబునన్ నీకు సం
భవమయ్యెన్ హృదయాంతక వ్యథలు కావ్యాలల్లిపాండగఁ;జా
లు విపా దాంకిత గీతికారవళి! చాలున్ నిల్పు మాక్రోశ గా
న విషజ్వాలలు! పూనుమీ యచల మౌనన్యాసదీక్షాధృతిన్.

ఆ శీ ర్వా ద ము .

చెలియా, నిత్యశుభోదయంబు, సకల శ్రేయంబులున్, భోగముల్
విలసత్ ప్రేమ సదాభివృద్ధియుఁ, గళా విద్యాభిలాషంబు, ని
శ్చల మాంగల్యము, పుత్రపౌత్రులును బ్రీతారతమ్యజ్ఞతల్
వెలయన్ జీవిత యాత్ర మీ కిఁక సుఖాన్వీతంబుగా సాఁగుతన్ !

21-2-1929

అధ్యాయాంతము.

"I made another garden, yea!
For my new love:
I left the dead rose where it lay
And set the new above."

చివురుల కెంపు పెంపెసగఁ జేయువసంతము వచ్చె; నెన్నఁడో
కవటలుమాని శుష్క రసకాండత నున్న రసాలశాఖి పూ
ర్వ విభవమునం గిసాల విసరంబులఁ బూతల దర్శనీయమై
కవగొనె మాధవీలతను; గష్టములుం గడఁదాఁక కుండునే!

చీఁకటియింటి కాఁపురపు జీకుదొలంగెను; జల్లవెన్నెలల్
పాఁకికి కుటీరకుడ్యముల రాత్రి దినంబుగమార్చె; స్నేహధా
రా కలితంబు సెమ్మె; కసరావిఁక భావ పిశాచ రూపముల్
చేకుఱెఁ జిత్తశాంతి, విరచించెడి నూహలు భావిచిత్రముల్.

'గతము గతంబె యెన్నటికిఁ గన్నులఁ గట్టును; వర్తమానమే
సతత మవశ్య భోగ్యమగు సంపద' యన్న ఖియాముసూక్తుల
మతి నిడి, మల్లికా లతిక నాటితి దగ్ధ గతస్మృతిన్, సుమ
ప్రతతుల సౌరభంబు పరిపాకము నొందఁగఁ బండువెన్నెలల్.

అనునిమిషంబు జీవితమునందు నవీన దిగంచలంబులే
కనఁబడు; దుఃఖముఁ సుఖమగాధత విస్మృతిఁ జూపు; రెండునుఁ
మనుజుని జ్ఞానవృద్ధికి సమానమె; యైన, నగాధతఁ వరిం
పను వెనుదీయుఁగా యుపరిమంథనలోల మనం బధీరతఁ!

అంతంబొందె మదీయమా కృతి వియోగాధ్యాయమీనాఁడు; చి
త్తాంత స్సంయమి తానురాగ రసముల్ వ్యాపించె నేతుచ్యుతిం;
జింతాక్రాంతత యీవనంబు వ్యయముం జేయంగ నేమాయె? సాఁ
గింతుఁ జీవిత నందనంబున లతాంగీ దోహదక్రీడలఁ.

చతురంబౌఁ గద దైవకల్పనము! లాశాభంగముల్ గూర్చి, దు
స్థితులం దేలిచి, లోఁతుపాఁతులఁ బరీక్షింపఁ వెతల్ గొల్పి, పై
ధృతిహీనుండగు మానవుం గని దయార్ద్రీ భూతుఁడై సంస్కృతి
క్రతుకర్తం బొనరించు దేవుఁడు సుఖప్రాబల్య మేపారఁగఁ!

7-9-1929.






పరిశిష్టము.

1927-30

1951-90
08-1201
2983220



పరిణామము.

పంటకాలు – సాయంకాలము.

దినమెల్లక్ గృహ కార్యనిర్వహణ బంధీ భూత చిత్తుండనై
యునుఁడస్తాదిని సలంకరింపఁగ విహారేచ్ఛల్ తలల్ సూపఁబా
వనమై పండినపైరు చేలనడుమన్ బంగారు స్వప్నాల కో
నను దేలాడినయట్లు పోయితి మహానందంబు చేకూఱఁగన్.

గూళ్ళులకువచ్చు పక్షుల కూజితములు
సంజకొజాయ గారడి చక్కఁదనము
వరుల వినవచ్చు కీటకా వ్యక్తగీతి
కాఁపువానిని సైతము కవినొనర్చు !
ఆ పొలంబొక దేవాలయంబొ యనఁగ
హృదయము ప్రశాంతమై చింతలెల్లఁ బాసెఁ;
ప్రకృతి సౌందర్య గరిమ నన్ బండిసేయ
నోరులేని పూజారినై యూరకుంటి.

చిలుకలదండు కేంకృతులుసేయుచు మామిడియాకు తోరణం
బులు చదలెల్లఁ గట్టినటులూఁగి, చివుకుఁజనవ్రాలి, దోర కం
కులఁ గమనోటఁబెట్టికొని గూళ్ళులకుం గొనిపోవుచుండెఁ; సం
చలనము లేని నామనము సందడి చప్పటి కుల్కఁ మేలఁకొన్నెఁ.

ఫలనష్టం బగుచున్నదన్న తలఁపుల్ బాధింపఁజిత్తమ్మునఁ; జి
లఁకలసౌందర్యము, వానిస్వేచ్ఛమదవాక్కర్ణపిశాచత్వంబునుం
బలుకన్ శక్యముగాని సమ్మదముగూర్ప, రెంటికింజిక్కియూ
కులమై చిత్తము తోఁచితోఁపకయటం గూర్చుంటిమఁగ్డండనై.

కాఁపువానికిఁ గవికి సంగ్రామ భూమి
యయ్యె హృదయంబు; కొంతసేఁపైన వెనుక
కవియె మీఁదయ్యెఁ, గ్రిందయ్యెఁ గర్షకుండు!
తారలుదయింప నింటికిఁదరలిపోతి.

మే 2-1927

జాతీయత.

ఓసి జాతీయతా, నీబలో జ్వాలత్వ
మెంత! నీశక్తి సామర్థ్యమెంత! నీదు
శంఖరవమునఁగల యింద్రజాల మెంత!
అస్థిపంజరములు సైత మాడు నౌర!

నీ యాజ్ఞచేఁగదా నిఖిల భారతభూమి
గాంధీ మహాత్మ్ముని కట్లఁ బడియె;
నీ కోర్కిచేఁగదా నెఱలోభి యైనను
దాఁచి యుంచిన నిధుల్ త్రవ్వియిచ్చె;
నీ ధర్మమునఁగదా నెఱిజాణయైనను
మోటు ఖద్దరు మేన మోయఁ దొడఁగె;
నీ పిల్పుచేఁగదా నిర్నిద్ర కీర్తులు
చెఱసాలలం జిక్కి చీకువడిరి;

ఒక్కపెట్టున నీ భారతోర్వి నెల్ల
నూఁపి, కెరలించి, వేమాఱు ప్రోత్సహించి
త్యాగ సామ్రాజ్య పట్టభద్రతను గూర్చి
వడిగ స్వాతంత్ర్య రథమును నడిపె దరరె!

పూర్వకీర్తి ప్రతాపంబుఁ బొగడినావు;
భావి భాగ్యోదయం బగపఱచినావు;
వర్తమాన దాస్యంబును వదలఁజేయ
నే యుపాయంబు వెదకెదో యింకమీఁద!

17-2-1928.

మంచు కాలపు బ్రొద్దు పొడుపు

ఏతికివాఁ డొక సింహపంజరముఁ దెఱచు
నట్లు, కిటికీని దెఱచితి నల్లనల్లఁ;
జలికిఁ గప్పిన బూర్ణిసు సడలనీక
తొంగిచూచితిఁ; గనుక్రొత్త దోఁచె నాకు!

ఆకసం బడ్డముగ వ్రాలె ననఁగ మంచు
దట్టముగ వ్రేలి సర్వంబుఁ దానె యయ్యె;
భావ దుర్భిణీ యంత్రంబుఁ బట్టి చూడఁ
బ్రళయకాల సూక్ష్మాకృతి ప్రతిఫలించె.

బాలభానుండు మంచులోపల వెలుంగఁ
గ్రమముగా బహుత్వము చుట్టుఁ గాన నయ్యె;
బాల్యమున విన్న "దయ్యాల బైని" కథకుఁ
దగిన యస్ఫుటచిత్రమై తనరె జగతి!

వలికిం జెమ్మలువోయి కుత్తుక మెదల్పఁ లేక లేయొండ రా
కలకుఁ జెక్కలువిచ్చి యార్చ ఖగసంఘాతంబు ప్రాభాత మం
జులగీతల్ వినిపింప నోపవు; హిమాంశుండయ్యె సూర్యాంశు; ప్రా
చి లవంబేనియుఁ జిత్రికారునకు సంసేవ్యంబు గా దిప్పుడున్.

ఇనకరతాప చండిమము హెచ్చుకొలందిని మంచుకోత కో
యను వరిమళ్ళకుం బఱిచు హాలికపాళి సువర్ణరోచుఁ
మునిఁగి యథార్థరూప పరిపూర్ణత నొందిరి; తద్వసుంధరా
తనయ లవిత్రిపూజ సరిదాఁకునె విగ్రహపూజ లెన్నఁగన్.

నా కిటికీకి నేరుగఁ గనంబడి రిద్దఱు యౌవనంపు లే
చాకపుఁ దీపులఁ మెఱుఁగు వాటిన యాలుమగల్; నెలంతయుం
బోక సగంబుగం గొఱికి ముంచుగ భర్తకుఁ బెట్టు; నాతఁడుఁ
ఱకుఁ బొగాకుఁ దృంచుకొని యాలిపయంటనుగట్టు శేషమున్

పెండ్లికొత్తఁదనము వీడని దాంపత్య
లజ్జ, యళుకువారు లాలనంబు,
మొదటి ప్రేమ దుడుకుపోకల మురిపెంబు
వారి చేతలం దవార్య మయ్యె.

పనులు పాటులు నంతగాఁ బట్టువడని
తరుణి మునుమును మున్నుగాఁ దానె కోయు;
శ్రీమకుఁ దాళని చెలిపైన జాలి పుట్టి
దప్పి గొనె నీరు దెమ్మని తడయుఁ బంపు.

ఆఁడుబిడ్డల యత్తల యాడికలకుఁ
బొంచుచూపుల కెడమైన పొలముపనియె
కొత్త మిథునంబునకు స్వేచ్ఛఁ గూర్చునేమొ!
తోడి పనిపాటు ప్రేమకు దోహదంబు.

వా రటు పుటచేలఁ బని పాటొనరింపఁగఁ గాంచి నేను సో
మారితనంబునఁ గిలకమంచము డిగ్గక, యున్నిశాలు వే
మాఱుక పొర్లుచుంటఁ గని మాటికి నాపయి రోఁత పుట్టి సం
సారి వ్రితంబుఁ బూనుటకు సల్పితి గొప్పప్రతిజ్ఞ ధీరతన్.

17-2-1929

కంది.

ధర్మసంస్థాపనార్థంబు జైవశక్తి
యుగయుగంబున జన్మించుచుండుసన్న
యార్యసూక్తికిఁ దార్కాణమైనయట్లు
లవతరించితె గాంధిమహాత్మ, నీవు?

భీష్మదీక్షయుఁ జైతన్య ప్రేమరసము,
బుద్ధుని యహింస, ప్రహ్లాదు పూతభక్తి,
యల హరిశ్చంద్రు సత్యవ్రతాధ్యతయును
గలసి మూర్తీభవించితే కార్యశూర?

కురుభూమిక స్వవిపక్ష శోణితపు వాఁగుల్ పొర్లిపాఱఁ వసుం
ధరభారంబును డించి ధర్మనియతిఁ దక్కించె శ్రీకృష్ణుఁ; డి
త్తఱి నీవన్న నహింససూత్రమును సంస్థాపించి, వర్తించి, దు
ర్భరదారిద్ర్యపు మూలబంధము సడల్పంజాలితో క్షీనిధీ!

ముప్పదిమూఁడుకోట్లప్రజ ముక్తపథంబున నీ యనుజ్ఞలం
దప్పక యాచరింతురి; మృతి దంష్ట్రిలఁజిక్కఁగనైన జంకరో
యప్ప! చిరప్రసుప్త శిథిలాస్థికళేబరమైన నీవు చేఁ
ద్రిప్పఁ బునఃప్రబుద్ధమయి తేజరిల్ల మహిమేంద్రజాలతల్.

కడపల్ దాఁటని కోమలుల్ విజయశంఖంబెత్తి పూరించి న
ల్గడ సత్యాగ్రహమంత్రిబోధనలు సల్పంజల్ప, గ్రామీణుల్ల
నడుముల్ గట్టి స్వదేశ సేవలకుఁబూనఁ, జైళ్ళనిండార నె
క్కడఁనూహించితివీమహోద్యమమమోఘశ్రేయమ్ము గాంధిజీ

మొనలో మేటిఫిరంగిదెబ్బలకు రొమ్ములొడ్డి సాఁపి పోరాడఁగం
జను నాంగ్లేయుల వజ్రముష్టియుతసామ్రాజ్యగర్వంబు, త
ర్జన, ధిక్కారము, నీదు నాత్మబలమ్ము రాకొట్టి డీకొట్టి పాం
దెనుగండూతి చికిత్స; ప్రాకృతులకుఁదివ్యప్రభల్ లొంగునే?

అరకట్టుపుట్టంపు నిఱుపేదవయ్యను
సమాశ్లిష్టుతో సరి సమతగనుట;
మఱునాఁటి కర్చుకై చిఱుపైసయును లేక
కోటిరూప్యంబులఁ గూర్పఁగనుట;
శమదమక్షమ నిత్యశాంతికి నెలవయ్యి
సత్యాగ్రహంబును సల్పుచుంట;
కంటికిం దాళని కాయంబుగల్గియు
దేశ దేశంబులఁ దేజరిలుట;

ఇట్టి యనోన్యవైరుద్ధ్య మెసఁగునట్టి
నీ మహత్తర జీవిత నియతిలోని
గుప్తభావంబులెవ్వరి కొలతకందు
నందు వై దేశికుల కెట్లు లంతుచిక్కు?

హేళనపాత్రమై మొదట, నింతగనంతగ మోసులెత్తి, వే
వేలకు వేలుసాచు జనవిశ్వసనీయముగాఁ జెలంగి, యు
ద్వేల పయోధి వీచికల తీరునరేఁగి సమస్తదేశముల్
మూలము ముట్టనూచెఁగదముల్ లవణోద్యమతత్త్వ మెట్టిదో!

భోగము సౌఖ్యసంపదలు బొందుటకుందగు మార్గముండియున్
వేగమ తత్పథంబువిడి విశ్వజనీన కుటుంబివై మహా
త్యాగముఁజూపి జీవితమునంత స్వరాజ్యపు యజ్ఞవహ్ని నీ
రాగత వేల్చినాఁడవు ధరంబశుశక్తి వినాశమొందగఁన్.

అరరే! నేఁడు వినంగనయ్యె భవదీయంబైన భీష్మప్రతి
జ్ఞ, రవంతేని స్వచింతలేక ప్రజకై సర్వంబు వోనాడియున్
మఱలంబ్రాణముఁగూడ వీడ నసమానంబైన యత్నంబు! నీ
మరణజ్వాలలు కోటిసూర్యులటులన మండింపవే లోకమున్.

కలవరమయ్యెడేశమున గాంధిమహాత్మ, నిరన్నదీక్ష నే
వలదనిచెప్పునంతటి పరిపన్నుఁడగా; నెటులైనఁగాని నీ
తలపయిమోపియున్న జనదాస్యవిమోచన కార్యభారమే
తల వహియింపనోపు; నవతారపుఁబర్యవసానమిద్ధియే?

అతుల పరోపకార యుతమైన మహాత్ముని జీవితంబు సం
తతము నిరామయంబయి జనంబుల పాలిటి కల్పవృక్షమై
శతసమలుండు గాత యని సంతస మొప్ప జయంతి సల్పఁగా
మతిఁదలపోయ నీ పిడుగు మాటలు దూకెనుపాయనంబుగన్.

చావు బ్రితుకులు రెంటికి
నావలిమార్గంబుఁద్రొక్కు నచలుఁడవగుటన్
మావలెఁ దలఁపం గోరవు;
దేవుఁడు గలఁడింకమీఁది దేశస్థితికిన్.

22-9-1932.

కళాప్రపూర్ణుఁడు.

లీలగఁ దిక్కయజ్ఞ తరితీపు తెనుంగు కవిత్వ సారపు
ధారల నాంధ్ర సాహితి సుధామధురం బొనరించెఁబూర్వ;మా
కీర్తి పొల్లువోక పలికించెడు సింహపురాన నేటికిఁ
శారద కావ్యనాటక విశారద మంజువిపంచి నాదముల్.

నాఁటిని నేఁటినిం గలుప నాఁడెపు వంతెనయాచుఁ బాండితీ
పాటవమందు విద్వదభివంద్య కవిత్వ విమర్శనంబులఁ
బోటియు సాటిలేని కవిపూజ్యుఁడు వేంకటరాయశాస్త్రి యా
మేటుని సంస్మృతి హృతిమ మించు హృదంతర పద్మపీఠికఁ.

శ్రీనాథకవివర్య శేముషీ విభవంబు
కావ్యార్థ కల్పనా గౌరవంబు;
కృష్ణరాయ నృపేంద్ర కృత విష్ణుచిత్తీయ
కేరళ ఘన నారికేళరుచులు;
ప్రకృతి సౌందర్యంబు ప్రతి పదంబున నించు
కాళిదాస కవీశు కావ్యరసము;


భవభూతి సాహిత్య భాండారపేటిక
దాఁగిన యాణి ముత్యాలసరులు;
శ్రీమలకోరిచి, యేరిచి, సంతరించి,
యాంధ్ర వాఙ్మయ దర్శన హర్మ్యమందు
సఁతపెట్టిన వ్యాఖ్యాతృ చక్రవర్తి
పేరు స్వర్ణాక్షరంబుల వెలుఁగుటరుదె!


కల్పించినాఁడు యుగంధరామాత్యుని
వైతవోన్మాదంబుఁ, గార్యదీక్ష;
చిత్రించినాఁడు కృశించిన యాంధ్ర శౌ
ర్యము రేఁగ బొబ్బిలి యాహవంబు;
పరగించినాఁడు మా భావన బాణ పు
త్రిక పెండ్లి చలువపందిళ్ళ నీడ;
దక్కించినాఁడు కథాసరిత్సాగర
కథలఁ జెల్లుచ గద్య గౌరవంబు;
'ఆంధ్ర భాషాభిమాని' సమాదరించి
దిద్ది యభినయాభిరుచులు దీర్చినాఁడు;
అంతటి కళాపరిపూర్ణ కంకితముగ
స్మరణ చిహ్నంబు నిబ్బుట సార్థకంబు!

ఈ వొనర్చిన సేవకు నీముజోడు
ప్రతికృతి యెనర్ప లేము విద్వద్వరేణ్య;
యెవరి యుపకృతియును లేక యీ యనంత
కాలమున నీదునామ మజరత గాంచు!

[వర్ధంతినాడు చదువబడినవి.]

24-12-1932





ప్రథమ కవిత్వము

1916—1918

విన్నపము.

1915 వ సంవత్సరాంతమున నాయంము కవిత్వ మంకు రించినది. 1916 మొదలు 1917 వఱకు నాకవితాభ్యాస కాలము. ఈయెఁక సంవత్సరములోపల వ్రాయుటయు చదువుటయు చాలతీవ్రముగ కొనసాగినది. రసికజనానందము, స్వప్నశ్లేషము, అహల్యానురాగము, కృష్ణుని రాయబారము, అను ప్రబంధములను రచించితిని. ఋతుసంహారమును పుష్ప బాణవిలాసమును ఆంధ్రీకరించితిని. అప్పు డప్పుడు ఖండకావ్యములుగూడ వ్రాయుచుంటిని. ఇవియన్నియుంగలసి వేయు పద్యములకంటె నెక్కుఁడుగనుండును. కాని, ఆకావ్యములు, వ్రాతనెరవడి కుదురుటకు వ్రాయఁబడు కాపీపు స్తకములవలె నున్నవనియు ప్రకటనార్హములుకావనియు భావించి మూట కట్టి మూలపెట్టితిని.ఎవరైనను "పద్యములు బాగుగానేయున్నవి" అని చెప్పినప్పుడు వారు మోమోటతో చెప్పుచున్నారని భావించితిని. "బలవదపిశిక్షితానామాత్మన్యప్రత్యయంచేతః" అను అనుభవపూర్వకమైన కాళిదాసుని సూక్తియుండగా నా బోఁటి యశిక్షితునకు ఆత్మవిశ్వాసము కొఱవడుట యొక వింతగాదు.

1927 నవంబరునెలలో వీచిన పెనుతుఫానుగాలికి కిటికీ తలుపులుపగిలి ప్రక్కననున్న పుస్తకములబీరువా వాన జల్లున తడిసి లోనికి నీరు ప్రవేశించి పుస్తకములు నానిపోయి నవి. వ్రాతప్రతుల దస్త్రముకూడ నానిపోయెను. ఆనోటు


బుక్కలనుతీసి యెండఁబెట్టితినిగాని, కాగితములు అట్టలు కట్టు కొని పోయి సిరాతో నలికివేసినట్లు అక్షరములు అగోచరము లైనవి. వస్తువు నశించిన వెనుక దానిపై ప్రీతి హెచ్చుట నైజమే మొ! భగ్నావశిష్టములైన యీకావ్యములను ఖండకావ్యముల ను గుర్తింపసాధ్యమైనంతవఱకు ఎత్తివ్రాసి "పరిథమకవిత్వ" మనుపేర ఈఖండకావ్య సంపుటమున చేర్చితిని. "స్వప్నశ్లేష ము" మాత్రము బొత్తిగా చీకిపోయినది.

"నలజారమ్మ"కు ననంతరమును "వనకుమారి"కి పూర్వ మును అనగా 1917వ సంవత్సరమున వ్రాయఁబడిన "మాతృ శతకము" పరితికూడ తడిసిపోయికొన్ని పద్యములు గుర్తించు టకు వీలులేక అర్థానర్థరూపములతో బయటపడినది. దానిని కూడ నిందుచేర్చితిని. ఈశతకము కావ్యసంపుటమున నలజారమ్మ వనకుమారీకావ్యముల మధ్యగాని లేక ఖండకావ్య సంపుటమున మొదటగాని చేర్పఁబడియుండిన రచనాకాల క్రమమునకు భంగమువాటిల్లకుండెడిది.

పరిథమకవిత్వముమొదటి ప్రేమచాపల్యముచేత ఈకా వ్యఖండములను పరికటించుచున్నాను. నాకవిత్వ పరిణామ మును దెలిసికొనుట కీకావ్యములుకొంత తోడ్పడగలవు. సహృ దయులు నాచాపల్యమును మన్నింతురుగాక.

ప్రేమమ్మగారిపాళెము
9-5-1935

ఇట్లు,
దువ్వూరి రామిరెడ్డి.



రసికజనానందము.

శ్రీమహిళామణీ కుచపరిస్ఫుట కుంకుమ చందనాంకముఁ
భామినిరాధ దా వరుని వక్షమునంగని మోముఁదిప్ప "నా
కేమి శరణ్యమింకసుదతీ," యనిపాదసరోజ పాళికిఁ
వేమఱు మ్రొక్కు కృష్ణుఁడు వివేకరమా విభవంబు మాకిడుఁ

* * *

"క్రీడికినోడి, కంఠమున శ్వేళమునుంచియుఁ, బున్కదాల్పు వై
పాడి రవంతలేక పరభామను గంగనుబొంది, బూచులం
గూడి నటించునీకు ననుగూర్చె గిరీశుఁడ"టంచు మేలనం
బాడెడుపార్వతిఁనగి ప్రియంబులఁ దన్పు మహేశుఁగొల్చెదఁ

* * *

పలుకుఁ జోటి విపంచికానవరసవ్యాబద్ధగీతంబులఁ
వలపింపఁ నిలుపోపలేనితమిఁ జేరంజేరి కర్ణోత్పలా
విలసద్గండము నొక్కినొక్కి యధరావిర్భూత సౌరభ్యసం
కుల మాధ్వీరసమత్తుఁడౌవిధియుమాకుంగూర్చు దీర్ఘాయువుల్.

* * *

ఒక్కరిశిక్షలేదు; కవినొక్కనినేనియుఁ గాంచలేదు; పే
రెక్కిన పండితాఢ్యు లిదమిత్థమటంచొక కావ్యమేనియున్
నిక్కము, సెప్పలేద! యిఁకనీదగు సొంపుసహించుకైత వే
ఱొక్కఁడనుండి యుప్పతిలె? హృత్సరసీజమునుండియేకదా!

కాఱునఁ బట్టిలాగినటుగాఁ దిలపిష్టపుశైలిఁగూర్చి ము
మ్మ్మాఱు విమర్శచేసినను మాధురి సుంతయులేక యొంతయున్
సీరసమౌ కవిత్వమును నేర్వకయుండిన నేమిలోటు? సొం
పారెడు భావబంధముల కాశ్రియముల్గద సత్ప్రబంధముల్.

భావరసప్రసంగములు పాయఁగరాదు; సుధామయోక్తులం
బోవిడరాదు; మార్దవముపోఁ శ్రుతికంటకమైన పల్కఁ సు
భావన సేయరాదు; మదిభారము తోఁపఁగరాదు; శైలిసొం
పేవగఁజూడ నిక్షురసమౌనెడు నట్లు రచింపు కావ్యమున్.

బాలురు సైతమొక్కరిని పద్యగతార్థము వేడగాదు! వా
చాలురు బాపురేకవిత! సారససారమరందలుబ్ధభృ
మాలలుగట్టిమూఁగు నళిమండల గీతములంచుఁ బేరొక్కన
మోలిన ముద్దుమాటలను మూటలు గట్టును తీపుజొత్తిలన్.

రసికులు మెచ్చుకోవలె; విరాజితకుండల గండపాళి సొం
పొసఁగవలెన్; మకందరసమూటలు గట్టవలెన్; మిటారిమే
ల్పసిమి వలందగుబ్బలను బయ్యెదజాఱినఁ బొల్చుకొంబసల్
పొసఁగవలెం గడింది; యటుపొల్పెసఁగన్ రచియించుతువేకృతిన్.

అనియిటు మత్సఖుఁడర్మిలి
పనిఁబూని వచించినట్టి పల్కులనెల్లన్
మనమునఁ జింతన చేసియు
ననుమానముతోడ నిట్టు లంటిని మిత్రా.

చిన్నయసూరి వ్యాకరణసింధువు నీఁదను; సంస్కృతాంధ్రభా
షోన్నతపారముంగనను; నొప్పులు తప్పులెఱుంగుబుద్ధిసం
పన్నతలేదు, కాని యలవాణి యయాచితరీతి నన్నుఁగై
కొన్నతెఱంగుగాక, కృతిగూర్పగ శక్యమె నన్నుబోఁటికిన్.
దొసఁగులు గల్గునంచుఁ, బరితుష్టియొసంగదటంచు, నెవ్వరో
కసరుదురంచు, మన్నరులుగాంచి హసించెదరంచు, భావముల్
రసములుగూడవంచును జిరంబుగ వేచిననేమివచ్చు, నా
పొసఁగినకైతయుం జివికిపోవును బాండితి దిబ్బగుంటలోన్.

కృతులురచింపుంచి యందఱి మతులనొకట
తుష్టిపఱుపంగనౌనె యాస్పష్టకైన?
"జిహ్వాకొకరుచి" యంచును జెప్పునుడిని
సాహితీపరు లెఱుఁగరే సరసులౌట?

* * *

అంగజ సంగర క్లిశిత హల్లకపాణుల చెక్కుఁజెమ్మటల్
రంగుగ జోపునేర్పున నిరంతరముఁ మృదుమందవాయువుల్
గాంగతరంగ సంచలిత కాంచనవారిజ సౌరభార్ద్రితఁ
బొగరుమేడ సోరణలబాటఁ జరించు సుశీతలంబులై,

నీవిసడల్పకుండ, రమణీయకుచంబులఁ బైటఁ దీయకే
దార్వివఁగనీక యోష్ఠరసపానము మోసపుటక్కసల్పుచున్
జేవయొకింతలేని విటశేఖరులక్ గిలిగింతలార్చియే
భావజుకేళిఁదన్పకయె పంపుదు రర్థమునాఁచి రోఁచెలుల్

* * *

అట్టిపురో త్తమంబున.

కలఁడొక పంటకాఁపు కలకాలముఁ దాతలనాఁటి యాస్తులే
వెలయు మణీకలాపములు వేసవినేఁ వరిపండు నైదువం
దల యకరాలమళ్ళు, దగుధాన్యపుగాదులు పాడిమావులుం
గలిగి సమస్తసంపదలఁ గ్రాలుచునుండెను బెద్దకాఁపునాఁ.

[ఈపెద్దకాఁపున కొకపుత్రుఁడుద్భవించి క్రమముగ
బాల్యంబు గడపి విద్యలనభ్యసించి యౌవనప్రారంభసమయ
మున కామాయత్తచిత్తుఁ డాయెను.]

కన్నులువాల్చాపు కడలొత్తె; వక్షము
కాంక్షించె ఘనసార కర్దమంబు;
బాహువుల్ప్రియురాలి పరిరంభమాశించె,
ముద్దు సొక్యముఁగోరె మోవిచివురు;
చన్నుగుబ్బలిపైకిఁ జనునుబ్బె నఖశశి;
రదనముల్ జిలగొనెఁ బెదవినొక్కఁ;
కర్ణయుగ్మముగోరెఁ గంతు కయ్యపుఁబలుకఁ;
నాస యపేక్షించె శ్వాసతావి;

అంగమంతయుఁ గైసేత నభిలషించెఁ;
జెఱులబొమవింట వాల్చూపు ములికిదొడిగి
మరుఁడుగాఁచంచ గోవాడి మనమునొచ్చె
లలిత యౌవన సౌభాగ్య లక్ష్మిరాఁగ.

[ఆయెమ్మెకాని సదనంబునకు కతిపయదూరంబున రోవెలందుల వాడగలదు. అందు కనకాంగియను కన్యసౌందర్య రాశియై యొప్పారుచుండెను.]

అంతనా కలహంసీయానకు.

కన్నులఁడలఁ జేరఁగావలెననుకొన్న
నరచూపు చూచె నీ యన్నుమిన్న;
యురమున సుఖసుప్తి మతిఁగియుండెదనన్న
నిక్కుగుబ్బలరాపు లుక్కుమాఱె;
కౌను పేదతికంబుఁగాంచి యాశ్రీయలాభ
మేమి యటంచట కేఁగ నైతి;
నాభిపద్మనుండ నాభీల కూపమై
వెఱపు నబ్బురమును గఱపె మిగుల;

కన్నెపుట్టిన దాదిగాఁ గన్నుఱెప్ప
మైతి గల్గిన యాయేణనేత్రఁబాసి
యెట్లు సైచెదనని బాల్య మెంతోవనరి
యరిగె నెట్టన యౌవనం బడుగువెట్ట.

కనకాంగి మోవికి నెనగాక కాఁబోలు
పల్లవంబొక సుపర్వాళ మయ్యె;
పూఁబోణి నాసతోఁబోల్పు చెందకదేమొ
కలికి సంపెగమేలి కనకమయ్యె;
నుత్పలేక్షణ కౌను కుద్దిగాకనో యేమొ
యంతరిక్షము శూన్యమై రహించె;
పాటలాభ్ర కటి సాటికి నిల్వక
వసుధ వెలసెను కువలయమనఁగ;
కన్నులకు నోడి లేళ్ళులు కానఁదిరిగె;
పాదములకోడి జలజముల్ పడెనునీట;
మాఱుపేరులతోనైన మఱిఁగియైనఁ
బడఁతి సౌందర్యమునకోడి బ్రతికెనవియు.
తేఁటిదాఁటు నీటుఁబాటి సేయవు కురుల్;
మీల నేఱఁజాలు వాలుఁ గనులు;
కెంపు పెంపుఁజంపు సొంపు నింపెడుమోవి;
మించు మించు నొంచు మేనిసంచు.
పున్నాగము రోమావళి;
పున్నాగము నాభి; చనులుఁ బున్నాగములే;
తన్నాగంబుల గెలువఁగఁ
బెన్నాగంబగుచుఁ దనరె వేణి సుదతికిన్.

కోకిలయందముదాచఁ బ్రసూనశరుఁడు
మిండ తుమ్మెద తెక్కలకాండపటము
గట్టెనోయనఁ జికురాళి కలికి పిఱుఁదు
లంటిజేరాడుఁ జేకటులావరింప.

వక్షమనుకాంతిసరసి యీవనమదేభ
మీఁద, హరిమధ్యమేఖల హేతుకలన
బిట్టుగర్జింపఁ గుంభముల్ భీతినెత్తె
ననఁగఁజనుదోయి రాజిలు నబ్జముఖికి.

* * *

ఇట్లు సకలజనానురంజకంబై యొప్పువసంతంబున నొక్క నాఁటి సాయంసమయమున కాపుఁకోడెగాఁడు ఉద్యానవనంబునఁ దీవచప్పరంబునఁ గూచుండి మన్మథార్తుఁడై వారకాంతా యత్తచిత్తంబున నిట్లుచింతించె:

* * *

మత్తమతంగయాన మధు మత్తఁ గన్నరమోడ్చి యుబ్బిపై
కొత్తెడుపూపచన్నీనల నోరగఁబయ్యెద జాఱఁదీసి మే
ల్పుత్తడి కీలుబొమ్మవలెఁ బొల్చునొయారముగాంచనామరుం
డెత్తడె మీనకేతనము, నేడ్తెఱుగుప్పడె పూవుటమ్ములన్?
అరయఁగలేదె మాకొలపుటంగనలం బదివేలసారు; లె
త్తఱిఁ దలదువ్వి కొప్పెవ్వెదను దండిగఁ బూవులువెట్టిపట్టుటం
బరములుగట్టి వల్లభులభావములన్ హరియింపఁబోరు; రో
తెఱి వలయట్లు నాణెమును తీరును పోదిదియొనర్పరీసతుల్.

మనకులకాంతలా చెలులమాదిరిగా; రదియెట్టులన్న నే
వినయము లేదు, మన్మథవివేకముశూన్య, మటుండ గానమున్
బనుపడఁబోదు; పలక్రొకపాటిరసోక్తు; లవెట్టులుండినం
గనఁబడఁబోవుగా వెదకికాంచినఁ జేఁతకుమాఱుసేఁతలుఁ.

సొగసులుచేసికొన్నఁదఱుచుం దలదువ్వినఁ బాటపాడినఁ
మగల మనంబులాఁకగొను మాదిరి సల్ప సతీత్వధర్మముల్
విగళితమౌనటంచు విలపింతురికులాంగన లేమిసెప్పఁ; నా
మగువలు వేడతట్టలటు మాఱఁ బతివ్రతలాదు రేమొకో!

పార్జ్జులాడిన "శయనేషురంభ" యనెడు
సూక్తి కులసతి యెఱుగని సుద్దిసూవె!
అట్టి నైపుణి వెలయాలినాశ్రయించె;

* * *

నిగనిగల్ నగఁజాలు తొగఱాల పోగులు
నిద్దంపుఁ జెక్కుఁల ముద్దుగురియ;
మగఱాలు పగడాలు సగపాలు జిగులారు
తారహారములెదఁ దళుకులీన;
పాలడాలును జాల నేలఁజాలిన మేలు
వింత దువ్వలువ పై వెల్లివిరియ;
జిలుగు కస్తురికొత్త కలపములల్వలపుల
వాయుపోతములకు వడ్డికీయ;

అంగుళుల తాల యుంగరాల్ రంగు మీఱి
కుండలంబుల కాంతితోఁ గూర్మిసలుప;
వెల వెలందుల వాడకు వెడలె నంత
రామకృష్ణుండు రెండవ కాముఁడనఁగ.

వినని యట్టుల వినువారి వింత నుడులు;
చూడనట్టులఁ జూచునా సుందరులను;
నడచి నట్టుల నడచును గడనఁ డొక్క-
బాఱెఁడైనను దన్మయ భావమంది.

అప్పుడా పల్లవుండుల్లము పల్లవింపఁ బల్లవపాణులంగని
యిట్లు చింతించు:

కన్నుసన్నల నాయింతి కన్నువిల్తుఁ
బిలిచి ననుజూపి చిత్తము బిట్టునొవ్వ
వేగఁ జనుదెంచె నొకవంక వీధిదాఁటి
గబ్బిగుబ్బల బ్రేగునఁ గౌను వడఁక.

వలపు గులెక్కడు క్రొత్త కలపమలఁదెనేమొ
కమ్మ కస్తురితావి గ్రమ్మికొనియెఁ;
విటుని పుక్కిటనున్న విడెమందుకొనెనేమొ
ఘనసార గంధంబు గడలుకొనియెఁ;

పటుబాధ నిపుణత విటులఁ దేల్చినదేమొ
భామయూరులు తోఁటుఁబాటునొందెఁ;
సురతాంత తాంతవై సొక్కిపోర్లినదేమొ
చెక్కిలమకరికల్ చెదరిపోయె;
క్రమముదప్పిన చుంగులు గదలియాడఁ
బైట సవరించు నెపమునఁ బట్టిడేసి
చనులు చూపియుఁ జూపక సగము మూసి
కాంత ననుగాంచె నెవతెయో సంతసమున.

ఇప్పుడె వత్తునంచుఁ దన యిక్కకుఁగాంతుఁడు సేరకుంటవాఁ
డెప్పుడువచ్చునో యనుచు నెవ్వరుపోయినఁ బులుకపులుకనం
దప్పక పైగవాక్షమున దామరసేక్షణ తొంగిచూచె; నే
నిప్పుడెదాని బారిఁబడియేఁగెద నన్ను వరించిరమ్మనక.
జవ్వని యెవ్వతో తెలియఁజాలనుగాని తదీయ వేణితీ
రెవ్వనికైనఁ దెల్పదె మృగేక్షణ భోగినియంచు; మించుకొం
బువ్వుల సెజ్జపై స్మరవిభూతికిఁ బట్టముగట్టుకొన్ననే
జవ్వను పుట్టువైన భువి సంతతసార్థకమాట వింతయే!

* * *

ఈతని నడక యెయ్యారము,
ఈతని తెలివాలుచూపు, లీతనియందం
బీతని వెడఁద యురంబును
బ్రీతిగనే యువతిచూడ వీడునె మరుఁడున.

సిబ్బిగుబ్బలు గఱుపాటు చెందివడఁక
జాఱుపయ్యెదను సవరించకయ మఱచి
కాఁపు బొజ్జగును గాంచుచుఁ గదలకుండె
నతను పడుకింట వ్రాసిన ప్రతిమవోలె.

* * *

దైవవశమ్మున నప్పుడు
పూవులు గోయంగనేఁగు పూఁబోఁడి వనిం
దోవకు నడ్డంబల్లిన
తీవనుసరియొత్తి మరలఁ దిరిగెడునపుడు.

* * *

కులుకు మిటారి గబ్బిచనుగుబ్బలఁ జేసి తదీయభారముం
దెలిసి, లతాంగికౌను గడతేరదటంచుఁబిఱుందు భాగముఁ
బలితపుమూలబంధనము భ్రాతినొనర్చియు నారుకమ్మినిఁ
వళులను త్రాటితోనడుము పైబిగియించెనొయే మొబ్రహ్మయ్యఁ.
ఎచ్చటనైనఁగాంచితిన యిట్టిమనోహరరూపు? కాంచినఁ
మెచ్చుగడించు క్రొందళుకు మీలకనుంగవయున్నె; యుండినఁ
బొచ్చెము లేని చందికళఁబోలెడి నెన్నుదురున్నె; యుండెఁబో
యచ్చపలాయతాక్షి దరహాసము చాలదె గెల్వనంతయఁ.

* * *

ఎయ్యదియాఁడు, మీరిచటికేగుటకుం గత మెద్దియయ్య యిం
కియ్యెడనుందురే సతము; నెవ్వరుబంధులు, సమ్మదప్రదం
బయ్యెనె వాడసొంపు; పనులన్నియుఁ దీరెనె; యెప్పుడేగుటల్;

* * *

గానాలాపము వింటిరే, నటనముల్ గాన్పించెనే, హార్మొనీ
వీణానాదము మోదమున్ గొలిపెనే, వీక్షించితే మాడుగుల్,
కానంగల్గితె వారకామినుల నాకస్త్రీసమానాంగుల
ర్దేవ్మీకిటఁ దృప్తిగల్గెమదికిం దెల్పంగరాదే ప్రియా.

* * *

వార కాంత మాత వచ్చి దగ్గఱ నిల్చి
యింపు కానిఁ జూచి యిట్టులనియె;
నెప్పుడై మీర లీవాడ కేగరు
వెలవెలందు లంత వెకలివారొ?

* * *

కాలము చెల్లెకొంత; యలకమ్మిల వెల్లిచిగిర్చె; మున్ను నే
జాల విటూగ్రగణ్యులను జాతురిమ్రోఁగవగూడి యుంటి; నే
వేళను నెట్టినాకు వెలబిత్తరి బాహ్యముసేయ; రింతకున్
మూలకమింగిలీషు; ముచుమున్నిటువంటి కలాభ్యులుండరే.
ఎట్లోవిద్యల నభ్యసించి తుద బి. యే. ప్యాసుగావించి, తా
రెట్లోప్లీడరులయ్య్యా వేదికలపై నింగ్లీషుభాషించి మా
పొట్టల్ మాడ్చెడు సంఘసంస్కరణముల్ బోధింత్రులోకంబునక్
గట్టా! గోప్యముగాను వారు గణికం గామింపకేనుందురే,

తహసీలుదారుఁడు దంపూరు శివరావు

మీనాక్షితోఁగూడి మెలఁగలేదె;
అగ్నిహోత్రికుఁడు హరిహరశాస్త్రులు
ఇందిరమ్మకు ధన మీయలేదె;

పించెను కలకలేర్ పెద్దిచిన్నయసెట్టి
నన్నుఁజేవీడనే మెన్న దనుక;
ప్లీడరు వినుకొండ పిచ్చి మాధవరావు
విజయలక్ష్మి గృహాన విడియలేదె;
చక్కనయ్యలు వేదిక లెక్కనిక్క
చేయితిప్పుచు లెక్చరుల్ చెప్పనవియు
నేతిబీరకాయలుగావె! నేఁతలేవి?
పలుకవచ్చును నోటికిఁదలుపు గలదె?

* * *

గురువునైనఁగాని కుంభినీ ధవునైన
గణికనైనఁ బేర్మిఁ గాంచునపుడు
రిక్తకరములఁ జన యుక్తముకాదండు
ధర్మవిదులు; గాన, ధనమునిపుడు,
తెచ్చితి నూటపదారులు
పొచ్చెములేకుండు కూర్మి బోటికి; నిదిగో
యిచ్చెదఁగొనుమా, విను, నీ
వెచ్చట ననఁబోకు గోప్యమిది యన వినియె.

* * *

వినుమొకమాటఁ జెప్పెదను వీరలవారలరీతి మమ్మిలన్
మనమున నెంచఁబోకుఁ; డతిమాన్యతనొందెను నాచుతల్లి; మే
మనయముబూజ్యులలౌవిటులకాతతసౌఖ్యముగూర్చు టొండె;
యీధనమతిముఖ్యమా, రసికతల్ సుగుణాలు ప్రధానమూసఖా

ఇటుసుతపలికిన వినియా
మటుమాయల వేశ్యమాత "మనసిరియెల్లక
వీటునిదికాదే, యిరువుర
కిటుభేదములున్నె బేలవీవుమృగాక్షీ.

తీసిపెట్టుధనము తిరిగి యీయనయెప్పు
వలసి యడుగ నీయవచ్చుమనము;
అనిన రొక్కఁమంది యానంద కలితయై
యినుప పెట్టెయందు నిడియెఁ జెడిప.

* * *

ఇటులొక సంవత్సరకాలము సంతోష తరంగితాంత
రంగులై వెలవెలండియు కాఁపుకోడెగాఁడును కాలము పుచ్చు
చుండ నొక్కనాఁడు వేశ్యమాత ధనాకర్షణ యంత్రమోయన
ఆతని సమీపమున నిలుచుండి యారోపిత వినయావనత వద
నయై యిటులవిన్నవించె:

దాదాశబ్దంబయ్యెను
సిదాపునఁజేరి తనయ, నీవెఱుఁగవొకో,
నాదాఁచిన ధనమంతయు
నీచినమున కపుగుముట్టె నీఁకమోఁదెటులో.

నీవిటఁ జేరిన దాదిగ
నే విటులును నెంత విత్తమిచ్చినఁగానీ

నావాకిలిఁ జొరనియ్యను;
నీ వెఱుఁగవె దాని పఁణయ నిశ్చలవృత్తిఁ.

* * *

కోకలు పాఁతవైచినిగెఁ గోరిన పట్టుగులాబిఁతెకలం
జాకలి పాఱవేసె; నిఁకఁజాయమఱుగిన చీటిగాగరా
రేకులు చీకువట్టను సరే, ఘససార మృగీమందంబుల్ఁ
లేకగదా నెలంతయు విలేపము మేదుటలేదు రొమ్మునఁ.
దినమును జెప్పనెంచి నిను ధీరతఁ జేరుఁతెకాని చెల్లరే,
మనమెటు లాయిచేసినను మాటలురావుగ! జంకిగొంకి నిఁ
గనుఁగొని యెట్టకేలకును గష్టములన్నియుఁ దెల్పికొంటి; దీ
నిని మనకన్యకుం దెలియనీకుఁడు; చూడుడు కార్యపద్ధతిఁ.

* * *

అంతట నొక్కనాఁడు తల్లి రామకృష్ణారెడ్డిని జేరఁబిలిచి యిట్లనియె.

జనకుఁడు వృద్ధుఁడయ్యె; వ్యవసాయముభారము; కూలివారలఁ
దినమును బిల్చి సేద్యము నుదీర్ణతఁ జేయఁగలేఁడు; తోడు నీ
వనిమది నమ్మియుంటిఁ గొడుకా,ముదిప్రాయపుఁదండ్రి కూఁతవై
పనుల నొనర్పకున్న నిలవారలు పుత్రిలఁ గోరు టేలొకో.
ఎన్నోనోములునోచి తుట్టతుద కెంతే ప్రీతి నిఁ గాంచి నా
నన్నా, పుట్టిననాఁటఁగోలె ధరపైనాస్థంగ నేమూనో యుం
చెన్నోదృష్టులు దీయుచుఁ దినము నీదేచింతగాఁ జూకుచుం
గన్నారం గనుచుంటినయ్య తనయా, గారాము తోరంబుగఁ

పుట్టునొయొకఁ-బిడ్డ యటుపోవుట వచ్చుటఁ జూచుభాగ్యముల్
గట్టునొయంచు నాకడుపు గల్గినదాదిగ నెంచికొందు; నీ
యట్టిసు పుట్టి చందనకుజాళికి నల్లిన ముండ్లతీవెనాఁ
గట్టడి బిడ్డవైతివిగ కాఁపుకులానకు మచ్చవెట్టఁగన్.

తనయుఁడు గల్గునా, కులముధన్యతనొందును, పేరునిల్చునా,
యని మదినెంచి యుంటి నవురా, యిదియేమిర, చేటుగాల మీ
వనయము వారకాంతల గృహంబునఁ బొర్లిదులుపుచ్చి పెద్దవా
రిని రవసడ్డసేయక చరించెము సోమరిపోతువై యిసీ!

కులమును శీలముం గలుగు కోడలు నా కుపచర్యసేయరాఁ
గలిచెడు భాగ్యమబ్బునని ప్రీతిమెయిం దలపోయుచుంటి; నేఁ
డెలియక పోతి నీకసటుఁ దెక్కలి చెయ్వులు;మానవేర యా
కలికి పిసాళి పచ్చిపలగాకులఁ గూళల రోనెలంతలన్.

కంటిని నీవు చైదములు, కంటిని నీకయి డబ్బుపోకడల్;
తుంటరివాఁజేరి వెలతొయ్యలి నెయ్యము దెచ్చికొంచె; వా
ల్గాటులు లేరె కాఁపుల కొలంబునఁ బెండిలి చేసికోఁగ; పా
ల్వంటి కులంబు నీటఁగలుపన్ గమకించితె యోరిమూర్ఖుఁడా.

* * *

[శ్రీ తిరుపతి వేంకట కవుల శ్రవణానందమును చదివిన వెనుక అటువంటి కథనేకల్పించి కావ్యము వ్రాయవల యునని దీనిని వ్రాసితిని. ఇది నాలుగాశ్వాసముల ప్రబంధము. 550 పద్యములు.]

ఋతుసంహారము.

వేసవిరాత్రులందు నలివేణుల యూర్పులకుం జలించు న
వ్యాసవముం గరంబు కుసుమాస్త్రక దీపనమా విపంచి గీ
తాసదుపాయముం గలిగి దర్పక బాధితులంత ధూప స
ద్వాసిత రమ్యహర్మ్యముల పైతలమందు సుఖింతు రర్మిలిన్.

సారసుగంధ సమ్మిళిత చందన లిప్త పయోధరంబులన్
హారి తుషార గౌర సముదంచిత హారములన్ ఘటించి యిం
పారు నితంబసీమను సువర్ణపుఁగాంచి నలంకరించు శృం
గారవతీలలామఁ గనఁగాఁ బ్రియమారదె నెట్టివానికిన్.

కరము నసహ్యమా పవనకాండము చేణుక మండలంబు స
త్వరగతి జేఁప, భూమి ఖరభానుకరావళి సంతపింప దు
ర్భర వనితా వియోగశిఖి ప్రజ్వలియింప హృదంతరంబులం
దిరుగు ప్రవాసులిద్ధరణిఁ దేటి కనంగ నశక్యమయ్యెడున్.

మలమలఁగాయు నెండలకు మ్రగ్గుచు జింకలు కాననయందు దా
డలు వసివాడ నత్యధికదాహమునం జరియించి భిన్న క
జ్జల నిభమా నభంబు పలుసారులు నీరను భ్రాంతి నాతురన్
బలు పరుగెత్తుచున్నయపి పైఁబయి నట్టుల నెత్తిచూచుచున్.

మికుకుటమైన యెండలకు మికిలి తాపమునొంది విక్రమం
బెకడలేక వక్త్రము మటొతగ విప్పుచు వ్రేలు కేసరాల్
నికవిదిల్చి నాలగదలించుచుఁ బెద్దగ సింహమచ్చటం
బ్రకలనేగుచుండెడు నిభంబును సైతము జాపమద్ధతిన్.

నురుగులు మాటిమాటికిని నూలొకన వాలకులాపినోళులం
దెఱచుచు మోరలెత్తుచును ద్రిప్పుచు దాహముపుట్ట నీటికిన్
దెరువులు సూచుచున్ బడలి నెట్టన భూధరగహ్వరంబులన్
బరువిడె బట్టెతండములు బారులు గట్టి తదగ్రభూమికిన్.

చిటపటదావదాహమునఁ జెట్టులు చేమలు గాలిపోవ, ను
త్కట పవమానవేగ పరికంపిత శుష్క పలాశ సంచయం
బటునిటు పైకిరేఁగఁ; గమలా ప్తవితప్తజలంబులొట నా
యటవులు భీతిదంబులుగ నయ్యెను నెత్తుననుండి చూడఁగన్

అనిల వివృద్ధ వహ్ని నికటాద్రి గుహాంతర సీమమండుచున్
ఘన నినదంబునన్ విరియఁ గాననఁ గాలిన శుష్కవంశముల్,
కనులటు మూసియెత్తఁదృణకాండమునంజొరి వృద్ధినొందుచున్
వనమృగ వర్గమున్ గడు వనారిలఁ జేయును భ్రాంతలగ్నమై.

జ్వలనము శాల్మలీమహిజ సంతతులం బ్రభవించి ధాత్రిజం
బుల పెనుకోటరంబులఁ బ్రభూత శిఖాజిత హేమవర్ణమై
తళతళ మండుచున్ బరిణతచ్ఛదసంకుల వృక్షజాల శా
ఖల కెగఁబ్రాఁకుచుం బవనకంపితమై భ్రమియించు నంతటన్.

* * *

భిన్న ఖగేంద్రరత్నములపెంపును నింపు దృణాంకురంబు, లు
త్పన్న శిలీంద్రకందళ వితాన మనోజ్ఞత, యింద్రగోపకా
భ్యున్నతి మీఱుభూమి యసితోజ్జ్వల రత్నవిభూషితాంగియై
చెన్నలరారు కాంతవలెఁ జెల్వగు నెల్లెడఁ బాఱఁజూచినన్.
కమ్మని తేనెఁదావి తమకమ్మున జుమ్మనిపాటపాడి ప
త్రిమ్ములు లేని తమ్మివిరి తండమువీడి సముత్సుకమ్ములై
యిమ్మగు నల్లగల్వలని, యెమ్మెగ నెమ్ములు నృత్యమాడ భృం
గమ్ములు పింఛచక్రములఁ గ్రమ్మెడు; మూఢులెకా మలీమసుల్

* * *

ఒకయెడ శంఖపాండురత, యొక్కెడ బాలమృణాళకాంతి, వే
ఱొకయెడ వెండి నిగ్గులనునొప్పి, విముక్తజలంబులౌట వే
శకలములై లఘుత్వమున సాగు పయోదము లొప్పఁ జామర
ప్రకరముచేత వీవఁబడు రాజనఁ గ్రాలు నభంబు మిక్కిలిన్.
ఆకాశంబు విమర్ధితాంజన నిభంబౌ కాంతి దీపింప, బం
ధూకంబుల్ వికసించి శోణరుచులన్ దోఁపింప ధాత్రిన్, నవా
స్తోకాంభోజవనావృతోర్వ్వలగుచున్ సొంపార వప్రంబులున్
లోకంబంచు నిఁకెట్టి యీవనునకే నూహింపవే వేడుకల్.
ఫలభారంబున వ్రాలుశాలితతులం బల్మాఱునూఁకించి పు
ష్పలతాభారవినమ్రముల్ తరువులంబ్రాపించి యూఁగించుచున్
విలసత్ఫుల్ల నవారవింద నలినీ వీధిం బ్రవేశించి గం
ధిలవాతంబు బలాత్కృతిన్ యువమనోధీరత్వముల్ డుల్చెడిన్

మదనుఁడు,నృత్యకృత్యములు మాని చరించు మయూరసంతతి
వదలి రసార్ద్రగీతములు పాడెడు హంసల నాశ్రయించెడున్.
హాదనని పుష్పలక్ష్మి, కుటజార్జున సర్జ కదంబ నీపముల్
వదలి సమాశ్రయించె సుమవార మనోహర సప్తపర్ణులన్.

* * *

మదిరను గ్రోలినట్టి బలుమత్తడగంగ నిశీథిఁగాంతుఁడుం
గొదనుపిసాళి గబ్బిచనుగుబ్బలఁ గౌఁగిట నొత్త వత్తలై
మెదగఁగఁ, దెల్లవాఱి నొక మేచకకుంతల కేళివాసమున్
వదలి మఱొక్కెడఁగదికిఁ బాఱుఁ దనుంగని తానెనవ్వుచున్

* * *

వనితల తనువుల నియ్యెడ
మనసిజుఁడు విపాండురముగ, మంధరముగ, జృం
భణ తత్పరముగఁ, గృశముగ
ఘనలావణ్య విలసితముగా వర్తించున్.

ప్రేంకణపుఁ బూవు కస్తురి
కుంకుమ కస్తూరిపసుపుఁ గూర్చి మెదిపి యే
ణాంకముఖులు కలపంబును
బొంకపుఁ దెలిగుబ్బచనులఁ బూయుదురిపుడున్.

సరస రసాలసాల నవ సారకిసాల రసాసవంబునం
బరభృతరాజమొంతయును మత్తిలి రాగరసాంతరంగమై
నిరతము నాఁడుకోయిలను నిక్కుచు ముద్దిడుఁ; దేఁటి పద్మమం
దిరమున నర్మకృత్యములఁ దేల్చుఁ బ్రియక మధువానిపాడుచుక

తరుణుల చిత్తపేటికల దాఁచిన కాముకపాళి మానసాం
బురుహములక శుకాస్యములువోలు పలాశసుమాళి చీల్పవే?
ఖరముగఁ గర్ణికార సుమకాండము కాల్పదె? యంతఃబోక బం
ధుర కలకాకలీధ్వనులఁ దూర్ణము నొంచుట యేల కోయిలల్ఁ

[ఈకావ్యముసంపూర్ణముగ నాంధ్రీకరింపఁబడియుండినది.]

పుష్పబాణవిలాసము.

అనువుగ గోపకాంతలు స్వయమ్ముగఁ గౌఁగిల గబ్బిగుబ్బ పో
టున కొకయింత చందనముడుల్లియు సౌరభ మెల్కొ కాయ మె
ప్ప, నిశి నసు ప్తిమోఁ గనులఁ బాటలమారఁ బ్రిభాతవేళ శో
భనువహిం యించిమించు వితవర్యుఁడు మిమ్మనిశమ్ముఁ బ్రోవుత
అన్నులవేనవేల మదిహాయి జనింపఁగఁ గూడియాడు నా
వెన్నుని చిత్రిమా చరిత విత్థముల్లోకమునందుఁ; దత్క-థా
భ్యన్నతి నాశ్రియించి సరసోజ్జ్వల కావ్యము వ్రాయనున్న నా
కెన్నఁగఁ దల్లి భారతి యహీనకృపామతిఁ బలుక-తోడగుత.

కన్నులుగొప్పవాయెఁబ్రియకాంతుఁడుదృష్టిపథమ్మునొంద; నా
కన్నియ మేన నొత్తెఁ బులకల్ విజనాలయమందుఁ గాలిడం;
బిన్నని చన్నుగుత్తులను బట్టునెడం దనువల్లి కంపిలెత;
గ్రిన్ననినూడెఁదానయయి కంఠముఁ గౌఁగిలువేళ నీవియ్యత.
అరవిందప్రితిమానమై నగవుతో నాస్యంబు రంజిల్ల; సుం
దరవక్షోజ తటాంతలగ్న పట మత్యంతంబు జాఱంగఁ, జె
ఱ్ఱెర నాసన్నజనప్రితారణమతిం జేచాటుగావించి బి
త్తరి దూరంబుననుండి కాంచు నను మోదంబార సాకూతయై.

మడఁతిరొ చూచితే నిబిడమాధవి మధ్య నికుంజసద్మముం?
బుడమిని రాలి చల్లినటు పూవులుశోభిలు; నింపుబాళిమై
పడఁతులు కాముకేళి సలుపఁ మణీతంబుల శబ్ద మేరి కె
ప్పుడు వినరానియట్లు గొలుపుం బికముల్ కలకాకలీధ్వనుల్.
కీరము బింబమంచుఁ గొఱికెఁ బెదవిం; బరుగెత్త వీఁడె నీ
భారపుఁగొప్పు; మోమురమువారి కణంబులఁదోఁగెఁ;గంటకాం
కూరము మేనఁగాటు లిడెఁ గోమలి, కంకణమార్భటింపఁగఁ
బాఱెదవేల చిలుకఁకయి భ్రాంతి, ననందయుఁ బూలుగోసెడిఁ
జాఱిన పయ్యెదం గరకిసాలముచేఁ జనుదోయిఁ జేర్చుచుఁ
వేఱొకముద్దుకేల ముడిపీడిన కొ్రవ్వెద దిద్దికొంచు నొ
య్యారి సుగంధకర్దమకణాంకిత దేహముఁ బాటలోష్ఠ మొ
ప్పారఁగ వెల్వడుం బ్రియునిహార్మ్యము కంతునిజైత్రలక్ష్మినాఁ
కాంతుండేఁగుఁగదా విదేశమని యోకాంతా, మదీయాత్మయుం
దెంతోచింతయెసంగెఁ; లోకహితుఁడౌ యిందీవరాప్తుఁడు దుఃఖాంతుండై కలహించుఁ; గోకిలల రమ్యాలాప సంగీతముల్
వంతం గూర్చు; వనానిలంబులకటా! ప్రాణంబులందీసెడున్.
కన్నులవిల్తు కీలల వికారము పేర్చినఁ దాపశాంతికై
పన్నిన మావిలేఁ జివురుఁబాన్పునఁ దొయ్యలి చేయినాన్చినం,
గొన్నన లెల్లమాఁడె; సుమకోమలగాత్రి యనంగసంజ్వరం
బెన్నఁగ నింత యంతయని నెవ్వరికేనియు శక్యమే ధరన్.

అలరు సుధామరీచి వికచాబ్జమునం బవళించె; ముత్యముల్
కలువల జంటనుండి యధికంబుగ వెల్వడె; హైమవల్లియుఁ
వెలవెలవాఱెఁ; బూసరము వింతగవాడెఁ బయోజకోరకం
బులపయి; విప్లవంబులిటుమూఁగిప్రయాణముమాన్పెమిత్రిమా
దూతీ, నీనయనోత్పలద్వయమదో తోరంబువాడెఁ; మణి
వాకితశ్రీయన స్వేదబిందు గణముల్ రాజిల్లె నెమ్మోమునఁ
నీతంబాయెఁగడింది నిశ్వసితముల్; నీవిట్టి రేయొండలో
యీతాయాత నితాంత శ్రాంతవఱుతే హంతా! మదీయార్థమై
జకఁవపెంటివంటి మృగశాబ విశాల విలోల నేత్రి బల్
వెకఁసమా వసంతమునఁ బ్రేయసుఁబాసి సహింపలేమిఁ చా
వొకఁటె యాశ్రయంబనుచు నోరుపు సుంత వహింపలేక తా
నెకెఁను గీలికల్పము నహీనరసాల కిసాల తల్పముఁ.

కలకంఠాగవ కరఁశత్వము, నిశాకాంతోగ్రతీక్ష్ణత్వముం
జెలయఁ రేఁగెడు దక్షిణానిలము దాక్షిణ్యంబు లేకుంట, నీ
కలవాణిఁ స్మరణీయఁ జేయునకటా! గడ్డైని కంపింపఁగఁ
దలఁచుఁ నీదు సమాగమంబని; యిటె తద్విఘ్నముంగల్గెడిఁ
గన్నుల నీరువెట్టకుము కజ్జలరేఖ కరంగిపోయెడుం;
గ్రొన్నన కంఠమాల రుచి గుందగ నూర్చెదవేల కోమలీ,
మిన్నక పొర్లకే పడుకమీఁద సుగంధపుఁ బూఁతచిట్లు; నీ
వెన్నకు వేఱురీతిఁ, గ్రమియింపదు కాంతుఁడు వచ్చువేళయుఁ

కన్నియ మిన్నయోర్తు చెలికత్తెల కూటువ మధ్యనుండి క
న్నన్నల దూతితోఁబలికి, చయ్యనఁ గాటుకఁ గన్నుదమ్ములల
సన్నగదిద్ది, యుబ్బటిలు నాణెపు గుబ్బల రత్నహారమున్
జెన్నుగమూసి పెట్టుఁ దన చేలచెఱంగున వింతదోఁపఁగన్.

ముద్దిడుబింబమోష్ఠమును;మూర్ఛొను నాస్యముశీతలాంశుఁడున్
దద్దయుఁ బద్మకోశములు దాఁకవరించు నురోజభారమున్;
ముద్దులుగుల్కఁ చెంగలువ పూసిరి యామఁ గరావలంబియై;
వద్దనె సేవచేయును బ్రవాళరుచుల్ పదపద్మశోభకున్.

దూతి, మదుక్తసర్వమును దోరముగా సమకూర్చితౌర! నీ
రీతిఁ బరార్థసక్తఁ జరించెడు బోంట్లుగలారె యెచ్చటన్?
ఆతతశాంతి పాలయితె హంత! మదర్థము; కోమలాంగి యె
బ్భాతి ఘటిల్లు పుణ్యము లపారము నియ్యలఁ గష్టమబ్బకే.

క్రొన్ననదండలం దఱుచు క్రొమ్మడిఁబెట్టము; తావికస్తురిన్
నెన్నుదుటన్ ధరించి రమణీయతఁ జిలుకుము; నన్నుఁగాంచియుం
గ్రన్ననడాసి ముద్దొలుకఁగా విహరింపము తొంటి కైవడిన్;
గన్నెమిటారి యింతకును గాంతుని నేరముఁ దెల్పుదక్కటా!

బాలా, భూర్తుభీతి గండతలముల్ ప్రాపించి ముద్దాడుటల్,
బాళిం జన్నులనంటి కౌఁగిలు కళాభ్యాసంబు దప్పెన్క స్మృతిన్
ఆలాపంబులు గూడఁదీఱె నిపు; డాహా! యింతకే వంత నా
కేలా పొందఁగ, నీదు దర్శనము లేదేయంచు దుఃఖించెదన్.

లలనారత్నము నవ్వుమోము విధునిఁ లజ్జాంకితుంజేయ మం
జుల కీరాలపముఁ వచఃఫణితి యస్తోకంబు నిందింపఁగఁ,
జలజామోదభరానిలంబులను నిశ్వాసంబు గ్రేణింప నా
స్త్రిలి యిందాకను వేచి కాంతనవి గాఁజించుఁ వియోగంబునఁ
కన్నియ పాడినఁ శ్రుతివికారము గొల్పు విపంచినాదముల్;
వెన్నెల చీఁకటట్లు గనిపించును దెల్లనినవ్వు నవ్వినఁ;
గన్నులముందుఁ గ్రొత్తదగు కల్వయు వాడినయట్లుదోఁచు;మై
వన్నియచెన్నుఁజూడఁగ వివర్ణములౌఁ దొలుకారు మించులుఁ.
చిరము, నభూతపూర్వము విశేషసఖీజన దోషజంబునై పురి
గొనురోషముఁ విడిచి మోవిఁటు చూపుము, నేత్రజాడ్యముల్
కరఁగుత; కర్ణపేయమగుఁగాతఁ త్వదీయ రసార్ద్రవాక్యముల్.
తరలుత తాపబాధ వనితా, వెదఁజల్లుము చల్లచూపులఁ.

కాంతుఁడుత్రొక్కనించుకయుఁగాంచ;దతండునుగిన్నఁబోయినం
జింత నిరంతముం బొగులుఁ; జెచ్చెర నెచ్చెలులంత వల్లభుం
జెంతకు బల్మిఁదేమఱలఁజెల్వయుమానముఁబూను;గ్రిమ్మఱిఁ
వంత నతండుఁ బోవఁ జెలి ప్రాణము కంఠమునాశ్రయించెడిఁ
కన్నియ కన్నుదోయికడఁ గన్నులుమూసినమేల్ కురంగముల్;
విన్నను బల్కఁ, వీనులకు వేదగుఁ గోకిల కాకలీరుతుల్;
పొన్నరిమోమునఁజూచుటకుఁబూర్వమెలోకముగోరుఁజంద్రునిఁ
మన్ననపొందు హేమలత మానినిఁ జూడని యాత కాలముఁ.

అహల్యానురాగము.

పూలగుత్తులుదేవె పూజార్థమనియన్న
జనుకట్టు క్రిందికి జాఱనొత్తు;
జలజంబులైనను సంతరించితె యన్న
వెడఁద వాల్గన్నులు విప్పిచూచు;
కుందంబు లొకకొన్ని కోసితేవే యన్న
చరహాస మొనరించి తలనువంచు;
పున్నాగమల్లదో పూచెఁ గైకొమ్మన
నెఱినాభి క్రిందికి నీవి దిగుచు;
యజ్ఞవేదిక సమిధలు నాజ్యపాత్ర
పెట్టవేయన్న హృదయంబు తట్టిచూపి
భావజానల ధూమంబు బయటి కూర్చు
యీవనారంభమున నహల్యాలతాంగి.

* * *

అలరుల్ చల్లనితావులం జిలుక,స్వినాంగశ్రమ వాయువుల్
దలఁగింపఁ సెలయేళ్ళకోయిలలు పంతాలాడి పాడంగ వె
న్నెలపర్వ విలసత్సమాధి పదవీ నిష్ణాతు నాగౌతమున్
జెలి కౌఁగింటనుబట్టె తాపశ్రీమఁ బుంజీభూత కామార్తయై

[ఇది 110 పద్యముల కావ్యము పుస్తకము ఎప్పుడు ఎక్కడ పోయినదో తెలియదు. ఈకావ్యమును వ్రాసిన కొన్ని దినములకు పిశుపాటి శేషాచలశాస్త్రులవారికి కొన్నిపద్యములు చదివి వినిపించితిని. వారు పై రెండు పద్యములను మెచ్చుకొనిరి. ఆపద్యములను మరల మరల చదివి కంఠగతము చేసికొంటిని. అవి నేటికిని జ్ఞప్తియున్నవి.]

శ్రీకృష్ణుని రాయబారము

శ్రీరాజిల్లెడు స్వర్గదేశమును దోర్వీర్యంబునఁ గెల్చి వృ
త్రారిం గానలపాలుచేసి నరకుం డత్యంత గర్వోన్నతిఁ
మీఱఁ సంగరమంచు నయ్యసురునిం బిలార్చి దేవేంద్రునిఁ
స్వారాజ్యంబున నిల్పిసట్టి హరి నిచ్చల్ మాకు సౌఖ్యంబిమ్ఁ.
పొలయును గొత్తనెత్తుకులు పొల్పెసలారి యకాలసంధ్య ది
క్తలముల నించు మత్తగజదానవచర్మము వల్లెవాటు చుం
గులు కటిసీమ జాఱి, శివఁగూడి ముదంబునఁ దాండవించు న
వ్వలిమల యల్లువాని రిపుభంజకశూలము మమ్మ్రోఁగాచుతఁ.
బలయుతులైన దైత్యులకుఁ బ్రాభవమొంద వరంబులిచ్చి వా
రల రణశక్తి ధాటికిఁ బరాజితులైన నిలింపకోటి యు
మ్మలికముదీఱఁ గొండొక సమంచిత కార్యవిధంబుఁ దెల్పు నా
జలజభవుండు మానొసటఁ జక్రనిర్వాతలు వ్రాయుగావుతఁ.

* * *

భారత కావ్యరాజమున భావరసోదధి తిక్కయజ్వ నో
భారమణీయ కల్పనల వాకొనెఁ గృష్ణుని రాయబారమున్
నే రచియింతునేఁడు, దగునేర్పున నద్దియె కాలపద్ధతుల్
మాఱుటఁ జేసి నూత్నగతులఁ సమకాలికు లెంతో మెచ్చఁగఁ

* * *

అని యిట్టిదై వ ప్రార్థనంబును, సత్క-వి ప్రశంసయు' విష్ణులీలా బహుళత్వంబును గణించి పతితల కభ్యుదయ పరంపరగ నాయెనర్వంబూనిన శ్రీకృష్ణుని రాయబారంబను ప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన:—

కురురాజేంద్రుని పేరటోలగమునం గొల్వుండి శాస్త్రార్థముల్ పరతత్త్వంబులు లోకవృత్తములు నుల్లాసంబుగ భీష్ముండుఁ గురుఁడుఁ ద్రోణియు సంజయుండు కృపుడుంగుండేద బోధింపఁ ని ర్భరమోదంబున సభ్యులెల్ల శిరముల్ పంకింప నత్యంతముఁ. దరహాసోల్లసితాస్య పద్మమున కుద్యద్దంతకాంతుల్ తదం తరజాతామల కేసరంబులన విన్నాణమ్ము గొల్పంగ భీ కరసంగ్రామకళోక్తులం బలుకుచుంగర్ణుండు దుర్యోధనా ది రసాకాంతుల మెప్పులంబడసి యుత్తేజంబునఁ మీఱఁగఁ.

* * *

అతులమణిమయ హేమసింహాసనమున
నధివసించి యిట్లనియెను నంధనృపతి
సంజయునిఁగాంచి హృదయంబుసంచలింప
వదనబింబము దీనత వాడువాఱ.

* * *

అర్జునుఁడేల శత్రువిజయాంకము గాండివ మూననేల య
త్యూర్జితబాహువీర్య సమరోద్ధతుఁడా మరుదాత్మజుండె వే
కగ్గముఁదీర్పఁబూని లయకాలకృతాంతుని లీలఁ రేఁగ గ
ర్వోర్జితబుద్ధిమాంద్యులగు నయ్యలుకొంనొకలెక్క యేయిటఁ

* * *

అనవుడు ధృతరాష్ట్రనివంక మొగంబై దోణసుతుం డిట్లనియె.

పాండున్నృపాలసూనులు స్వభావకృపామయులౌట నీర్ష్యమై గండుతనమ్మెఁబూనకయ కానలకేగిరి; కాకయున్న, నా ఖండలసూతిగాండివముఁ గైకొన నొక్కఁడు నిల్చువాఁడె త ద్భండన కౌశలోద్ధతి విభానము నోగ్రహణానఁజూడమే.

పాఱులెవారు "దేహి"యని పాండుమహీశుని రాజ్యభాగముం గోరుట, కెమ్మెయిఁ విమతకుంజరకేసరులై రణావనిం బోరి సమస్తసంపదలు పొందకయుందురె? యీయమన్నవా రూరకపోదురే భుజబలోగ్రులు సంగరమన్నభీతిచే.

అనవిని యింతదనుక సభ్యుల యభిప్రాయంబు గనుం గొన నెట్టులో కోపము బిగఁబట్టి వేచియున్న దుర్యోధనుండు దండతాడిత భుజంగపాయుండై వీరావేశంబునఁ కనీనికలు రక్తగోళంబులై చూపఱకు వెఱపుం గఱప నిట్లనియె:

వెలితి ప్రసంగముల్ సలిపె వృద్ధమహీపతి; యంతఁబోక పెం జలమున సంజయుండు తనచాతురిఁ జూపెను ధర్మవేత్త నా వలఁతుల యట్లు దోణకృపవక్తలు వాకొనిరేమొ పద్ధతుల్ పలికెను దోణపుత్రుఁడును పాండుతనూజుల శౌర్యగాధలన్.

కురురాజేంద్రుని సత్సభాగరిమ యెగ్గుబొందఁగా మీరు సి
గ్గటిగాజుల్దరియించు కొన్నటుల విక్రాంతిఁ విసర్జించి సం
గరమన్నఁ వెఱిగొంను పాదలయి పల్కఁవింటి మీనాఁడు,
చూ। డరమమ్మైనను;మేటులంచునిటులాడఁ బాడియే దీనతఁ.

పాండుతనూజులంట! బలుపాడి చెలంగెడు వారలంట! తా
మొండనలేక ధర్మరతి నోరిమి రాజ్యమువీడి కానకుఁ
భండన మొల్లకే చనిన బాహుబలాఢ్యులటంట! యింతకా
ఖండలసూతి గాండివముఁగైకొన నిల్వరటంట కౌరవుల్!

పరదోర్వీర్యము వంచలక్లెపుఁ గైవారంబులం జల్పుకొం
చు రణంబాతఁటి నీతిశాస్త్రములఁ హెచ్చుల్ మాకుబోధించి ని
ర్భర శౌర్యాత్మనకేని పందతనముం బట్టించు పాండిత్య బం
ధురలాపాఱులు మాకుసాయపడనెంచఁ లోటు వాటిల్లునే?

కరమున గాండివంబుగొని కవ్వడి చివ్వకుఁ గాలుదువ్వఁ బెం
పఱవెఱఁబూని కౌరవులు పాఱులువోలె వడంకి యూర్తఁగే?
నరుఁడననేమి యాతనికి నాయన నాకవిభుండు వచ్చినఁ
గురుధరణీశు శాతశరకోటులు పాపపుబుద్ధినెంచునే.

పెనుగదఁదాల్పనేల, యనిఁబేర్చగనేల విభీషణంబుగఁ
ఘనసమరారవంబులు వికత్థనముల్ శవణింపనేల మ
ద్ధనురతిముక్త హేమకలిత పరిదరోద్ధతి కాఁగినంగదా
యనిలతనూజు సంగరవిహారపుమాటలు మున్నయేటికిఁ.

కపటపు ద్యూతముం గొలిపి కన్నులు రెండును గప్పి పాండుభూ
మిప సుతులక వనంబులకు మేమనిపించితిమోటు? వారు ము
న్నె పణముగాఁగ భార్య ధరణీతలభాగము నొడ్డిమాకు నో
డి పురమువీడిపోయిరి; కడింది మగంటిమి గల్గఁ బోరరే?

బలముఁ బ్రతాపమున్నఁదమపాలు చలంబున నాలమందు వే
గెలిచి గ్రహింపరే, వనులఁ గీడ్పడియుందురె వీరులైన నం
దుల నొడఁబాటు మై సమయధూర్వహతక్ నటియింపనేల ని
చ్చలు నిజధర్మవృత్తియను ఛాయను డాఁగిరిగాక పాండవుల్

బలము గలిగినపుడె బవరమ్మ్ము సలుపంగ
హకుఁగలదు; సమయహాని యనెడు
మిషయె మాటుగాఁగ మెలఁగిరి యెట్టులో
పాండుసుతులు ధర్మనర్తులటుల.

అనవిని చెవులకు ములుకులవలెసోకు దుర్యోధనుని
వచఃప్రహారంబుల మనంబు గలంగి రక్తరూక్షేక్షణుండై
భీష్ముఁడు మేఘనిర్ఘోషంబుల ననుకరించు పలుకుల నిట్లనియెఁ

ధర్మబద్ధులాట ద్రౌపది చెఱనాఁడు
నూరకుండి రకట, యెప్పుడతిగి
కుంతిసుతులు; పోరు గూడినయపుడైన
మీ పరాక్రమంబుఁ జూపినారె?

సమరమందు వైరి సమ్ముఖంబుననిల్చి
యుద్ధరాస్త్రచయము లోర్చుకన్న
నోలగంబుననె రణోకులు వచింపుఁ
గొంతమెప్పుగాదె కురుకులేశ.

నిర్జరనాథపుత్రినొకనిఁ మనమందఱి మూలమట్టునాఁ
గూర్జితబాహుగర్వమున నొప్పదొఱంగఁగఁ జేసినారమే?
తర్జన భర్జనాదుల నుదాత్తత సూపెదుగాని పోరునం
దర్జును నొంచినాఁడవె శరాసన పాండితి మేరమీఱఁగ.

పందతనాన నుత్తరుఁడు పాఱఁగ సారథిగాఁగ దేరిపై
ముందల బెట్టి పార్థుఁడు సముజ్జ్వలసాగశర ప్రకాండముల్
గ్రందుకొనంగనేయఁగ వికర్తనముల్ దెగనాడు నేటివా
రందఱులేరొ, సంగర విహార మనోరథముల్ సెలంగవో!

నాఁడు నరుండు గైవడిని నాటిన తూఁపుల పోటుగంటులీ
నాఁడును గొత్తనెత్తురులనానెడి; మానఁగలేదఁ; యింతకే
పోడిమిమాలి యాలమునఁబోటరులంచుఁ దలంపనేల మీ
రాడిన పోటుమాటలు రణావనిఁబల్కినఁగాదె దీటగున్.

అబలయౌ ద్రౌపది యార్తయై కుయ్యిడ
నోలగంబునఁ జీర లొలిచినట్లు;
కపటపు ద్యూతంబుఁ గల్పించి పాండుపు
త్రులపాలి రాజ్యంబు గెలిచినట్లు;

లక్ష్యింటనుమే నలసి నిద్రి వోయెడు
కుంతిపుత్రులఁ గాల్పఁగోరినటులు;
విషసంయుతాన్నంబుపెట్టి భీమున్ను
జంపుయత్నంబులు సలిపినట్లు;
అంతతేలికయే రణమందునిల్చి
పార్థబాణా సనోన్ముక్త పరకథోర
కంఠలుంఠన లీలాప్రికార ఘోర
శరపరంపర కోర్వంగఁ గురుకులేశ.

బెట్టిదముగ గంధర్వులు
ముట్టగనిన్నపుడు పార్థభుజవీర్యం బి
ట్టిట్టిదనుచు సీమదికిం
దట్టదె రవయేని? యింతదాపటికంబే?

అనవుడు కోపంబురూపంబుదాల్చిన తెఱంగున నుగ్రిం
డై పలుకంబోవు, దుర్యోధనుని వారించి సటాలుంచనంబున
గర్జించుపంచానన కిశోరంబువరవడి కర్ణుఁడిట్లనియె.

యుద్ధము గల్గినప్పుడు బలోన్నతి చూపక ధర్మశాస్త్రసం
బద్ధమనస్కులై పనికిమాలిన సుద్దులు పల్కుచుందు; రీ
బుద్ధులవేలొకో పరచమూ కరకంఠ మృణాలహంస చం
చూద్ధతి మీఱు కూరవిశిఖోత్కరముం బటుపింపలేనిచో.

నరుఁడడుగో రథంబుపయినా మనముబ్బగఁ జెంగలించి యు
త్తటిని నమస్కృతీషువు నతండొకఁడేయఁగలొంగిపోయి, ని
ర్భరగతివచ్చెఁ బార్థుఁడీక భండనమేల యతండు భర్గునిఁ
దురమున గెల్చెఁగాదె యసదో కపికేతనుఁడంట లెస్సయే?

వీరుల యట్లు గోగ్రహణ విస్ఫ్రితలీలకువచ్చి యర్జునుం
దేరిపయిం గనుంగొని యుదీర్ణపరాక్రముఁ డాతడంచు మీ
బీరము సారముందొలఁగ బెల్చనఁ గౌరవసేనముందఱుం
గాఱులు వల్క-మేలె పతిగాతియవొందగ శంకపుట్టఁగన్

పరమాన్నంబులు* భక్ష్యముల్* పులుసులుంబప్పప్పు* డంబుల్ తెరల్
వరుగుల్ గారెలుసుష్ఠుగామెసవుచున్ వహ్వాయటంచున్ రుచుల్
హరువుల్ పల్క-చు బ్రాహ్మణార్థములఁ బిండాస్తివ్ర్తించుమీ
మ్మెఱుఁగండే మొసుయోధనుండనిసహాయేచ్ఛఁగడున్ వేడఁగన్

అనవుడు కోపసంక్షుబ్ధ చిత్తుండయి యంగంబున
రోమాంచంబు లుప్పతిల్ల దిగ్గని గద్దియనుండి లేచి యశ్వత్థామ
యిట్లనియె.

ఓరీకర్ణుఁడ, కండకావరము నిన్నూఁకింప మాబోఁటి స
ద్వీరశ్రేష్ఠుల వ్రేలుచూపి పలుక దీశ్రైతివే యూర! నీ
బీరంబున్ సహియింపనోపనిఁక దోర్వీర్యంబు శూరత్వ మే
దీ రా చూతము; చాపపాండితి బలోదీర్ణత్వమున్ సత్త్వమున్

కులము కొఱంత యట్లులొనగూరెను బల్క-లు, రాజరాజు నిఁ
చ్చలు నినుఁ బెద్దఁజేయఁగొనసాఁగెనుడంబు, పవిత్రవంశ పూ
జ్యుల మముబోఁటి యోధుల విశుద్ధయశంబును మాపునీవు పై
గ్గెల నటు గట్టిపెట్టి రణకేళికి రమ్మిట సూతనందనా.
అరయఁడెక్కములో, రథాంగములొపల్యాణంబులోకోలలో
తురగ శ్రేష్ఠములో కరీంద్రఘటలో తోత్రంబులో గాక భూ
వరుల్ బ్రాహ్మణయోధులున్న సభలో భాషింతువే ధీరునా
బరరాజన్య గళాబ్జనాళ దళన పార్వీణ్య ధుర్యుండునా.
అని సజ్యంబునుజేసి కార్ముకము నత్యాకుంచిత భ్రూకుటిఁ
మునుకో,భీష్ముఁడునాఁగుమాఁగుమని తామముంజేయిసారించియా
తనిఁ బీతంబునఁ బెట్టఁ జిత్తమునఁ గోధజ్వాల ధూమంబుపై
కొనెనోనాగురుపుత్రుఁడూర్చెనుసభాకూటంబు వేఁడ్రంబుగాఁ

※ ※ ※

జననీ కంతలతానికృంతన గళత్నారాసృ ధారాముఖం
బునఁ గెంజాయలుచల్లుగొడ్డలి తృషఁ భూపాస్రసంతర్పణం
బునఁ జల్లార్పఁడెకృత్రియాన్వయమురూపుఁ మాపియాఁ రేణు కా
తనయుం;డాతఁడు బ్రాహ్మణుండొపరుఁడోతథ్యంబుయోచింపుమా
కురుసభనుండు నర్హత యకుంఠిత గౌరవమేఁగె; నింక సి
త్తెఱఁగున నిల్వనేల, పనిదీఱెనురండు మహీసురుల్, వృథా
భరమెక కౌరవేంద్రునకు; భండనమెల్లియకాకమాన, దం
దొరసెడి గర్ణపార్థవిశిఖోద్ధురతం గనుగొందుమేగదా!

సూతసుతుండ నయ్యెదనొ సూర్యతనూజుఁడనౌదునో రిపు
ద్యోతిత కంఠనాళ రుధిరోదధిలోజయలక్ష్మిపోత ము
ద్భూతలువోవ నెట్టుకొని యుద్ధతినేఁగెడువాఁడు సూతసం
జాతుఁడొ క్షత్రియాన్వయ నిశాపరిపూర్ణసుధామయూఖుఁడో
తేరకుఁగారవేశ్వరునిఁ దిట్టుచుఁదిమ్మ్రుచు వాలుబొజ్జలన్
భేరులలీలఁ బెంచికొని పెద్దతికంబు భరింపుడన్న నిం
కేరును నోరులెత్తనటు లెంతయు మాటకు వేయిమాటలన్
దూఱుట కబ్బెసంబయిన దూబలతో సరిపల్కవచ్చునే?
అవనిసురుల కొఱకు నమవస నిలుచునా
పుంజు లేక పొద్దువొడవకున్నె!
చూతమింక రణము చొప్పడునప్పుడు
నర్జునుండు శరము లడరునపుడు.

* * *

బలవంతులైన వైరుల
మెలకువఁ దప్పించుకొనుట మేలగు; మధురో
జ్వలవాక్పూర్ణుఁడు, కార్యం
బులవిజ్ఞుఁడు సంజయుండు, పోలఁగ నతనిన్.

శుంఠీపుత్రిలపాలికంపి యట నెగ్గుల్ పుట్టకుండం గడున్
శాంతోక్తుల్ నుడివించి సంధివిధముల్ చర్చింపఁజేయించి దు
ర్దాంతాభ్యాగమలీల మాన్పి ధరణీరాజ్యంబు నేలుండు మా
స్వాంతంబుల్ ముదమొందఁ బాండవకురుక్ష్మాపాలకుల్ నెమ్మిమై

లేరేపూర్వులు కీర్తిధన్యులు ధరాలేఖ పరిభూల్ సద్గుణో
దారుల్ శూరులు వారితోడ నొకచింతాకైనఁ గొంపోయిరే,
పేరుంగీర్తియొకాడె నిల్చినది, నీవేయెంచుమీ, దుష్టచే
ష్టార క్తిందగు రాజులం బ్రిజలు విశ్వాసంబుతోఁ గొల్తురే?

సరసిజబాంధవుండు విలసత్కరపంక్తి దొఱఁగి రక్తవ
ర్ణ రమనుదాల్చి పశ్చిమధరాధర శృంగముపైకిఁబ్రాకఁ, ద
ద్దిరి విలసిల్లె సల్లలితదీప్తిని కాలవరుండు సంధ్యకున్
సరసతఁగూర్చు హేమకలశస్ఫురితంబు గుడారమోయన్న.

కాంతాకాంతుల సౌఖ్యవల్లరులు చక్రంబాయ నింకారు పై
కాంతుల్ నాఁగ సుధామయూఖుఁడుదయగ్రావంబునందోఁప న
త్యంతం బభ్రిచరద్ధనీ సలిల భంగాభోగడిండీర ఖం
డాంతః స్వచ్ఛసితప్రభాకలితమై వ్యాపించెడిన్ వెన్నెలల్.

మారుని యుద్యోగంబిఁక
దీపిక యగుననుచు ముందుఁ దెలిపెడి ధవళా
కారపు టాజ్ఞాపత్రిము
నా రాజిలె నింపుర్విదికున్ నలుపు వదలుచున్.

లలితానేక సుమప్రికాండ లతికాలాస్యంబులన్ మీటి యు
జ్జ్వల చంద్రోపల సంస్రివత్సలిల మిచ్చం గ్రుంకి యామోద గం
ధిల శీతామలవాతపోతములు ప్రీతింజొచ్చె శయ్యాగృహం
బులఁ గాంతామృదుగండ ఘర్మకణికాపూరంబులం ద్రావఁగన్

* * *

కులుకుంగ త్తెలు సీటిబిందెలు భుజాకూలంకషస్ఫూర్తిదా
ల్చలతాంతాయుధచిహ్నముల్ గలుగులేఁజెక్కుల్చనులాస్తె
ల్లొనలపున్నెన్నడలుం బరస్పరము నాలోకించి హేలావచో
విలసత్ స్వాంతతఁ బోవుచుండిరి సరోవీథిక మీటారించుచుక్.

* * *

అంతధృతరాష్ట్రుండును దక్కుంగల సుహితామాత్య
బంధువర్గంబులు సభామందిరమున నోలగంబుండి సంజయుని
రావించుడు ఆతనిదిక్కుమొగంబై యంధభూపతి యిట్లనియెఁ:

సుమతివి, మధురాలాప
కృమచాతురిగలసు; రాజకార్యజ్ఞుడవీ
వు మతిందలంచిన యత్నము
సమకూరు నిరస్తవిఘ్నసముదాయంబై.

అవ్యయసంగరాంగణవిహారులు పాండుతనూజు లాయుప
ప్లావ్యపురంబునక్ ముర్వివాటను గూడి వసించువారలీ
వేవ్యతిరేకభాషణములెత్తక యుక్తిఁ దదీయచిత్తచిం
తావ్యయముం బొనర్చి యమితక్రోధదీప్తు వచోమనోజ్ఞతక్.

కనఁబఱచి వననివాసం
బునఁబొందిన ఖేదమును సమూలంబుగ నూ
డ్చి నయము సెప్పి రణంబున
కనుమతి లేకుండు తెఱఁగు నరసి పల్కుమీ.

* నాపూర్వపుణ్య ఫలములు *

దీపించెనో నాఁగ మిమ్మఁ దేజోమయులఁ
బాపవిదూరుల సుమతులఁ
బ్రాపించుట గ్గల్లె నంధపతి మూలమునఁ.
మీర లుపప్లావ్యంబునఁ
జేరుటవిని వృద్ధనృపతి చిత్తంబున బొం
గారెడు వాత్సల్యంబునఁ
గోరి ననుంబంపె మీము కుశలంబడుగఁ.
వనవాసాయాసంబులు
ఘనమగు నాపదల నెల్లఁ గడపి యపాయ
మును బొరయక మీవచ్చుట
మనమున ధృతరాష్ట్రపతి పరిమదమున బొందెఁ.

* * *

అనవుడు సంజయు,గని ధ
ర్మనందనుఁడు పలెఁ గూఢమతియై మేమా
జనకుని వాత్సల్య భరం
బునఁగాదే కానఁ గష్టములు పుచ్చుటయుఁ.
సేమమే వృద్ధనృపతికి శ్రీసమృద్ధి
యుతమె రాజ్యంబు ధృతరాష్ట్ర సుతశతంబు
జనకునాజ్ఞ నడపుచున్నె, సర్వజనులు
నాయురారోగ్య విభవంబు లందువారె?

గురుకృపభీష్మ ద్రోణులు
నిరతముస్యాఖంబు లంది నెగడుచుకే, యీ
కురురాజువారి మతి పొం
దరసి నటించునె సగౌరవాంచితరీతిన్!

సూతసుతుఁడు కర్ణుఁడు వి
ఖ్యాతరమాపూజ్యరాజ్య కలితుఁడు కురుభూ
మీతలపతియును సౌఖ్య
స్ఫీతిఁ బరస్పరముఁ గలసి వర్తించెదరే

*　　*　　*

అనవిని సంజయుండించుక ద్వైన్యము మోమునం దుల
కింపఁ గొంతేయాగ్రజున కిట్లనియెఁ:

ధార్తరాష్ట్రులు సతము మత్తద్విపేంద్ర
ముల తెఱంగున స్వాతంత్ర్యమునఁ గడంగి
కార్యభారము వహింపుంపఁ గలదె వృద్ధ
కురుపతికి గుండెలొక్కటఁ గుదుటవడుట.

శకునికర్ణదుశ్శాసన వికటమతులు
ధారుణీపాలనాది సందర్భములను
దోడుపడఁ గౌరవేశుఁడు దుష్టబుద్ధి
గానితెఱఁగు కొండొక్కఁడు గలదెచెపుఁడ.

*　　*　　*

అనవిని ధర్మనందనుండిట్లనియెఁ:

ఎపుడైన గద పోరుగల్గునెడ నెంతే మోదమేపార భూ
మి పతుల్ భీముగదావిహారచణతోన్మేషంబుఁ జింతుంతురే?
కృపభీష్మాఖిల వీరయోధులు సభంగీ ర్తింతురే విద్విష
త్తపనాపాదకగాండివంపుఁ బస నుత్తాలత్వమున్ సంజయా.

అడుగో పాండవ కల్పశాఖి కరుణాస్వాంతుడు ధైత్యాంతకుం,
డడుగో భీముఁడు, వాడెయర్జునుఁడు నల్లారే కవల్ వారి వెం
బడియున్నారదెచూడు బాంధవహితామాత్యుల్మహారాజులున్.
గడఁకం జెప్పుమ వార్తలున్ననిచట్ల గౌతూహలంబొత్తగన్.

వారువినంగరాని యెటువంటి రహస్యము లేని మాకు బం
గారమువచ్చినన్ వినుటగాదు; సభాస్థలమందు నియ్యెడం
జేరినవారలెల్లరును శ్రేష్ఠులు శిష్టులు మిత్రబాంధవుల్
శూరులు పండితుల్ గురుయశోధరులౌట నెఱుంగుమీమదిన్.

కావున ధృతరాష్ట్రుఁడు ని
న్నేవిధి వచియింపఁబంపె నింపుదొలఁక నీ
వావార్త లుగ్గడింపుమ
మావారలు మేము ముద మమందతఁగాంచన్.

అనిపాండుక్షితిపాలకాగ్రతనయుండాడంగ సూతాత్మజుం
డును దద్గర్వవచోవిధానమునకొండుం బలఁకే మోలగం
బునఁ గూర్చుండిన వారికందటికి సమ్మోదంబుగన్ ప్రమొకిఁ-ము
ట్లునిమెం దేనియసోనలం జిలుకురమ్యాలాపముల్ భక్తిమై.

కాలమువచ్చెఁగృష్ణ, కలకాలముఁ బాండవకార వేశ్వరుల్
బాలుకనాఁటినుండి యెదఁబాటిలు నీర్ష్యనడంప, బంధువుల్
పోలగ సర్వసౌఖ్యములు పొందగ, నెయ్యమునభోగభాగ్యముల్
చాలఁబరిగ్రహించి పరిజనంతసమొందఁగ శాంతివిూఱఁగన్.

శాంతాకారుఁడవీవు కృ
తాంతాత్మజుఁడును క్షమాపరాత్ముఁడు మీర
త్యంతముఁ జేరినయెడ నొ
కింత జనక్షోభమెత్తునే శ్రీకృష్ణా!

శరమునకుఁ ధనుస్సునకు సంధియొడంబడ దుర్నిరీక్ష్యమై
పరఁగువిధానఁ గౌరవులు పాండవులుందగఁ గూడియున్న నె
వ్వరికిని వారిఁదేటి కనవచ్చునె? శాత్రవకోటి సంగరో
ద్ధురభుజగర్వ నిష్ఠురత దొల్గదె వెల్గదె దోఃపరితాపమున్.

మారుత పుత్రుఁడొక్కఁడె యమానుషశక్తి గదాపరిహారదు
ర్వారత వైరివీరనికరంబుల నెత్తుక లొక్కమొత్తి పు
ష్పారుణవంజుళ మ్రియమువు లట్లొనరించి జయేందిరవసం
తోరువనీవిహారమున నుల్లముకంజిలఁజేయఁడే, కృపా.

సవ్యాపసవ్యకరముల
నవ్యయశరముల్ నిగుడ్చి యర్జునుఁడు రిపూ
గ్ర్యవ్యధ యను మూల్యంబున
భవ్య విజయములఁ గ్రొనఁడె భండనవిపణిన్.

ఐన నజాతశత్రుఁడు నయంబుఁ దితీక్షయు ధర్మరక్తియుం
బూనిన సాత్వికుండగుట బుద్ధివిహీను లొనర్చుసేత యొ
డేనియుఁ దప్పుగాఁదలఁచి యేయుపకారము సల్పనోపఁడెం
తే నియతాత్మతం బవర మెంచు జనార్తికి మూలమాటచే.

ధరణిక్ షత్రియఘుస్మరుండయు భుజాదర్పంబునం జాప వి
ద్య, రణావేశమునం బ్రతాపగరిమక్ ధైర్యంబునం దుద్ది యె
వ్వరు లేకుండెడు జామదగ్ని సమరవ్యాపార పారీణతం
బొరినొప్పించిన భీష్ముఁడాహవమునం బోరంగ మాఱుండునే?

చాపాచార్య శరప్రయోగ విలసచ్చాతుర్య సంకీర్తనం
బేపారక్ రణమంచునీల్లు పరభూమీశుల్ వచింపంగ సా
రా! పాఱుండు దలాలి మాకనుచు స్వర్గస్త్రీలు పానాత్తమం
దాపాంగంబులఁ గాంతులంగనఁగనేనా తాదృశుం బల్కటల్!

గురుసుతుఁడైననేమి, తనకుక్ రణమబ్బినఁ బూర్వపుణ్యమం
చసమునఁ బొంచుశౌర్యనిధి;యాతఁడు చివ్వకు రేగియాశుగో
త్కరముల నుద్ధతిం బఱపఁ దచ్చర ఝుంకృతి హెచ్చరించు ని
ర్భరకులిశాయుధాగ్రముల వాడిమి పోడిమిమాలు వైరికిక్.

కర్ణుఁడు వైరివీరలయకాలుఁడు కార్ముకమంది శౌర్య సం
పూర్ణతఁ గ్రోధమూర్తియయి పోరఁగడంగి నిశాతబాణముల్
ఘూర్ణిలు సేననేయ దిపుకోటి శివుండొ రమాధవుండొ యా
కర్ణుఁడొయంచు నిర్ణయముగాక గణింతురు నాకమేగుచో.

రాధేయుండు సమస్తగర్విత రిపువ్రాత ప్రతాపోద్ధతిన్
బాధింపంగ సమర్థుఁడంచెపును సౌభ్రాత్రంబు వాటించు చా
యోధాగ్రేసరు గౌరవించుఁ గురుభూపోత్తంసుఁ డత్యంతమున్
మేధాయుక్తునిఁ గర్ణునిం బొగడగన్ నేనెంతవాఁడన్ కృపా.

అంగపతి సూత సుతుండని యుపాలంభించుటయేగాక దానసేమి శౌర్యంబునకు లోటు వాటిల్లెనే?

సూతసుతుండ యీటయది సొంపెగదా, కదనోగ్రబాహు గ
ర్వితత సైన్య మత్స్యనిచయాంతక శాతకలంబ కల్పనా
ద్యోతిత జాలమొప్ప సమరోదధి స్యందనపోతమెక్కి ప్ర
స్ఫీతవిహారతన్ ధరకుఁ వేఁగగు ధీవరమాన్యుఁడుర్విసా!

* * *

కావునఁ దుల్యబలులైన యిరుతెగలవారు నెమ్మిమై నుంట శ్రేయంబు నావుడు కర్ణదుర్యోధన శౌర్యోత్కర్ష కథనంబు సహింపనోపక యీసడించి భీమసేనుండు వెక్కసముగ నిట్లనియె.

ఔపోసంజయ, కర్ణబాహుబల విఖ్యాతిం బ్రశంసించె దీ
వీపాండుక్షితిపాలసూనులకడన్ హెచ్చింపుగన్, సౌబలే
యీపుత్రుల్ నినుఁజేరఁబట్టిన ఋణంబీగంగ వర్తించి తౌ
రా! పార్థహరినైనఁ జూడవలదా రాధేయుఁ గీర్తించుచో

* * *

మీదుర్యోధను శౌర్యసాహసముల మేమెల్ల వీక్షింపలే
దే దెల్లమ్మ్గగ ఘోషయాత్ర, మటి యుంకేలా నుతింపంగ వా
గ్వాదంబుల్ బలియంగ నేమిటికి వకాణింపుమీ వృద్ధరా
జాదుల్ పలికిన తేరమాటలను మాయన్నయ్య శాంతింపఁగన్.

* * *

[ఈకావ్యము అసంపూర్ణము. 215 పద్యములు (వా
యఁబడియుండినవి.]

సింహప్రబోధము

సమ్మోదంబున వన్యసత్వములు నిఖ సామ్రాజ్య భారమ్ముఁగై
కొమ్మంచుఖ బ్రతిమాలుచుండదినముంగుంభీంద్రఫాలాస్రిమాం
సమ్ముం ద్రావుచు మెక్కుచుం దిరుగు నీశౌర్యమ్మదేమాయె సిం
హమ్మా, కాననరాజ్య మేలఁజనుమాయత్యంత స్వేచ్ఛాచరిఖ
కమ్మల్లాపిన బోనుఖ నిలిపి సౌఖ్యమ్మల్ దొలంగించి రా
పొమ్మంచుఖ వినయంబు నేర్పి,తుదకుం బూర్వంపురోషమ్ము శౌ
ర్యమ్ముఖ లేమిని నైజముం జలిపె సాహా! కాలచక్రిమ్మ్మా, సిం
హమ్మా, కాననరాజ్యమేలఁజనుమాయత్యంతస్వేచ్ఛాచరిఖ
సొమ్మల్ వాఱెను నీ మొగంబు గనిఖ శోకంబుపెల్లుబ్బు; బీ
రమ్మల్వల్లుఖ వృకంబు లీవెసఁగి దురాత్మ వీర్యమ్మునఖ
హుమ్మంచుఖ వడిబోనువచ్చిచనఁగుయ్యోయంచుబోనేమొసిం
హమ్మా, కాననరాజ్యమేలఁజనుమాయత్యంత స్వేచ్ఛాచరిఖ.
వమ్మాకనోజతనంబటంచు నిరసింపంబోకు యత్నమ్మ్మా; నై
జమ్ముల్ మార్పులు;స్వీయమౌబలముసచ్ఛౌర్యమ్మ్మమేధాప్రకా
రమ్ముల్ శంకయొనర్చి దీనతఁబడఖ రంజింపె యోచింపు సిం
హమ్మా,కాననరాజ్యమేలఁ జనుమా యత్యంత స్వేచ్ఛాచరిఖ

చుమ్మల్ చుట్టగఁ బొట్టగట్టుకొనిహుస్సుల్వాఱుచుఁ మేకఁమాం
సమ్మ్రింబట్టెఁడు దింమువో, పలలమిచ్చుంగాన భక్షింతు వో;
కమ్మ్రిల్ గిమ్మ్రిలు స్వప్నబంధములువీఁకఁ బోనులంషింపు సిం
హమ్మ్రి, కాననరాజ్యమేలఁజనుమా యత్యంతస్వేచ్ఛాచరిత్ర.

సరసకవీశ, నీయశము సర్వదిగంచల చంచలేక్షణా
వరకుచ చందనాంకమయి పండితచిత్త చకోర చంద్రికో
త్కరమయి, కాలపత్రిమున గట్టిగ వ్రాసిన వర్ణపంక్తియై
ధర వెలుఁగొందుతఁ జనవితానము సన్నుతియింప నిత్యముఁ

నీయాశయంబులే నిఖిలలోకమునకు
మార్గదర్శకములై మహిమఁదాల్చు;
నీమహా సూక్తులే నిర్ణిద్ర విజ్ఞాన
పటిమ సంపాదించుఁ బ్రిజలకెల్ల;
నీసరసోక్తులే సీరసాత్మనకైనఁ
గరుణాంకుర స్ఫూర్తి గలుగఁజేయు;
నీ సీరవాక్కులే నిర్బలాంగకునైనఁ
గరవాలు దూయించుఁ గలనుసలుపఁ;

నీవు గలుగని సంఘంబు నిర్మనఁబు;
నీవు పుట్టని దేశంబు నిష్ఫలంబు;
నీవు దలఁపని యూహలు నీరసములు;
నిన్నుఁ బొందని వాక్తతి నిందితంబు.

సత్యమ్ము ధర్మమ్ము శౌర్యమ్ము వీర్యమ్ము
మూర్తీభవించె నీమూలమునసె;
సాంఘికాచార సంచయము శాశ్వతముగ
మూర్తీభవించె నీమూలమునసె;
దృగ్గోచరముగాని దివ్యభావములెల్ల
మూర్తీభవించె నీమూలమునసె;
భూతకాలైక భూభుజుల చారిత్రములు
మూర్తీభవించె నీమూలమునసె;

నీమహత్త్వము నేమని నేనుతింతు;
నీవు వచింపుంచు నదియెల్ల నిత్యమగును;
సమయభేదావరోధంబు సమసిపోవు;
సకల సజ్జన సన్నుత సత్కవీంద్ర,

సంక్రాంతిపండుగ

గరుడ స్తంభము చేతఁబట్టి చలికిం గాయంబు కంపింపఁగ
స్వరముల్ గద్గద మొంద మేలుకొలుపు తాత్పాహంబుగం బాడుచున్
దరముఁ భోష్మనియూఁదుచున్ ఘుణఘుణధ్వానంబుగ జాగటం
బొరివాయించుచు దాసరయ్య దిరిగెం బోరిలెల్లడఁ వేకువన్
చలికప్పుఁ సడలింపలేక పరిణయస్పర్శ రహశ్యయ్యపై
నలుకంబొర్లుచుఁ బ్రత్యుషంబున గవాక్షాయాత సూర్యాంశువుల్
దళుకుఁబంగరు నిగ్గులం జిలుకఁ గాంతా, లేవెయంచ త్తయుం
బలుకఁ లేచెను గాఁపుకోడలెఱుకల్ పయ్యంట బాగొత్తుచున్.

అలరు సుమావరోధమును నల్లఁ గ్రిమించి కవోష్ణదీధితుల్
చిలుకుచు లోకబాంధవుఁడు శీతలతఁ హరియించి చెట్లకొ
మ్మలఁ జిగురాకు జొంపములు మాదిరి మీఱఁగ నెట్టిడాలుపూఁ
తలఁ బచరించెఁ గల్యరమతాఁగయిసేసెనొ నాఁగఁ బండుగన్.
సరసిజలంబులాడి వెనుజాఱిన కొవ్వెద వరిబిందువ్రల్
దొరఁగి సువాసినీ వితతి తోయములంగొనిపోవుచుండఁగా
నరుణ మయూఖపాళి నిటలాలక సంతతులఁ మెలంగి కే
సరయుత పద్మ విభ్రమము సంధిలఁ జేసెను ముద్దమోమునన్.

పూవులు కొమ్మ్మడిందుజిమి భూషణరాజిమెఱుక ధరించి శో
భావహమైన పట్టుజఱిపయ్యెదలం గఱుసేసి ద్వారబం
ధావళిఁగామినీమణు లుదంచితరీతి నలంకరించుచున్
హా! విలసిల్లిరెంతయు గృహాంగణముల్ నవదీప్తిశోభిలన్.

భారతమాతృ ప్రబోధము.

లెమ్మో మాతరొ యీపర్వభాతరుచుల లీనమ్ములై యంధ కా
రమ్ముల్ వీగె; మనః పర్వబోధక కలారావంబుగం బత్తులు
సమ్మోదమ్మునఁ బాడె నీచరితముల్ శౌర్యమ్ముపొంగంగ; లే
వమ్మా, స్వాప్నికశయ్యవీడి,కనుమా యందందసూర్యాంశుల
ఫలభారంబు ధరింపనున్న మొగడల్ వాసంతమందానిలం
బులకుం బూచి భవిష్యదద్భుతఫలస్ఫూర్తింబిసాళించు చి
హ్నాలసూచించెఁ, దదీయవాసనలకైన లేచి యోతల్లి, నీ
తళుకుంగన్నులఁ గప్పముగురులఁ జిత్రాబారఁబైకొ త్తవే.
మును గంగా లహరీతరంగతతుల భోకొట్ట స్వాతంత్ర్యకా
ల నినాదంబులు నేఁడు త్వత్ప్రియసుతానందాత్మ వీణారవ
మ్మున సమ్మేళనమంది నాగరకతా పూర్ణత్వసంధాన సూ
త్రనినాదంబయి మిన్నుముట్టె జననీ, తల్పంబు వేడిగ్గవే.
కాళిందీ సికతాప్రదేశముల ముక గల్యాణ కృష్ణుండు స
ల్లీల వేణురవ ప్రబోధములఁ దల్లీ నిన్ను మేలొక-ల్పె ని
ద్రాలోకమ్మునమండి; నేఁడును సుధాధారాభినిష్యందగీ
తాలోలమ్మగనారవీందికవి నిన్నగ్గించెఁ, గన్నెత్తవే.

నీపుత్రుల్ గనుచున్న స్వప్నశతముల్ నిండారు సత్యమ్ములై
దాపుం జేరెడు మూర్తిమంతములుగా ధైర్యమ్మునంగ్రహించుచున్
మాపుణ్యంబు ఫలోదయంబగునెడన్ మమ్మెల్లదీవింప ని
ద్రా పర్యంకము వీడిరమ్ము జననీ రాగంబవార్యంబుగన్.

విమర్శకుఁడు.

వినుఁ: కవితావిమర్శకుఁడ, పెద్దతికంబును మానుమింక, నీ
మనము శిలామయంబొ,యభిమానమనంతమొ,కోమలాశయం
బణఁగెనొ, సత్కవిత్వపరమావధి నందితొ, శబ్దలోక జీ
వనమగు భావసృష్టి సలుపఁ గమకింతువొ, పూవుఁదేనెకుఁ
మునుకొని మూఁగు తేఁటి పెనుమూఁకలజుమ్మనుకమ్మగీతితో
నెనయగు శబ్దరత్నము లనేకము సుందరభావసూత్రిమం
దొనరఁగఁగూర్చుచుంనువొ,రసోజ్జ్వలయీకవితావధూటి మో
హనముగ నిన్వరించునొ, యహర్ముఖమందు హసించుపూవులం
దొనుఁకు తుషార బిందువులు దోఁచిన మోదరసాంకితాశ్రు సం
జననము గల్గునో, వివిధసాంధ్యవిలాసము లంకురింప మిం
చినతమిఁ బశ్చిమాశఁగల చిత్రిములం దిలకింతువో ఘనా
ఘనములు నంతరాళమున గంతులు వైవఁగఁ జూచుచుందువో,
వనభృతకాకలీ కలరవంబులు వింనువొ, భూధరంబులక్
వనుల వయూళి సల్పెదొ, స్రవంతి నిపాతముఁ గాంతువొ నిశీ
థినిఁజని యొంటిగా నిసుకతిన్నెల మే నరమోపి తారకా
స్వనమున గర్భితంబయిన భావరహస్యముఁ గందువో మదిక.
తనివి సనంగవ్యాకృతియుఁ దక్కినలక్షణ లక్ష్యముల్ మనం

బుసఁ బెనుజిడ్డు గట్ట నెగఁబోసి యజీర్ణవు గాలిత్రేఁచుచుఁ
మనియెడినీకుఁ గావ్యరసమాధురి నాని యథార్థలోక సీ
మ నొకత్రుటిఁగ్రమించిక్షణమాత్రముస్వర్గముచూఅగొట్టఁబో
లునె? సరసాత్మ కోమలత లోపముచేసెను నీకుబ్రహ్మ! కా
దనియెదొ? యట్టులేని మధురామృత శీకరముల్ వెలార్చుమో
హన కవితాసుమంబులను నగ్గి రగుల్తువడేల? పుట్టు మ
చ్చను దొలఁగింపనెంచి నవసారసనేత్ర కపోలఫలక్రమ
ఘనముగ గంధకాష్ఠమునఁ గాల్చినరీతిఁ బటుంబునందు బొ
మ్మను దిలకించి నేత్రములమాదిరి దప్పెనటంచు దబ్బనం
బునఁ దెగదిద్ది కన్నుఁగవ పోడిమి నూడ్చెడు పోల్కఁ కావ్యముం
గొని వివిధావయంబులనుగోసి కసాయిబజారుఁ బెట్టెదో?
కనుఁగొనవోయి ముగవియగాధ హృదంబుధి గర్భగుప్త ర
త్ననిచయముక బదింబడిగఁ దత్తటమందుఁ జరించిచూచి; భా
షను నెఱసుల్ గలంచ సరసంబగు పద్ధతి దిద్దుచుంటమా
చనుటయె! యెవ్విమర్శనమునైన విమర్శన దృష్టిఁజూడ ఈ
సును వెలిగ్రక్కుఁచుండు; గడుసుందనమెంతయు భాషసేవసే
యనుదగు సాధనంబొ,మదియందునెదోయనుమానమున్నయో
చనమెయిఁ జర్చసేయ కవిచారతఁ దప్పులటంచు దిద్దు నీ
యనుభవ మేమిసెప్పను! మహాశయులేవెడ సేతఁగాంచి ప
క్కున నగరే? మహాకవి నకుంఠితరీతి సడింప గౌరవం
బొనరు నటంచునెంచెదవహో! యిదిధర్మమె? చిత్రకారుఁడుక

అనుదినమును బ్రయత్నమున నద్భుతచిత్రములఁ లిఖింప ఈ
సున నొకడట్టి లేఖ్యములఁజూచి మసీజల సేచసంబుచే
సిన నదియూనె నైపుణి? కుశేశయపత్రవిశాలనేత్ర నొ
కఁనెలఁతఁ గూడుచెలికారము చొప్పడ నెన్నొనయుత్నముల్
పొనరిచియుం గృతార్థతను బొందక తత్ప్రణయంబు నీర్ష్యగా
నొనరిచి కాంతనేచు నొక యున్నమభంగిఁ బికస్వరస్ఫుట
స్వనమును హంసికాగతియు సారవచో విభవంబునుగ్గ మో
హన తనువల్లిగల్గు కవితాంగన కొఁగిలి గోర నాకె చీ
యనుచుఁ దిరస్కరింప రదనాంచలముల్ పొడిగాగగీటి క
న్నొనలను గెంపులూర"నిదిగో కనుఁగొమ్ము విమర్శనాస్త్రముం
గొని దినపత్రికాధనువుగూరిచి నిన్నొగిలింతు" నం బ్రతి
జ్ఞను నెఱవేర్పఁబూని కడఁకం గువిమర్శనకార్యదీక్షఁ జే
కొనెదవు; పండితోత్తములకుం గవివర్యులకుం బరస్పరం
బును నెవియో విరోధములు పుట్టిన యప్డె విమర్శనంబు పు
ట్టును;నటులౌటఁ జిత్తము పటుక్రుధతోఁజ్వలింపనొప్పులుం
గనఁబడు తప్పులట్లు; లొకకావ్యమునంమన నొప్పదప్పులం
గని రసముల్ గణించి, యెసకమ్మగు భావములం దలంచి శో
భను గమనించి, శిల్పకళపద్ధతిఁగాంచియు నౌచితిం గనుం
గొని, కవిచిత్తనూరసియు కోధముఁ బాసి విశేషశాంతభా
వ నియతితో విమర్శనము వ్యాసిన నయ్యది మార్గసూచియై
తనరునుగాని పండితుఁడు తప్పులనే యొక కొన్నిచూపి యొ

ప్పును గమనింపకుండుట పరిపూర్ణవిమర్శన ఘకిక్కయూనె? చిం
తన మొనరింపుమయ్య, కవితాసుమంజరి కమ్మతావులం
గొని సువిమర్శనానిలము గూతిచి మానవపాళికెల్లఁ బం
చిన నది మేలుసేతఁయగు; శ్రేయము కీర్తియు నీకుఁ జేకుఱున్;
మునుపటినుండి నీవచన ముద్గరసంహతి నెందఱోకవుల్
మనమెటియుంబొకారిరి; కుమారికలాకవితాలతాంగులే
యనలముఁ జొచ్చిరో, రసమయంబుగ నేటికిఁగైత సెప్పఁజా
లిన కవులెందఱో తొలిమలిఁ గుటివెట్టు విమర్శకాఁకునఁ
దినదినముంగృశించి యతిదీనత నీకవితోద్యమంబె మా
నినసుఖమంచు నెంచిరో, వినీతి నీఁకం గవిమార కాస్త్రులీ
లను నుపసంహరింపుమి కళాపరిపూర్తికి దారిచూపుమీ.

దేశమాత్రృస్తవము.

ఏధీరహృదయుకు నింపారు హిమవద్ధ
రాధరంబు కిరీటరాజమయ్యె;
ఏపుణ్యచరిత కహీన గంగాసింధు
వాహినుల్ తోమాలె వలె రహించె;
ఏమహాసాధ్వికిఁ గోమలతరులతా
బృందమ్ము పుల్కలచందమయ్యె;
ఏవీరమాతకు దేవాదిపురిలంక
పాదపీఠంబుగఁ బరిఢవిల్లె;

అట్టితల్లిని నిన్ను జేపెట్టి యెపుడు
భక్తిసేవింతుమమ్మ నీపాదమాన;
మమ్మ నీపుత్రికులఁ గావుమమ్మ కరుణ;
దివ్యశక్తిపరిపూత యోదేశమాత.

కొఱలు ముప్పదిమూడుకోట్ల కోటీరముల్
నక్షత్ర చయములై నభము ముట్ట;
ఘోరారి మదకుంభి కుంభశోణితధార
లేఱులై సెలవులఁ బాఱుచుండ;

వజ్రిపరిభావ నిర్భరత శాసించెడు
శాతత్రిశూలంబు చేతమెఱయ;
నీలకంధరవర్ణనిబిడమై దేహంబు
భూనభోంతరములఁ బూరటిల
దుర్ణిరీక్ష్యపరితాపంబుతోడఁ దాండ
వంబు సల్పెడు నీస్వరూపంబు మాకు
దర్శనంబీయఁ గొల్తు నితాంతభక్తి
దివ్యశక్తిపరిపూత యోదేశమాత!

వేదాంతవిద్యా వివేకస్వరూపకుం
డల వివేకానందు నాత్మ శక్తి;
ప్రకృతివిజ్ఞానశాస్త్ర ప్రవీణుఁడు జగ
దీశచంద్రుని బుద్ధివైశలతయు;
కవితారసాస్వాద నవనీతకంఠుండు
కవిరవీందుని కావ్యగానరక్తి;
చిత్రకళాపరిభాశేముషీ ధుర్యుండు
రవివర్మ తూలికారత్నమహిమ
మాకుదయచేసి విద్యావివేకఘనులు
గా నొనర్చుమ వాత్సల్య గరిమ మమ్ము;
కనుమ పూర్వస్మృతిని కొంత మనమునందు
దివ్యశక్తి పరిపూత యోదేశమాత!

దుర్వారశత్రు సందోహమ్ము మర్దింప
దొడరునట్లుగ శౌర్యదోర్బలంబు;
నీమహావిఖ్యాతి నిత్యంబు వినుతించి
చెలఁగునట్లుగ మాదు జిహ్మాలతలు;
స్వాతంత్ర్యబలివేది సన్నిధిఁ గానుక
లర్పించునట్లుగ నాత్మదృఢత;
కావింపఁ దలపెట్టు కార్యాళి సాధింపఁ
గడఁగు నట్లుగ వీరకార్యదీక్ష

అమ్మ ప్రతిపక్ష వీరసంహార ఘోర
భీకర కరాళ రూపిణీ, ప్రీతిమీఱి
మాకు దయసేయుమమ్మ తన్మహిమలెల్ల
దివ్యశక్తి ప్రపూత యోదేశమాత!

పుణ్యస్రవంతికా పులినభాగంబుల
వేద ఋక్కుల ఘోష వెలయవలయు;
హైందవ యువకుల యాత్మదర్పణముల
నీమనోహరమూర్తి నెగడవలయు;
ఆరణ్య విశ్వవిద్యాలయమ్ములయందు
విద్యార్థులను జదివింపవలయు;
భారతీయులొనర్చు ప్రతికార్యమునయందు
జాతీయతావ్యక్తి చాటవలయు;

ఎట్టు దిద్దెదో పుత్రుల నింకమీఁదఁ,
బూర్వశోకమ్ము విడనాడి పూనుకొమ్ము
గౌరవాస్పదానల్ప సత్కార్యదీక్ష
దివ్యశక్తి ప్రపూత, యో దేశమాత్ర!

జలజము.

సంతమసావరోధమున సన్ననిమంచు చెఱంగుఁగప్పి నీ
వెంతయు వఁతలంబొగుల నింతకురాడు మయూఖమాలి తా
నెంత కఠోరచిత్తుఁడొ సహించునొకో ప్రణయప్రవాహ సం
క్రాంత మనస్కయై చెలఁగు కాంత హృదీశుఁ డుపేక్ష చేసినన్.

కడు గర్భస్థ మిళిందబృందము మిషన్ గగ్గోలుగానేడ్చి సం
దడిసేయంగ నిఁకేల వారిజమ, యుద్యద్ధాళధళ్య ప్రభం
బుడమిన్ ముంచుచువచ్చుమిత్రుఁడనుచున్ బోధింపఁబెన్వీచులం
బడి నిన్ జేర రథాంగదంపతులు ప్రేమన్ వచ్చె వీక్షింపుమా.

అరుణుఁడువొల్చె శీర్షమకుటాగ్రమణీమయకాంతి పుంజముల్
వఱలఁగ; వందిమాగధుల భాతి ఖగంబులుగూసెఁ; జీఁకటుల్
దొఱఁగెను; నింకనైన మది దుఃఖమువాసి ప్రసన్నచిత్తవై
కరుణ ననుగ్రహింపు బలుకొఁగిటఁ గాంతుని; నల్కమానుమీ

ఆశీర్వాదము.

లోకోజ్జీవన కరమయి
ప్రాకట రసభావ శిల్ప భరితంబయి నూ
తా్నకారంబుల వెలసెడు
నీకవిత చెలంగుఁగాత నిత్యము సుకవీ!

శారదచంద్రికా స్ఫురిత శర్వరులందు నదీతరంగ ఝం
కార రవానుకారియయి కమ్ర రసాభ్యుచితప్రచారియై
సారస నిర్యదంబు ఘనసార సుశీతలతం జెలంగి సొం
పారునుగాత! నీకవిత యాంధ్రకవీ, రసికోపభోగ్యమై.

తాలఁ గరంచి మ్రోడుల సరాళకిసాల చయంబులో త్రి శో
భాలలితార్ద్రభావ రసభంగులకుం దలిదండ్రియైన వా
గ్జాలముగూర్చి గీతముల సత్కవిశేఖర, పాడిపాడి యాం
ధ్రాలి చిరప్రసుప్తమగు నాత్మను నిద్దుర లేపు మియ్యెడన్.

బంభర శుకకీట సంవాదము.

శుకకీటంబునుగాంచి బంభర మహో! చోద్యంబు! నీపక్షు
ల్లకళాచిత్రము లెట్టిపుర్వినకు నైనం గల్గునే? యిందిచా
ప కణంబుల్ నవరత్నఖండరజముల్ పక్షంబులందెకిక్ తా
నొక కీటంబు రచింపఁగోరి విధి నిన్నొప్పార నిర్మించెనో!

నిను గాంచంగనె యెట్టి జీవులకునేనిం బ్రేమ చిప్పిల్లు; స
న్ననిపూఁరేకులఁ బోలు నీగఱుల సౌందర్యంబు కొల్వుండెడిక్,
అనయంబుక్ బువ్వుఁదేనెలాని రమణీయంబైన నీహూపముక్
ఘనఝుంకారనిబద్ధ గీతముల నే గానంబుఁగా వించెదక్.

అనవిని సీతాకోకము
తను బొగడుచునున్న షట్పదంబును గని, నీ
వనునది యెల్ల నిజంబై
నను, సంతాపాంకితంబు నాబ్రతుకు సఖా!

నను గనినంత బాలుకు మనంబున సంతస ముప్పతిల్లఁ జ
క్కని పురువియ్యదే యనుచుఁ గాలుకుఁ గాలుమెదల్పకుండ మె
ల్లన ననుబట్టి ముద్దిడుచు, లాగుచు, నొండొరు చేతికిచ్చుచుం
గొనుచు గఱుల్ సడల్చి తుదకుం బడరువ్వుదు రేమిసెప్పుమ్ !

అర్భకుల కాటయయ్యు నయ్యయ్యో! నాకుఁ
బ్రాణ సంతాపకరమగు బాధయగును;
నాదు సౌందర్యగరిమయే నాకు మృత్యు
వగును బంభరమా, యిఁకేమని వచింతు?
శమ్మఁదేనియఁ ద్రావి ఝంకారములను
శ్రుతి సుఖమ్మ్నగఁ జేయుచు సొంపుమీఱు
నీరజాగారమున నుండు నీకు నెపుడు
సాటియగాదురే మాబోంట్లు షట్పదంబ?

అని శుకకీటనూడ విని యాానవ్ర నందపు రూపుగల్గి తా
నయమునఁ బ్రాణసంశయమునంచుఁ ద్రిమ్మరుకంచె, నల్లరూ
పున మసిబొగ్గులా గలరి పువ్వుల తేనియలాని తమ్మిగీ
మున నివసించుచే సుఖము మోదమునించును;బోయివచ్చెదఁ

అనివచియించి మిళిందము
ఘనవర్ణ గరుద్ధ్వయంబుఁ గదలించుచు జు
మ్మని గానము లొనరించుచుఁ
దనదారిని బోయెఁ బుష్పతరువాటికకున్.

మాతృశతకము.

శ్రీకళ్యాణనిధాన మాశ్రితజనాశ్లేపానుభావ్యంబు పు
త్రైకానందకరం బరాతినృపమూర్ధన్యస్త ముద్యద్యశో
వ్యాకోశీకృత దిఙ్ముఖంబు కరుణావాల్లభ్యపూతంబు నై
మాకుంగూర్చుత దేశమాతృపదయుగ్మం బర్థమారోగ్యముక!

తల్లీశారద, మాతృదేశమును శ్రద్ధాభక్తి సేవింప నే
డుల్లాసంబుగ సన్నుతుల్ సలుప నేనుంకించితిక, నీవు నా
యుల్లంబందు దయామతిన్నిలిచి యుద్యోతించి, మందాకినీ
కల్లోలార్భటి నించు పలుక రసనం బల్కింపవే, నింపవే.

కఱవుంగాలమనాక బిడ్డలను నెక్కాలంబునందైన స
తక్రుణా దృష్టులఁ బోషించి కట్టఁగుడువం గల్పించి పోషించి య
త్యుర్వరకష్టంబులు సైచు నీకుఁదులయే యోచింపఁగక దేవతల్
గురువుల్ బంధులు పుత్రమిత్ర ధనముల్ కోల్పైన నోమాతరో
తళుకుం జెక్కులు గబ్బగుబ్బలును నిద్దంపుక లలాటంబు ను
జ్జ్వల శంపాలతఁ గేరుమేననుచు నిచ్చల్ స్త్రీలవర్ణింప నే
మిలభించుక వెత దక్క? నిన్నుఁదలఁపక మించుంగదే సద్యశో
విలసత్ సౌఖ్యసమస్తసంపదలు నిశ్శ్వేలాకృతిక మాతరో.

ఘనముల్ కుంతలపాళిగాఁగ హిమవద్ధ్రాివంబు హీరప్రిభా
ఖనియా దివ్యకిరీట మచ్చెసఁగ గంగాసింధువుల్ బాహు లై
యెనరఁ వింధ్యము మేఖలావలయమైయెప్పార భవ్యాకృతిఁ
మును గన్పట్టిన నీస్వరూప మిపు డింపుల్ వాసెనే మాతరో

సరసీజా ప్తమయూఖముల్ కిసలయచ్ఛాయఁ విడంబించి క
ల్యారమాకంఠమునఁ సుమస్రిజము లీలంగేరు వేళఁ సరో
వరతీరంబుల మానులాగమవచఃపా్రిగల్భ్యముం జూపుచుం
బరగఁ స్నానము మున్నొనర్తు రిపుడవ్వా రేడనే మాతరో.

హరిణుల్ నిర్భయలీలఁ బచ్చికలనాహారింప వన్యోర్వి, ని
ర్భరమోదంబున గిండ్లు గైకొని ఝరింబా్రిపించి సల్లాపముల్
జరుపం దాపసకన్యకల్: ఋషులుసంజఁ మొ్రిక్కఁ, నానందమం
దిరముల్గా మునిపల్లెలొప్పెఁగద మఁ నేఁడేవియో మాతరో

హోమోద్భూత పవిత్రిధూమచయ సంయోగంబునం బుష్పితా
రామంబుల్ ఘృత సౌరభాంచితము లై రాగోల్లసత్పల్లవ
స్తోమంబుల్ మసిపూతలొంద, మృగసందోహంబు కీ్రిడింపఁగఁ
గోమం జిలుకఁవనంబు లిత్తఱిని రంగుల్వాసెనే మాతరో.

సెలయేఱుల్ శిలలం దొరంగి రవముల్ సేయంగ వాసంత కా
ల లతావాటులు తావులం జిలుక నుల్లాసంబుగం గోయిలల్
పలుకఁ మావుల నీడ శిష్యతతికిం బాఠంబులం జెప్పు నో
జ్జలు నావన్య పవిత్రిసంస్థ లిపు డేజాడయ్యెనే మాతరో.

తలఁపం జిత్రముగాదె బాదుల నలందావిశ్వవిద్యాలయ
స్థలమ్ము ముప్పదివేల శిష్యులట శాస్త్రబుల్ పఠింపంగ ని
చ్చలు వాణీనిలయంబులై వెలయు నాస్థానంబు లేమయ్యెనో?
కలఁ జింతించిన యట్టులాయెఁగదె యక్కాలంబునన్ మాతరో.

జలకంబాడి త్రియూప్రయుక్తవిధులన్ సాంగంబుగండీర్చి వి
ద్యల నభ్యాసము సల్పఁదాపసుల చైత్యంబుల్ సమీపించు శి
ష్యులు లేమింగద భావదాస్యపరతన్ శుష్కించుచుం గ్రుంగఁ దే
బలవత్కాలజలప్రవాహ భయదావర్తావళిన్ మాతరో.

సుతులత్యంత భుజాబలాఢ్యులగుచున్ శూరత్వమేపార వి
శ్రుతసంగ్రామకళాధురంధరత శత్రువ్రాతము న్రుంచి సం
తత కీర్తిన్ వెలయింపఁ నీనయన పద్మంబుల్ ప్రమోదాశ్రుశో
భితముల్ గావొకొ మున్ను; నేఁడవియెటుల్ పెంపేదెనే మాతరో.

* * *

అవనిన్ వాఙ్మయమందు క్షత్రియపద వ్యాప్తిందొలంగింప భా
ర్గవరాముండు ప్రతిజ్ఞవట్టి తరుణక్ష్మాపాల కంఠాంకు రా
స్రవదస్రోత్కటి నిర్ఝరిం బరశు మత్స్యం బీఁదనేర్పించి సం
భవనీయుండయి మించె నటిసుతునెంచన్ లేవటే మాతరో.

* * *

ఖరరక్షో ముఖులైన నాల్గుఁబదివేల్ క్రివ్యాదులన్ ధైర్య సు
స్థిరతన్ దా నసహాయశూరుఁడయి నిశ్శేషంబుగంగూల్చి, రా
ఘ రమం గ్రక్కున నశోకశాఖివలె రక్తప్లావితాంగంబుతో
ధరణీజాతను డాయు దాశరథి సందర్శింపవే మాతరో.

వనధిక గోష్పదమట్లుదాఁటి యసుర వ్రాతంబుఁ జెండాడి సీ
తను దర్శించి యశోకవాటిక సముద్ఘాటించి పౌలస్త్య చెం
తను నిర్భీతిగ రామునాజ్ఞపలుక్క దర్పించి లంకం ద్రుటిం
గనదగ్నిక రగిలించు మారుతి కిఁకం గైమోడ్పవే మాతరో.

కురువంశస్థులు పాండవుల్ సమదనిర్ఘోషంబులం జేయుచుఁ
ధరణీచక్రము దిద్దిరందిరుగ యుద్ధక్రీడ నన్యోన్యముఁ
శరకౌశల్యముఁ జూపఁ గాంచి మది నుత్సాహంబు పొంగంగ నీ
మురువుఁజూపిన కాలమిప్పు కలయైపోయెంగదే మాతరో.

మును చంద్రార్ధకళా కిరీటు శివునిం బోర్క బడాయించి యా
తని మెప్పించి గడించి పాశుపతము, ధర్మక్షమాజానికిక
ఘనరాజ్యంబును గట్టి కౌరవపతిం గాఱించి శౌర్యంబు చూ
పిన గాండీవి శరాలు త్రుప్పుదినెనే పృథ్వీస్థలిక మాతరో.

గురుకర్ణాఖిలయోధ సంఘటితమై ఘోరారి దుర్భేద్యమై
స్థిరమై యొప్పెడు తమ్మిమొగ్గరము దోఃస్తేమంబునం జీల్చి వై
రి రసాకాంతులు సైతముం బొగడ నిర్ణిద్రోగ్ర సంగ్రామబం
ధురతం జూపిన పార్థపుత్రుఁడు మదిందోఁతెంచునే మాతరో.

విజయా, నీతలగాచికొమ్మని రణావేశంబునం దేరులుం
గజముల్ సేనలు పీన్గుపెంట లటులం గావించి గర్జించి, యం
బుజనాభుండును జక్రమెత్తునటు లేపుంజూపె గాంగేయుఁడా
ధ్వజినీకాంతుని యంపశయ్యఁ గనుమా భావంబునఁ మాతరో.

గురుశాపంబును విప్రశాపమిపుడే గూడెంగదా, యస్త్రముల్
పరునిం దాఁకవటంచు నర్జున శరవ్రాతక్షతిఁ బొమ్మ నె
త్తుమఁబైఁజిమ్మఁగ, నేలఁగ్రుంగు రథముఁ దోర్దండముల్ మోపియే
డ్తెఱఁ బైకెత్తిడి కర్ణయోధ రణశక్తిం బాడుమీ మాతరో.

సెలవుల్ సాంధ్యరమఁ వహింపఁగఁ గురుక్షేత్రంబునఁ ధాత్రరా
ష్ట్రుల కీలాలము దోయిలించి దగగొట్టుల్ డీఱఁగాఁదాఁవి, తూఁ
పులగంటుల్ విరఁబూయు కింశుక కుజంబుఁ గ్రేణిసేయఁ జగం
బులు భీతిల్లగ ద్రౌపదిం దరియు భీముం గాంచుమో మాతరో.

* * *

గురువృద్ధాంచిత సైన్యముంగనుచు సీగోడేల నాకంచు సం
గరవైముఖ్యముఁజూపు పార్థునకు వీక్ష గీత బోధించి ని
ర్భర శౌర్యంబును గొల్పి తేఁకిని సారథ్యంబుఁగావించి భూ
భరముఁ డించిన సూత్రధారిని మదిఁ భావింపవే మాతరో.

కంసోర్వీశుఁడు క్రూరుఁడై నిజభుజాగర్వంబునఁ లోకముఁ
హింసింపఁ గతియేమిలేక పనులెంతేఁ గుయ్యో మొఱ్ఱోయనఁ
శంస్యాపాత్రుఁడు కృష్ణుఁడా నృపతి మస్తంబూడ్చె; నవ్విక్రమో
త్తంసుఁ దుష్టనికృంతనుఁ నిరతముఁ ధ్యానింపవే మాతరో.

శరదిందూదయవేళ యామునతటిఁ సంగీతనాదంబు లం
బురహాంతస్థమిళింద ఝుంకృతులలోఁ బూర్ణత్వముంబొంది యు
పు రహింపఁ మురళీరవాంచిత సుధాపూరంబు వాఱ్చించి యే
పరమాత్ముండిల మేలుకొల్పె, నతనిం బ్రార్థింపుమా మాతరో.

* * *

ఆలీసాందరువంటి శూరుని రణవ్యాపారముల్ మాన్పి సై
న్యాళిం బీనుగు పెంటలంజలిపి కయ్యంబంచుఁ బార్థివ్యానీ
పాలుర్గండర మిండలంచుఁ దలవంప గీర్తికుసర్దార్లు దో
ర్లీలం జూపిన చందగుప్తు మదిఁ శ్లోర్మింగాంచవే మాతరో.

* * *

ఢిల్లీరాజ్యధురంధరుంగదిసి దండిబోర జృంభించి శుం
భల్లీలఁ జయలక్ష్మిఁగైకొని రిపువాతంబులంజీల్చి పే
ర్చుల్లాసంబున రాజపుత్ర యశముద్యోతింపఁ జిత్తోడ్భుమా
వాల్లభ్యంబు భరించె; నట్టిపురిశోభల్ మాసెనే మాతరో.

ఆర్యావర్తమనార్య సంఘపద విన్యాసోగ్రపాపంబునఁ
శౌర్యాదార్యపవిత్రవేదవిధులం బాసెంగటా! లెండు మీ
ధైర్యస్ఫూర్తియొకింతచూపుఁడనిప్రోత్సాహంబుఁగొల్పెఁ యశో
ధుర్యుండా మహరాట బెబ్బలి మదిందోతెంచునే మాతరో.

* * *

ఔరా! గౌతమి తీరముల్ యవనపాలానీకినీ స్పర్శచేఁ
గూరెం గల్మష, మాంధ్రదేశయశ మెగ్గుంబొందె, నేమున్నదిం
కోరాయీ, యని పౌరులాడఁ బరరాడ్వ్యాధంబులఁ గెల్చిపో
టూర్నిరఁ నిల్పడెకృష్ణరాయఁడుజయాంకోత్తంసమ్ము మాతరో.

పరరాణ్మత్తగజేంద్ర కుంభదళన ప్రారంభనిర్యాత భా
స్వరముక్తాఫలహారముల్ నిజయశఃసాధ్వీగళాలంకీయ
స్ఫురణఁ మీఱఁగనాంధ్రశౌర్యముఁబరాసుల్ మెచ్చఁబోరాడె
భూవరుఁడాబొబ్బిలిబెబ్బులిం గనుమ పాపారాయనిఁ మాతరో

* * *

విరుగ దుగ్ధము ఖడ్గతిక్కనయు "నబ్బే! పా లిదేమే?" యన
" విరుగ సీవెరణంబునం దిక్కనుబాల్ విర్ద న్వి చిత్రింబె" యం
చరినిర్మ్మలన కేళికిం దనయు డాయంజేయు వీరప్రసూ
త్తరయుంకొక్క తెలేదెయాంధ్రిమహినిదర్శింబాపగ మాతరో.
"ఇటనీరాడెడు చోట సిగ్గుపడిపో నేలా? తమాయింపు మి
చ్చట నీమువ్వుర మాఁడువార"మనుచు సంగ్రామమం దోడి ని
షుక్రటముంజొచ్చినభర్త హేళనములక్ శూరత్వముక్ రేపి యు
త్క్రటయుద్ధంబున కంపినట్టి సతికిం గైమోడ్పవే మాతరో.
పరమత్తేభఘటాంకుశంబయి రణప్రౌఢిక్ విజృంభించి భూ
భరముండాల్చిననాగమాంబికయశఃప్రాగల్భ్యమాంధ్రాంగనా
భరణంబై చెలువారు, నట్టిసుత సంభావించి నేఁడైన సం
బరముక్ ముచ్చటముద్దు దీర్చుకొనవే భావ్యమ్మ్రగ మాతరో

* * *

గ్రీకుల్ మూఢత నుండ, జంతువులటుల్ క్రీడింపరోమన్లు, ఘో
రాకారంబుల నీలిరంగుల శరీరాద్యంతముంబూసి కొం
చే కాంతారములందొ యాంగ్లజనముల్ హేయంబుగానుండ సీ
కాకాలంబున మించె నాగరక విద్యాసంపదల్ మాతరో.
ధర నెచ్చోటనుగాని విద్యలు విభుల్ ధర్మ్మంబులుక్ శాస్త్రముల్
సరసత్వంబునులేని నాఁటను మనోజ్ఞంబైన చిత్రంబులు
బరతత్త్వ ప్రకృతి ప్రభావముల నుత్పాదించు వేదంబులం
బొరి వాకుచ్చిరికారె నీకొమరులింపుల్ మీఱఁగ మాతరో

* * *

ఇలనేదేశమునందు నిట్టికళ నెందేగాంచమంచున్ జనుల్
పలుకం, జంద్రశిలావళీరచితమై పాత్యగ్రిరత్నాంకురో
జ్జ్వలమై తాజమహల్ నిలింపపురినా సంధించు నాశ్చర్యమున్
గలరే నేడును నట్టిశిల్పులు ధరాకాంతాగ్రిణుల్ మాతరో.

దేవాగారవిహారమంటపములన్ దీపించు చిత్రాళి పా
ణావిర్భావముగల్గ బల్కువె త్వదీయానల్పశిల్పక్రియా
సేవాసక్తి "నజంత" చిత్రగచనా శిల్పోన్నతిం గన్న నే
డేవారల్ నినుసన్నుతింపరు ముదంబెచ్చంచుమదిన్ మాతరో.

యవనోర్వీశుల ధాటికిన్ మిగిలి యద్ధానర్ఘరూపంబులం
దవులన్ నిల్చిన దేవతాలయములన్ దర్శింప ద్వితూర్వశి
ల్పవిధానంబుల యస్థిపంజరము లన్ భావంబుదోఁతెంచు; నిం
క వివేకింపుము పూర్వశిల్పమెటులం గాంతిల్లెనో మాతరో.

మును మంత్రంబులశక్తిచేఁ బ్రతిమలైపోయెన్ శిలల్, లేకయుం
డిన నింకెట్టుల నిట్టివిగ్రహములన్ నిర్మించు నేశిల్పియై
నను నాఁగన్ రమణీయ శిల్పముల ధన్యంబైన "యెల్లోర"సృ
ష్టినిగావించిన సిద్ధహస్తుల కళల్ జీర్ణించెనే మాతరో.

హరినీలంబులు పద్మరాగములు వజ్రాంకూరముల్ పచ్చలుం
బరగన్ నవ్యము హేంద్రచాప సుషమా ప్రాగల్భ్యముంగేరు తే
వ రహించెంగదె నెమ్మిగద్దియ కళావాల్లభ్యముంజాటు చా
వరపీఠం బిపు డేడనున్నదో మదిన్ భావింపవే మాతరో.

అన్నల్దమ్ములు మచ్చరించి సకలం బర్థంబు వేఱొక్క పు
ల్లన్నన్ నమ్మి వృథాగఁ దుట్టతుద కయ్యర్థంబుఁ గోల్పోవు రీ
తి న్నీవాఁతయుఁ దెల్లవాఁటె; బకభక్తిన్ నమ్మి మత్స్యంబులా
పన్నత్వంబున డిందవే కపటముంబాటింపమిన్ మాతరో.

గంగోత్తుంగ తరంగ పాళులకు నాలక్ష్మల్ గల్గినం బూర్వ రా
జ్యాంగ ఖ్యాతి పరాక్రమక్రమరణ వ్యాపార పారీణత్వ
రంగారత్న వచింపుంపవే వనజ నిర్వ్యద్బాంధవీ డింభకా
భంగోద్యత్ మృదులార్భటుల్ శ్రుతులుగాభాసిల్లగన్ మాతరో.

పోయెన్ శౌర్యము, పోయెవీర్యము రమాభోగంబులుంబోయెవే
ఱాయెంగీర్తికి నీకు దుర్యవన సైన్యాంబోధి కౌర్వానల
ప్రాయంబాయసి తుప్పుపట్టెఁ; బదముల్ బంగారుసంకెళ్ళలో
రాయన్ భూషలటంచు సంతసమునన్ రాజిల్లితే మాతరో.

* * *

పారావారములెల్లదాఁటి మునుపు పాశ్చాత్యదేశంబుతో
బేరంబుల్ పొనరించి నావికులుగాఁ బేరొంది హిందూ వణి
గ్వీరుల్ గాంచిరి కోట్లకున్ ధనము; నాతేంజంబు నీనాఁటి వ్యా
పారుల్పొంద నుపాయమెఱుఁగ మనుమాభావించితేమాతరో

హిమవత్పర్వత గహ్వారంబు డిగి మానీశుండొకం డిప్పు డా
ర్యమహిమంజొచ్చి యిదేమి దేశమన నార్యావర్తమం చేరు ధై
ర్యముతోఁజెప్పఁగలారు? పూర్వమటులాయుష్మాన్నత్యమాపెక్కు
నా। రమణీయత్వము నట్టినీతి గలదే రాజ్యంబునన్ మాతరో.

పరవీరుల్ బెగడొంద ఖడ్గములఁ ద్రిప్పుంగాలి యుద్ధంబులన్
శరముల్ గాడిన పోటుగంటులె తగన్ సమ్మానపత్రంబులై
యెురపుంజూపిన యార్యయోధులిపుడేమో కత్తిచేపట్టఁగా
నరుహుల్ గారల! యిట్టివింతగలదే, న్యాయమ్మ్మే మాతరో.

కనకాగారము, రత్నసంఖచిత మెకాఁలంబునం బండ్లు నిం
దునకేవచ్చును, బంజరంబయిన నింపుంగల్గు సౌఖ్యమ్మ్మటం
చను శాచిలఁవిధాన నుంటి; వింకనే నానందముంబొంద ముం
జని స్వాతంత్ర్యినభో విశాలతను నిచ్చల్గాంచుమీ మాతరో.

చెఱకా బెల్లము, బియ్యమా కబళ,మోచెట్లా ఫలంబిండు మి
మ్మ్మరుభక్తిఁ భజియింతునన్ననిడునాయుప్పొంగివాంఛార్థముల్
పరగన్ గానుగ రాచకున్న, ననలవ్యాపారమీకున్నఁ, గ్ర
చ్చఱఁగోలంగొని రాల్పకున్న; నిదినైజంబెందు నోమాతరో

* * *

గమనాయాసమునన్ హాయంబులోఁ గాంచెం గపించెఁడెక్కెంబు; క
ర్దమనిర్మగ్నములాయెఁ జక్రములు; చేరన్ లేదు గమ్యస్థలం
బ, మహింజుట్టెను జీఁకటుల్, రథమువోఁబై కెత్త నీపుత్రిలన్
గుమిగూడింపు ప్రిబోధగీతములదిక్కుల్ మోర్వఁగన్ మాతరో

"తరుణాయక్కండిదెవచ్చువాఁడు, తమముల్ తల్గండి,పొల్పేదెమీ
హరువుల్" నా వచియించు శుకునినటు భక్త్యావేశనక్షత్రి మీ
తరుణంబందుఁ ద్వదీయపుత్రిహృదయాంతర్వర్తియైశోభిలన్
సరగన్ స్వాప్నికబాధముం జదిపిస్వేచ్ఛ లెమ్మ్మోక్ష మాతరో

తిమిరాంధీకృతశయ్యపై గలగనందెల్వేది స్వీయస్పృహా
సమతంబాసి, తమిస్రనైతినని యెంచంబోకు సూర్యాంశువుల్
రమణీయంబగు నీశరీరగరిమల్ రాజిల్ల జూర్కృంతలం
దెమలక లేదో స్వరూపబోధకరుచిం దీండిృంచుచుక మాతరో.

మదవేదండము శృంఖలందునుప, దిజ్నాతంగ కర్ణోత్త భీ
పృదర్ఘుంధూ నిలమట్టెపీవఁ; దటఘర్షస్ఫూర్తినంభోధిశుం
భదనంతోర్మి కరాళదంష్ట్రిల ధరక భక్షింప నెవ్వారు కా
దిదియానం చెదురొడ్డువారు పృకృతిస్వేచ్ఛాహతిక మాతరో

ఆకుల్ దుృంచియుఁ దీవలంజదిపి యాయావాపముంబూష్ఫి పై
పోకల్వాపఁగనల్లుదించి యెటులోసొకిృంచియుం జైత్ర ఘే
రీకళ్యాణ రవంబు రేగఁ గళికల్ రెకోృవెపూఁదోఁట; నా
యాకాలంబున కవ్విగూడును నయుత్నావాప్తిగక మాతరో.

కడుపుంగాల్చెడు శోకమేమొ! పలుకంగారాదు వాకట్టు చే!
నొడలెల్లక వసివాళ్ళువాడె, నిఁక గుయ్యో మొట్టచే నెల్లరా
పడె, ఝూళంఝుళరత్ననూపురమిషక బల్మారునమ్మించియక
దొడిగెక శృంఖల నీకభాగ్యరమ సంధుంజూచియోమాతరో

తనయులే మేమట! మానిరాణ్మికరపాదస్పర్శఁబూతాత్మవా
నినుబూజించెడివారమంట! రణనిర్ణిద్రోగ్రశౌర్యప్రధా
ఘనులా వీరులుపూర్వులంట! యిఁకనికాృలంబుక నీవు భో
జనహీనంబుగఁ బొట్టగట్టికొన నిచ్చల్ సూతుమే మాతరో.

ఏలే ముప్పదిమూఁడుకోట్ల బలగం బింపారునం చీవు నీ
ర్వ్యాలాపంబులు పల్కఁజుండెదవు; విద్యాహీనులౌ పుత్రులుం
డి లేకేమి? స్వకీయమాతృముఖమే యెట్లుండునం చెన్నుమూ
ర్ఖుల్ పుత్రులు శత్రులైన నొకటే యర్థంబెకా మాతరో.

తనకుడిక్ భరియింప నన్యమృగ సంతానంబులం జంపి జీ
వనముం జేయునుమాంసభక్షణరతిన్ వ్యాఘ్రుంబుక్రూరంబుగన్
దనకుడ్చిన్ భరియింప మాతృపదమందారంబు ఖండించి జీ
వనముం జేయునరాధముం డతఁడు విశ్వద్రోహియౌమాతరో.

నీగర్భంబునఁబుట్టి, యుప్పుపులుసుల్ నీవీయ భక్షింపుచున్
వేగన్ భాగ్యముసంగ్రహించియును, సద్వేషంబులన్ మాని నీ
పైఁగాల్దువ్వుచు నన్యధర్మముల సంభావించు దుష్టాత్మకుల్
నీగర్భంబును మంట వెట్టుదురె దుర్నీతిం గటా! మాతరో.

కవిరాట్పల్లజులైన నీతనయులింకన్ స్త్రీలపాలిండ్లపైఁ
జివురుంజెకుళ్ళపై దృగంచలముపైఁ జెన్నారునూగారుపైఁ
దవులం జిత్తము లుంతురో విజయసంధాకాంక్ష వీరవ్రతో
త్సవసంధాయక భావబంధరసముల్ సంధింతురో మాతరో

ధనములోవ్వును, రాజ్యముల్ సమయు,నబ్దంబుల్ యుగంబుల్ క
డంజను నెంతైనఁ బవిత్రవీరచరితల్ శశ్వద్యశోరూఢతన్
మనవే సాంఘికరక్తనాళరుజలన్ మాయించి స్వచ్ఛస్ఫ్రిసం
జనకోజ్జీవన భేషజంబులయి యశ్శాంతంబు నోమాతరో.

మునివాసంబుల శీతశైలగుహలన్ భూదేవి గర్భంబునన్
ఘనగంగా సరిదూర్మిమాలికల నింకన్ గ్రింథకాంతాశ్రమం
బునఁనెచ్చోటనొ దాఁగుస్వీయచరితంబోఁపించి పూర్వోన్నతుల్
గనులంగట్ట మనస్కరింపుమి సుతుల్ గర్వింపఁగన్మాతరో

స్వాతంత్ర్యంబను శక్తి నీహృదయ దేశంబందమున్ బుట్టి గీ
ర్వాణస్తుత్యగిలించి, రోమనులకున్సిద్ధించి, యాంగ్లేయ హృ
ద్భ్రాంతంబై, యటుపైజపాను చయినాయుంబారసీకంబు ధీ
స్ఫాతిన్ లేవఁ బునఃప్రయాణగతి నీవైవ్రాలెనో మాతరో.

హిమవత్పర్వత సేతుమధ్యగతయౌ యీభూమి నేకాతప
త్రిముగా నేలిన క్షత్రియాన్వయము సంతానమ్ములంబాసి, గ్రం
థములందప్పుదదీయ శౌర్యములు ప్రత్యక్షమ్ముగ లేమిఁ బూ
త మహీదేవత గొడ్డుపోయినకొఱంతల్ దోఁచె నోమాతరో.

కఱకుంగత్తుల వైరివీరహృతనాకంఠంబులం ద్రుంచి నె
త్తురుదోసిళ్ళ వసంతమాడి యెదలా దోఁతెంచుగాయంపు నె
త్తురులే యుద్ధరమాస్వయంవరమునంగ్ వైచు పూదండలై
వఱలం. బోరిన పూర్వవీరుల ప్రతాపం బేదెనే మాతరో.

మరుతుండేఁగి సభాంతరస్థలము సమ్మార్జించి యంభోజ పు
ష్పరజంబుల్ వెదజల్లె, సూర్యుఁడు జగాబంగారు క్రొన్నిగ్గులం
ఒఱపెఁ, నవ్యవసంతలక్ష్మి కుసుమవ్రాతంబులం బోహళిం
చి రచించెఁ హరిపీఠఁ గొల్వనకురా శీఘ్రంబుగ మాతరో